శ్రీ

# ఆంధ్ర గద్య వాఙ్మయ చరిత్ర

A History of Telugu Prose Literature.

## Vol I.

ప్రథమసంపుటము

ఇయ్యది

చెన్నపురి ఆంధ్ర సభవారిపోటీపరీక్షలో

రా॥ బ॥ కలవల కణ్ణయ్యశ్రేష్ఠిగారి

రత్నఖచిత స్వర్ణపతక బహూమానము బడసిన

గొబ్బూరు వేంకటానంద రాఘవరావు బి. ఏ. గారిచే

రచింపబడినది.



యలమంచిలి.

శ్రీ పార్వతీశ్వర ముద్రాలయమున

బుర్రి సత్యనారాయణగారిచే ముద్రితము.

గ్రంథకర్తచే ప్రకటితము.

1923

 వెల రు 1—౪—



కీర్తిశేషులగు

కలవల కణ్ణను శ్రేష్ఠి గారు

Andhra Patrika Press : Madras.



కీర్తిశేషులు

కొమఱ్ఱాజు వేంకట లక్ష్మణరావు గారు

# అంకితము.



ఆంధ్ర విద్వత్పుంగవ పరిత్యాజ్యప్రాయ, తదాదరణ రస విహీనతం గృశీభూత యగుచుండిన యాంధ్రగద్యవాఙ్మయము నుద్ధరింప తమ సర్వస్వమును ధారవోసి శాఖోపశాఖలుగా సద్దాస విజృంభింప జేసి యీచరిత్ర యందొక నూతన శక మేర్పరచిన విద్వచ్ఛిఖామణికి, స్వీయ పవిత్రజీవితమును యోగ్యా వర్తనమును దేశీయుల కెల్లరకు ననుకరణీయములు నాదర్శప్రాయములుగా జేసి ప్రాతస్మరణీయు డగు మహాత్మునకు, శ్రీకొమర్రాజు వేంకట లక్ష్మణరావు పంతులు గారి కీయాంధ్ర గద్య వాఙ్మయ చరిత్రమును సభక్తికముగ సప్రణామముగ సంకితము చేయుచున్నాను.

గొబ్బూరి వెంకటానంద రాఘవరావు.

# పీఠిక.

ఆంధ్ర గద్యవాఙ్మయ చరిత్రమును రచింపనుద్యోగించి యందును 'నాదికవి' యనబడిన నన్నపార్యుని గద్యరచనలంగూర్చిన యీ నిబంధన గ్రంథమును రచించిన మా మిత్రులును శిష్యులును నగు మ॥రా॥రా॥ శ్రీ గొబ్బూరు వేంకటానంద రాఘవరావుగారాంధ్ర భాషాభిమానులకు చిరపరిచితులు. మహారాష్ట్ర సామ్రాజ్య విషయకమగు 'సగుణ' యను నవలను 'వేగుజుక్క' గ్రంథమాలయందు వీరు ప్రకటించి చరిత్రాత్మకమగు నాంధ్ర నవలకు పథమును సరసమును నగు మార్గాంతరమును కల్పించిరి. వీరి కాంధ్ర గద్యవాఙ్మయము నందలి ప్రీతి మా కళాశాలయందు విద్యార్థిగ నుండినప్పటి నుండియు మెండై యుండెను. ఆ ప్రీతి దినదినాభివృద్ధి చెంది నేటికి సుమనమనోజ్ఞముగ నీ గ్రంథరూపమున పరిణమించినది.

గద్య వాఙ్మయమును గురించిగాని పద్యవాఙ్మయమును గురించిగాని విపులముగా శాస్త్రీయముగా సప్రమాణముగా ప్రతిజ్ఞా ప్రక్రియా సమన్వయములతో, సభక్తిక [illegible] గుణదోషప్రకాశనమూ దక్షముగా రచింపబడిన గ్రంథము లాంధ్రమున నరుదుగ నున్నవి. ఇట్టి గ్రంథముల లేమియే యాధునికాంధ్రుల [illegible] గ్రంథములందు గల [illegible] కొక కారణమై యున్నది. ఇట్టితరి నాంధ్ర పూర్వ వాఙ్మయము నందు ప్రీతియు గౌరవమును సహేతుకముగ పెంపొందిం [illegible] విజృంభణమునకు సాధనమగును గాన నిట్టి యుత్తమ సాధనమును కల్పించిన యీ కర్త యాంధ్రులకు వందనీయులు.

ఆంధ్రమున గల నిబంధన గ్రంథములు చాలా మట్టుకు ఛందోవిశేషములను విస్తరించి యుదాహరించుచున్నవి. కావ్యలక్షణములను బోధించునవి కొన్ని యున్నను వానికి నాంధ్ర కావ్యములనుండి యేర్పరింపబడిన లక్ష్యములు కానరావు. ఆలక్షణములైనను సంస్కృత మర్యాదలనను సరించి యున్నవి. ఇట్టి ప్రాచీన సాంప్రదాయములందును పాశ్చాత్య కావ్య నిబంధనములకును పోలికలు పొసగదను భ్రమజెందిన విద్యాధికులలో ననేకులును గలరు. ఇందుచేతనే గాబోలు పాశ్చాత్య కావ్య నిబంధనములతో నాంధ్ర గ్రంథములను గొలిచి నవనాగరికులు కొందరు ప్రాచీనాంధ్ర కావ్యములను నిరసించి యున్నారు. ముఖ్యముగా నిట్టి వారికిని తాము నేర్చిన లక్షణముల కా[illegible]

కావ్యములనుండి లక్ష్యము ల గ్రహించు కొనవలెనని లక్షణపరులకును నీక్కని వ్యాఖ్యాంజన మగుచున్నది.

ఇందను సరింపబడిన విమర్శన మార్గము సమన్వయ విశిష్టము. కావ్యగుణము లను, కావ్యోత్పత్తి కారణములను, కావ్య విశేషములను నవిపుట్టిన కాలముఁకును గల సంబంధమును, విశాలదృష్టిలో, సమన్వయ బుద్ధితో స్థిరపరచి వీటిని ఆంధ్రభారత మందలి గద్యలనుండి యుదాహరించి యీ కృతి కర్త ధన్యులైనారు. విమర్శన విధా నము పవిత్రమయ్యెను. గద్యరచనల నింతనిపుణముగా నింతటి పాండిత్య విశేషముతో నింత సూక్ష్మదృష్టిని పరిశీలించిన నిబంధన గ్రంధము పూర్వలాక్షణికుల సాంప్రదాయిక ల యందును అరుదని లక్షణ పరులకును విదితము. దీని కొరకు కృతికర్త చేసిన సాహితీపరిశ్రమ సాహిత్యము విజితశ్రమములగు పండితోత్తములు మన్నింపక పోరు.

పత్రగ్రంథ రచనా విధానము గూర్చి కృతికర్త 33-35-36-37-41-42 పుటల లో విశ్లేషించుకొని యున్నారు "తేజోమయమై ధవళమై ప్రకాశించు సూర్య కాంతి యందు నీలారుణ హరితాదినానా వర్ణ సమామ్నాయ మణగియున్నట్లు భారత సంహితయందు ధర్మనీతివేదాంతవ్యాకరణ శాస్త్రాదు లంతర్భాగములై యుంటటను వ్యా పించి యున్నవి. నేత్రముల యెదుటనె వర్ణముగల నలోచనములతో చూచినలో కమంతయు నా వర్ణ మయముగా గాన్పించట సహజమేగదా? నీలంపుటద్దముతో చూచిన లోకమంతయు నీలముగా గాన్పించు. ఎరుపుటద్దముతో చూచిన లోకము తోయజారుణిమ వహించునట్లే సారస్వతప్రియులు భారతమునే దృష్టితో పరిశీలించినవా రికట్టి విశేషములలోనే నిండియున్నట్లు గాన్పించి వింతగొలుపు. ఆంధ్రగద్య రచనా పరిణామ దృష్టితో నన్నపార్య విరచిత భారత ప్రపంచమును మనమిపుడు పరిశీలించి చూడ వలసి యున్నది. (41-42) "17-18 శతాబ్దములలో వెలసిన కేవ గద్యవాఙ్మయ మునకు పూర్వపు గద్య వాఙ్మయము విమర్శన సందర్భమున తత్పూర్వపు చంపూకావ్యము లలో గానవచ్చెడి వచన రచనలనే పరిశీలించి చర్చించుట మరొక విశేషము. ఈ విమర్శన మునందు మనము చర్చింప వలసిన విషయములు ముఖ్యముగా నాల్గు గలవు

(1). కావ్యమునందు గల వచన గ్రంథ పరిమితి యెంత యని నిరూపించుట.

(2). కావ్యమునందే యేసందర్భములందు కవి యెట్టి వచనముల రచింప నుపక్రమించుచుండెనో నిరూపించుట మనము చర్చింప వలసిన రెండవ యంశము......

(3) ఈరెంటి కంటె ముఖ్యమును ప్రయాసకరమునైన మనమూడవకర్తవ్యము కావ్యము నందుగల వచన రచనల శైలి యెట్టిదని చర్చించుట......

నిబంధనల గ్రంథముల శైలి సాధారణముగా సరళముగ నుండుట కష్టము. కాని నవలా రచయితలగు శ్రీ రాఘవరావు గారు తమ యీనిబంధన గ్రంథములో గూడ నట్టి సరళమై యుదారమగు శైలి నిగల్పించి గ్రంథమందలి పాండిత్య విశేషములు హృదయమున నిలచు నట్లు చేసి యున్నారు. ప్రకృతి శాస్త్ర విధానజ్ఞాన మీకృతి కర్త యందు సాహితీపరిచర్యలకనుకూలమై కళలకును శాస్త్రములకును గల యభేద్యమగు సహజమైత్రినుద్దీపించుచున్నది.

ఇందు విమర్శనీయమైన భారత కావ్యమందలి ప్రీతిచేతనైనను, రచనా విశేషములను శాస్త్రానుకూలము గ తేట పరుచుటచే నుద్దీపింప నెంచిన నన్నపార్యుని కీర్తి ప్రభావముచేతనైనను, ఈగ్రంథ రూపమగు సాహితీ సపర్య లాంధ్రలోకమున కమోదావహములై యన వరత మమరు గావుతమని మాగురు శిష్యుల యాశయము. ఇట్లు జీవితమును, నేర్చిన విద్యను ధన్యముగా నించుకొనిన మాశిష్యునకి మనఃపూర్వ కాశీర్వచనములు. పరమేశ్వరు డీ యాంధ్ర గద్య వాఙ్మయచరిత్రమునందలి మిగిలిన సంపుటములను విపులముగ రచించి ప్రకటింప గల భాగ్యము కృతి కర్త కనుగ్రహించును గాక.

విజయనగరము
28 జూన్ 1923.

ఇట్లు బుధవిధేయుడు
కెవలీరు డాక్టరు బుఱ్ఱా శేషగిరిరావు.
ఎమ్. ఏ. పి ఎచ్. డి. M. A. Ph. D.
సాహిత్యోపాధ్యాయుడు.

# విజ్ఞాపనము.

శ్రీవిజయనగరమహారాజ పోషితకళాశాలలో 1912 సంవత్సరమున నేను మధ్యకళా పరీక్షకు (Intermediate Examination) చదువుచుండు దినములలో నాంధ్రభాషయందు నవలలను విషయమును గూర్చి యొక వ్యాసమును వ్రాసి, ప్రకటన నిమిత్తమాంధ్ర పత్రిక సంవత్సరాది సంచికకు పంపక పూర్వము, మా కళాశాలలోని నాంగ్లసాహిత్యోపన్యాసకులును, మద్గురువరులు నగు మ॥రా॥రా॥ శ్రీబుఱ్ఱా శేషగిరి రావు పంతులు. M. A. గారికి చూపితిని. వారది సాంతముగా చదివి, ముదితులై సంపూర్ణమైన యాంధ్రగద్య వాఙ్మయచరిత్రమును వ్రాయుట కేలపూనుకొనవు అని ప్రశ్నించిరి. నాయట్టి బాలకుడు కించిజ్ఞుడట్టి కార్యమునకు బూనుట తగదని విన్నవించితిని. గాని యాంధ్రమున గద్య వాఙ్మయచరిత్రరచించుటకు తగిన పండితులును విమర్శకులును ప్రయత్నింపని పక్షమున నాయోపిన కొలదినట్టి గద్యవాఙ్మయచరిత్ర వ్రాయ నలయునను తలంపు శ్రీ శేషగిరిరావుగారు సూచించి నప్పటి నుండియు నాకు గలిగెను.

మరి నాలుగు సంవత్సరముల వరకు కొన్ని సొంతచిక్కుల చేతను మఱికొన్ని కారణములచేతను నేనీవిషయమై కృషిసల్పలేదు. తరువాత పట్టపరీక్ష నంది 1917సంవత్సరమున నేను అనకాపల్లిమ్యునిసిపల్ హైస్కూలులో రసాయన శాస్త్రోపాధ్యాయుడనై పనిచేయుచుంటిని. ఆసంవత్సరపు సెప్టెంబరు 18వ తేదీనివెలువడిన యాంధ్ర దిన పత్రికలోనిట్లు ప్రకటింపబడినది.

"చెన్నపురాంధ్రసభ. విద్యాశాఖ. 14. బ్రాడ్వే మదరాసు.
విజయదశమీ బహుమాన పరీక్షలు. 1917.

1రావుసాహెబుకలువలకణ్ణను శ్రేష్ఠిగారి బంగారు పతకము. 100 రూపాయలు వెల గలది. విషయము ఆంధ్రవచనరచనాదశాపరిణామము (Development of Telugu Prose)ను గూర్చిన సవిమర్శమగు వ్యాసము. పరిమాణముఇంచుమించుగ 100 ఫూల్స్కాప్పుటలు.

* * * * * * * * * *

గ్రంథములు వచ్చెడి అక్టోబరు నెల 10వ తేదిలోపుగ రిజస్టర్డు పోస్టుద్వారా విద్యాశాఖాకార్య దర్శిగారి కందునట్లు పంపబడ వలెను. గ్రంథకర్తలు గ్రంథముల మీద తమ నామధేయములను వ్రాయగూడదు. ఏదో యొకమారు పేరు వ్రాసిపంపవలెను. వేరొకయుత్తరము నందు తాముపెట్టుకొనిన మారుపేర్లను, తమనిజమైన పేర్లను సంపూర్ణమైన విలాసములను వ్రాసి సీలు చేసి పంపవలెను''.

ఈప్రకటన నేను 1917సం॥ సెప్టెంబరు 20 వ తేదీని చూచితిని. ఆంధ్ర గద్యవాఙ్మయచరిత్ర వ్రాయ వలయునను నాపూర్వాభిలాషకీ ప్రకటనము మరింత హెచ్చరిక గలిగించినది. బహుమానము వచ్చినను రాకున్నను నాకావిషయమును గూర్చి గలయభిప్రాయములను గ్రంథస్థము చేసి పంపుదమను నాసక్తి గలిగెను. నామిత్రులును, మానూర్కులలో తెలుగు పండితులునగు బ్రహ్మశ్రీ బులుసుపాపయ్యశాస్త్రిగారు నాయుద్యమమునకు కొంతసాయము జేసి ప్రోత్సాహమొసంగిరి. ఐదవ ఫారములలో చదువు నాశిష్యులు కొందరు నాకుచాల తోడ్పడి నేనొసంగిన కొన్ని గ్రంథములలో మొత్తపు పంక్తులను, వచన పంక్తులను లెక్కించి శతాంశగణిత రీతిని నాగద గ్రంథ పరిమితి నిరూపించిరి. ఇరువది దినములలో పగలు స్కూలుపని చూచుకొనుచు అవశ్యమైనంత మాత్రమునిద్రగొనుచు, రాత్రింబవళ్లుకృషిచేసి గడువులోపల నెట్లో పూర్తిచేసి వ్యాసమును పంపితిని.

తరువాత నొక సంవత్సరము గడచి పోయెను. నేను కార్యాంతరము పై విజయనగరములో నుండగా 5.9 1918 తేదిని వెలువడిన యాంధ్రదిన పత్రికలో నిట్లు ప్రకటింపబడినది.

“చెన్నపురి ఆంధ్రసభ. విద్యాశాఖ: పింగళ సంవత్సరపు విజయదశమీ బహుమాన పరీక్షలలో ఆంధ్రవచనరచనా దశాపరిణామపరీక్షకు నలువురు పోటీచేసిరి. అనకాపల్లి మ్యునిసిపల్ హైస్కూలు సైన్సు అసిస్టంటు గొబ్బూరు వెంకటానందరాఘవరావు. B.A. గారు వారిలో మొదటి వారుగా కృతార్థులై రావుబహద్దరు కలువల కన్నను శ్రేష్ఠిగారి రత్నఖచిత స్వర్ణపతక బహుమానమునకు పాత్రులైరి. బందరు నోబిలుకళాశాల యుపాధ్యాయులు. ముత్తరాజు వేంకటసుబ్బారావు పంతులు. M.A

గారు రెండవవారుగా కృతార్థులై శిరం రామచంద్రరావుగారి స్వర్ణ పతకమునకు పాత్రులైరి. పర్లాకిమిడి రాజాగారి కళాశాలలో నుపకారవేతనము గాంచిన సంస్కృతోపాధ్యాయులు పార్నంది రామ శాస్త్రిగారు మూడవ వారుగా కృతార్థులై కంచెర్ల పెరుమాళ్ల సెట్టి గారి రజితపతకమునకు పాత్రులైరి.”

ఆంధ్ర సభ వారీ రత్నఖచిత స్వర్ణ పతకమును కాళయుక్త సంవత్సర విజయదశమి నాడు సభలో నాకొసంగిరి. నేనప్పటికి చెన్నపురి న్యాయ కళాశాలలో న్యాయవాది పరీక్షకు చదువుచుంటిని.

ఆదినములలో నా వ్యాసమును చూడ దటస్థించిన మా మిత్రులు బ్రహ్మశ్రీ వంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిగారు చెన్నపురి గ్రంథభాండాగారములలో నముద్రితములైన పెక్కు తెలుగు వచన కావ్యములు గలవనియు వానింబఠించి గ్రంథమును విస్తరింపజేయ వలయు ననియు దయతో తెలిపిరి. పచ్చయ్యప్ప కళాశాలలో నాంగ్ల సాహిత్యోపన్యాసకులుగా నున్న మ॥రా॥శ్రీ॥పి. సుబ్రహ్మణ్యయ్యగారును, పోటీకి పంపబడిన వ్యాసమునందు నూరుపుటలలో నిముడ్చ తగినంత సంక్షేపముగా నాంధ్రగద్య వాఙ్మయ చరిత్ర నేను తెలిపి యున్నను గ్రంథము చాల విస్తరింప జేసి, ఆంగ్లగద్య వాఙ్మయమును గూర్చి మింటో దొరగారు వ్రాసినట్లు (Minto's Manual of English Prose Literature). ఆంధ్రగద్యవాఙ్మయ చరిత్ర వ్రాయుమని సెలవిచ్చిరి. ఆంధ్రసభ విద్యాశాఖకార్యదర్శి మ॥ కాళ్లకూరి గోపాలరావు పంతులుగారు గ్రంథమును విస్తరింప జేయు విషయమున సభ వారి కెట్టి యభ్యంతరము లేదని సెలవిచ్చిరి. గ్రంథమును విస్తరించి వ్రాయవలయునను నభిలాష నాకు గూడ గలిగియున్నను, న్యాయశాస్త్ర పరీక్షలైన తరువాత గాని వాఙ్మయ వ్యాసంగమేమియు చేయుటకు వలను పడనందున, 191౩ సంవత్సరము మేనెల మొదటి వారము వరకు నా ప్రయత్నము నాపియుంచితిని.

ఆవల నాంధ్రమాతా పుత్రరత్నములగు శ్రీ కొమర్రాజు వేంకటలక్ష్మణరావు పంతులుగారితో నీవిషయమై విన్నవించి వారి సాయమపేక్షించితిని. వారు అమిత సద్భావముతోడను అత్యంత వాత్సల్యము తోడను నాకు సమస్త సదుపాయముల మర్చి పెట్టిరి. చెన్నపురి ఎగ్మూరులో నాలుగు భాండాగారములకు మిగుల సమీపమున నున్నట్టియు, సమస్త సౌకర్యములతో నలరారు నట్టియు తమ కాపుర గృహ

మైన వేద విలాసభవనమున నివసించుటకు నాకు తావిచ్చుటయేగాక, శ్రీ మునగాల రాజావారి వలనను, ఆంధ్రపత్రికాధిపతులవలనను నేనచట నుండు కాలమున నాకగు వ్యయములకు తగు పైకమిప్పించి కృతార్థుని జేసిరి. ఇట్లు వాఙ్మయ పరిశోధనమునకు గావలసిన సౌకర్యములన్నియు వారియమూల్య సాహాయ్యము వలన లభించుటచేసి యీ విషయమై నిరభ్యంతరముగ నిశ్చింతగ కృషిసల్పుటకు నాకవకాశము లేర్పడెను. శ్రీ మునగాల రాజావారి యొక్కయు శ్రీ నాగేశ్వరరావు పంతులుగారి యొక్కయు, ఔదార్యమును స్మరించుచు, వారికిని, శ్రీ లక్ష్మణరావు పంతులుగారికిని కృతజ్ఞుడనై భక్తి విశ్వాసములతో నమస్కరించుచున్నాను.

ఆదినములలోనే రావుబహద్దురు కందుకూరి వీరేశలింగము పంతులుగారు తమ ఆంధ్రకవుల చరిత్ర ద్వితీయభాగమును పెంచి వ్రాయవలెనని చెన్నపురి వచ్చి యీ వేద విలాసభవనమందే నివసించిరి. వారితో గూడ వాఙ్మయ విషయములు కొన్ని యప్పుడప్పుడు చర్చించుచుంటిని. ఇంతలో వారికి ఇన్‌ఫ్లూయన్జా జ్వరము తగిలి మే నెల 27 వ తేది ఉదయము 4-20-నిమిషములవారు స్వర్గస్థులయిరి.

ప్రభుత్వమువారి ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారము నందును (Government Oriental Manuscript Library) ఆంధ్రసాహిత్య పరిషద్భాండాగారమునందును, ముద్రితగ్రంథముల లేఖ్యారూఢము చేసెడి Registrar of Books వారికార్యాలయమునందున్న భాండాగారమునందు గల యాంధ్రవచన గ్రంథముల నాయోపినకొలది పఠించి, మచ్చునకు కొన్ని భాగము లెత్తి వ్రాయుచు చెన్నపురిలో కొన్ని నెలలు గడిపితిని. జూలయి నెలమధ్యను మాస్వగ్రామమగు నీయలమంచిలి వచ్చితిని. న్యాయపరీక్షయందు తేరి యిచట న్యాయవాదిగా నున్నాను. నాయోపినకొలది యీ గద్యవాఙ్మయచరిత్ర వ్రాయుచున్నాను.

## పరిభాష.

కావ్య విమర్శగావించు సందర్భమున ప్రతిభాషణమును, కొన్ని సాంకేతిక పదములును, విమర్శ పరిభాషయు నుండుట యావశ్యకము. అందుకనుకూలమయిన పరిభాష పెక్కులగు నలంకార గ్రంథములతో రాజిల్లు సంస్కృతమున గలదు. ఆంధ్రమున విమర్శన నిబంధనల బోధించుటకు కావ్యాలంకారచూడామణి, కావ్యాలంకారసంగ్రహము నను గ్రంథములు రెండుగలవు. ఇందు మొదటిది సంస్కృతమున దండిమహాకవి

కృతమైన కావ్యాదర్శము ననుసరించి చిన్నకోట పెద్దనార్యునిచే 14వ శతాబ్దమున వ్రాయబడినది. రెండవది ప్రతాపరుద్రీయము ననుసరించి మూర్తి కవిచే 16 వ శతాబ్దమున వ్రాయబడినది. ఈ రెండు గ్రంథములలో 'అంతటను వానినేతగులవేసితి' నని విద్యానాథ మహాకవి చెప్పినట్లు ప్రతి విషయమును గూర్చి కృతినాయకుడే లక్ష్యమగుట తటస్థమయ్యెను. కావున లక్ష్యలక్షణములు సులభగ్రాహ్యములు గాకపోవుచున్నవి. శైలిపరిశీలించుటకగత్యమైన లక్ష్యలక్షణములు పరిస్ఫుటముగా నుండినగాని గుణదోషవిమర్శనము సాధ్యముగాదు. కావున దండి కృతమైన కావ్యాదర్శమును, కావ్యాలంకార చూడామణిని, కావ్యాలంకార సంగ్రహమును, ఇంగ్లీషులో Bain బెయిన్ దొరగారు వ్రాసిన Rhetoric ను సమన్వయించుకొని లక్షణముల నేర్పరుచుకొని సుప్రసిద్ధ ప్రథమాంధ్రకవియగు నన్నయభట్టారకుని గద్యరచనల నుండి లక్ష్యముల నీయ యత్నించితిని. ఇట్లగుటచేత, నన్నపార్యుని గద్యరచనల యందుగల ప్రాశస్త్యము సువిదితమగుటయేగాక యీ గ్రంథము ఆంధ్రగద్యరచనా విశేషములంగూడ కొంతవఱకు బోధింపగల నిబంధన Elementary Principles of Telugu Prose Rhetoric గ్రంథము కావలసి వచ్చెను. ఈ పరిశ్రమ యందు బ్రహ్మశ్రీ మల్లాది వేంకటశాస్త్రిగారును, బ్రహ్మశ్రీ విద్వాన్ ఆలపాటి వెంకటేశ్వరశాస్త్రిగారును, ముఖ్యముగా బ్రహ్మశ్రీ విద్వాన్ కట్టి కామేశ్వరశాస్త్రిగారును నాకు చాల తోడ్పడిరి గావున కృతజ్ఞుడనై వారికి వందనము లాచరించెద. శ్రీ కొమర్రాజు లక్ష్మణరావు పంతులుగారు విజ్ఞాన సర్వస్వములో వ్రాసిన యలంకారవ్యాసము నాకత్యంతోపకారి యయ్యెను.

## వందనములు.

సత్క్షీరదానముచే శిశువులను, తగు నౌషధములిప్పించి రోగాతురులను ధర్మశాలల నిర్మించి యాత్రాపరులను సౌఖ్యాత్ములంజేసి మించిన వైశ్యకుల ప్రదీపకులగు కీ॥ శే॥ రావు బహద్దర్ కలువల కణ్ణను శ్రేష్ఠిగారు, భాషాభిమానచోదితులై యాంధ్రగద్యవాఙ్మయ చరిత్ర వినన భిలషించి బహుమానస్పర్ధ బుట్టించిరయే తద్విషయమై పలువురచే పెక్కు గ్రంథములు వ్రాయించి యాంధ్రసభ వారిచే పరీక్ష చేయించి, మహాసభలో రత్నఖచిత స్వర్ణపతక బహుమానము నొసంగి నన్ను గౌరవించినందుల కాంధ్రసభ వారికిని మహోదారశీలియగు శ్రీ శ్రేష్ఠిగారికిని బహు కృతజ్ఞుడను. ఏతత్పరీక్షకు మొదట నేనంపిన వ్యాసమును విస్తరించి వ్రాయుటకు కారణములను అవకాశములను గల్పించి

యీగ్రంథ మిట్లు ప్రకటింపబడుటకు తోడ్పడిన మహాజనుల కెల్లరకు వినతులొనర్చెదను.

దొరతనము వారి ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారము, సాహిత్యపరిషద్భాండాగారము,(Registrar of Books) వారికార్యాలయములోని భాండాగారమును కాకినాడ ఈశ్వర పుస్తకభాండాగారము- మాయూరిశర్మ గ్రంథాలయమును ఈగ్రంథము వ్రాయుటలో నాకు చాలయుపచరించినవి. గావున వానినిట కృతజ్ఞతతో స్మరించెదను. ఏగ్రంథమునుండి యేయంశములు గ్రహింపబడినదియు నాయాపుటలలో వివరించియున్నాను. 21 వపుటలో కుండ లీకరణమున కథాసరిత్సాగర పీఠికలోని వాక్యములని పొరపాటున పేర్కొన మరచితిని. 27 వపుటలో ప్రశంసింపబడిన ఏడువాడల పాలెపుశాసనము శ్రీరాజరాజనరేంద్రుని పట్టాభిషేక సంచికలోనుండి పూర్తిగా గైకొని యనుబంధమున నిచ్చియున్నాను. ఇందుకుతత్సంచికాప్రకాశకులకు కృతజ్ఞుడను. ఈగ్రంథరచనా బీజము మొదటనాహృదయసీమను నాటి యిపుడు దీని సొంతముగా పఠించి పీఠిక వ్రాసి పెట్టిన మద్గురువరు లగు డాక్టరు బుఱ్ఱాశేష గిరి రావు పంతులు. ఎమ్.ఎ.పిహెచ్ డిగారికివందనములు.

## ముద్రణము.

ఆంధ్రసభవారి పోటీ పరీక్షకు పంపిన వ్యాసములో మొదట పదునేడుపుటల చరిత్రము విస్తరింపకేసి నన్నయభట్టారకుని రచనలతో నీప్రథమ సంపుటమును ముగించితిని. గ్రంథము పెంచివ్రాసిన తరువాత రెండు సంవత్సరములు ముద్రణావకాశము లేక నా కడ నుండి పోయినది. ఇంతలో మాయూరగ శ్రీ పార్వతీశ్వర ముద్రాక్షరశాల నెలకొల్పబడినది. 1922సం॥ జూలయి నెలలో నీపుస్తకము ముద్రింప నారంభించితిమి. ఇప్పటికి ముగిసినది. ఇప్పుడీ ప్రథమ సంపుటము నాంధ్రమహాజనులకు సమర్పించుకొనుచున్నాను. ముద్రణమగు కాలమున నాప్రూఫులు నేనే దిద్దుకొనవలసివచ్చినది గనుక ముద్రాదోషము లిందుగోచరించుచున్నవి. అజ్ఞానముచేతను ప్రమాదముచేతను గ్రంథమున తెలియగా గానవచ్చు నీతప్పులను సహృదయులై సవరించుకొనుడని పాఠకమహాజనులను సవినయముగా ప్రార్థించెదను. అన్నివిఘ్నములచెలను ఇట్టి గ్రంథములు వ్రాయుటకు సామర్థ్యముగల మహాపండితులును విమర్శకులును ఇందుకు పూనుకొని కుందాట ఆంధ్రభాషకుకొ—— గ్రహచార మేయునవలయును. నాయట్టి కించిజ్ఞుడీకార్య

మునకు బూనుకొనుట సాహసము. గనుకనే ఇందనేక విధముల పెక్కు లోపములున్నవి. గద్యవాఙ్మయముపై నిూవరకుండిన దురభిప్రాయ మంతరింప నారంభించిన యీదినములలో పండితులును, విమర్శకులును, నాసాహసమును మన్నించి గ్రంథము తగు ప్రయోజనములోనికి దెచ్చుటకు మార్గములను దయతో చూపిన పక్షమున వందన శతములతో నట్టి సూచనలను గ్రహించి యింకొక ముద్రణమవసర మయిన పక్షమున నిందు జేర్చుకొనెదను.

## అంకితము.

ఈవిజ్ఞాపనమింత వరకు వ్రాసిన పిదప నీనెల పదుమూడవ తేదీ యుదయము రెండు గంటలకు శ్రీ కొమఱ్ఱాజు వేంకటలక్ష్మణ రావు పంతులుగారు ఆకస్మికముగా హృదయస్తంభనము వలన చెన్నపురి ఎగ్మూరులో వారి స్వగృహమగు వేదవిలాసభవనమున స్వర్గస్థులైరను ఘోరవార్త విని యత్యంత దుఃఖితుడనయితిని. శ్రీపంతులుగారి పరిచయ భాగ్యము నాకు 1912 సంవత్సరమునలభించెను. వారియాదరణమునకు, వాత్సల్యమునకు పాత్రులయి వారియుపదేశలాభమును విశేషముగా పొంది ధన్యులయిన యాంధ్రయువకులలోనే నొకడను. ఆంధ్రుల సంతోషము, ఆంధ్రభాషాసేవ, ఆంధ్రాభ్యుదయము, ఇవియే వారి జీవితాశయములు. తిక్కకవి బ్రహ్మతరువాత నాంధ్రజాతి పరమార్థము వీరివలె తెన్నుగ గుర్తెరిగి యేతదర్థమునిముషార్థముడుగక నిరంతరము కృషిచేసిన యాంధ్రసత్తము లింకొకరులేరు. ఆనిగర్వచూడామణి మందహాసమనోజ్ఞవదనమును ఆశాంతశీలుని చల్లని మాటలును, ఆమహాత్ముని సుధామధురోక్తులును మఱవజాలము. ఆతని కొక్కటే విచారము—ఇతర భాషలలోవలె నాంధ్రమునందును సమస్తాంశముల బోధించు సద్గ్రంథ బాహుళ్యము లేమియే. అన్య భాషా వాఙ్మయాదులతో నాంధ్రభాషా వాఙ్మయములు తులతూగ గలుగుట యెన్నడగునని యామహామహుఁ డెదురు చూచుచుండుట అట్టి గ్రంథచయము తాము స్వయముగ వ్రాయుటయందుకంటెను యువకులను గ్రంథకర్తలుగా చేయు విషయమున నాభాషాభిమాని మిగుల శ్రద్ధ వహించుచుండెను. ఎట్టి ముఖ్యులకైనను, నిరుత్సాహులకైనను నాతని సందర్శన సంభాషణ ప్రభావముచే గ్రంథ రచన యందుత్సాహమును, సామర్థ్యమును లభించుచుండెను. నవ యుగమున వెలసిన సమస్త సద్గ్రంథములలో నేదో యొక విధమున నాపుణ్యమూర్తి యొక్క సాహాయ్య లాభముం బడయని గ్రంథములు లేవని చెప్ప నొప్పును. పూర్వ

కవి విరచిత ప్రసిద్ధ గ్రంథాదుల నిరంతరము పఠించుచు, ననుద్వేగ కరములు, సత్యయుక్తములు, హితకరములు, కడు ప్రియములు నగు వాక్యములు తెలుగున రచించియు రచింపించియు నాంధ్రాభ్యుదయమునకై నిరంతర పరిశ్రమ చేసి, వాఙ్మయ తపో విభూతి వడసి, యీనస్థాల జీర్ణ కాయమును పరిత్యజించి యూర్ధ్వ లోక గతుడై యా కళా నిధి యాంధ్ర ప్రపంచమున శాశ్వత యశో జ్యోత్స్నా విరాజితు డగుచున్నాడు. ఆ విజ్ఞాన చంద్రునకీ గ్రంథమను నూలుపోగు సమర్పించి ధన్యుడ నయ్యెదను.

మరియు నాప్రార్థన పైశ్రీ పంతులుగారియొక్కయు, శ్రేష్ఠిగారియొక్కయు, చిత్రపటములు సమకూర్చి యిందుచేర్చుటకు త్వరలో నాకందజేసిన మామిత్రులు బ్రహ్మశ్రీ పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిగారికి వందనములుచేయుచున్నాను.

యలమంచిలి,
రుధిరోద్గారిసంవత్సర
ఆషాఢ శు ౯ భానువారము.

ఇట్లువిన్నవించువిబుధవిధేయుడు.

గొబ్బూరు వేంకటానంద రాఘవరావు.

# ఆంధ్ర గద్య వాఙ్మయ చరిత్ర.

## ప్రథమసంపుటము.

## విషయసూచిక.



# ఆంధ్రగద్య వాఙ్మయచరిత్ర

## ప్రథమప్రకరణము.


### వాఙ్మయమనగానేమి ?

శ్రీకృష్ణభగవాను డర్జునునకుపదేశించిన భగవద్గీతాశాస్త్రమునందు శ్రద్ధాత్రయ విభాగయోగమున వాఙ్మయతపస్సును గూర్చి యిట్లుచెప్పియున్నాడు.

"అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితం చయత్ ।
స్వాధ్యాయాభ్యసనం చైవ వాఙ్మయం తప ఉచ్యతే" 17—15

అనగా వేదాభ్యాసముచేయుటయు, సత్యయుక్తములును హితప్రాయకరము లైనను వినువారికి మనోజ్ఞముగానుండి హితపుగలిగించువాక్యముల రచించుటయు వాఙ్మయతపస్సగునని శ్రీకృష్ణు నిర్వచనము. వాఙ్మయశబ్దము ప్రాచీనసంస్కృతాంధ్ర గ్రంథములలో నచ్చటచ్చట నుపయోగింపబడినట్లు గానవచ్చుచున్నది. గాని యాశబ్దార్థము పైగీతాశ్లోకమునందుకంటె విపులముగాగాని సంగ్రహముగాగాని నిర్వచింపబడినట్లుగానరాకున్నది. కాలక్రమమున తపోభ్యాసమును, వేదాభ్యాసమును నామమాత్రావశిష్టములయినవి. మధ్యయుగములందు సంస్కృతాంధ్ర విద్వాంసులు ఏదేనియొకభాషయందు వెలసిన యుత్తమకావ్య సముదాయస్వరూపముగల సారస్వతమే వాఙ్మయమగునని తలంచినట్లూహింప దగియున్నది. ఇటీవల నాంగ్లసాహిత్యప్రియులైన యాంధ్రభాషాసేవకులు 'లిటరేచరు' (Litarature) అనుపదము ఆంగ్లమునసే యర్థమును స్ఫురింప జేయునో ఆయర్థమునే వాఙ్మయ పద మాంధ్రమున వ్యక్తము చేయగలదని తలంచి అయర్థములోనే యీవాఙ్మయ పదము నుపయోగించుచున్నారు. ఆంధ్రపాఠకులెల్లరు నట్టిప్రయోగము నంగీకరించి యున్నారు. కావున నాంధ్రమున వాఙ్మయ మనగానేమో మనముస్పష్టముగా గ్రహింప దలంచితిమేని ప్రస్తుతమాంగ్లమున 'లిటరేచర' నగా నేమో తెలిసికొనుట యావశ్యకమగుచున్నది. ప్రతిభావంతులైన స్త్రీపురుషులు యోజించియు, స్వానుభవముచే నెరింగియు రచించిన భావములు గలిగి సొగసైన పద్యరూపమునను సొంపైన వచనరూపమునను వెలసిన సారస్వత కథావిధానమే 'లిటరేచర' గునని యొకరు తెలుపుచున్నారు. 1. విశ్వప్రశస్తములై శ్రేష్ఠతమవిధమున రచింపబడిన శ్రేష్ఠతమభావసముదాయము లిటరేచరగునని మఱియొకరు చెప్పుచున్నారు. 2. ఈనిర్వచన ప్రకారము

1 "The History of English Litarature is the story




వాఙ్మయచరిత్ర వ్రాయఁగడఁగువారలాయాభాషలయందు వెలయఁగలిగినయుత్తమ కావ్యములను, శయ్యాదులైనవాని రచనా విశేషములను విమర్శించుటయేగాక, ఆయాభాషావాచకులలో ప్రతిభావంతులగు వారిమానసములందు సహజమైన భావనాశక్తిచేతను, దేశకాల ప్రకృతి పరిణామములచేతను, ఉదయించి యతిశయించి పరచెడి భావప్రవాహస్వభావమును లెస్సగా గమనించి యీభావప్రపంచమునకును ఉత్తమకావ్యోత్పత్తికినిగల జనకజన్యసంబంధము వివరముగా చర్చింపవలసియుండునని స్పష్టమగుచున్నది. 3 అట్టిసంబంధమును చర్చించుచు సువ్యక్తము గావించు విమర్శనము లేక ఆభాషయందు బొడసూపిన కావ్యాదుల కేవల స్మరణ గణన శ్లాఘనాదులతో మాత్రము పరిసమాప్తినొందు గ్రంథము నిజమైన వాఙ్మయచరిత్రకానేరదు. ఉత్తమభావయోచనా ప్రపంచమునకును భాషయందు సరసకావ్యోత్పత్తికిని వాఙ్మయవిజృంభణమునకును గలపరస్పర సంబంధము విమర్శించి స్థాపించుటగూడ వాఙ్మయచరిత్రకారుని ముఖ్యకర్తవ్యమని మనము లెస్సఁగ గ్రహించి యీయాంధ్ర గద్యవాఙ్మయ చరిత్ర వ్రాయఁగడంగుదము.

---

of what great Englishmen and women thought and felt and then wrote down in good prose and beautiful poety in the English Language" says Stopford. A. Brooke in his Primer of English Litarature. .... .... Page 3

2 Says J. H. Fowber in his Introductn to Nineteenth Century English Prose. Page 1. Introduction,

"Litarature has been defined as the best that has been thought in the world expressed in the best way.

3 "Watch what main currents draw the years," Tennyson.

వాఙ్మయ విజృంభణము ఉత్తమకావ్యోత్పత్తి ననుసరించి యుండునని స్పష్టమగుచున్నది గావున నిక కావ్యమనగా నేమో మనమిపుడు చర్చించి తెలిసికొన వలసి యున్నది.

ఈసందర్భమున ప్రథమమున నాంధ్రమున నలంకార గ్రంథము రచించిన విన్నకోట పెద్దన్న మహాకవియు, మధ్యయుగమున నట్టిదే గ్రంథమురచించిన బట్టుమూర్తియు, నిటీవల నాంధ్రవిజ్ఞానసర్వస్వము వ్రాయుచున్న కొమర్రాజు వెంకటలక్ష్మణరావు పంతులుగారును నేమిచెప్పిరో పరిశీలింతము :—

## విన్నకోట పెద్దన్న:— (14వ శతాబ్దము.)

### భావము.

చ. “సరళవిరాజదుచ్చరణశస్తము వర్ణము, వర్ణపంక్తి వి
స్తరము పదంబు తత్పదవితానము వాక్యము, వాక్యభేద సుం
దరతరమర్థ, మర్థ ఘనతత్త్వ విబుద్ధము భావము— 1 - 17

క॥ “బహిరర్థాలంబనమై విహరించు మనోవికారవిలసితమనుమీ।
విహితమగు భావమన; నదిమహివిజ్ఞానంబునా సుమతులంబరగన్ 1 - 18

క॥ “ఘనవిజ్ఞానంబాత్మకు। మననమునానే గలుగునట్టిమననమునకబ్బున్।
కనదింద్రియములచేతన్ వినగావీనులకునొదవు విషయప్రాప్తిన్ 1 - 19

చ॥ “అట్టిభావరుచిరసుప్రసన్నవిభవంబు రసంబొడగూర్ప నేర్చినన్॥ (1 - 17)

క॥ “నవరస విస్ఫుటకరణ। ప్రవణములగు సుచితరచితభావములెల్లన్।
వివిధ స్త్రీపురుషులయం।దవిరళముగ బొడముదెలియనగును గవీంద్రుల్. 1-20

### కవి.

క॥ “సమయజ్ఞుడు సమచిత్తుడు సమశబ్దార్థ ప్రయోగచతురుడు భావ।
క్రమరసపోషణరచనాకమనీయ ప్రతిభుడిల సుకవియనబరగున్. 3

కావ్యాలంకార చూడామణి జ్యోతిష్మతి ముద్రాక్షరశాల 1892.

## కావ్యము.

శా॥ కవిసంసిద్ధపదంబు భావరస విఖ్యాతంబు లోకోచిత
వ్యవహారంబు నుదాత్తనాయకము ప్రఖ్యాతంబు చతుర్వర్గ సం
భవసద్మంబును నైన కావ్యమిల నాపద్మోద్భవస్థాయిగా
కవిసంస్ఫూర్తియు దాత్మకీర్తియు దగం గల్పించు నెల్లప్పుడున్, 4- 4

మ॥ చతురశ్రోత్రిముఖాకరామృతపరీపాకంబు నందంబునై
క్షితిగావ్యప్రసరంబు వొల్చునిఖిల క్షేమంకరస్ఫూర్తితోన్ 3. 76

కం॥ ఛందోలంకారాదుల పొందెరిగిన నెద్దిలేక పొసగదు కవితా ।
సుందరతశక్తి యడియా సందు వడగ నెఱుగువాడె కవివరుడెందున్. 3-87

తే॥ శక్తి వెలిదైనకావ్యోక్తిసాధనంబు
లెల్ల జీకటి యింటిలో నిడినసరకు
లెన్ని బుతువులు గల్గిన నెట్లు పూచు
మహిమవసంతాగమము లేక మావిమోక. 3 - 88

## భట్టుమూర్తి - నరసభూపాలీయము. (16వ శతాబ్దము)

### కావ్యస్వరూపము

తే॥ ఇంక కావ్యస్వరూపంబు లేర్పరింతు ।
విగతదోషంబులును గుణాన్వితములధిక ।
లసదలంకార భావోపలక్షితములు ।
నైనశబ్దార్థములు కావ్యమన జెలంగు. 2 - 52


కం॥ తనువగుశబ్దార్థంబులు । ధ్వనిజీవము లంక్రియావితానము సొమ్ముల్
తనరుగుణంబులు గుణములు । ఘనవృత్తులు వృత్తులౌర కావ్యేందిరకున్. 2 - 53

[అలంక్రియావితానమనగా:—ఉపమాద్యలంకారములు - సొమ్ములు - హారాదులు - గుణములు - శ్లేషాదులును శౌర్యాదులును - వృత్తులు - కైశికిమొదలైనవి - వర్తనములును - ఇదియువలక్షణము - ఈవైదర్భ్యాదిరీతులు జాతిధర్మాదిరీతులువంటివి. ఈకావ్యసామగ్రి లోహసామగ్రివంటిది.] [ధ్వనియనగా 'చప్పుడు' గాదు. అది కావ్యము సుపాసింతుల్యమైన వైశిష్ట్యము.

## కో॥ వెం॥ లక్ష్మణరావుగారు.

## ఆంధ్ర విజ్ఞానసర్వస్వము.

"విశిష్టములైన శబ్దార్థములు కావ్యము" అనిన కావ్యలక్షణమందరు నొప్పుకొనిరో-కాని ఈ వైశిష్ట్యమెట్టిది యన్న ప్రశ్నమునకు నుత్తరమిచ్చునప్పుడు అలంకారికులలో మూడు తెగలుపుట్టెను. ఆ వైశిష్ట్యము కొందరుధర్మరూపమనియు కొందరు వ్యాపారరూపమనియు కొందరు వ్యంగ్యరూపమనియు జెప్పిరి ధర్మరూపమను వారిలో నొక 1 తెగవారు అలంకారములె ముఖ్యమనియు 2 మరియొక తెగగుణములే ముఖ్యమనియు వ్యాపారరూపమనువారిలో 3 నొక తెగవారు ఉక్తి వైచిత్ర్యమే అనగా మాటపొంపే ప్రధానమనియు 4 రెండవతెగవారు భోగకృత్యమే అనగా రసవిషయమైనవ్యంజన వ్యాపారమే ముఖ్యమనియు నిర్వచించిరి 5 వ్యంగ్యధ్వనివాదులతో గూడి ప్రాచీనాలంకారికులు ఐదుతెగలుగనున్నారని చెప్పవచ్చును పాఠకులసౌకర్యమున కీమతములనీక్రింద ముఖ వర్గీకరణము చేయుదము.



............ “అలంకార సంప్రదాయమువారి మతమును తరువాతికాలపు ఆలంకారికులంగీకరింపలేదు. అన్నిమతములను సమన్వయించుకొని యాధునికాలంకారికులు అలంకారములనుగురించి యీవిధముగ జెప్పియున్నారు. “ధ్వనియుత్తమకావ్యమునకు ప్రాణమువంటిది, అదిలేనిది ఉత్తమకావ్యమే కానేరదు. కావ్యమునకు నాత్మరసము. శబ్దార్థములు శరీరము. ఓజోమాధుర్యాది గుణములు శౌర్యాదికములవంటివి. అలంకారములు హారములవంటివి. రసము అంగి శబ్దార్థములంగములు మాధుర్యాదిగుణములెప్పుడును రసమును విడుచునవికావు. అనగా రసమున్నచోట నవియుండును. అవియున్నచోట రసముపుట్టును. అలంకారములట్టివికావు, ఇవియంగద్వారమున మాత్రమొకప్పుడు రసమును అభివృద్ధిచేయును. ఒకప్పుడుచేయకపోవచ్చును. రసము నుత్కర్షింపజేయునప్పుడు అలంకారములు కేవలము నుక్తివైచిత్ర్యపర్యవసాయిగ నుండును.”

ఈమతమును అప్పయ్యదీక్షితులువారు పండితరాజ జగన్నాథుడు మొదలగు ఆలంకారికులంగీకరించియున్నారు. కావున వ్యంగ్యార్థశోభితమైనధ్వని విశిష్టములైన శబ్దార్థములు ఉత్తమకావ్యమని మనకు తెల్లమగుచున్నది.

## కావ్యభేదములు.

ఇట్టిరమణీయార్థప్రతిపాదకములైన కావ్యములు మూడువిధములుగా నుండునవి

1 వాచ్యార్థము, లక్ష్యార్థము, గౌణార్థము-వ్యంగ్యార్థమునని యర్థవృత్తులు నాల్గు విధములుగా చెప్పబడినవి-చూడుడు-కావ్యాలంకారచూడామణి 4—60-65

కం॥ సంవ్యక్తము సరళంబును। నవ్యాజము నైనయర్థమగు ముఖ్యమనన్ 4-61

ఆ॥ “ఉపహానిముఖ్యమనోపేరమగు ... మరయలక్ష్యమనగ నతిశయిల్లు
గంగ యందనంగ గంగాతటంబును గలిమి జెప్పుజాలు కారణమున 4-62

కం॥ గుణసాదృశ్యంబునను। ల్బణమగు నర్థంబు గౌణఘనోతము కడుభీ
షణహరి యాన్నృపుడనదద్గుణమగు విక్రమము దెలియుదోచుటచేతన్. 4-63

ఆ. ముఖ్యలక్ష్య గౌణముల యర్థములదాటి యితరమర్థ మెచటనింపునొసగు
వ్యంగమందురి తెరపంబులు విరిసినా గమలవైరిపొలుపు గానబడుట. 4-64

## ధ్వని.

కం. పాకాదికృతవ్యంగ్య। వ్యాకీర్ణంబైనకావ్యమదియుత్తమమై
చెప్పబడు మధురార్థ। శ్రీకము ధ్వనియనెడు పేరను చే వెలువొందున్. 4-65

విన్నకోట పెద్దనార్యుడు కావ్యాలంకార చూడామణియందు క్రిందిపద్యములలో జెప్పి యున్నాడు.

"తే॥ అట్టి కావ్యంబు త్రివిధమై యతిశయిల్లు బవనిబద్యమయంబు గద్యాత్మకంబు
పద్యము మొప్పు ఛందోనిబద్ధమగుచు గద్యమయి యొప్పు వాక్యసంకలితమగుచు. (4-5)

కం. ఆపద్యగద్యకృతములు రూపకములు నాటకములు రూఢములగునా
రూపకము చంపూకావ్యత బ్రాపించును నాటకములు బహుళములరయన్ (4-6)

తే॥ పద్యగంధంబు కావ్యంబు సంస్కృతమున బ్రాకృతంబున నాశ్వాసభాసురంబు
నాటకములెల్ల నంకసనాథకములు గద్యముచ్ఛ్వాసలంబకాంకంబయుండు. (4-7)

మ॥ కమనీయంబగు గద్యపద్యమయమై కావ్యంబు, గద్యంబునా
నమరుం బాదనియంత్రణానియమవిన్యస్తప్రశస్తాగమై
రమణీయాంఘ్రిచతుష్టయస్ఫుటవచః ప్రాసాభిరామంబు పద్యము. (7-25)

తే॥ అట్టి కృతమైన కావ్యత్రయంబు గద్యపద్యవిమిశ్రసంపాద్యమందు
నగరముఖ్యప్రసిద్ధవర్ణనములచేత బరగనదియును భవ్యప్రబంధమనగ".

పాదములు, గణములు, యతి, ప్రాసము మొదలగు నియామకములు గల్గి ఛందశ్శాస్త్రప్రతిపాదితమై మనోహారకమైన కావ్యరూపము పద్యాత్మకము. అట్టి నియామకములు లేక ప్రశస్తశోభితమై వెలసినది గద్యరూపము. ఉభయమిశ్రితమైన కావ్యములు వాని స్వభావము బట్టి చంపూకావ్యములనియు, నాటకములనియు వ్యవహరింపబడు చున్నవి.

పద్యకావ్యములు, మహాపురాణములు, పురాణములు, ఇతిహాసములు, మహాప్రబంధములు, ప్రబంధములు లోనగు పెక్కునామములతో వెలయుచుండును. కొన్ని కథావస్తువును బట్టియు, మరికొన్ని వానియందు గోచరించు రచనా విశేషములను బట్టియు నానానామములతో వ్యవహరింపబడుచున్నవి. ఉత్తమగ్రంథములను రచించిన మహాకవులందరును, ఏభాషయందైనను కావ్యము రచించినను, తమ కావ్యములను పాదగణాదుల ఛందోనియమములను బాటించుచు నేదోయొక విధమున పద్యవైఖరినే విశేషము ఆదరించుచు వచ్చిరి. ప్రపంచమునందుత్తమకావ్యకన్యకలు సాధారణముగా పద్యరూపముననే దాల్చి వెలయుటచేత కవిత్వమహాకళకు పద్యరూపమే నైసర్గికమనియు, పద్యసరణియే జీవనమార్గమనియు, కొందరు తలంచుట గలదు. కాని యది గొప్ప పొరపాటు. విలువగు పద్యవైఖరి యనునది కావ్యకన్యక విలాసార్థము ధరించిన వస్త్రమువి

శేషమాత్రమగునుగాని వేరొకటికానేరదు. పద్యశైలిపొంతకుబోక మహాకావ్యముల రచించిన మహాకవులనేకులుగలరు. కళాజ్ఞానవిహీనులయి, తమరచనలకు పద్యవేష మొసంగుటకు పలుతెరంగుల పాట్లుపడి, నాల్గుముక్కలనేరి గణప్రాసాదులతో గొట్టుకొనుచు ఛందోనియమముల బాటించితిమనుకొనుచు నేదోయొక విధమున తడకల్లెడి వేషధారులెన్నటికిని కవులుగాజాలరు. నక్కకు దేవలోకమెక్కడన్నట్లు వేషధారులీ కవిరాజ్యముచెంత జేరుటకైన నర్హులుకారు. కత్తి చేతబట్టినంతమాత్రమున పిరికిపంద మహాశూరుడగునా? గౌనుదొడగిన పేదరి సట్టభద్రుడగునా? కళాప్రవీణులకు కళాభేదముల ననుసరించి వేర్వేరుదుస్తులను లాంఛనములును ధరించవలసిన నిర్ణయమున్నది. పాదగణాదియుక్తమైన పద్యస్వరూపధారణము మహాకావ్యనిర్మాణ దక్షుల లాంఛనమని యార్యులనిర్ణయము.1 ఆయుడుపుల ధరించినంతమాత్రముచే వేషధారులకు కవితాశక్తి లభింపజాలదు.2 ఆలాంఛనముల ధరింపకున్నను కవిరాజులకు కవిత్వసంపదయందుగాని కళానైపుణ్యమునందుగాని లోపమిసుమంతయేనియు గలుగబోదు.

---

Sir Philip Sidney:—'Apologie for Poetry'–Page 12. (Shuckburgh's Edition Cambridge University Press) says:—

"For indeed the greatest part of poets have apparalled their poetical inventions in that numbrous kind of writing which is called verse: indeed but apparalled, verse being but an ornament and no cause to Poetry, since there have been many most excellent poets that never versified, and now swarm many versifiers that need never answer to the name of Poets..............................It is not riming and versing that makes a Poet—no more than a long gown makes an advocate........Delightful teaching........ must be the right describing note to know a Poet by. Although indeed the Senate of Poets have chosen verse as their raiment, meaning, as in matter they passed all in all, so in manner to go beyond them not speaking (table talk fashion or like men in a dream) words as they chanceably fall from the mouth but paying attention to each syllable of each word by just proportion according to the dignity of the subject.

2. చూడుము-విన్నకోటపెద్దన్న-కావ్యాలంకారచూడామణి- 3 - 87 3 - 88

సర్ ఫిలిప్ సిడ్నీ మొదలగు పాశ్చాత్య విమర్శకుల యభిప్రాయ ప్రకారముగ పెద్దనార్యుని కావ్యనిర్ణీకరణ విధాన ప్రకారమును కావ్యరూపమేదియైన గావచ్చును గాక యము, రమణీయార్థ ప్రతిపాదకత్వమే కావ్యమునకు ముఖ్యలక్షణమనియు స్పష్టమగుచున్నది. మహాకవుల గద్యరచనలు "1ఛందోనియమము లేని పద్యములును, రాగతాళములు లేని సుందరమధుర గీతములు"నియు నిస్సంశయముగా చెప్పవచ్చును. అట్టియుత్కృష్టలక్షణయుక్తమైన వచనరచనల సంఖ్య బహుస్వల్పము. సర్వసాధారణముగా వచనకావ్యములు పద్యకావ్యములంతటి ప్రాశస్త్యము నందజాలినవికావు. "వచనకావ్యముల ప్రయోజనము వేరు. పద్యకావ్యములరుచి వేరు. దేనియుపయోగము దానిది. దాని సౌలభ్యము దీనికిరాదు. దీనిసొగసును సొక్కును దానికిరావు. ఒకటి దేహపుష్టికి మాత్రమైన కేవలాన్న భోజనము. రెండవది షడ్రసోపేతమైన రాజులవిందుభోజనము మనస్సులోపుట్టిన యభిలాష స్వాభావికముగ ననాయాసముగ జెప్పుటకు వచనమనుకూలించునట్లు పద్యము సహకరించదు. గణయతి ప్రాసాది ఛందోనియమ యుక్తముగ నట్టి భావప్రకటనము సులభసాధ్యముగాదు. గ్రాంథిక గ్రాంథిక పద్యరచనము పద్య కావ్యోద్దేశ్యమును మరచుటయే......ఆంగ్లభాషలో "వచనరచన" మనియర్థమిచ్చు 'Prose' 'ప్రోజ్' శబ్దము యొక్క విశేషణ రూపమైన 'Prosaic' 'ప్రోసేయిక్' అనుమాటకు రసహీనము - నిస్సారము - సామాన్యము ననియర్థము". 1 అందువలన పద్యకావ్యముల ప్రాముఖ్యత వచనకావ్యములకు లేకుండెనని యూహింపదగియున్నది.

ఈవిధమున వాఙ్మయమునందు మొత్తముమీని ద్వితీయస్థానము నలంకరించుచున్నను గద్య వాఙ్మయమనేక శాఖలు గలిగి వర్ధిల్లుచున్నది. మతవిషయములు, తత్వశాస్త్రములు, కళలు, దేశచరిత్రాంశములు, ప్రకృతిశాస్త్రములు, యాత్రాచరిత్రలు, నానాదేశ సాంఘిక మర్యాదలు జీవచరిత్రములు, వినోదికథలు మొదలగు సమస్తాంశములగూర్చి కళాదక్షులచే రచింపబడి నట్టియు, రుచిరార్థయుక్తమైనట్టియు గద్యసారస్వతమెల్ల వచనవాఙ్మయ మగును. భావవిశేషముచేతను, వానినివ్యక్తీకరించు రచనానైపుణ్యముచేతను పాఠకులకు ప్రమోదము నొసంగుచు ప్రయోజనకారులగుటకు అందలివాక్యములును, వాక్యాళియందలి పదములును జాగ్రత్తగను, చక్కగను, అద్భుతముగను

అంధ్రసాహిత్య పరిషత్పత్రిక - 4వ సంపుటము - 38 పుటలో మ॥రా॥రా॥ కూచి నరసింహము పంతులుగారి వ్యాసము.

సకలురగు కళాకారులచే వింపుగ, సొంపుగ, కూర్పబడవలయును. శైలివిశేషమున పాఠకుల మానసములందు విస్మయ ప్రమోదముల నుద్భవింపజేయుట యెవ్వరికిని సాధ్యము కాదు. పాఠకులను శ్రోతలను రచనా సామర్థ్యముచే తమ ధోరణికి లాగుకొని పోజాలిన వారందరును వందనీయులు. ఏదేనియొక యంశమును గూర్చి మనోగతాభిప్రాయములను వ్యక్తీకరించుటకై గ్రంథకర్తలచే నుపయోగింపబడిన పదసముదాయమునకు శైలియను పేరు1. స్వభావోన్మీలితములైన చిత్రగతులతో రాజిల్లు శైలిగల్గి వెలయని పక్షమున వచన గ్రంథములు వాఙ్మయమున గణన నొందజాలవు. గృహనిర్మాణమునకు వాస్తుశాస్త్రవిజ్ఞాన సాధకము లెంత యవసరమో, ఉత్తమకావ్యనిర్మాణమునకు రచనాకౌశల నైపుణ్యముగూడ నంతయవసరమే యని గమనింపవలయును. మానవస్వభావశీలాదుల నిరూపించు మహాకవులలో ప్రకృతి విశేషముల ప్రతిబింబింపజేయుటయు, లోకాభ్యుదయహేతువులైన నీతిమార్గముల నుపదేశము సేయుటయు, చమత్కార రచనచే పాఠకులకు ప్రమోదము నొసంగజేయుటయు, జీవనసమస్యల నుత్పాదించి వాని నివృత్తి మార్గముల గోచరింపజేయుటయు, సమస్తవిధముల విజ్ఞానాభివృద్ధి గావించుటయు ఆ నగునవి వాఙ్మయ వ్యాపారములనియు ముఖ్యప్రయోజనము లనియు, విమర్శకులు తెలుపుదురు.



## రెండవ ప్రకరణము



### ప్రథమమున పద్యకావ్యములేల వెలసినవి?

ప్రపంచమునందే దేశీయులు వాఙ్మయపరిణామక్రమము పఠించినను, ఏజాతిసాహిత్యపు విజృంభణ విధానమును పరిశోధించినను, ప్రాచీనులెప్పుడును మున్ముందు పద్యాత్మకమునకే గడంగిరి కాని వచనరచన కుత్సహింపలేదని విశదమగుచున్నది. ప్రథమమున శ్లో

1. 'గద్యరచన—శైలి' అను విషయమును గూర్చి మ||రా||రా|| అచంట సూర్యనారాయణ శాస్త్రిగారు వ్రాసిన వ్యాసము — ఆంధ్రభారతి 5వ సంపుటము 230వ పుట.

కావి రూపములుగల పద్యకావ్యరచనమైన కొన్నియుగములకు పిదపగద్యరచనకు గడంగినను ఆగద్యగ్రంథములు పద్యరచనల యంతప్రజారంజకముగను గౌరవదాయకముగను పరిగణింపబడక, కాలమునందు వలెనే ప్రాముఖ్యతయందుఁగూడ ద్వితీయ స్థానమునే గ్రహించుచు వచ్చినవి. సంఖ్యయందును, కవితాప్రాశస్త్యమునందునుగూడ ప్రాచీన వచన రచనలు విశేషముగ గణనకు రాలేదని నిరూపించుటకు ప్రాక్ప్రతీచీ వాఙ్మయముల పరిణామ విధానమును సంగ్రహముగ పరిశీలింతము.

—గ్రీకువాఙ్మయము.—

పాశ్చాత్యవాఙ్మయములలో నతిప్రాచీనమైన గ్రీకువాఙ్మయమునందు మొట్టమొదట 'హోమరు' మహాకవి 'ఇల్లియడ్' అను మహాకావ్యమును రచించినాడు. అత్యుత్కటమైన 'ఒడాయిసాను' మరొక మహాకావ్యము. అనంతరము 'మసేయస్' 'హీసియాడస్' అనుకవులు గు[illegible]తమకావ్యములను పద్యరూపమునందే రచించిరి. పిమ్మట 'అర్కిలకస్,' 'లీనస్' అనుకవులు లఘుపద్యరచనలను లిఖించి భద్రపర[illegible] కేవలము పశుప్రాయులుగనుండిన ఆదికాలప్రజల నుద్ధరించిరి. ఆమహాకవులు వాక్చాతుర్యమును గోరిన జనులు విజ్ఞానవృద్ధిఁ గాంచుచు నాగరికులుగా నొప్పిరి. తీబ్సునగరమును కట్టుటకు కావలసిన శిలాజాలమును 'ఆంఫియాను' కవిరాజు తనవాఙ్మహిమచే కదలించి తెచ్చెనని చెప్పుదురు. స్థావరములును, నిర్జీవములునైన శిలలు సహితము అతని కవిత్వప్రభావముచే కాలుచేతులువచ్చినట్లు కదలి దుడదుడపరుగు లిడుచుబోయి కట్టబోవు పట్టణమును జొచ్చెనట! 'ఆర్ఫియసు' మహాకవిగూడ తనవాఙ్మాధుర్యముచేత మృగపక్షిజాతులను సహితము సమ్మోహింపజేసెనట. ఇక మనుష్యులమాట చెప్పవలసినదేమి?

ప్రాచీన రోమక వాఙ్మయమునందును ప్రథమకావ్యము 'లియ్యస్ అండ్రోనికస్' అనుకవి వలనే పద్యరూపమునందే రచింపబడెను. ఇటాలీ వాఙ్మయమున 'డాంటి' 'బొకాచో' 'పెట్రార్కి' అనుకవులు తమకావ్యములను పద్యవైఖరినే రచించిరి. ఆంగ్లభాషయందుఁగూడ ప్రథమకవులగు 'గవరు' 'ఛాసరు'లనువారు తమ గ్రంథముల పద్యకావ్యములుగానే రచించిరి.

హోమరు తరువాత బహుకాలమునకు గ్రీసుదేశమున నుద్భవించిన తత్వశాస్త్రములు సహితము ఆయా కృతికర్తలచే పద్యరూపముననే రచింపబడినవి. 'థేల్సు', ఎంపి

---

1. Page 3. 'Apologie for Poetry' by Sir Philip Sidney.

డాకిల్సు,' 'పార్మెనీడ్సు,' అనువారలు ప్రకృతిశాస్త్ర విషయములను, 'పైతాగరసు,' 'ఫొసిలీడ్సు' అనువారలు నీతిశాస్త్ర విషయములను 'టిర్ట్యసు' అనునతడు యుద్ధతంత్రమును, 'సోలను' రాజనీతిని పద్యరూపముననే రచించిరి. ఆవెనుక చాలాకాలమునకు 'హిరాడొటస్' ప్రముఖులు చరిత్రములను, 'అరిస్టాటిలు' తత్త్వశాస్త్రమును, విమర్శగ్రంథములను, 'ప్లేటో' సంవాదరూపమయిన తత్త్వశాస్త్రమును వచనకావ్యములుగా రచించిరి.

నాగరికత యెట్టిదో యెరుగని పశుప్రాయజాతులలో సహితము కవులున్నారు. కావ్యములున్నవి. కవులుపూజింపబడుచున్నారు. అట్టిచో నాగరికతనందిన దేశములమాట చెప్పబనియేమి? పాశ్చాత్యఖండములలోను కవులను మహాకవులను "దివ్యదృష్టి గల మహాత్ములు," "జ్ఞాననేత్రవిభాసి", "కావ్యస్రష్ట" "కవిబ్రహ్మ" అని యర్థమిచ్చు Bard - (బార్డు) Vates -(వేటీసు) Poet పోయెట్, Prophet (ప్రోఫెట్) Seer (సీర్) మొదలగు పెక్కు గౌరవ నామములతో పూజించుచున్నారు.

'బాబా ఆదాము' అనునాతడు తన ప్రియపుత్రుడైన 'హాబెలు' చనిపోయినప్పుడు దుఃఖావేశమున పలికిన పలుకులు అప్రయత్నముగా ఛందోబద్ధమైన పద్యరూపమునే దాల్చి ఆరబిక్ వాఙ్మయమున కాదిభూతమాయెను.

ఈవాఙ్మయములన్నిటిలో సంస్కృతవాఙ్మయము కడుప్రాచీనమయినదని నిర్వివాదాంశము. ఇందును సంపూర్ణమైన శ్లోకరూపముననే ప్రథమకావ్యములవతరించినవి. తరువాత పెక్కుశతాబ్దములు గడచిన వెనుక నచ్చటచ్చట వచనరచనలు బొడసూపినవి.

ఇట్లు ప్రాచ్యప్రతీచీవాఙ్మయ ప్రపంచమునందు ప్రథమమున పద్యకావ్యములే వెలయుచుండుటయును, తరువాత బహుకాలమునకు గాని వచనరచనలు పొడచూపకుండుటకును కొన్ని హేతువు లగుపడుచున్నవి. మనయాంధ్రవాఙ్మయమునకును సంస్కృతవాఙ్మయమునకును సంబంధము విశేషముగా గలదుగావున సంస్కృతమున నిట్లుండుటకు హేతువేమియని చర్చించిచూతము

విశేష పరిశ్రమగోరకయే సమస్తమును సమకూర్పజాలెడి మేటిసారముగల యీ ఆర్యభూమియందు నివసించుటచేత ప్రాచీనార్య జాతులవారికి భక్తి మొదలగు స్వ

హిక వ్యాపారముల కోలాహలంతయు లేకుండెను. అందు మేధావులగు మహాఋషులకు ప్రపంచ వ్యాపారముల చింత లేకపోవుటచేత వారికాముష్మికచింత యధికమయ్యెను. మహనీయ ప్రకృతిశోభాభాసమానములగు పుణ్యప్రదేశములయందు నివసించుచు, తత్పరిసరపరిచితులై యామహనీయులు ఉషఃకాల ద్విజ కుటుంబములట్లు వసంతకోకిలల వందమున సమ్మతసారము వర్షించు నత్యంతమధుర గీతములనెలుగెత్తి పాడజొచ్చిరి. మహావైభవోపేతుడై దివరాజు ప్రాగ్దిశనుదయించు శోభను తిలకించినపుడును, షోడశకళాపరిపూర్ణుడై పండువెన్నెలలచే విశ్వమున కపూర్వ రమణీయత నొసంగుచు సకల జనాహ్లాదకరుడగు శీతకరుని దివిపరికించునపుడును, విశ్వవిభుమందిరవీధిం బఱచిన నవరత్నరాసులలోయనన మిణుకుమిణుకు మెరయు నక్షత్రకోటులం దలయెత్తి చూచినపుడును, సమస్త సృజ్యసస్యాది యోషధీచయ సంపోషణమున కాధారమైన వర్షాగమున మేఘములంగనుంగొని నపుడును, మహాబలసంపదచే సమస్తముం దూలగొట్టు వాతూల ...ములను, గర్భ నిర్భేదము గావించు నురుముల యాటోపముతో విలాసభరితమైన మిఱుమిట్లు గొలుపు సౌదామినుల వింతవిన్యాసములను వీక్షించినపుడును, అస్పష్టమంజుల నాదములతో బారెడి నానానదిచయము గంభీరస్థైర్యస్వరూపములగు పర్వతప్రదేశముల నదలి నిరంతర జీవనప్రవాహములచే నుల్లసిల్లుచుండు నదులంగూడి ప్రవహించి ప్రవహించి గాంభీర్య నిధియగు సాగరవల్లభునితో సంగమించుట సందర్శించినపుడును, ఇంకను ఇట్టి యసంఖ్యప్రకృతి వైచిత్ర్యముల నేత్రపర్వముగ కనుగొనినపుడు విస్మయానందములు తరంగములై ముంప నామహాఋషు లవియన్నియు దేవతాలీలలనియు, ఈశ్వరుడాయా రూపముల తమకు ప్రత్యక్షమై దర్శన మిచ్చుచున్నాడనియు తలంచి వానియధిష్ఠానదేవతలను వేయివిధముల ప్రస్తుతింపజొచ్చిరి. భక్తిపారవశ్యముచేత నామహాత్ముల మానసములనుండి వెడలిన స్తోత్రవాక్య రత్నములు వాల్మీకుని శాపవాక్యమువలెను, 1 అప్రయత్నముగ శ్లోకరూపమునసే దాల్చినవి. ఆవాక్యరత్నము

1 రామాయణ కథారంభముననున్న క్రౌంచమిథున వృత్తాంతము భాస్కర రామాయణము బాలకాండ 6—10, 16, 17 రచనలలో వర్ణింపబడినది. వాల్మీకి తనశిష్యుడగు భరద్వాజుని వెంటనిడుకొని తమసా నదికేగి "యాపుణ్యవాహిని నవగాహంబుచేసి వెడలి ...లునంబడు వేడల

క॥ అంచితగతిదత్తటమున క్రౌంచంబులు రెండులీల గ్రాలుచునుండం।
బొంచియొకశబరుడందొక । క్రౌంచము బడనడచె రక్తకణములు దొరగన్,

[illegible] ప్రతిపదపదపడచే తరువాత తరములవారికి పాఠయోగ్యములయ్యెను. కాలముగడచిన [illegible] వానిపవిత్రత యతిశయింపసాగెను. ఋగ్యజుస్సామాథర్వణ వేదములీ తీరునచే [illegible]బడినవి. పరిసరస్థితుల ననుసరించి చలించినమానసములుగల మహాత్ములు ప్రా[illegible] [illegible]ములందు, స్వప్రయత్నములేని మహదావేశబలముచే రచించిన రచనలన్నియు [illegible] శ్లోకరూపముననే దాల్చినవి. వేదములలో గద్యప్రయోగము [illegible] [illegible]ము

---

[illegible] మున రక్తము వెడలగ బొరలెడితనవిభుని జూచి పొడమినవగతో
[illegible]వినిజాపోవుచు। కరమువిషాదించు క్రౌంచిగనుగొని కరుణన్.

[illegible] వాల్మీకియదికరో[illegible] సంఘటిత నటి[illegible] ప్రకటియగుచు నిషాదుం
[illegible]

శ్లో॥ మానిషాదప్రతిష్ఠాంత్వమగమశ్శాశ్వతీస్సమాః।
యత్క్రౌంచమిథునాదేకమవధీః కామమోహితమ్.

క॥ [illegible] పాతకుడ యోరినిషాదుడ క్రౌంచయుగ్మ మిం
[illegible] పంచొక పక్షినీల్గ ని
[illegible] మేలచంపితటు గావున నీవును [illegible]
[illegible] గడునుగ్రిత నమ్మనిబలెక్కి [illegible].

[illegible] వాల్మీకుల [illegible]రములు మితసమవ[illegible]
[illegible] శ్లోకంబయి జగతిబడగె సుశ్లోకం[illegible]

[illegible] దృగ్జానింజూచి [illegible]
[illegible] శ్లోక[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible] ప్రయుంచమున,

ఈవేదపఠన మత్యంత ప్రముఖమైన వైదికకృత్యముగా నెంచియాముష్మిక చింతాపరులైన ప్రాచీనద్విజసత్తములు తాము వేదముల పఠించుచు, తమపుత్రులచేతను శిష్యులచేతను వానిని పఠింపచేయుచు, భగవదారాధన విషయమున తమజీవితముల ధారవోయుచు, ఈశ్వర ప్రీతికరముగ యజ్ఞయాగముల నిర్వర్తించుచు కాలముగడుపుచుండిరి. శతాబ్దములు గడుచుకొలదిని యజ్ఞనిర్వహణవిషయమున బ్రాహ్మణుల కాసక్తి యుడిగియుండసాగెను. ఆనిర్వహణతంత్రము కాలగతిచే సంక్లిష్టముకాజొచ్చెను.

---

క॥ భూమిని స్వప్రచించిన రామాయణమా వసుంధరాదికర్తృకగం
నామక రాకరచితి ముగ్ధామసుధాధామ తారకంబై వెలయున్,
అరిపరిధి బ్రహ్మాయంత్రప్రీతుడంయ్యో.

ఈయితిహాసమతిచిన్నదైనను ఇందలి భావము లతియుత్కృష్టములు. కావుననే యిది రామాయణ మహాకావ్యమునకు శిరోభూషణమై భాసిల్లుచున్నది. ఇందు ప్రపంచ సత్యభావమును, రమణీయార్థ ప్రదములగు రచనలచే దానిసత్యముగ ప్రతిబింబింప జేయుటయే పరమార్థముగాగల కవిత్వ ప్రపంచలక్షణమును చక్కగనిరూపించబడినవి. ప్రపంచము సంభవించెడను పాతకులకారణముగ సాధుల బాధించుటయు, సమస్తప్రాణులయం దపారకరుణ వహించు వాల్మీకుని యట్టివర మతపోధనులకు నట్టియకారణ సాధుబాధ కనులారగాంచి నపుడు కలిగెడి శోకావేశమును, తదుద్రేక ప్రాబల్యముచే వెడలెడి వాక్యము లప్రయత్నముగ ఛందోబద్ధములై కవిత్వశ్రీ విరాజితములగుటయు, సత్యవాక్కుల యనంతమహిమమును, పరహింసాపరాయణులైన పాపాత్ములాపాపఫలము ననుభవించుటయు నిందుముఖ్యముగ నున్నవి. సమస్తవాఙ్మయసారము నిందు స్పష్టీకరించి యున్నది. ఇట్టిరీతిగ వాల్మీకి మహామునియట్టి మహాత్మునిచే నారదయాజ్ఞాపించి, విశ్వమున నన్నికాలము మానవులచే పఠింపబడు మహాకావ్యముల వ్రాయించుచుండెను. కనుకనే యిట్టిపవిత్రగ్రంథములు దైవప్రేరితములు - దైవదత్తములు - పవిత్రములు - అనతిపరాజ్ఞాపితములు - అత్యంత పూజనీయములనై యొప్పుచున్నవని మనమియుతిహాసమువలన దెలిసికొనుచున్నాము.

1. Tragic Fact.
2. Universal Sympathy.
3. Emotion,
4. Expression.
Poetry.
5. Truth Omnipotent.
6. Nemesis.

యాగతంత్ర విధానముల బోధించు గ్రంథములవసరము లయ్యెను. అప్పుడే బ్రాహ్మణములు రచింపబడినవి.

బ్రాహ్మణము లావేశబలముచే పద్యరూపమున రచింపబడిన గ్రంథములుగాక విశేషమనుష్యప్రయత్నముచే గద్యరూపముననే యవి రచింపబడినవి. ప్రాచీన హైందవార్యుల ప్రథమ వచన రచనలీ బ్రాహ్మణములే. వేదములకును యజ్ఞతంత్రమునకును గలపరస్పర సంబంధమును విశదీకరించుటయే వీని ప్రయోజనము. వేదములు మహాకవిరచితములు. బ్రాహ్మణములు పురోహిత విరచితములు. అవిశ్లోకరూపమున వెలసినవి. ఇవివచనరూపమున వ్రాయబడినవి. వేదభావములు స్వచ్ఛములు - స్వాభావికములు - సులభగ్రాహ్యములు - బ్రాహ్మణములభావములు స్వాభావికములుగావు. కఠినగూఢములు. అవిమంత్రములు. ఇవితంత్రములు. అందుకే వికల్పిత విశేషములు పెక్కుగలవు. ఇందట్టివిలేవు. వేదములతి మధురములు. బ్రాహ్మణము మొత్తముమీద నిస్సారములు. 1

ఇట్లు పద్యరూపమునగాని గద్యరూపమునగాని వెలసిన వాఙ్మయమును గ్రంథస్థముగావించుటకు ప్రాథమిక యుగములలో జనులకు సాధనములు లేకుండెను. ఉత్తమభావములుగల రచనలను మనుజులు సులభముగా జ్ఞప్తియుంచుకొనుటకును, రాబోవు తరముల వారికి వానిని వ్యాపింపజేయుటకును, వారిభావములెంత సంక్షిప్తముగా తెలిపిన నంత సౌకర్యముగా నుండెడిది. పత్రములు, గంటములు, అక్షరములు, వ్రాత మొదలగునవి మనుష్యులకు తెలియని యాదికాలములలో నుత్తమరచనలకు సంక్షేపశీలత ప్రధానలక్షణము. సాధారణముగా మనోభావములను గద్యరచనలయందుకంటె శ్లోకములు మొదలగుపద్యరచనలయందిమిడ్చి సంక్షేపముగా వ్యక్తముచేయుట కవిరాజులకుసులభసాధ్యమగుట చేతను, గద్యములకంటె పద్యములే నిస్సంశయముగా శ్రావ్యములై గానయోగ్యములై నవరసభరితములై [illegible] పరిపూరితములై తనరారుచుండుటచేతను ఆకాలములో సమస్తశాస్త్రములును, వాఙ్మయమును ఛందోబద్ధమైన శ్లోకరూపముననే రచింపబడుచు సమస్తజనసమాదరణీయములై యొప్పుచుండెను. కవులవతారపురుషులనియు, సకలవిద్యాస్వరూపిణియైన సరస్వతి వారినావేశించి, పలికించి ప్రసాదించిన కావ్యములు దైవదత్తములనియు ఎల్లవారు భావించి గౌరవించుటచేత విద్వాంసులు కవితాలబ్ధికై పాటుపడినట్లు గద్యరచనలకు పాటుపడకుండిరి. అందుచేతనే వైదిక వాఙ్మయమున వచనరచనలు బహుస్వల్పముగా గానవచ్చుచున్నవి.

1 A. A. Macdonell History of Sanskrit Literature Page ౩౫,

క్రమముగ కొన్ని శతాబ్దములు గడచిపోవంబోవ భాషయందును, భావములందును పెక్కు మార్పులు పొడచూపసాగెను. వేద, మత, నైతిక, తంత్ర, సాంఘిక సాంప్రదాయాదులగు నానాశాఖల విజృంభించిన పూర్వవాఙ్మయము పాఠకులకు సుబోధక మగుటకు వ్యాఖ్యానము లవసరము లయ్యెను. కాలక్రమమున నీవ్యాఖ్యానముల సంఖ్య యమితమగుచు వచ్చుటచేతను పవిత్రములైన సమస్త శాస్త్రముల విజ్ఞానమును విద్వద్ద్విజకుటుంబముల కగత్యమగుటచేతను, వీనిని సంక్షిప్తపఱచుటకు సాధనముల నన్వేషించుట మిగుల యావశ్యక మయ్యెను. ఈయుగముననే సూత్రములు రచింపబడినవి. సూత్రములతి సంక్షిప్తములు. సమస్తవేదశాస్త్రాదుల సారము నిందుస్ఫటికీకరింపబడినదని చెప్పవచ్చును. ఇవి శ్లోకరూపమున గాక వచనరూపముననే రచింపబడుట గమనింపవలసిన విషయము. రచనయందొక్క యక్షరము తగ్గినపక్షమున తమకు పుత్రజననమైనట్లు సంతసించుచు నీసూత్రకారు లతిప్రయత్న ప్రయాసములతో నీసూత్రముల రచించిరని చెప్పబడినది. బహుసంగ్రహశీలములగు నీసూత్రములు కాలక్రమమున వ్యాఖ్యాన సాహాయ్యములేక పాఠకులకు బోధపడక పోవుటచేత వీనిపైమరల వ్యాఖ్యానములు గావలసివచ్చెను.

మరియు నాగరికత వృద్ధియగుకొలది భూర్జపత్రములపైని, తాళపత్రములపైని, పూర్వవాఙ్మయమును సూత్రవ్యాఖ్యానాదులును లిఖింపబడి భద్రపఱుపబడుట కవకాశములు గల్గెను. పూర్వసంస్కృత వాఙ్మయములో యజుర్వేదమునందును, అథర్వణవేదమునందును, అరువంతుల నొకవంతు గద్యరచన లగుపడుచున్నవి. బ్రాహ్మణములు వచనరచనలే. తరువాత సంస్కృతవాఙ్మయములో సూత్రములును, వానివ్యాఖ్యానములును వచనరచనలయియున్నవి. మరియు సర్గాంతములయందును, ఇట్లే దృశ్యప్రబంధములలో నచ్చటచ్చట పాత్రముల వాక్యములలోను వచనరచనలగపడుచున్నవి. కొన్నిప్రాచీనగాథలును కథాసరిత్సాగరము మొదలగు కథలపుస్తకములుగూడ సంస్కృతమున శ్లోకరూపముననే రచింపబడిన సందర్భమును బట్టిచూడ సమస్తమతశాస్త్రసాంఘికసాంప్రదాయ రూపకమైన సమస్త వాఙ్మయమును శ్లోకరూపముననే రచింపబడుట యాశ్చర్యకరముగాదు.

శతసహస్రసంఖ్యలుగల గ్రంథములనే రాజిల్లు [illegible]
వం[illegible] శ్లోక [illegible] శతాబ్దములు గడచునప్పటి [illegible]

యున్నవి. తరువాత దండి దశకుమారచరిత్రను, బాణభట్టు కాదంబరిని, సుబంధుకవి వాసవదత్తను గద్యగ్రంథములుగా రచించిరి. పంచతంత్రహితోపదేశములు మొత్తముమీద గద్యరచనకే చేరునని భావింపవచ్చును.

సంస్కృతభాష తనప్రాబల్యమును కొద్దిగనో, గొప్పగనో, సమస్తభాషలపైని వాఙ్మయములపైని విస్తరింప జేసినది గనుకనే దేవభాషయని ప్రఖ్యాతిగాంచినది. అట్టి భాష సాహాయ్యమును విశేషముగా గొనిన హైందవభాషలలో మనమిచట ముఖ్యముగా నాంధ్రమును చేకొనవలసియున్నది.



## మూడవప్రకరణము.



### ఆంధ్రప్రశంస.

ఉ. "తల్లిసమస్తభాషలకు దైవతభాషయ; దేశభాషలన్
పిల్లలలోన నాంధ్రియను పేరిటిదొంతయు ముద్దులాడి తా।
ట్టల్లజుడాదరించిన కతంబున బల్కులగుల్కు మీరి య।
ల్లల్లనదక్కు నక్కసెలియండ్రకు నెక్కుడు కీర్తి చేకొనెన్॥

ఆంధ్రప్రశంస ఐతరేయ బ్రాహ్మణమునందుగూడ కానవచ్చుచుండుటచేత నాంధ్రజాతి బహుప్రాచీనజాతిగా గన్పట్టుచున్నది. ఆంధ్రదేశము దండకారణ్యప్రదేశములలోనిదనియు, పురాణపురుషుడగు శ్రీరాముడు భార్యాసోదరసమేతుడై యీ ప్రాంతికివచ్చి యరణ్యవాసముచేసి పుణ్యభూమిగా జేసెననియు పామరజనులు విశ్వసించుటయేగాక విద్వాంసులగు నవీనచరిత్రకారులుకూడ సిద్ధాంతముచేసి యున్నారు. హైందవార్యులు భరతభూమి నాక్రమించి స్థిరనివాసము లేర్పరుచుకొని మతవిషయములను గూర్చి గ్రంథములు వ్రాయునంతటి నాగరికులైన వేదయుగమునాటికి ఆంధ్రులాటవికులైయున్నట్లు ఐతరేయబ్రహ్మణమునందుల్లేఖము గావింపబడియున్నది.1 మహాభారత

1. ఆంధ్రులచరిత్ర - ప్రథమసంపుటము. 17 - 20.

మునందు పెక్కు-చోట్ల కళింగాంధ్రముల ప్రశంస గాననగుచున్నది. తరువాతసంస్కృత గ్రంథములలోగూడ నాంధ్రదేశమునుగూర్చి తరుచుగా విననగుచున్నది. చంద్రగుప్త చక్రవర్తి యాస్థానమున గ్రీకురాయబారిగనుండిన మెగాస్తినీసు వ్రాసిన వ్రాతలనుబట్టి ఆంధ్రరాజ్యము మహోన్నత దశయందున్నట్లును, ఆంధ్రరాజ్యమునందప్పుడు ముప్పది దుర్గములును, లక్షకాల్బలమును, రెండువేల యాశ్వికులును, వేయియేనుంగులునున్నట్లు తెలియుచున్నది. ప్లినీయను గ్రీకుచరిత్రకారుడు ఆంధ్రరాజ్యమును గూర్చి ఆంధ్రజాతినిగూర్చి ప్రశంసించియున్నాడు. అశోకసామ్రాట్చక్రవర్తి కాలమునాటికాంధ్రులు నాగరికులై పల్లెలు, పట్టణములు నిర్మించుకొని రాజ్యములు స్థాపించి ప్రభుత్వముసేయుచుండిరనుటకు నశోకుని శాసనములే సాక్ష్యమిచ్చుచున్నవి తనరాజ్యప్రాంతములోని వారలవలెనే యవనులును కాంభోజులును నాభకులును భోజులును పైతానికులును ఆంధ్రులును, పుళిందులును, తనచే ప్రకటింపబడిన ధర్మసూత్రములను పాటించిరని 13 వ శిలాశాసనమునశోకుడు వ్రాయించెను. తరువాత నాంధ్రచక్రవర్తులు మగధసామ్రాజ్యమును జయించి యారాజ్యము నాక్రమించుకొని 450 సంవత్సరములు నిరంకుశముగా నేలిరట్లు అష్టాదశ పురాణముల వలన తెలియుచున్నది. ఆంధ్రులుఉత్తరమున మగధమునేగాక. పశ్చిమమున మహారాష్ట్రమును దక్షిణమున సింహళమువరకునుగల కర్ణాటాది దేశములను జయించి కొన్ని శతాబ్దములు పరిపాలించుటయేగాక ప్రచండమైన నావికాదళము గలిగి, పూర్వపశ్చిమ సముద్రములపై తమయధికారమును నెరపుచు, భారతదేశవాణిజ్యమును తమచేతనిడికొని.భరణి, (Borneo) యవ(Java) ద్వీపములోను గాకలద్వీపములకు వలసపోయిన యాంధ్రజనులను సంరక్షించుచు నేటి బ్రిటిషు రాజరాజేంద్రులవలె వస్త్రైకెక్కి, తమదిగ్విజయ మెల్లయెడల తెల్లమగునట్లు శాసనాదుల వ్రాయించి నాణెముల ముద్రించి ప్రకటించిరి2 సామ్రాజ్య విజృంభణముతో పాటువాఙ్మయవిజృంభణము సహజముగా నుండునని నానాదేశచరిత్రపాఠకులకు విదితమైయుండును, ఆంధ్రసామ్రాజ్యముతో గూడవర్ధిల్లగలిగిన యాంధ్రవాఙ్మయమెట్టిదో తెలిసికొనుటకు సాధనము లింతవరకేమియు గానరాలేదు. ప్రాచీనాంధ్రవాఙ్మయస్వరూపము తెలియలేదు సరేకదా ఆభాషాస్వరూపమైనను సరిగానిర్ణయించు

---

2. Prof. Radha Kumud Mukhurjee - History of Indian Shipping Page 44 Onwards - Kalinga - Andhra and Kushan periods.

టకు తగినసాధనములింకనులభింపకున్నవి.

1. తెలిసినంత వరకాంధ్రదేశమును పాలించినరాజులలో నాంధ్రరాజులనివ్యవహరింపబడుచున్న యాంధ్రవంశ్యులు ప్రముఖులుగాను ప్రథములుగాను గణింపబడుచున్నారు. వీరికుత్తరమున పాటలీపుత్రమును దక్షిణమున గుంటూరు మండలములో కృష్ణాతీరముననున్న ధాన్యకటకము(ధరణికోట) ను రాజధానులైయుండెడివి. ఈధరణికోట సత్తెనపల్లి తాలూకాలో నమరావతి [illegible] యున్నది. ఈయాంధ్రరాజులు బౌద్ధమతావలంబకులు. బౌద్ధులకు బ్రాహ్మణుల సంస్కృతమునకంటె ముఖ్యము. బౌద్ధమతగ్రంథములు [illegible]గా ప్రాకృతమున [illegible] వ్రాయబడినవి. అశోకుని కాలమందు ప్రాకృతము రాజభాషయై యాతని శిలాశాసనము [illegible] ను నా భాషయందే రచింపబడియున్నవి. పెద్దశాసనములు మాత్రమేగాక [illegible], భట్టిప్రోలు, ఘంటసాల మొదలగు గ్రామములయందున్న చైత్యములయందు [illegible] వ్రాయబడియున్న చిన్నశాసనములు కూడ ప్రాకృతముననేయున్నవి [illegible] శాసన [illegible] లెచ్చటను నింతవరకు గానరాలేదు. కాబట్టి యాంధ్రరాజుల కాల[illegible] ప్రాకృతభాషయే రాజభాషగను వ్యవహారభాషగను నున్నట్లూహింప దగియున్నది. [illegible]లమునందు దేశభాషయెట్లున్నదో తెలియుటకాధారము లింతవరకులభింపలేదు. ప్రాకృతబౌద్ధ మతగ్రంథములతోపాటు కొన్ని ప్రాచీనాంధ్రగ్రంథములు చీనాచక్రవర్తుల గ్రంథభాండాగారములలో నున్నట్లిటీవల తెలియవచ్చెనని మామిత్రులొకరు తెలుపుచున్నారు. ఈయంశమును గూర్చి విచారింపవలసియున్నది. ఆకాలపుదేశ భాషాభివృద్ధినిగూర్చి ఆంధ్రచరిత్రకారులిట్లు వ్రాయుచున్నారు.[2]

2. ఆకాలమున నార్య బ్రాహ్మణులు సంస్కృతప్రాకృతములను వాడుకొనుచుండిరి. రాజకీయ భాష ప్రాకృతము. వ్యవహారికభాష మాగధము. ప్రాచీనమహారాష్ట్రము- పైశాచి- అపభ్రంశము మొదలగు ప్రాకృతభేదములు దేశభాషలుగనుండినవి. ఆకాలమునవాడబడుచుండిన లిపిమౌర్య లిపిగానుండెను శాసనము

1. బ్రి॥ శ్రీ జయంతి రామయ్యపంతులువారు ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక. 5 వ సంపుటములో ప్రకటించిన "ప్రాచీనాంధ్రభాషాస్వరూపము" అనువ్యాసములోని సంగతులు.

2. ఆంధ్రచరిత్ర - ప్రథమసంపుటము - 177 - 178 పుటలలో చూడుము. బ్రి॥ శ్రీ [illegible]రావు పంతులుగారు రచించినది.

లన్నియు పాళీభాషలో నున్నవి. ప్రాచీన ద్రావిడభాషయె పైశాచి యనంబడు చుండెను. ఆర్యులుదీనిని పైశాచికమని యపహాస్యము చేయుచుండిరి. అయినను ఆంధ్ర రాజులీ భాషలో గ్రంథములను వ్రాసియు వ్రాయించియు దేశభాషను ప్రోత్సాహపరచిరి. శాలివాహనుని మంత్రియగు గుణాఢ్య పండితుడీ భాషలోనే బృహత్కథను రచించెను. శర్వవర్మయనుమరియొక మంత్రికాతంత్రవ్యాకరణము నాభాషలోనే రచించి శాలివాహనునకు చెప్పెను. హాలశాత వాహనుడు ప్రాచీనమహారాష్ట్రభాషలో సప్తశతియను గ్రంథమును రచించియున్నాడు. వీనిని బట్టియాంధ్ర రాజులపరిపాలనమునదేశభాషలు పోషింపబడి వర్ధిల్లినవని యూహింపవచ్చును. ఈపైశాచిభాషనుండియే అరవము తెలుగు కన్నడము మళయాళము తులు మొదలగు భాషలు జనించినవి. అనేకభాషల సాంకర్యము తెలుగుబాస కబ్బుటచే తక్కినపైశాచీ పుత్రికల కంటె తెనుగుభిన్నముగా గాన్పించుచున్నది''...."అనార్యులైన జనసామాన్యము యొక్క భాషను వృద్ధిపొందింప బూనిప్రయత్నించిన విధమును ఆకాలము నందలి రాజులును మంత్రులును జనసామాన్య భాషను గ్రంథములు వ్రాయుచు, వ్రాయించి వ్రాసినవారిని సత్కరించుచుండినట్లును ఆర్యులా భాషయందును తద్భాషా గ్రంథముల యందును అసూయ గలిగి యుండినట్లును బృహత్కథావృత్తాంతమునుబట్టి మనకు సులభముగా బోధపడుచున్నది. [ఈబృహత్కథా ప్రబంధమును సుబంధుకవి వాసవదత్తలోను బాణకవికాదంబరిలోను కాళిదాసు మేఘసందేశములోను తడవియున్నారు. నాగానందప్రియదర్శికా రత్నావళీ మాలతీమాధవ ముద్రారాక్షసాదిరూపకములకును కాదంబర్యాది కథలకును ఇదియేమూలము. తరువాతకొన్ని శతాబ్దములకు కాశ్మీరదేశమున సోమదేవుడను కవివర్యుడు ఈకథనే కథాసరిత్సాగరమను పేరసంక్షేపముగా సంస్కృతభాషలోరచించి నాడు. దీనినికథాశాఖకు సంబంధించినవచన వాఙ్మయప్రశంస ప్రకరణమునందు విపులముగా ముచ్చటింతము].

1॥ ఆంధ్రసామ్రాజ్యము క్షీణించి యంతరించిన తరువాత పల్లవులీదేశమునకు రాజులైరి. వీరుఆంధ్ర కన్నడ చోళదేశ ములలో జాలభాగము కూడబాలించినట్లున్నది. వీరిశాసనములను బట్టి యశ్వత్థామ శాకానాక యప్సరస్త్రీయందు బుట్టిన

1. "ప్రాచీనాంధ్ర భాషాస్వరూపమును గూర్చి" బ్ర॥ శ్రీ జయంతిరామయ్యపంతులు వారు "ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక - 5 వ సంపుటములో ప్రకటించిన వ్యాసము చూడుము.

పల్లవుడను పురుషుడు వీరివంశకర్తయనియు వీరు వైదిక మార్గావలంబకులనియు గన్పట్టుచున్నది. కాని యాంధ్ర రాజుల కాలమందు ప్రాకృతము వ్యవహార భాషగా నుండుటచే కాబోలు వీరిశాసనములు కూడ ననేకములు ప్రాకృతమునందే రచింపబడినవి. ఇటీవలిశాసనములలో కొన్ని సంస్కృతము నందున్నవి గాని యాసంస్కృతము తరుచుగా లక్షణవిరుద్ధముగను, ప్రాకృతపదభూయిష్ఠముగను గనబడుచున్నది-

ఏడవశతాబ్దారంభమున చాళుక్యులాంధ్ర దేశముపైదండెత్తివచ్చిపల్లవరాజులను జయించి దేశమును స్వాధీనముచేసుకొని పరిపాలింప గలిగిరి. వీరుమానవ్యగోత్రులు, హారీతిపుత్రులు, సప్తమాతృకలరక్షణముగలిగి కార్తికేయానుగ్రహమున నభ్యుదయమును గాంచిరనియు నారాయణానుగ్రహముచే వరాహధ్వజమును బడసియాధ్వజమునీడనుండి అనేక రాజులను వశపరచుకొనిరనియుశాసనముల వలన తెలియుచున్నది. చాళుక్యవిజయాదిత్యుని కుమారుడగు జయసింహవల్లభుడు విష్ణుభట్టసోమయాజిచేలన పెంపబడి విష్ణువర్ధనుడను నామము వహించి. కదంబులుగాంగులు రాష్ట్రకూటులు మొదలగుజాతులవారి నోడించి రాష్ట్రకూట రాజయిన యింద్రుని నుక్కడించివానిరాజ్యమును గైకొని వాతాపినగరము రాజధానిగాపరిపాలనము చేయనారంభించెను. ఇతనియనంతరము రణరాగుడు, పులకేశివల్లభమహారాజు, కీర్తివర్మమహారాజు, మంగళేశుడునను వారలు రాజ్యమును క్రమముగా విస్తరింప జేయుచుండిరి. క్రీ॥శ॥ 611 వ సంవత్సరమున సింహాసనముకువచ్చిన శ్రీపృథ్వీవల్లభ మహారాజు హర్షసేనలం గూర్చుకొని పోయి దక్షిణకోసలమును జయించి, కళింగ వేంగీ దేశములపై దండెత్తివచ్చి పిష్టపుర (పిఠాపుర) దుర్గమును సాధించి కళింగ వేంగీదేశముల జయించి తనసోదరుడగు కుబ్జవిష్ణువర్ధనునిరాజప్రతినిధిగానుంచెను. ఈకుబ్జవిష్ణువర్ధనుడే తరువాత స్వతంత్రుడై వేంగిదేశమున పూర్వచాళుక్యరాజ్యమును స్థాపించినాడు. ఈతనియన్న యగుపృథ్వీ వల్లభ మహారాజునకు సత్యాశ్రయుడనియు నీతనికి విషమసిద్ధియనియు బిరుదునామములు గలవు. అసాధ్యములగు స్థలదుర్గములను జలదుర్గములను భేదించిన మహాశూరుడగుటచేనీతనికి విషమసిద్ధియని బిరుదువచ్చెనని తిమ్మాపురశాసనమున చెప్పబడినది-1. ఈవిషమసిద్ధిమహారాజు క్రీ॥శ॥ 615 సం॥మున చైత్రశుద్ధపూర్ణిమ తరువాత మహారాజపదవిని గాంచిపదునెనిమిదిసంవత్సరములురాజ్యము చేసెను. ఈతనివంశజులు క్రీస్తుశకము వందెనిండు

1. See Epigraphica Indica Vol. IX Page 317 No. 50 Line 8.
స్థలజలాది మార్గవిషమేష్వపి!

పదమూడవ శతాబ్దమువరకీదేశమును పరిపాలించిరి.

ఇట్లేడెనిమిది శతాబ్దములీయాంధ్రదేశమునేలి చరిత్రయలదుకడు ప్రఖ్యాతిగాంచినచాళుక్యనృపాలురు వైదిక ధర్మప్రవర్తకులు. సంస్కృతభాషాభిమానులు గావున నాకాలమునబుట్టిన శాసనములు సంస్కృతమయముగా నున్నవి. కానియాకాలమున బుట్టిన తామ్రశిలాశాసనములోనచ్చటచ్చట తెనుగుమాటలు కొన్ని చేరియున్నవి. వీనినిబట్టియాకాలపు దెనుగుభాషాస్వరూపము స్థాలీపులాకన్యాయముగా గొంతవరకునిర్ణయింపవచ్చును. ఆంధ్రపల్లవుల కాలమందు ప్రాకృతభాషయే రాజాశ్రయముగలిగి గౌరవింపబడుచున్నను జనులాంధ్రులగుట నాంధ్రభాష వాడుకలో నుండకమానదు. కానిసలక్షణమైగ్రంథరచనా సహామైనభాష యుండియుండదు. తద్భవశబ్దములనేకము లీకాలముననే ప్రాకృత భాషాద్వారమున తెనుగులో జేరినట్లు కనబడుచున్నది. పూర్వచాళుక్య వంశకర్తయగు సత్యాశ్రయ మహారాజు నతని వంశజులును వైదికధర్మప్రవర్తకులు నుసంస్కృత భాషాభిమానులు నైయున్న - ఆంధ్రభాషావాఙ్మయములను పోషించుటకు కూడబద్ధకంకణులై కృషిసల్పిరనుటకు.

కం|| మునుమార్గకవితలోకం | బునవెలయగ దేశకవిత బుట్టించి తెనుం|
గునినిలిపిరంధ్రవిషయమున | జనసత్యాశ్రయుని దొట్టిచాళుక్యనృపుల్ ||

అనికుమార సంభవమున నన్నెచోడకవిరాజ శిఖామణి చెప్పిన పద్యము ప్రబలతారాకాణముగానున్నది

" చాళుక్యరాజ్యముతోడ నాంధ్రభాషయు దినదిన ప్రవర్ధమానమై రాజరాజు నాటికున్నత స్థితికివచ్చినది. కవికులతిలకుండగు నన్నయభట్టారకుడు భారత రచన యందు ప్రయోగించుటచేత నీభాషపావనమై భావికవులకు పరమప్రమాణమైనది. ఆమహాకవిని వాగనుశాసనుడనుట కిదియొకటిచాలును.

నన్నయభట్టారకునికి పూర్వమాంధ్రభాషలో వెలసిన పద్యకావ్యముగాని గద్యకావ్యముగాని చంపువుగాని ఇంతవరకొక్కటియు దొరకలేదు. 1అయినను అట్టి

1. నన్నెచోడకవిరాజ శిఖామణి రచించిన యాంధ్ర 'కుమారసంభవ' కావ్యము నన్నయకు ముందొక శతాబ్దమున ననగా క్రీ|| శ|| 927 సం|| న వ్రాయబడినట్లు అగ్రంథసంపాదకులగు బ్ర|| శ్రీ|| మానవల్లి రామకృష్ణకవి M.A. గారు ప్రకటించియున్నారు. కానియాంధ్రవిద్వాంసు లనేకులాకాల నిర్ణయములంగీకరింపలేదు. రావుబహద్దరు వీరేశలింగంపంతులుగారు నన్నెచోడుడు నన్నయకు తరువాతివాడనియే తమకవుల

కవులును కావ్యములున్నట్లు విశ్వసించుటకు కొన్ని హేతువులగు పడుచున్నవి. ఉభయభాషాకావ్య రచనాభి శోభితుడగు నన్నయ భట్టారకుడు రాజరాజసభను వర్ణించుచు నందు "మృదుమధుర రసభావ భాసుర నవార్థ వచనరచనా విశారదులైన మహాకవులున్నారని చెప్పియున్నారు." (ఆదిపర్వము 1 - 8) ఇంతవఱకునట్టి కావ్యములేవియు లభింపలేదని మాత్రము అంగీకరింపక తప్పదు. అట్టిపూర్వవాఙ్మయము మనకింకను లభింపకున్నందుకు చింతిల్లుచు, ఆకాలమునాటి యాంధ్రభాషాస్వరూపమునైన కొంత చూచిసంతసింతము. ఆస్వరూపమును స్థాలీపులాకన్యాయముగ గ్రహించుటకాకాలపు శాసనములే ముఖ్యసాధనములు. ప్రాచీనచాళుక్య రాజుల శాసనములు సంస్కృతమునందే రచింపబడినవి గాని తరువాతిశాసనములు కొన్నిటిలో శాసనకాలమును, గ్రామసీమాదులును సరిహద్దులును వివరించునపుడు తెలుగుమాటలు ప్రయోగింపబడినవి అట్టిశాసనముల రెండుమూడిచ్చట నుదాహరించుచున్నాను.

(1) ఇంద్రకీల ప్రర్వతముమీద రెండు చాళుక్యశాసనములు.

చాళుక్యభీమునినాటి శాసనము - మ|| జయంతి రామయ్యపంతులుగారు ఆంధ్రసాహిత్య పరిషత్పత్త్రిక (సంపుటము 7 సంచిక 4) లో ప్రకటించినది చూడుము. అందు కాలమును సూచించు భాగమిట్లువ్రాయబడియున్నది. "స్వస్తి శ్రీ సర్వలోకాశ్రయ శ్రీవిష్ణువర్ధన మహారాజుల ప్రవర్ధన మాన విజయరాజ్య సంవత్సరంబుళ్ పదిఏడగునేణ్ట విక్రమాదిత్య తనయశ్రీ విష్ణువర్ధన ప్రసాదాచ..................................

(ఈశాసనకాలము శాలివాహనశకము 831 అనగా క్రీస్తుశకము 909 అని నిర్ణయింపబడియున్నది. 2-10-22 తేదిగల ఆంధ్రదినపత్రికయందు కాకి-డ విలేఖరి యింద్ర వర్మ శాసనమునందు (క్రీ|| శ|| 684 సం||రం||) "అలపాంబోళ్" "నెప్పిలా-" "సోమయాజుల వెళ్లైక్కి-బోళ్" మ ఆటబోళ్" 'పాల్మాంకుళ్లై' 'కాంశచోడబోళ్' అనుమాటలున్నట్లు వ్రాయుచున్నాడు. దీనినిగూర్చివిచారింపవలసియున్నది.

---

చరిత్రమునందిట్టివల సిద్ధాంతముచేసియున్నారు. తంజనగరము తేవప్పెరుమాళ్లయ్యగారు మొదలగు విద్వాంసులులీ విషయమై చేసిన విమర్శనమువలన నీసిద్ధాంతము మరియు పోషింపబడుచున్నది. కావున నన్నెచోడుడు నన్నయకు తరువాతవాడనియే నిశ్చయింపవలసియున్నది.

గొ|| వేం|| రా||

2. సరిహద్దులను సూచించు భాగము.

చూడుము. Epigraphica Indica. Vol. XII Pages 61-65 Nammuru Grant of Ammaraja II

అమ్మరాజ విష్ణువర్ధన మహారాజు (క్రీ॥ శ॥ 918 - 925) నమ్మూరుగ్రామము దానముచేసినట్లు వ్రాయించిన శాసనములో 26 వ పంక్తిలో ఆఖరు పదములును 27 - 28 పంక్తులును -

“అస్యక్షేత్రస్యావధయః పూర్వతః స్థాపితశిలాగుణ్ణసీమ
దక్షిణతః పందివేద్దేరి పన్నసమైవసీమ పశ్చిమతః క్రోప్పేటి తూర్పుసీమ
ఉత్తరతః ఈందులగుణ్ణ ఏతేషామధ్యవర్తి క్షేత్రమ్

మఱియునిటీవల 1921 సం॥రం॥ ఆంధ్రపత్రిక సంవత్సరాదిసంచిక 73 - 80 పుటలలో బాదసమహారా జొసంగిన “అరుంబాకతామ్ర శాసనము” ప్రకటింపబడినది. అందుసరిహద్దుల భాగమిూ క్రింద వ్రాయుచున్నాను.

“అస్యగ్రామస్యావధయః పూర్వతః చెఱకుంబల్లి
దక్షిణతః శ్రీపూణ్ణి
పశ్చిమతః కావూరు
ఉత్తరతః గోమడువు

ఈశాసనకాలము క్రీ॥శ॥ 977 - 999 మధ్యనుండునని మ॥ రా॥ వేం॥ లక్ష్మణరావు గారు కాలనిర్ణయము చేసియున్నారు.

3. మఱియొకటిచూడుము - Epigraphica Indica Vol. VI page
రాజరాజనరేంద్రుని తండ్రియైన విమలాదిత్యుడు శాలివాహనశకము 932 సంవత్సర (క్రీస్తుశకము 1011 సంవత్సరము) భూదానముచేసి వ్రాయించిన రణస్థపూండి శా సరిహద్దుల భాగము:—

॥అస్యావధయః

పూర్వ్వతః కౌతనడిపియ చెఱువుపఱుమటికట్ట

ఆగ్నేయతః బ్రెంతుకఱతియుం బొలురియు రణస్థపూండియు ముయ్యాలికట్టున వేలంగగుణ్ట పఱుమటికట్ట.

దక్షిణతః పెంజెఱువు కట్టడిగు (నా) విత్రోవ

నైరుత్యతః పాలూరియుం గోఱుకోటియు రణస్థపూణ్డియు ముయ్యాలికట్టున చిన్తగుణ్ట.

పశ్చిమతః కోఱుకోటిపోదఱు.

వాయవ్యతః ఱుల్లసీమైవసీమా.

ఉత్తరతః కఱపఱ్తియు నేఱ్టయుసీమైవ,

ఈశానతః ఏఱ్టయు బ్రెన్తుకఱ్తియు రణస్తి పూండియు ముయ్యాలికట్టు

ఏతద్............

(ముయ్యాలికట్టు అనగా మూడుసరిహద్దులు కలియుచోటు అనియర్థము.)

3. యుద్ధమల్లుని బెజవాడశాసనము.

నన్నయభట్టారకునకు పూర్వము కేవలమాంధ్రమున రచింపబడి దొరకిన శాసనము యుద్ధమల్లుని బెజవాడశాసనము. ఈశాసనము క్రైస్తవాబ్దములు 890 - 946 మధ్యపుట్టియుండునని కాలనిర్ణయము చేయబడియున్నది ; ఆంధ్రసాహిత్య పరిషత్పత్రికయొక్క 6 వ సంపుటము 49 - 88 పుటలలో బ్ర॥ శ్రీ॥ జయంతిరామయ్యపంతులుగారిచే ప్రకటింపబడినది. అందు 29 వ పంక్తి యాఖరుపదములు మొదలు 26 వ పంక్తి తుదవరకున్న భాగము వచనరూపమునను శేషించినదంతయు మధ్యాక్కర పద్యరూపమునను ఉన్నది. ఈవచనపంక్తులలో నాఖరియారింటికి పంక్తి మొదటి యక్షరములు పోయినవి. మిగిలినదంతయు నీక్రింద వ్రాయుచున్నాను.

"...............దీనిాజేంద్రభోలు
వాలెమురతిరబేలు
× రొండ్డు సోటిసోరగ
× నుబెట్టివేసగనుజ
× యిస్తితిసేకొాణికాచు
× రదీనిన్దారునిల్పినవారు
× తిదప్పియశిపుటవా
× బుగాగ"

ఈశాసన వృత్తాంతమంతయు నాంధ్రసాహిత్య పరిషత్పత్రికవారు పుస్తక రూపమునగూడ ప్రకటించియున్నారు.

మరియు 2-10-1922 తేదీగల ఆంధ్రదినపత్రికయందిట్లు ప్రకటింపబడినది.

ఏడువాడలపాలెపు శాసనము.

ఇది కాకినాడ వాస్తవ్యులయిన కీ॥ శే॥ నాళం పద్మనాభముగారిచే ప్రథమమున సంపాదింపబడెను. ఇదియిామధ్యదొరతనమువారికి పంపబడి చదువబడినది. శా. శ. 940 సం అనగా కీ॥ శ॥ 1018 సంవత్సరమునందు యీ శాసనము వ్రాయబడెను. రాజరాజనరేంద్రుడు కీ॥ శ॥ 1023 సం. సెప్టెంబరు నెలలో పట్టాభిషిక్తుడైనటుల యీశాసనమువలన ఋజువగుచున్నది. వజ్రకామరాజు, తెమ్మరాజు, యిమ్మడి జెడంగరాజు, శోధురాజు, కాలియుగ కణ్ణరాజు, వీరు "పడవాలు నడుప నేయకు (నకు) (అనగా సేనాధిపతి అని అర్థము చెప్పబడుచున్నది.) గ్రహారము యిచ్చినట్లును, యీ ప్రదేశములకు నైఋతిభాగమున కాలూరు, తూర్పున పోంగాటది, దక్షిణమున గరిపిడి, ఆగ్నేయమున రేంగులచెఱువు, పశ్చిమమున పోతిపూణ్ణి, మొదలగు హద్దుల మధ్య ఆ యగ్రహార మున్నట్లును శాసనము తెలుపుచున్నది.

పైశాసనములలోనున్న తెలుగువ్రాతలను, తెలుగుమాటలనుబట్టి చూడగా నన్నయభట్టారకునికిముందు నూరు, నూట యేబదిసంవత్సరములకు పూర్వము తెలుగుభాషయొక్క-యాద్యప్రకృతి. అనగా బాల్యావస్థయందీ భాష యేరూపమును దాల్చియుండెనో మనము గ్రహింపగలుగుచున్నాము. ఆవల నొకటి రెండుశతాబ్దములు గడచిన యనంతరమాంధ్రభాషామతల్లి నన్నయభట్టారకాది కవిచంద్రుల కళాప్రభావముచేత

నెట్టి ట్లుల్లసిల్లెనో, అందలి వాఙ్మయ మేయే రూపముల దాల్చి విజృంభింపఁ గల్గెనో, ఆవిజృంభణమున బొడసూపిన గద్య పద్య శాఖల వాఙ్మయమునకు గల పరస్పర సంబంధ మెట్టిదో చర్చింతము.



# ఆంధ్ర గద్య వాఙ్మయ చరిత్ర.

## నాల్గవ ప్రకరణము.

### చంపూకావ్య బాహుళ్యము.

మ॥ "మహిమన్ వాగనుశాసనుండు సృజియింపన్ గుండలీంద్రుండు ద
న్మహనీయస్థితిమూలమై దనర శ్రీనాథుండు ప్రోవన్మహో
మహులై సోముఁడు భాస్కరుండు వెలయింపన్ సొంపువాటించు నీ
బహుళాంధ్రోక్తి మయప్రపంచమున తత్ప్రాగల్భ్య మూహించెదన్."

శ్రీసత్యాశ్రయప్రముఖ చాళుక్యనృపాలు రనేకులతి గారాబముతోఁ బెంచుచుంటం జేసి నైసర్గికాటవికత స్వీడి మోటుతనం బెడబెట్టుచున్న యాంధ్రభాషాకుమారి నన్నపార్యమహామహుని యుపాసకశాకాశల ప్రభావముచే సంస్కరితమై, నూతనోజ్జీవముల గొని, నెరుగుదేరిన సుందరసుకుమార శరీరమును ఇంపుమీఱెడు మృదుమధుర వాక్కులును, సొంపుగులుకు గంభీరమహనీయ స్వరూపమును బడసి, సాహిత్యాభిమానులకు నిరంతరమును ప్రియంబు నేయు మనోజ్ఞమూర్తిం దాల్పఁగలిగె గావున నాంధ్రభారతిని నన్నపార్య చతురాననుఁడే సృజించి చేపట్టి శాసించెననుట యెంతయు సమంజసముగా నున్నది. ఈకవికులతిలకుండే వినయమున సృజించి శాసించిన యాంధ్రవాణీ ప్రపంచమాతని యనంతరమున నన్నెచోడకవి రాజశిఖామణి మేధాసంపత్తి జూరగొని, భాస్కరకవి ప్రభానీత తేజోనవ మొకింత పరిగ్రహించి, భారతసంహిత మిషంబున తిక్కనకవి బ్రహ్మనే జీవితపరమార్థము లెస్సగ నెఱింగినదై, నాచనసోముని సర్వజ్ఞతం బాలుగొని శ్రీనాథకవి సార్వభౌముఁడు కల్పించిన శృంగార వీథులం దిరిగితిరిగి యావలభక్తాగ్రేసరుఁడగు పోతనామాత్యుండు ప్రబోధింప విరక్త చిత్తయు భక్తిమార్గ గామియునై యుల్లసిల్లసాగెను. తదనంతర మాంధ్రసరస్వతి శ్రీకృష్ణదేవరాయ చక్రవర్తి పజ్జం జేరి

సహస్రసహస్రముల సంరక్షించి పూజింప నాంధ్రకవితా పితామహుని ప్రౌఢత్వముం గర
చి, ముక్కుతిమ్మనార్యు ముద్దుపలుకులు వినుచు, రామకృష్ణుని పరిహాసపదగుంభనములకు
ముచ్చటనొందుచు, నష్టదిగ్గజముల నడుమ కొంతదనుక విహరించి, విహరించి రామరాజ
భూషణుని శ్లేష వైచిత్ర్యముల కెంతయు ప్రీతచిత్తయై యావల నూరనార్యుని ప్రభావ
ముచే సకలకళా పరిపూర్ణయు సర్వజనాహ్లాదకారిణియునై సంచరింపఁజొచ్చెను. కాని
వేంకటకవి నైవేద్యమిడిన 'పాకమునబడిన చేమకూర' మెసవిన తరువాత కవినామధా
రులగువార లనేకు లాంధ్రవాణికి, ఉత్కళాంగనల కరకంకణములతే వేలుమేలనిపించు
వాని, నలంకారములను పేరబరగు వాని నయోమయ భూషణములం బెక్కు బెట్టి, నిలు
వెల్ల బహుబంధములపాలు జేసి, పలుసీలుగులం బెట్టుట కారణముగ నాంధ్రసారస్వత
మాత మిగుల నీరసించి శోషించి ప్రాణమాత్రావశిష్టయయ్యెనని యాంధ్రభాషాభిమా
నులకెల్లరకు విదితమైయున్నది.

ఇట్లుద్భవించి పెంపొంది నీరసించిన యాంధ్రవాఙ్మయ ప్రపంచమునందలి కావ్య
జాలమునకును, పాశ్చాత్యాది వాఙ్మయముల పొడసూపెడి కావ్యజాలమునకును రచన
విధానమున నొక గొప్ప భేదముగుపడుచున్నది. పాశ్చాత్య పద్యకావ్యములలో కావ్య
మంతయు గణాదినియమములను పాటించుచు పద్యరూపముననే యుండును గాని నడు
మ నెచ్చటను గద్యగానరాదు. కొన్ని దృశ్య ప్రబంధములలో మాత్రము నీచపాత్రముల
నోటనుండి గద్యసాధారణముగా వినవచ్చును. మరికొన్ని స్వల్పసందర్భములలో కూ
డ నట్టి దృశ్యప్రబంధములలో మాత్రము కావ్యమధ్యమున నచ్చటచ్చట గద్యకానవచ్చు
ను. కానిమరియే యితర పద్యకావ్యము లందును కొంతవరకు పద్యమును మరికొంత
గద్యయును జేరియుండవు. గద్యపద్యాత్మకములై చంపువులనంబడెడి మిశ్రితకావ్య
ములా వాఙ్మయములలేవు. సంస్కృతమున చంపూకావ్యములు కొన్నిగలవు. మన
యాంధ్రమందన్నో కావ్యపురాణాదులన్నియు నించుమించుగ చంపువులేయై యు
న్నవి. నిర్వచన గ్రంథములు కొన్ని పొడసూపినవి కానిఅవి బహుస్వల్ప సంఖ్యాక
ములైయున్నవి.

కావ్య మధ్యమున వచన రచనమున కెడమీయనని భీష్మించి యాంధ్రమున ప్ర
థమనిర్వచన గ్రంథము రచించినవాడు కవి తిక్కన. ఈతడు చిన్నతనమున నుత్తర
రామాయణమును నిర్వచనగ్రంథముగా రచించెను. వచనము వేళ వర్ణనమును జెప్పు

టకష్టమను దలంపితనికి కలదనుట కారామాయణములోని యీ క్రింది పద్యము నిద ర్శనముగా నున్నది.

కం॥ వచనము లేకయవర్ణన । రచియింపగ గొంతవచ్చు బ్రౌఢులకుగథా ।
ప్రచయము బద్యములన పొం।దుచితంబుగ జెప్పటార్యులొప్పిదమనరే ॥

కేవల పద్యకావ్య రచనగష్టమైనదనియు, నందుచేతనే యది యధిక గౌరవ హేతువని యు కొందరుతలంచుట గలదు.

చూడుము — కంకంటి పాపరాజురచించిన యుత్తర రామాయణ మునందీ క్రింది పద్యము :—

మ ॥ వరుసందిక్కన యజ్వ నిర్వచన కావ్యంబై తగంజేసెను ।
త్తర రామాయణ మందు నున్మరి ప్రబంధంబూని నిర్మించుటే
సరసత్వంబని ప్రాజ్ఞులారని రసింపబోకడీ రాఘవే।
శ్వరు చారిత్రము లెందరెన్ని గతులన్ వర్ణించినన్ గ్రాలవే॥

అని ప్రబంధము అనగాచంపూకంటె నిర్వచన కావ్యములందు సందిలుకు గౌరవమెక్కుడని తెలుపుచున్నాడు.

తిక్కనరచితమైన యుత్తర రామాయణములో గొంత కథమిగిలి యుండగా దానినే కాశ్వాసముగా ముగించిన జయంతి రామభట్టకవి తనభాగమును నిర్వచనము గావ్రాసెను.

వీనితరువాత మధ్యయుగమున మరియేనిర్వచన గ్రంథములు రచింపబడినవో తెలి యరాకున్నది. ఇటీవల రావుబహద్దరు కందుకూరి వీరేశ లింగముగారు శుద్ధాంధ్ర ని రోష్ఠ్యనిర్వచన నైషధము రచించిరి. మచ్చవెంకటకవియనునాతడు క్రీ॥ శ॥ 1884 సం వత్సరములో పర్లాకిమిడి మండలమున శుద్ధాంధ్ర నిరోష్ఠ్యనిర్వచన కుశచరిత్రరచిం చెను. ఈగ్రంథమును వూండ్ల రామకృష్ణయ్యగారు తమఅముద్రితగ్రంథ చింతామణి

---

చూడుము. భాస్కరోదంతము పుటలు. 24 – 27. బ్ర॥ శ్రీ॥ కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రిగారు రచించినది.

లో 1893 సం॥ న ప్రకటించుచు నీగ్రంథ పీఠికయందు 11వ పుటలో నిట్లు వ్రాయుచున్నారు

నిర్వచన గ్రంథము-వచనము లేక కేవల పద్య భూయిష్ఠమైన గ్రంథము ...ఇట్టి కృతులన్నియు నిర్వచన నియమములోనివి, ఈనియమమునకు మార్గదర్శి బుధారాధన విరాజియగు తిక్కన సోమయాజి....ఇట్టినిర్వచనగ్రంథములనేకము లిలవెలయుచున్నవి. వానినెల్లనిచట పేర్కొనుట యనావశ్యకము. అయినవీనిలో నెల్ల బ్రహ్మశ్రీ కొక్కొండ వెంకట రత్నము పంతులుగారి "శ్రీబిల్వేశ్వరీయము" నిర్వచన గ్రంథములలో దలకట్టనదగి యున్నది. ఇందు దాదాపుగా 3000 పద్యములు గలవు.

ఇట్టినిర్వచన కావ్యరచన బహుప్రయాస కరమనియు, అట్టిఘనకార్యమును నిర్వహించి తమయసాధారణ ప్రజ్ఞ లోకవిదితము గావించియనన్య సామాన్య గౌరవ లాభము బడయనలయుననియు తలంచి పట్టుదలతో గూరుచుండి తెలుగున నిట్టికావ్యములే యైదారుగురు కవులో వ్రాయజాలినట్లగుపడుచున్నది. కానివచన బహిష్కారవిశేషము దప్ప వీనియందుత్తమ కావ్యలక్షణమైన కవిత్వ కళాకౌశల్య మేమియు గానరానందున వీనికి వాఙ్మయరాష్ట్రమున ప్రవేశమున్నదనుట కవకాశము జాలకున్నది. బాల్యమున సందేహించుచునే నిర్వచనోత్తర రామాయణ రచన కుపక్రమించి, పట్టుదల కొల్లెట్లో పనిజేసి తిక్కన వ్రాసితి ననుకొనియెను గానియారామాయణము భారతమంత ప్రజారంజకముగా నుండక, వ్యాప్తిగనక యుండిపోవుట మనమందర మెరిగియేయున్నాము. తిక్కన పెద్దవాడై, యాంధ్రమహాభారతరచనకు గడంగుచు వ్రాసినయీక్రింది పద్యమువలన నామహాకావ్యము నెబడు చంపువుగానే రచింపదలచి నిశ్చయించినట్లు స్పష్టమగుచున్నది.

ఉ॥ కావునభారతామృతము కర్ణపుటంబులనారగ్రోలియాం ।
ధ్రావలిమోదమునుంబొరయునట్లుగ సాత్యవతేయసంస్మృతి
శ్రీవిభవాస్పదంబయినచిత్తముతోడ మహాకవిత్వదీ ।
ప్తావిధినొంది పద్యములగద్యములన్ రచియించెదన్ గృతుల్

విరాట. 1-30

ఇట్లుమహాకవిత్వ దీక్షావిధితో, గద్యపద్యాత్మకముగా మహాభారతమునురచించుచున్నానని [illegible]టాపవముగా చెప్పుచు, తానురచించిన భారత మంతటిలో మూడింటనొకవం [illegible] లు వ్రాసియుండుటచేత, కర్ర బ్రహ్మణ్యాంధ్ర కావ్యములలో వ

చన ప్రయోగము నిషేధించుట సమంజసముగాదని నిశ్చయించినట్లు మనమూహింపదగియున్నది.

మరియు నిర్వచనాంధ్రమున శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచన నైషధము రచించిన రావుబహద్దరు కందుకూరి వీరేశలింగము పంతులుగారు తామాకావ్యమునట్లు రచించుటకుగల కారణములను తమస్వీయ చరిత్రము- 2వసంపుటము 126 పుటలో నిట్లుచెప్పుచున్నారు.

"ఈవరకెవ్వరును త్రొక్కని క్రొత్తత్రోవ త్రొక్క వలెనని.... నామనస్సునకు తోచినది. అచ్చతెలుగు గ్రంథములు పొన్నగంటి తెలగనార్యుడు కూచిమంచితిమ్మకవియు మాత్రమేరచించిరి. నిర్వచన గ్రంథములనొక్క తిక్కన సోమయాజిమాత్రము రచించెను. నిరోష్ఠ్యగ్రంథముల నిద్దరుకవులు మాత్రమేచేసిరి. ఈమూడువిధములైన ప్రయాసములు సమీకరింప జేసియేకగ్రంథము నందిముడ్చుట యెక్కువ ప్రశంసనీయమనితలచి... శుద్ధాంధ్ర నిరోష్ఠ్యనిర్వచన నైషధమను పేర గ్రంథరచన కారంభించితిని." ఇట్లీయైదారు గ్రంథములందు మాత్రమే వచనరచన బహిష్కరింపబడుటయు, నీగ్రంథములందు సహితము వచన నిషేధమొక నియామకముగాను, ప్రయాసముగాను విద్వాంసులు తలచుచుండుట చేతను ఈప్రయాసా ఫలితములుత్తమకావ్యములుగా పరిగణింప బడకుండుటచేతను, బాల్యమున రచించిన యుత్తర రామాయణమునందుతా నిషేధించినను, జ్ఞానవృద్ధుడును, సోమయాజియునై రచించిన పంచమ వేదనమునందు మూడింట నొకపాలు కవిబ్రహ్మ వచన ముపయోగించుటయు చూడజూడ, వచనప్రయోగ నిరాకరణము ఆంధ్రమునందు సగససారోక్య కావ్యోత్పత్తికొక ప్రతిబంధకముగా గన్పట్టుచున్నది. ఇతరభాషలలో ఛందశ్శాస్త్రములందు కంటె తెలుగున గణ యతి ప్రాసాది నిబంధనలత్యధికము గావున పెక్కు సందర్భములందు వచనసాహాయ్యమపేక్షింపక సజీవములై రసవంతములైన కావ్యములాంధ్రమున వెలువడుట దుస్తరమని తలంపవలసి వచ్చుచున్నది. సంస్కృతమునందు సహితము కేవలపద్యములకంటెను, కేవల గద్యములకంటెను ఉభయ మిశ్రితములైన చంపుకావ్యము లెక్కువహృదయంగమములు గానుండు ననికొందరు తలంచుచున్నారు.

శ్లో॥ పద్యం యద్యపివిద్యతే బహుపదాం హృద్యం విగద్యంనతత్।
[illegible] పద్యేతేన విజహాత్పద్యం బుధా స్స్వాదృతాం।
[illegible] ప్రయోగఉభయో రామోద భూమోదయం।
[illegible] ప్రదేశ ... మాధ్వీక మృద్వీకయోః॥

వేంకటాధ్వరి — విశ్వగుణాదర్శము.

ఈవిధముగనే సంస్కృతమున చంపువులు వ్రాసినవారందరు పద్యకావ్యముల కంటె చంపువులే హృద్యములని వ్రాసియున్నారు.

సంస్కృతభోజ చంపువునందు కూడనీవిషయమై యిట్లుచెప్పబడి యున్నది.

గద్యానుబంధ రసమిశ్రిత పద్యసూక్తి ।
ర్హృద్యాహి వాద్యకల యాకలితేవగీతిః ।
తస్మాద్దధాతుకవి మార్గజుషాంసుఖాయ ।
చంపూప్రబంధరచనాంరసనా మదీయ ॥

శ్రీవ్యాస భగవానులు సంస్కృత మహాభారతమును చంపువుగానే రచించెను. నన్నయభట్టారకుడు ఆంధ్రమహాభారతమును గూడచంపువుగానే రచించి యున్నాడు. తిక్కనకవి యుత్తర రామాయణమును కేవలము పద్యరూపముగనే రచించి చూచి యట్టిరచన లాంధ్రభాషా జీవతత్త్వమునకు సరిపడవని యనుభవముచే తెలిసికొనిన తరువాత, నన్నపార్యుని మార్గమునే యనుసరించి భారతకృతిని చంపువుగానే రచించెను ఇట్లునాగను శాసనుడును కవిబ్రహ్మయు నవలంబించిన మార్గమునే యనుసరించి, ప్రబంధ పరమేశ్వరుడు భారతారణ్యా పర్వశేషమును పూర్తి చేసి యున్నాడు.

మరియునాతడు రచించిన హరివంశమునందు సహితమీ విధానమే గోచరించు చున్నది.

ఉ॥ నన్నయభట్టు తిక్కకవినాథులు చూపినత్రోవ పావనం।
బెన్నపరాశరాత్మజ మునీంద్రునివాఙ్మయ మాదిదేవుడా।
వెన్నుని వృత్తమీవు గడువేడుకతో వినునాయకుండవై!
ట్లన్నియు సంఘటించె మదభీప్సిత సిద్ధికి రాజపుంగవా॥

ఎఱ్ఱాప్రెగ్గడ–హరివంశము.

ఈకవిత్రయము వారిమార్గమునే యవలంబించి శోభించిన యాంధ్రకవి శేఖరులందరు తమకావ్యములను చంపువులుగనే రచించిరిగాని వారురచించిన కావ్యములలో వచనరచనల పరిమాణము మొత్తముమీద క్రమక్రమముగ తగ్గుచు వచ్చినది. ఈక్రిందిపట్టిక చూడుము:

---

భాస్కరోదంతము. కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారు రచించినది. 24. 2౯ ఘటులు

| కాలము. | కవి. | కావ్యము. | %వచనము. |
| --- | --- | --- | --- |
| 11వ శతాబ్దము. | నన్నయభట్టు. | ఆంధ్రమహాభారతము. ఆది, సభా, అరణ్య పర్వములు. | 46 |
| 13వ ,, | తిక్కనసోమయాజి. | విరాటపర్వము మొదలు స్వర్గారోహణపర్వాంతమువరకు. | 33 |
| 14వ ,, | ఎఱ్ఱాప్రెగ్గడ. | అరణ్యపర్వశేషము. | 40 |
| ,, ,, | నాచనసోముడు. | ఉత్తరహరివంశము. | 23 |
| 14-15 ,, | శ్రీనాథుడు. | శృంగారనైషధము. | 26 |
| ,, ,, | బమ్మెరపోతరాజు. | ఆంధ్రమహాభాగవతము. | 35 |
| 15-16 ,, | అల్లసాని పెద్దన్న | మనుచరిత్రము. | 18 |
| | కృ... రాయలు. | ఆముక్తమాల్యద. | 2 |
| 16 ,, | ముక్కుతిమ్మన్న. | పారిజాతాపహరణము. | 10 |
| ,, ,, | పింగళి సూరన్న. | కళాపూర్ణోదయము. | 21 |
| ,, ,, | రామరాజభూషణుడు. | వసుచరిత్రము. | 9 |
| 17 ,, | చేమకూర వేంకటకవి. | విజయవిలాసము. | 4 |

నూరుపంక్తుల గ్రంథములో కుట వచనపంక్తుల సంఖ్య.

ఇట్లు సుప్రసిద్ధాంధ్ర కావ్యములలో వచనరచన క్రమముగా తగ్గిపోవుచు వచ్చినది. పదునేడవశతాబ్దమునందు చేమకూర వేంకటకవి వ్రాసిన విజయవిలాసము నందు నూటికి నాలుగుపంక్తులైన వచనగ్రంథము లేదయ్యెను. కొందరుకవులు సంస్కృతముపై దండెత్తి శుద్ధాంధ్ర గ్రంథములు రచింపదొడగిరి. కొందరు ఓష్ఠ్యములపై దండెత్తి నిరోష్ఠ్యగ్రంథములు వ్రాసిరి. ఇంచుమించుగ నందరును కావ్యములయందు వచనోపయోగమును నిరసింప దొడగిరి. కొంతమంది కవులు స్వల్పముగ వచనముల రచించుచు చంపుకావ్యముల వ్రాయజొచ్చినను కొండవీటి చేదత్రాడుల వలె కడుదీర్ఘములై హృదయోల్లాసము నొడగూర్చు కరకుశ సమాసజాలమును జొప్పించి వచనరచనకు గడంగిరి. ఇట్లు చంపుకావ్యములందు స్వచ్ఛమై సులభమై మధురార్థశ్రీకమైన మనోజ్ఞ వచనరచన యంతరించిపోయెనా యేమియని సంశయింప వలసినకాల మాసన్నమయ్యెను.

అంతలో నదృష్టవశమున కార్యవిధానము చేత నాయకరాజులు దక్షిణమున తంజాపురిలో నాంధ్ర రాజ్యస్థాపనము గావించి, క్షీణించి పోవుచున్న గద్యవాఙ్మయము పునరుజ్జీవనము గావింప బద్ధకంకణులైరి. ఆనృపోత్తముల కటాక్షముచే గద్యవాఙ్మయము వేయిశాఖల విజృంభింప గలిగెను. శా ఘక్య నృపాలుర కాలమందును చోళనరేంద్రుల కాలమందును రెడ్డిరాజుల కాలమందును కృష్ణదేవరాయల కాలమందును

తానెన్నడు ననుభవింపని మహావైభవమును, నాయకరాజుల పజ్జంజేరి ఆంధ్రగద్య వాఙ్మయ మనుభవింప గల్గెను. కళువెవీరరాజకవి వచనభారతమును వ్రాసెను. తుపాకుల అనంతభూపాలుడు భారతశేషము, విష్ణుపురాణము భగవద్గీత మొదలగు వనేకవచన గ్రంథముల తిరమణీయముగ రచించెను. సముఖము వెంకటకృష్ణప్ప నాయకుడు జైమిని భారతము సారంగధర చరిత్రము మొదలగు పెక్కుగ్రంథములు రచించెను. శ్యామరాయకవి రామాయణము వ్రాసెను. విజయరంగ చొక్కభూపాలుడు శ్రీరంగ మహాత్మ్యము మొదలగు గ్రంథరాజము లనేకములు చేసెను. తేనెతేటవలె నతిమధురములై మనోజ్ఞములైన వచనకావ్యములు కొన్నియతత్కర్తృకములో తెలియక యేగ్రంథభాండాగా[illegible]న్నవి. ఈగ్రంథ జాల[illegible]నొకటి రెండు మాత్రము ముద్రితములై [illegible] విన వన్నియు తంజావూరు [illegible]స్వతీ పుస్తకభాండాగారము నందును ఆ[illegible] [illegible] భాండాగారము [illegible] భద్రపరుప బడియున్నవి. కొన్ని [illegible] [illegible] పుస్తకభాండాగారమున నున్నవి. ఈగ్రంథము లన్ముద్రింపించి [illegible] [illegible]వారను లగ[illegible] [illegible]గా[illegible]ంప నుండుట [illegible] [illegible] పదునేడు పదునెనిమిదవ శతాబ్దములయందు వెలసిన యీ [illegible] [illegible]గద్య వాఙ్మయ [illegible]మునను మనచరిత్ర యందొక ప్రత్యేక సంపుటము కావలసి యుండును. తత్పూర్వపు గద్యవాఙ్మయ విమర్శ [illegible] తత్పూర్వపు చంపు కావ్యములలో గానవచ్చెడు వచనరచన లనేపరిశీలించిచర్చించుటమనకవశ్య కర్తవ్యము.

ఈ[illegible] నందు మనముచర్చింప వలసిన విషయములు ముఖ్యముగా మూడుగ [illegible].

(1) కావ్యములందు వచనగ్రంథ పరిమితి యెంతయని నిరూపించుట ఇందుకు నేనవలంబించిన పద్ధతి నిటవివరించుచున్నాను. ఆనంద ముద్రాయంత్రాలయమువారీ వావిళ్లవారో ప్రచురించిన గ్రంథమును దీసిఅందు విమర్శనములోనున్నకవి రచించి నభాగములలో మొత్తపు పంక్తులెన్ని యుండునని లెక్కించిచూచియాసంఖ్యనొక చోటవేసి తరువాత నందు వచనపంక్తు లెన్నియో లెక్కించి చూచియదికూడ వ్రాసియుంచితివల శతాంశగణితరీతిని

ఇన్నిపంక్తుల మొత్తము గ్రంథములో నిన్నిపంక్తుల వచన రచనగలదు.

100 పంక్తు[illegible] గ్రం[illegible]ములో... ............... ఎన్ని?

అనిగుణించి శతాంశ లెక్కను నిరూపించుట. ఇందులో గమనింప వలసిన చిక్కొకటి గలదు. పంక్తుల సంఖ్యాపుటపరిమాణముచే బట్టియుండును మరి యంకొన్ని వచనములందు కురుచలు, అంత, మరియును, తదనంతరంబ, వాడియు, మొదలగు సముచ్చయార్థక వచనలు మూడునాలుగక్షరముల కంటె నెక్కువ బట్టనివి పెక్కుతావు లగానవచ్చుచుండును. పంక్తికి సగబాలునకు తక్కువగన్నకురుచ వచనముల లెక్కింపక అంతకెక్కువ యుండిపూర్తిగనొక పంక్తికి చాలని వచనముల నొక పంక్తి క్రిందనే లెక్కించితిని. ఏదోయొక గ్రంథమును మూలముగా తీసికొని దానియాధారముపై లెక్కలు తేల్చుకొనక తీరనందునను, వావిళ్లవారును ఆనంద ముద్రణాలయము వారును ప్రచురించిన గ్రంథము లాంధ్ర మండలము నందంతటను సర్వసాధారణముగా వ్యాపించి యుండుట చేతను ముఖ్యముగా వారి ప్రకరణములనే యాధారముగాచేసికొని లెక్కించితిని మనవిమర్శనమునకు గ్రంథమునందుగల వచనరచనల పరిమాణము ఇంచుమించుగా తెలిసిన జాలును. అయినను సాధ్యమగు నంతశ్రద్ధతో పనిచేసి స్వయముగ లెక్కించియు మిత్రులచేతను ఛాత్రులచేతను లెక్కింపించి సరిచూచియు నిందుగలసంఖ్యలను తేల్చగలిగితినని పాఠకమహాశయులకు విన్నవించుకొనుచున్నాను.

(2) కావ్యమునందే యేసందర్భములందు కవివచనముల రచింపను పక్రమించుచుండెనో నిరూపించుట మనముచర్చింప వలసిన రెండవ యంశము. గ్రంథకర్తలు తమచిత్తము వచ్చినట్లు వచనరచనలు చేయలేదు. జాగ్రతగా పరిశీలించిన పక్షమున కావ్యమునగలవచన రచన యుపయోగమునందు పద్ధతియు నియామకములును గా నగుచున్నవి మనమాపద్ధతులంగను గొనిపోదాహరణముగా నిరూపింపవలసి యున్నది.

(3) ఈరెండిటి కంటె ముఖ్యమైనదియు ప్రయోజకర మైనదియు నైనమన మూడవ కర్తవ్యము కావ్యమునందు గలవచనరచనల శైలియెట్టిదని చర్చించుట

శైలియనగా నేమి?

కం॥ మృదుశబ్దమై యొండొంటికి । బదిమిత్రతగలిగి నొడువుపలుకలలోనన్ ।
బొదలెడి సౌంపెచ్చుట వదలించి శయించు శయ్యయనగా నదివో ॥

యని పొట్టి పెద్దనార్యుడు కావ్యాలంకారచూడామణి(4—83)లో నిర్వచించి యున్నాడు.

క॥ "కడసి పదంబులు మొదలి। పదములతో బరమమైత్రి బరగినవళులన్।
స్ఫుటముగ పొడిన గ్రస్తములం। దదిశయ్యా" యని బట్టుమూర్తి
చెప్పెను గాన (ప్రథమ – కావ్యాలంకార సంగ్రహము -2-88)
ఆధునికులు style ప్రభృతి అను ఆంగ్లేయపదమునకు పర్యాయ పదముగా నాంధ్రమున శైలిపదమును వాడు చున్నారు.

ప్రబంధమును భాషయందు సాధనముగా చేసికొని కవి రసభావములను వ్యక్తీకరించుటకవలంబించిన మార్గమనియు, పాఠక జనబోధసార్థమై కవిభావము గ్రహించిన దాని రూపమని పాశ్చాత్య విద్వాంసులు నిర్వచించుచున్నారు. కావున భాషాదర్పణము నందు యథార్థముగ స్వచ్ఛముగ ప్రతిబింబితమైన కవిభావమే శైలి; అనగా భాషలో పదరూపమున నవతరించిన కవిభావము శైలియని నిర్వచింపవచ్చు. ఏదేనిని కవియందలి భావమును సరావ్యవహారాది ప్రాయములను వ్యక్తీకరించుటకు గ్రంథకర్త యుపయోగించే పదకదంబమును శైలియని చెప్పినని నిర్వచనము చక్కగా నున్నది. శైలి భావప్రకాశకము. శైలి, భావము, ఇవి రెండును వేరుచేయ వీలులేనివి (2) కావ్యము యొక్క శైలిని గూర్చి విమర్శించునప్పుడు మనము అందుగల పదములను వాని స్వభావమును వాని క్రమమును వాక్యస్వభావమును వాక్యరచన యొక్క గ్రహణ [illegible] లైన స్వచ్ఛతయు [illegible] చిత్రౌపమ్యాదులయిన విశేషములను అర్థకావ్య [illegible] శబ్దాలంకార అర్థాలంకారములను, రసవిశేషములను, కావ్యరీతులను, గుణములను, చమత్కార చిత్తాకర్షణ విశేషములను, ప్రత్యేక శబ్దార్థముల పొందిక [illegible] విశేషము లన్నిటిని చర్చింప వలసియుండును.

మరియు చంపువులలో సాధారణముగా నొక్క భావమే యొక్క యంశమే కొంత పద్యమునను మరికొంత అపద్యము వెనుకనే వచ్చు వచనమునందును, [illegible] కొంత వచనము నందును మరికొంత వెనుకవచ్చు పద్యమునందును వివరింపబడు చుండును. అట్టి భావములను, అంశములను, చర్చించునప్పుడు కేవలగద్య [illegible] మాత్రమే గాక దానిం జేరియుండెడి పద్యభాగములను గూడ సందర్భానుసారముగా [illegible] చూచుచు వలయును. ఇట్టి యనన్యవ మార్గముల నిర్ణయించుచు ఆంధ్రకవి [illegible] ప్రాశస్త్యాని ప్రకటింప బోవుదుము

---

అంధ్ర [illegible] 2వ సంపుటము 230 వ పుట లో వ॥ ఆగంటి [illegible] గారు [illegible] శైలి అను విషయమును గూర్చి [illegible] (2 వ॥ [illegible] [illegible]

# ఆంధ్రగద్యవాఙ్మయచరిత్ర.

## ఐదవప్రకరణము.

### మహాభారతరచన. నన్నయభట్టారకుడు.

ఉ॥ "వ్యాసముని ప్రణీతపరమార్థము తెల్లముచేసినట్టి యబ్జాసనకల్పు"

నృసింహపురాణము.

సీ॥ కమనీయధర్మార్థకామమోక్షములకు నత్యంతసాధనం బయినదాని
దేవర్షిలోకంబు దివిరిదనా వినుచున్న వారలకెల్ల నమిత సంతోషకరంబయినదాని
భూపాలకులకఖిల భూరాజ్యసంప్రాప్తి నిత్యాభ్యుదయ ప్రదంబయినదాని
వాఙ్మనఃకాయప్రవర్తితానేకజన్మాఘహరణంబయినదాని
సర్వపర్వప్రబంధిత లక్షశ్లోకసంఖ్యమయిన దానిసర్వలోక
పూజ్యమయిన దాని ఋషినుతవ్యాస మహాముని ప్రణీత మయినదాని

ఆది (౩-౯)

చ॥ వినుతపదార్థకముల్ ధృతిచేనేమను సత్యసమన్వితుల్ మహా
ఘనులు కృతజ్ఞులుత్తములు ధర్మపథుల్ రణకర్కశాత్ములు
వనులనగా బ్రసిద్ధులగు భారతవీరుల సద్గుణానుక
ర్తనములనొప్పు దాని విదితంబగు దాని నుపాంతరంబులన్- ఆది (3-10)

శా॥ ఆమూష్యం బితిహాసవస్తు సముదాయం బైహికాముష్మిక।
శ్రేయఃప్రాప్తినిమిత్త ముత్తమ సభాసర్వంబులో కాగమ
న్యాయైక కాంత గృహంబునా బరగి నానావేదవేదాంతవి
ద్యామూర్తంబగు దాని జెప్ప దొడగెంద ద్భారతాఖ్యానమున్

ఆది (3-11)

సంస్కృత మహాభారత మష్టాదశ పర్వంబులు గలిగి ఆది (1-64)

మ॥ అమితాఖ్యానక శాఖలంబొలిచి వేదార్థామలచ్ఛాయమై
సుమహావర్గ చతుష్క పుష్పవితతిన్ శోభిల్లి కృష్ణార్జునో
త్తమ నానాగుణ కీర్తనార్థ ఫలమై వ్యాసాఖ్య నోద్యానజా,
తమహా భారతపారిజాత మమరున్ ధాత్రీసుర ప్రార్థ్యమై

ఆది (2-65)

ఇట్టి మహాభారతంబు ననేకవిధ పదార్థ ప్రపంచ సంచితంబును సపర్వ మహాపర్వ శాఖోప శోభితంబు నుపద్వీప మహాద్వీపసంభృతంబైన భువనంబు జూడు నిర్మించినట్లు కృష్ణ ద్వైపాయనుండు నిఖిలలోక హితార్థంబు దత్తావధానుండై సంవత్సర త్రయంబు నిర్మించె. దాని దేవలోకంబు నందు వక్కాణింప నారదుంబనిచె. పితృలోకంబున వక్కాణింప నసితుండైన దేవలుంబనిచె. గరుడగంధర్వ యక్షరాక్షస లోకంబు లందు వక్కాణింప శుకుంబనిచె నాగలోకంబు నందు వక్కాణింప సుమంతుంబనిచె. మనుష్య లోకంబున జనమేజయునకు వక్కాణింప వైశంపాయనుంబనిచె. (ఆది 1—66)

పదునొకండవ శతాబ్దమున దాని నాంధ్ర లోకంబున నాంధ్రమున వక్కాణింప నన్నయ భట్టారకుంబనిచె. ఆంధ్రప్రపంచము యొక్క సుకృతపరిపాకముచేత పదునొకండవ శతాబ్దారంభమున చాళుక్యాన్వయాభరణుండగు రాజరాజనరేంద్రచంద్రుడా మండలమును పరిపాలింప దొడగెను. ఆన్నృప చూడామణి

"అఖిల జలధివేలా వలయిత వసుమతీ వనితా విభూషణంబైన వేగిదేశంబున కు నాయక రత్నంబునుం బోని రాజమహేంద్రపురంబు నందు మహేంద్రమహిమతో నగమానందంబున ననవరత మహామహీరాజ్య సుఖంబులనుభవించుచు సకలభువనలక్ష్మీ విలాస నివాసంబయిన రమ్యహర్మ్యతలంబున మంత్రిపురోహిత సేనాపతి దండనాయక దౌవారిక మహాప్రధానానంత సామంతవిలాసినీ పరివృతుండయి యపారశబ్దశాస్త్ర పారగులైన వైయాకరణులును, భారత రామాయణాద్యనేక పురాణ ప్రవీణులైన పౌరాణికులును, మృదు మధుర రసభావ భాసుర నవార్థ వచన రచనా విశారదులయి సుమహాకవులును, వివిధ తర్క విగాహిత సమస్త శాస్త్రసాగర గరీయః ప్రతిభులైన తార్కికులును నాదిగా గలుగు విద్వజ్జనంబులు పరివేష్టించి కొలువ విద్యావిలాస గోష్ఠీసుఖోపవిష్టుండయి యిష్టకథా వినోదంబులనుండి—............ (ఆది 1. 8)

సీ॥ తనకుల బ్రాహ్మణు ననురక్తు నవిరళ జపహోమ తత్పరు విపులశబ్ద।
శాసను సంహితాభ్యాసు బ్రహ్మాండాది నానాపురాణ విజ్ఞాన నిరతు।
బాత్రు నాపస్తంభ సూత్రు ముద్గల గోత్రజాతు సద్వినుతావదాత చరితు
లోకజ్ఞు నుభయ భాషాకావ్య రచనాభి శోభితు సత్ప్రతిభాభియోగ్యు
నిత్య సత్యవచను మత్యమరాధిపాచార్యు సుజను నన్నపార్యు జూచి.

మహాభారత మాంధ్రమున రచింపు మన యానతిచ్చెను. రాజనరేంద్రుడు

విమలమతియై పురాణములనేకములు వినియున్నను, అర్థధర్మ శాస్త్రములు తెఱంగెఱింగి యున్నను, ఉదాత్తర సాహిత్య కావ్యనాటక క్రమములు పెక్కు చూచి యున్నను, జగత్పరి పూజ్యము లైనయీశ్వరాగమముల యందు భక్తితో హృదయము న్నుప్రకాశముగా నిలిపి యున్నను ఆతనికి సవరతంబును శ్రీమహాభారతము నందలి యభిప్రాయంబు విననభిలాష పెద్దయై యుండెడిది. ఇట్లుండుట కాతడు ముఖ్యముగా మూడు కారణములను చెప్పుచున్నాడు.

(1) పంచమవేదమై పవిత్రాతి పవిత్రమై భాసిల్లు భారత సంహిత యందాతని కిగలభక్తి విశేషమొకటి పార్వతీ పతి పదాబ్జధ్యాన పూజామహోత్సవము నందును భూదేవకులాభితర్పణము నందును సంతతదాన శీలత యందును, శశ్వత్సాధుసాంగత్యము నందును నాతని కెంతప్రీతి గలదో భారత శ్రవణమునందు గూడ నాతని కంత యాసక్తి గలదు.

(2) మానవేశ్వరునకు వంశాభిమానము. రాజరాజు చంద్ర వంశజుడు కావున చంద్రుడు, పూరుడు, భరతుడు, కురుభూపతి, పాండురాజులను మహాపురుషులు వంశకర్తలుగా ప్రసిద్ధిగనిన చంద్రవంశము నందు జన్మించి విమలసద్గుణ శోభితులని జగత్ప్రఖ్యాతి గాంచిన పాండవోత్తముల చరిత్ర సతతము వినుట యందాతని కెంత యభిభీష్టముండుట యుచితమేగదా.

(3) భారత శ్రవణమతి పుణ్యకార్య మను విశ్వాసము. శాస్త్రోక్తముగ నువర్ణశృంగ ఖురాదు లమర్చి కపిలగోశతము నుత్తమ బహువేదవిప్రులకు దానము చేయుట వలన కలిగెడు మహాపుణ్యము భారత కథాశ్రవణముచేత తథ్యముగా సమకూరును. విశేషించి బహుజనముల వలన బహుభాషలలో బహువిధములుగా భారత కథవినుచు దాని యందు బద్ధస్పృహులగు వారికి బహు యాగములు చేసిన పుణ్యఫలము లభించును. గావున

క॥ జననుత కృష్ణద్వైపాయన మునివృషభాభిహితమహాభారతబం
ధనిరూపితార్థమేర్పడ। దెనుగున రచియింపు మధికధీయుక్తిమెయిన్.

(ఆది 1-18)

ఆ[illegible] దము దరియ

[illegible] సేయును

కాలంబున నిర్గుణజ్ఞ నాంబుల యనుగ్రహంబు వడసి నాచేత విధంబున నీకావ్యం బురచియించెనని విన్నవించుచు వాల్మీకాంధ్ర మహాభారత రచనకు ప్రక్రమించెను. శ్రీకృష్ణ భగవానుడు భారత మహాయుద్ధమున నర్జునునికి తోడైనట్లే నారాయణ భట్టను నామాంకితయు ధురంధరుడు తోడ్పడి నన్నయ్యచేత నీమహాకార్యము నిర్వహింపచేసెను.

ఈమహాభారతము వైదిక వాఙ్మయమున చేరిన గ్రంథరత్నము. ఇందు పిపీలికాది బ్రహ్మ పర్యంతము స్థావర జంగమ నానారూపములన్నియు [illegible] సర్వ మంతయు ప్రతిబింబితమైనది. భారతపాత్రము లన్నియు సజీవములై స్వకీయ వ్యక్తులతో మనకన్నుల యెదుట నృత్యము చేయుచు పలుకుచున్నవి. పాండవచరిత్ర విషయమున సమస్త వేదశాస్త్ర చరిత్రాంశ [illegible] మిళితమై యున్నది. [illegible] కథాకథనము [illegible] నారసి మేలు [illegible] “ఇవిరు లక్ష్యలక్షణ [illegible] నట్టిగను” [illegible] నానారుచిరార్థసూక్తినిధి, యగు నన్నయభట్టారకుండు తెనుంగున మూడు పర్వములు రచించి యున్నాడు. సంస్కృత మూలమునకు వచనే ఆంధ్రమహాభారతమును గూడ

సీ. ధర్మతత్త్వజ్ఞులు ధర్మశాస్త్రంబని యధ్యాత్మవిదులు వేదాంతమనియు
నీతివిచక్షణుల్ నీతిశాస్త్రంబని కవివృషభులు మహాకావ్యమనియు
లాక్షణికులు సర్వలక్ష్యసంగ్రహమని యైతిహాసికు లితిహాసమనియు
బరమపౌరాణికుల్ బహుపురాణసముచ్చయంబని॥

[illegible] ప్రస్తుతాంశమును పట్టియు చెప్పి [illegible] నెట్టియు [illegible] గొనియాడు చుండురు. మహాభారతమునందు వేదాంతభాగము, నీతిభాగము, లక్ష్యభాగము మొదలగు వివిధభాగములు గ్రహించుటకు గలిగినవి, [illegible] యుగములనైన భిన్నములై వివిధప్రదేశము లయినందు [illegible] [illegible] యును. [illegible] ప్రకాశించు [illegible] కాంతి [illegible] భారత సంహిత [illegible] ధర్మనీతి వేదాంత వ్యాకరణ [illegible] యుండుటను [illegible] యున్నవి. నేత్రముల యెదుట [illegible] చూచిన

లోకమంతయు నావర్ణ మయముగా గాన్పించుట సహజమేగదా! నీలంపు టద్దములలో చూచినలోక మంతయు నీలముగా గాన్పించు! ఎరుపుటద్దముతో చూచిన లోకమంతయు నరుణిమవహించి గన్పట్టునట్లే సారస్వత ప్రియులు భారతమునే దృష్టితో పరిశీలించిన వారికట్టి విశేషములతోనే నిండియున్నట్లు గన్పించి వింతగొలుపు. ఆంధ్ర గద్యరచనా పరిణామదృష్టితో నన్నపార్య విరచిత భారత ప్రపంచమును మనమిప్పుడు పరచిచూడ వలసియున్నది,

ఇందు మనప్రథమ కర్తవ్యము వచనగ్రంథ పరిమితి నిరూపించుట.

| పర్వము. | ఆశ్వాసము. | [illegible] | [illegible] |
|---|---|---|---|
| ఆదిపర్వము. | ప్రథమాశ్వాసము, | 770 | 427 |
| | ద్వితీయాశ్వాసము. | 870 | 370 |
| | తృతీయాశ్వాసము. | 900 | 453 |
| | చతుర్థా ,, | 920 | 454 |
| | పంచమా ,, | 900 | 380 |
| | షష్ఠా ,, | 1080 | 475 |
| | సప్తమా ,, | 990 | 518 |
| | అష్టమా ,, | 1100 | 430 |
| సభాపర్వము. | ప్రథమా ,, | 1000 | 400 |
| | ద్వితీయా ,, | 1120 | 400 |
| అరణ్యపర్వము. | ప్రథమా ,, | 1440 | 662 |
| | ద్వితీయా ,, | 1350 | 700 |
| | తృతీయా ,, | 1350 | 670 |
| | చతుర్థా ,, | | |
| (శారదరాత్రులు జ్వల............... లంకరపూరితంబులై, అనుపద్యమువరకు | | 415 | 166 |
| | | 14205 | 6505. |

మొత్తము గ్రంథమంతలో పంక్తులసంఖ్య 14205.


,, ,, వచనపంక్తులసంఖ్య 6505.

నూటికెన్నిపాళ్లు గ్రంథములో వచనపంక్తులసంఖ్య $\frac{6505 \times 100}{14205}$

$= 45.8\%$

ఇంచు మించు 482 పంక్తులు వచనరచన శతాంశ గ్రంథమున గలదు. పైసంఖ్య వలన నన్నయ భట్టారకవి యించు మించుగా సగబాలు వచనరచనలు గలచంపూ కావ్యముగా భారత మాంధ్రీకరించినట్లు స్పష్టమగుచున్నది. కావ్యరచన యందీతనియంత విరివిగా మరియే ప్రసిద్ధాంధ్రకవియు వచనము నుపయోగింపలేదు. సంఖ్య యందును, పరిమాణము నందును ఉపయోగ విధానమునందును నొక్కదానిమీద పక్షపాతము లేక సమముగానే యీతని వలన పద్యగద్య భాగములు రచింపబడినవి. పద్యలాంఛన ధారణమే కవిత్వకళకు జీవమను వారియభిప్రాయముల పూర్వపక్షము చేయుచు, రమణీయార్థప్రతిపాదకములైన గద్యరచనలు సహితము కవిత్వశ్రీ విరాజితము లేయని తనరచనావిధానముల చేతనే యితడు సిద్ధాంతము చేసియున్నాడు. ఈతని వచనలు కొన్ని ప్రధానపుటుంగరముల వలె భవిష్యదర్థసూచకములై యుపక్రమణశీలములైనవి. మరి కొన్ని వచనములు వజ్రాదిప్రశస్త రత్నముల నడుమ నిలచి పరస్పర సంబంధము గల్పుచుండు జిగురుగల చిన్న బంగారు రేకులు. కొన్ని వచనములు కేవలపత్రికల పేటికలే గాని వర్ణనాశీలములైన రచనలు చక్కని యుల్లేకయు జిగిబిగియు గల్గి సొగసైన సువర్ణభూషణములట్లు ముద్దుగులుకుచుండును. కథావివరణశీలములైన వచనములు సాపుగరిగి నిగ్గుదేరిన యొడ్డాణముల చందమున తేజరిల్లుచుండును. వ్యాఖ్యాన సంభాషణ, భావోపన్యాసశీలములగు రచనలు నవరత్న స్థాపితములై సొబగుమీరు స్వర్ణహారములట్లు మిగుల నొప్పారుచుండును. ఆశ్వాసపతి పాదముల గిలుకుచుండు మట్టియలలాగున నంత్యగద్యములు వెలయుచుండును. ఇట్లు భారత కల్పండగు నన్నపార్యుండు తా సృజించిన ప్రసిద్ధ ప్రథమాంధ్రకావ్యకన్యక కిడిన నానావిధవచన రచనాభూషణముల నే మెచ్చుకొని యతని తరువాతి యాంధ్రకవులు తమతమ కావ్యకన్యకల నలంకరించిరి. కావున నితని రచనావిధానములను అందలి మర్మములను గ్రహింపదలచితిమేని వానిని క్రమప్రకారముగ వర్గీకరణము చేసి పరిశీలించుట యావశ్యకము. ఈ క్రిందివిధమున వానిని వర్గీకరణము చేయుట మనకు మిగుల ప్రయోజనకారి యగు:—

నన్నపార్యుని వచనరచనలను ముందు ముఖ్యముగా రెండు భాగములు చేసికొని. అందు నిస్సారవచనములనునవి రమణీయార్థ ప్రతిపాదకములును రసోత్పాదకములును గావు గావున వానికి గద్యవాఙ్మయమున ప్రవేశము నుండజాలదు. కాని ప్రశంసనీయము లైనను అయ్యవి నిష్ప్రయోజనములు గావు. వాని ప్రయోజనమును బట్టి గ్రాహ్యములు నవాని కేవలము విడువక తీరదు. వాని స్వభావమును బట్టి వానిని బహువిధములుగా విమర్శింతము.



నన్నపార్యుని వచనరచనలు.
నిస్సారములు
రసవంతములు.
ఉపక్రమణికలు.
సముచ్చయార్థకములు.
పత్రికలు.
సామాన్యములు.
పూర్వాంశసంగ్రహ ప్రశంసయుక్తములు.
1 కథావివరణములు.
5 వర్ణనలు.
3 యాత్రావిషయములు.
2 భాషితములు.
4
6
కవి తనంతట తా చేయునవి.
పురాణగాథలు.
సంభాషణలు.
వాదనలు.
ఉపన్యాసములు.
ధర్మప్రసంగములు.

## ఉపక్రమణ శీలములు.

ఉపక్రమణ శీలములనగా రాబోవువిషయమును దానిసందర్భమును సూచించు స్వభావముగలవి. ఉదాహరణార్థము. చూడుము ఆది. 2. 38.

"గరుడుండును దాస్యదీవనలు గైకొని గమనోన్ముఖుండై యమృతంబు దెచ్చువప్పుడం బాకొనఁగలుగవలయు నాహారంబుపదేశింపుమనిన వినతయిట్లనియె."

ఈవచనము గరుడునకును అతనితల్లియైన వినతకును నైనసంభాషణ సందర్భమును సూచించు, తరువాతపద్యమున నేమిరావలయునో తెలుపుచున్నది. బలముగలుగుటకై గరుడుఁడేయాహారమును సంపాదింపవలయునో వినత చెప్పుట యేయుత్తరకథాంశము. ముందురాబోవువిషయమేమో, దానినెవ్వరెవరితో వక్కాణింతురో వివరించుట యీవచనముల ధర్మము. ఇందునకు ప్రత్యేకముగానొక పద్యమురచించుటకు కవి పూనుకొనినచో సాధారణముగా వ్యర్థపదములంజేర్చి పాదపూరణము కావింపవలసియుండును. అట్టివ్యర్థపదభూయిష్ఠములైన పద్యములు కావ్యప్రాశస్త్యమును క్షీణింపజేయుచుండును. ఇట్టివచనములకు కావ్యమున నెడమీయకున్నచో సందర్భశుద్ధిలేక కావ్యమగమ్యగోచరమై పోవును. కావున నవి రసహీనములైనను పరమప్రయోజనకారులగుటచే కావ్యమున వీనికి ప్రాయికముగా స్థానమొసంగబడుచుండును.

ఈయుపక్రమణ శీలమును (1) ఆశ్వాసాది (2) ఇతరములు ననిమరల రెండు వర్గముల క్రింద విభజించితిమి. ప్రతికవియు తారచించిన కావ్యములో కృతికర్తను భగవంతునో, రాజచంద్రునో, మరియొకరినో ప్రశంసించు పద్యమునో శ్లోకమునో యాశ్వాసారంభమున రచించి తరువాత వచనమునే రచించుట మనము సర్వసాధారణముగా చూచుచున్నాము. నన్నయ భట్టారకుడు తానురచించిన భారతమంతటిలో ప్రతియాశ్వాసము నందును రెండవ రచనమును వచనముగనే వ్రాసియున్నాడు. ఆదిపర్వము నందలి ప్రథమాశ్వాసము నందు.

శ్లో॥ శ్రీవాణీగిరిజాశ్చిరాయ దధతో వక్షోముఖాంగేషు యే।
లోకానాం స్థితిమావహంత్యవిహతాం స్త్రీపుంసయోగోద్భవామ్
తే వేదత్రయమూర్తయ స్త్రిపురుషా స్సంపూజితా వస్సురై
ర్భూయాసుః పురుషోత్తమాంబుజభవశ్రీకంధరా శ్శ్రేయసే॥

అనుమః గళ శ్లోకముతరువాత

“అనిసకల భువనరక్షణ ప్రభువులై యాద్యులయిన హరిహర హిరణ్యగర్భుల నుమావాణీపతుల స్తుతియించి తత్ప్రసాద సామాదిత నిత్యప్రవర్ధమాన మహామహీ రాజ్య విభవుండును నిజభుజ విక్రమ విజితారాతిరాజ నివహుండును నఖిల జగజ్జేగీయమాన నానా గుణరత్నరత్నాకరుండును నైపరగు రాజరాజనరేంద్రుడు” అనుచు త్రిమూర్తులను, ముప్పురమ్మలను, భూలోక ప్రత్యక్ష దైవమగు రాజతిలకుని స్తుతియించి దైవభక్తిని సూచించు శ్లోకము వెనుక, రాజభక్తిని సూచించు భాగము వచనమునరచించి వాఙ్మయమున వచన రచనలకియ్య వలసినద్వితీయ స్థానమును సూచించుచున్నాడు' ఆదిపర్వ ప్రథమాశ్వాసమున నీవచనమును, అవల ప్రతి యాశ్వాసమునందును ద్వితీయ రచనమును మార్పలేక అక్కథ కుండు శౌనకాది మహామునుల కుం జెప్పెనను వచనముతో నారంభించు నట్లును నన్నయార్యుడు రచించి యున్నాడు. సందర్భమును బట్టియాతరువాత వాక్యజాలము నిడివిగల వచనముగావచ్చు. అదియుగానిచో పద్యముగావచ్చు. గానిఆశ్వాసమున రెండవ రచనము మాత్రము వచన మేయగుటయు అదియును, ఆదిపర్వ ప్రథమా శ్వాసమున తప్ప తక్కిన చోట్లను మార్పలేక యొకేవిధమున నుండుటయు మాత్రము గమనించి యీ విషయమైన చర్చముగింతము.

ఉపక్రమణ వచనముల తరువాత మనము సముచ్చయార్థక వచనములను గూర్చి ప్రసంగింప వలసియున్నది, రెండు పద్యములకు నడుమనిలచి వానికిపరస్పర సంబంధము కలుపుటయే వీనిధర్మము. అట్టిటంకపు పాదులుంలేక పద్యములకు పొందిక గుదరదు. ఇవిగూడ వానిప్రయోజనమును బట్టి కావ్యములో జొచ్చినగాని రమణీయార్థప్రతిపాదక దక్షత్వము చేతగాదని స్పష్టమే గదా? మరియు, వెండియు అంత తదనంతరంబ మొదలగు కురుచ వచనములును సుమారొక పంక్తినిడివిగల వచనములును నన్నయార్యుని రచనలం దచ్చటచ్చట గానవచ్చుచున్నవి. కానియట్టి సముచ్చయార్థక వచనముల సంఖ్యనన్నెచోడుడు నాచనసోముడు మొదలగు కొందరు కవులుపయోగించిన దానికంటె చాలతక్కువగా నున్నదని మాత్రమిచ్చ చెప్పవలసి యున్నది. ఉదాహరణార్థముగా నొక్కటి మాత్రము చూతము

ఆది—2. 41;–“ గరుడుంతు గద్రువ పంచిన పనులెల్ల వినత యనుమతంబునవతివినయపరుడై చేయుచు.

ఈసముచ్చయార్థక వచనములలోనే మరియొక యుపవర్గమును పేర్కొని యున్నాము— పూర్వాంశ సంగ్రహ ప్రశంస యుక్తములు రెండు ఉదాహరణములు చూచినచో దీనిస్వభావమును మనము గుర్తించగలము, ఆది 3—184 "ఇట్లుతెన్నెరంగ కుండ నయ్యయాతి శర్మిష్ఠ వలనలబ్ధ సంతానుండగుట యప్పుడెఱింగి" ఇందు దేవయాని యొకసంగతి తెలుసుకొని నట్లుచెప్ప బడినది. ఆసంగతి యీవచనకు పూర్వమున నున్నపద్యాదులలో వివరముగా తెలుపబడి యున్నది. అదియే యీవచనమున మరల సంగ్రహముగా ప్రశంసింపబడి యున్నది. గనుక నీవచనము పూర్వాంశ సంగ్రహ ప్రశంస యుక్తము లనదగియున్నవి. మరియు చూడుము. ఆది— 4-70 "అనితలంచి చింతాక్రాంతయై శకుంతల వెండియు నాత్మ గతంబున" ఇందు పూర్వ ప్రస్తావితములైన శకుంతల యొక్క పూర్వ తలంపులం గూర్చి సంగ్రహముగ ప్రశంసించి కవియుత్తర కథాంశమునకు బోవుచున్నాడు. ఆశ్వాసాంత గద్యములందు ఆశ్వాసమునగల వివిధాంశములను సంగ్రహముగా ప్రశంసించుట కూడ నన్నపార్యుడు మొదలగు కవుల రచనలలో గాననగు చున్నది.

వీనియనంతరము మనము పట్టికలపేటి కలనందగు వచనముల గూర్చి చర్చింపవలసియున్నది. ఇట్టిపట్టికలను పద్యములలో జొప్పించుట కాంధ్ర పద్యస్వభావమెడమియ్యదు. కఠినయతి ప్రాసాది బహునియమ బాధిత ఛందోబద్ధమైనయాంధ్రపద్య రచన యందు దశశత సంఖ్యలు గలబహువిశేష్యజాలము నిమిడ్చి ప్రవేశింపజేయుటయెట్టికవికైన కష్టసాధ్యమే, కష్టసాధ్యమే యననేల? అసాధ్యమని చెప్పినను చెప్పవచ్చును. "గురువుల ఘువుజేసి గ్రుద్దించిగ్రుద్దించి లఘువు గురువు జేసి లాగి లాగి" యన్నట్లు బహుప్రయాసపడి యెన్నిపద్యముల యందేవిధమున, దుర్యోధనుని సోదరశత నామంబుల(ఆది 5-107) నిమిడ్చవచ్చును? మరియును ఆది పర్వము నాల్గవయాశ్వాసము నందునాల్గవ రచనయందుగల నాగముఖ్యుల పట్టికయు, 211, 213 రచనలందుదహరింపబడిన జనమేజయుని సర్పయాగంబున బడిమడిసిన నాగ ప్రముఖుల నామపట్టికలును ఇట్టివచన పేటికలలో గాక మరిదేనిలో పట్టగలవు?

కొన్నిసందర్భముల యందీపట్టికలతిదీర్ఘములై వినుగుబుట్టింపకుండ నన్నపార్యుడు నడుమనడుమ నొకపద్యమును వేసిప్రయాసము దోపకుండ చేసియు వినుగుపుట్టినను ఆబాధ చాలవరకు దగ్గించుటకయి వచనమునకు వచనమునకు నడుమ ప

క్యమునకుపద్యమునకును మధ్యవచనమును రచించియు వందనీయు డగుచున్నాడు. ఇందుకు దాహరణార్థము ఆది పర్వారంభమున గలపర్వానుక్రమణికయు, ఆపర్వము నందే ద్వితీయాశ్వాసమునందు 59 61 63 65 67 69 71 సంఖ్యలుగల రచనలందు వివరింపబడినదేవ దానవుల యుత్పత్తిక్రమమును, 80 వరచనయందు దేవదానవాద్యంశముల భూమియందు బుట్టినవారి క్రమమును చూడనగును. మరియు నాపర్వము చతుర్థాశ్వాసమున 111 114 116 రచనలలో కౌరవ వంశవివరణమున్నది. సభాపర్వమునందు రాజసూయమహాధ్వర సందర్భమున కావింపబడిన దిగ్విజయమందు పాండవ సోదరుల చేజయింపబడిన నానాదేశాధీశుల యొక్కయు, దేశముల యొక్కయు పట్టికలు గలవు. ఆరణ్య పర్వమునందు పాండవు లరణ్యవాస దీక్షలో సేవించిన తీర్థముల పట్టికలును, ఆయాతీర్థముల సేవించుట వలన కలుగుపుణ్య ఫలములును పెక్కుచోట్ల వచనములుగానే రచింప బడినవి. ఈవిషయములను నన్నయ పద్యములందే వర్ణించిన పక్షమున నారచనలు పాండురంగమాహాత్మ్యము ద్వితీయాశ్వాసము వలె మిగుల విసుగుబుట్టించియుండును.

ఇంతవరకీ పట్టికల చర్చ చాలించి యాశ్వాసాంత గద్యలను గూర్చి ప్రసంగింతము. సంస్కృత గ్రంథములలో సర్గాంతమందు సర్వసాధారణముగా గద్యయగుపడుచున్నది. సంస్కృత గ్రంథముల యందే గాక తామ్ర, శిలా, శాసనములలో సహితము, రచించిన వారిపేరును లిఖించిన వారిపేరును చివరను చేర్చబడియుండుట వానితో పరిచయము గలవారికెల్ల విదితమయి యున్నది. సంస్కృత మర్యాద ననుసరించి యాంధ్రమునందును, కావ్యభాగములైన యాశ్వాసాంతములందు గద్యయుండుటయు గద్యమందు కావ్యనామ కవినామములను, ఆశ్వాస సంఖ్యయు పేర్కొన బడుటయు సర్వసాధారణముగా గానవచ్చును. కొన్ని కావ్యములలో గద్యలందు ఆశ్వాసమున గల యంశముల సంగ్రహ ప్రశంస గూడ చేర్చ బడుటయు గలదు. నన్నపార్యుని గద్యలు కవినామమును, పర్వమును పేర్కొని యాశ్వాస విషయముల సంగ్రహముగ సూచించి, యాశ్వాస సంఖ్యా నిర్దేశముతో ముగియుచుండును. కవిరచించిన గ్రంథములోని యాశ్వాసాంత గద్యలన్నియు నొక్క మచ్చుననే రచింప బడుచుండును. కావున నన్నపార్యుని గద్యము నొకదానిని చూతము

ఇది సకల సుకవిజన వినుత నన్నయభట్ట ప్రణీతంబయిన శ్రీమహాభారతంబున

జాది పద్యంబున ననుక్రమణికయును, జౌష్ట్యాదికవహోత్స్యంబును, [illegible] నంబు నన్నది ప్రథమాశ్వాసము." కొండొక ప్రయోజనకర్తయు సాహిత్యము లైన పలుకోప సాంగవిధానముల చర్చ ముగించితిమి గావున నవమిక రసవంతములైన వశీయార్థ ప్రతిపాదకములైన నన్నయభట్టారకుని వచన రచనల పరిచూడనారంభింతము. మనవగ్రంథ ప్రకారము నవము కథావివరణ భాగములను గూర్చి ముందుగా ప్రస్తావింపవలసి యున్నది.

కథావివరణభాగములు.

నన్నయార్యుని రచనల ప్రథమలక్షణమగు వ్యుత్పత్తిమును పీఠికరూపము యుక్తత్త్వము మనోజ్ఞ పుష్టియును గాంభీర్యమును గర్భియర్థసౌలభ్యము చదువరుల మనముగడ్డిలో [illegible] ము సతతము ఉయింప జేయుచుండును. మరియు [illegible] నైన భావసౌఫల్యవా [illegible] రచనలు శ్రీమహాభారతమునందు [illegible] ములై [illegible] లై [illegible] నొప్పారుచుండుట [illegible] మ [illegible] చు వినువారిని యెంతట దరిజేరుదుము దైవము [illegible]. ఇందుకుమూడు రచనల బట్టి [illegible].

ఆది.—193. అనిన నవ్వు చేయుదునని యద్దోషి [illegible] నిరా బాహ్యంగ యయ్యా నీవతిథివి నాయింట గృహభోజనమందవై పొమ్మని [illegible] యించిన నొక బడి యుదంకుడు గనుచుచో నన్నంబు కేశదుష్టంబైన నొసి కనుబడిగి యట్లుపరీక్షి తంబైన [illegible] నాపె వంధుడవగుమని శాపంబిచ్చిన నట్టిదోషం బున నాకు [illegible] నీవనపత్యు పవగుమని ప్రతిశాపంబిచ్చిన నిదంబుం డు చేసినపత్యాంపి [illegible] నిగ్రహమ్మతింపు మనిన బాహ్యంబట్లరయె." ఇదుప్పె [illegible] పేర్పుతో గూర్చి వివిధ వాక్యముల [illegible] వ్యాఖ్యానముగా మంచుమ [illegible] సత్వరగమనము సిద్ధించినది. ఇట్టి వాక్య ముల [illegible] ప్రముంచినదినవో రచన యనవసర పదజాలదూషితమై [illegible] యుండును. చూడుము.

అనిన [illegible] చేయుచున్న [illegible]. అతడాతని [illegible] నన్ను. (అనిన) బ్రాహ్మణుడయ్యా నీవతిథివి నాయింట భోజనముచేసి పొమ్మని [illegible] యించెను. (అందుకుదంకుడు) ఒప్పుకొనెను. ఉదంకుడా బ్రాహ్మణుని

యింటగుడుచు చుండెను... అని యీ ప్రకారమెక్కడి కక్కడ క్రియలను సమాపక క్రియలుగా చేసి వాక్యములు త్రుంచి వాక్యజీవనము కొరకథా హారము లైనకర్తృకర్మక్రియలను రచించుకొనుచు పోవుచుండిన పక్షమున గ్రంథమింపుగానుండక పెరిగి విసుగుపుట్టుచుండును.

మరియు మృదులములగు సులభసంస్కృత పదములను విశేషముగా చేరికూర్చుట వలన రచనకు పుష్టియు జవమును చేకూరి శైలి గంభీరమై యొప్పారును. మృదుత్వమును గాంభీర్యమును పోషించుట యందే నన్నయార్యునికి లక్ష్యమధికమగుట చేతను, సారమతిం గవీంద్రులు ప్రసన్నకథా కవితార్థ యుక్తిలో నారసి మేలను పట్టురచించుట యాతని పరమావధి యని యతడు వక్కాణించి యట్లే రచించుట చేతను, ఆతనికృతియందు రెండు పాళ్లు సంస్కృత పదములును, ఒకపాలు తెలుగు పదములును చేర్చి రచించెను. మరియు సంస్కృత భాషాపక్షపాతులగు సత్కవీంద్రుల మెచ్చునభిలషించియే సంస్కృత భాషామర్యాదలనే విశేషముగా పాటించి యున్నాడు. అవకాశమున్న చోటుల కూడ తెలుగు సాంప్రదాయముల నంతగా జొప్పింపలేదు. ఈవిషయమున తిక్కన సోమయాజులకును నన్నయ భట్టారకునకును విషభేదము గలదు. పైని వ్రాయబడిన రచనయందు, భోజనము చేసి పొమ్మని వ్రాయక కృతభోజనుండవై పొమ్మని వ్రాసి యున్నాడు. ఇట్లే అన్నములో తలవెండ్రుక వచ్చెననిగాని నీకు కొడుకులు గలుగరని కాని వ్రాయక, అన్నంబు కేశదుష్టమయ్యెననియు, అనపత్యుండవగుమని శాపమిచ్చె ననియు వ్రాసియున్నాడు. కథావివరణ భాగముల రచనావిధానము బరిశీలింప మరి రెండుదాహరణముల నిట బొందుపరచుచున్నాను.

ఆది.3-134. ఇట వృషపర్వు కూతురు శర్మిష్ఠయను కన్యక యొక్కనాడు కన్యకా సహస్రపరివృతయై దేవయానీ సహితంబు వనంబునకుం జని యొక్కసరోవరతీరంబున దమతమ పరిధానంబులు పెట్టి జలక్రీడ లాడుచున్న నవి మరగరు వలిచేతం బ్రేరితంబులయి కలసిన నొండొరులం గడవ గొలను వెలువడు సంభ్రమంబున నక్కన్యక లన్యోన్యపరిధానంబులు వీడ్వడంగొని కట్టునెడ దేవయాని పుట్టంబు శర్మిష్ఠ గట్టికొనిన మఱి దాని పరిధానంబు దేవయాని పుచ్చుకొనక రోసి శర్మిష్ఠం జూచి.

ఆది. 5. 98. ఇట్లు పుత్రోత్సాహంబున బరమహర్షసంపూర్ణ హృద యుండై పాండురాజు కుంతీమాద్రీ సహితుండై శతశృంగంబున నున్న యవస రంబున నట హస్తినాపురమందర ధృతరాష్ట్రు వలన గాంధారి కృష్ణద్వైపాయను వరంబున గర్భంబు దాల్చి యొక్క సంవత్సరంబునిండిన బ్రసూతిగాకున్న బదరుచు బు త్రలాభ లాలసయై యున్న యది యుధిష్ఠిరు జన్మంబు వినియసూయ తా నంబున నుదరతాడనంబు జేసికొనిన గర్భ పాతంబగుడు.

ఆంధ్రమహా భారతము నోపికతో పఠించు వారికిట్టి కథావివరణ రచనలు పె క్కులు గానరాగలవు. (చూడుము ఆది. 3. 169 దేవయాని కథ మొదలగు నవి. ఇవన్నియు కావ్యరచన మునకవి తవంతట తానే చెప్పుకొనుచు బోయినరచ నలు. ఈకథా వివరణ శాఖకు చేరినవే గాకను భిన్నసాంప్ర దాయముగల మరికొ న్నివచనములు గలవు. ఇవియొకరి ప్రశ్నకుత్తరముగా మరియొకరిచే చెప్పబడి గ్రహించి వ క్కాణింప బడిన పౌరాణిక గాథలయి యున్నవి. ఆగాథ యొనిమిది పదిపద్యములలోని మునిజాలిన దైనచో కవియొక్క వచన రచనముతో దానిని పూర్తిచేయును. గాని యది ద్విత్రిపద్యమునచో నౌచిత్యమును సందర్భశుద్ధిని బట్టినడుమ నచ్చటచ్చట పద్యము లుండినుండ వచ్చును. ఇందుకుదాహరణ ముగా ద్రుపదుని సంశయ విచ్ఛేదనము నకై వేదవ్యాసులు చెప్పిన పంచేంద్రో పాఖ్యానము జూడుము (ఆది 7-255) మొదలు 259 వరకు). సభాపర్వము నందు ధర్మజుని ప్రశ్నకుత్తరముగా శ్రీకృష్ణుడు వివ రించిన జరాసంధుని వృత్తాంతమును, యముడు విదురుడై శూద్రస్త్రీయందు జన్మిం చుటకు హేతువుగా జెప్పబడిన మాండవ్య మహాముని కథయును, గంగాదేవి శంత నునితో వసువులు తనగర్భంబున వశిష్ఠుని శాపముచే పుత్రులయి పుట్టినగాథ తెలుపు వృత్తాంతమును (ఆది 4-153) అగ్నిదేవునకు నజీర్ణవ్యాధి పుట్టించిన శ్వేతకియను రాజ ర్షిసత్రయాగ వృత్తాంత మును (ఆది 8-243 45 47 50) దిగ్విజయార్థి యైన సహదేవుని సేనలు నీలుడనువాని కోడిపోవుటకు గలకారణమును (సభా 1-253-255-257) ఈమొం దలగు పౌరాణిక గాథలన్నియు పైవర్గములోని వేయగును. ఉదాహరణార్థమీ యాఖరి విచిత్ర గాథ నిచట వ్రాయుచున్నాను.

"తొల్లినీలు వంశంబున నిషధుండను రాజురాజ్యంబున జాతవేదుండు విప్రుండై యుకవాధ్యా యనంబు సేయుచుమాహిష్మతీ పురంబున నుండి ప్రమాదవశంబునం

శా॥ దారిసంతతముగ శ్వేతకి రాజని యోగులు వారిఁబట్టికొనిపోయి రాజ సమక్షంబున శాస్త్రవిహిత దహనము దాకిపోయిన.

క॥ అవమాన దుఃఖితుండై పోనాడుచు గోపాలిఁజయి పోడిమి వెలుగం
బవనసఖు దుర్గకణములు వెనమంగ బసపోడవు నూ పెనిపథుని బ్రోఅన్

వాఁడును గడభీతుండయి యగ్నిదేవునకు నమస్కరించి మహాపురుషా నా యజ్ఞానంబు సహింపవలయునని మూర్ఛిత కరకలంపయిన వానిని వైశ్వానరుండు బ్రసన్నుఁడయి నీకోరిన వరం బిచ్చెద వేఁడుము నిన్న వాఁడిట్లనియె.

తే॥ శిష్యవర్గంబు జయింపఁగ నెవ్వరేని యత్నపరులయి శ్రవణకీలువాఱు.
దగ్ధమేదినిచేత నీశ్వర విహీనులగు నట్లుగా వరమిమ్ము నాకు.

అనిన నా రాజునకు నగ్నిదేవుం డభిమతంబయిన వరంబిచ్చి మఱియు వారుం బ్రతి ప్రతిదినంబు పేయ ఏ పర్వంబు నింటింటను మనోజరాగములు గావిన వీరల స్వేచ్ఛావృత్తి దోషకాలంబు సహింప వలయునని యడిగిన నాటంగోలె మాహిష్మతీపురంబు శ్రీ ... స్వైరిణీస్త్రీలకు నిలయమయ్యె నగ్నిదేవుండును నప్పురంబుపై వచ్చిన వారల నెల్లను నెల్లం జేయుచు దానిరక్షించుటం జేసి నరనాథప్రతతులకు భయానకమైన నప్పురంబు పరిహరింతు రదికారణంబుగా నప్పుర మాహేయపైన్యగ్లాని నగ్ని పరీతంబు లయినంజూచి సంచలింపక"....

ఈ నమునా ప్రాణనాశిలోక దాతాచరణ శాఖకుం జేరిన నన్నయ వచన రచనల గూర్చిన చర్చ కింతటితో విరమించి యుక్తాంశమైన పాత్రభాషిత వచన రచనలం గూర్చి ప్రశంసింతము.

## పాత్రభాషితములు

పాత్రలు వారిలో నొకరు మరియొకరికి చెప్పినట్లు రచింపబడిన వచన రచనలు పాత్రభాషితములను శాఖకు జేరును. ఈభాషితములను మరల నాలుగు శాఖలుగా వర్గీకరణము చేయుట ప్రయోజనకారిగా గన్పట్టుచున్నది. (1). సంభాషణ. (2). వాదప్రతివాదములు. (3). భావోపన్యాసము. (4) ధర్మోపదేశములు. రెండుగాని యంతకుఁ బ్రసంగములు ఉపన్యాసకరణముం బొకరి ప్రశ్నకు మరియొకరు జవాబుగా సంబంధము లేకపోవ నూఁడబోదని చదువరులకు ప్రాయికముగా కనిపించుచున్నది. ఇద్దరుముగ్గురు మాటలాడుకొనుటయే సంభాషణ యనఁగను. వాక్ప్రతివా

ములు సంభాషణ మూలముననే జరుపబడును. ఉపన్యాసములందు వాదప్రతి వాదము లసార్వసాధారణముగా నుండుచునే యుండును. భావోపన్యాసము లేకథలో కొపదేశముగావించుట యెవ్వరికిని సాధ్యముగాదు. వర్గీకరణము గావించునపుడు దండలివివిధ వర్గములకు నడుమ దుర్భేద్యకుడ్యముల నిర్మించి పరస్పరసంబంధము లేకుండ చేసితిమని వటించుట జాలము. పరిశీలనా సౌకర్యమును, అవగాహనా సౌలభ్యమును నభిలషించి, వర్గీకరణము చేయుచుందుము.

ఈపాత్ర భాషిత రచనలన్నిటికినొక్క సామాన్య ధర్మము గలదు. సాధారణము గానిందలివాక్యము లితరరచనలలో గానవగు వాక్యముల కంటె కడు కురుచలు. గ్రంథ కారుడోపికతో గూరుచుండి వ్రాయగడంగినచో నెంతటి దీర్ఘవాక్యము నైన వ్రాయ జాలియుండును. కానితోడివారలతో మాటలాడు చున్నప్పుడు సామాన్యముగా నట్టివాక్యములతో మాటలాడ జాలడు. సంభాషణ సమయములందు మనమెల్లరము మనభావములను పెక్కు కురుచ వాక్యముల మూలమున నెరింగింతుముగాని బహుప్రయాసముతో నేర్చి గ్రుచ్చి కూర్చుకొనిన దీర్ఘవాక్యములతో మాటలాడము. మానవ ప్రకృతికి వ్యతిరేకముగ నుండుట వాఙ్మయ లక్షణముకాదు. కావున పాత్రభాషితములరచించు సందర్భమున స్వభావానుసారముగను పాత్రల సంభాషణౌచిత్యమునకనుకూలముగను, అల్పపరిమాణముగల సంపూర్ణ వాక్యములను రచించుట కళాకుశలుర పరమధర్మము. ఈమర్మము నెరిగినవాడగుటచేతనే నన్నయ భట్టారకుడిట్టి రచనలందు సమాపకక్రియా యుక్తములై సంపూర్ణములైన పెక్కుకురుచ వాక్యములను సమాసములంతగా లేకుండగూర్చి శ్లాఘ్యుడగుచున్నాడు. పూర్వోదాహృతములైన ప్రాచీన గాథల వివరణమునందున్నట్టి యిట్టిరచనల యందును నడుమనొకటి రెండుపద్యములుండిన నుండవచ్చును. వానినిమనమంతగా పాటింపకయే భావవిశేషమును రచనాకౌశలమును పరికింతము,

## సంభాషణ.

ఆది. 2-31. (అయ్యశ్వోత్తమం దవ్వులం)గని కద్రు వినతంజూచి చూడవె యిల్లనుతధవళంబైన యశ్వంబునందు సంపూర్ణచంద్రునందు నల్లయుంబోలె వాలప్రదేశంబు నల్లనైయున్నది యనినవిని వినత నగి, నీపెకన్నులంజూచి తేయొక్క యొక్క డిదినల్ల నీయశ్వరాజమూర్తి మహాపురుషకీర్తి యుంబోలె నతినిర్మలం

బై యొప్పుచున్నయది ...... అనియిట్లిద్దరనోండొరులకు దాసీత్వంబు పణంబుగా నోడివి పన్నిదంబుసరచిన వినతయయ్యశ్వంబు డాసిచూతమురమ్మనిన కద్రువ యిప్పుడు ప్రొద్దులేదు రేపకడచూతము....

సభా 1.182 (జరాసంధుడు కృష్ణాదులకెదురువచ్చుచు, «మఱియునాకా వించిన మధుపర్కంబు ప్రతిగ్రహింపనొల్లమి యిదియేమి? మీరలువేషధారులు కావలయు. మీ వేషంబున బ్రాహ్మణత్వంబును మహాసత్త్వదీర్ఘ బాహుపృథుల వక్షోలక్షణంబుల క్షత్రియత్వంబును ప్రకాశించుచున్నవారనిన వానికి నారాయణుండిట్లనియె. .... ద్వారంబున మిత్రనివాసంబును, నద్వారంబున నమిత్రనివాసంబును జొచ్చుటయిది బాహువీర్యసంపన్నులయిన క్షత్రియులకుం గర్తవ్యంబు మఱిగంధమాల్యంబులయందు లక్ష్మియుండుంగావున బలాత్కారంబున గంధమాల్యంబులఁగొంటిమి. నీయందులమాకునొండు కారణంబుగలుగుట జేసి నీయిచ్చు నర్ఘ్యంబుగొననొల్లము.

## వాదప్రతివాదములు.

శిబిచరిత్రము (ఆరణ్య. 3—229, 233).

డేగయిట్లనుచున్నది. సర్వభూతంబులు నాహారంబున జీవించి వర్ధిల్లునిదినాకు భక్ష్యంబుగానినాడు బుభుక్షావేదనం జేసి ప్రాణవియోగంబగు నట్లయిన నాపుత్రులు భార్యయు జీవింపనేరరొక్క కపోతంబురక్షించి పెక్కుజీవంబులకు హింససేయుట ధర్మవిరోధంబు... ఇక్కపోతంబు నాకువేదవిహితంబైన యాహారంబు. శ్యేనాః కపోతాన్ ఖాదయన్తి, యను వేద వచనముగలదు. కావునదీని నాహారంబుగానిమ్మనిన దానికిశిబియిట్లనియె... నీవుపక్షివయ్యును ధర్మమెఱింగినట్లుపలికితివి శరణాగత పరిత్యాగంబు సేయుటకంటె మిక్కిలి యధర్మంబొండెద్ది? నీయాఁకలిదీనవకాని యొంటనుపశమింపదే? నీయత్నంబాహారార్థం బేనియిప్పుడివ్వనంబున మృగమహిష వరాహఖగమాంసంబులు దీనికంటెమిక్కిలిగా బెట్టెద నిక్కపోతంబువలని యాగ్రహంబుడుగుము. దీని నేనెట్లును విడువననిన....

ఇందునన్నయ ముందు శ్యేనపక్షమునను, తరువాత కపోతపక్షమునను, న్యాయవాదియయి న్యాయపీఠమునెదుట యుక్తియుక్తముగను సప్రమాణముగను సలిపినవాదప్రతివాదముల ప్రాశస్త్యము స్వయంవ్యక్తము. విశేషించి సంస్కృతమూల

మునఁగల యీసంవాదమును పఠించినయనంతరము మీరచనలంజదివినవారికిని, ముఖ్యాంశములవిడువక యెంతనేర్పుతో సంగ్రహపరచి నన్నయస్వీకరింప జేసి యెంతరమణీయముగ నాంధ్రమునభారతము రచించినదిస్పష్టమగును.

## ఉపన్యాసములు.

విశేషాంశములంగూర్చి చతురవాకులు సరసవాగ్ధోరణిచే జేయుభావప్రకటన ముపన్యాసము. నిజమునోతలవసుణల శ్రోతలను మహాశక్తి ముచుకొని ప్రసంగించుచు వారలందమధోరణికి లాగుకొని వశవర్తులుగచేసికొనుట మహాప్రతిభగల వక్తలకుమాత్రము సాధ్యము. నన్నపార్యుని కీయద్భుతవక్తృత్వసామర్థ్యము విశేషముగాఁగలదు.

## దుర్యోధనుని మనోదుఃఖము. (ఆది 6 121, 28, 30)

(నీవుపాండవజ్యేష్ఠునకు యౌవరాజ్యమిచ్చుట) దానఁజేసి పౌరజానపద బ్రాహ్మణప్రధానవరులు ధర్మజునకనురక్తులయి నిన్నును భీష్మునినాదరింపక, ప్రజ్ఞాచక్షుండు రాజ్యంబు సేయసమర్థుండుగాఁడు. భీష్ముండు సమర్థుండయ్యును మున్నె రాజ్యనివర్తనంబునందు కృతప్రతిజ్ఞుండయ్యెం గావున పాండవజ్యేష్ఠుండైన యుధిష్ఠిరునకు రాజ్యాభిషేకంబు సేయుద మతండు తరుణుండయ్యును గుణవృద్ధుండు ధర్మశీలుండు, పరాక్రమవంతులైన తమ్ములుగలవాఁడు రాజ్యప్రతిష్ఠితుండయి వృద్ధులనమాత్యుల బంధుమిత్రులను దొల్లింటికంటె మిక్కిలిగా బూజార్హుల నెల్లంబూజించు పితామహుండయిన భీష్ముని సపుత్రకుండైన ధృతరాష్ట్రుని పతిభక్తినభీష్టభోగానుభవపరులంగా సుఖంబునుచు. దీనికివిదురుండు నొడంబడునని యెప్పుడు దమలోవిచారింతురు. దీనివింటె కర్ణశూలాయమానంబులైన మూర్ఖప్రకృతుల పలుకులువిన నోప పాండవులనిష్ఫారంబువలన బాయునట్లుగా జేయవలయు... ఈరాజ్యంబు మొదలింటంగోలె భవదీయంబయినం బ్రకృతిజనులు వశ్యులుగాకున్నను గ్రమాగతంబయి మాకునప్రయత్నలభ్యంబగు దొల్లిపాండురాజు రాజైగుణంబులం బ్రజానురాగంబు వడయుటంజేసి యెల్లవారును ధర్మరాజు రాజ్యంబవలతురు దానినెఱింగి కాదె దానసమ్మానంబులం బ్రకృతిజనంబులకు సంతోషంబు సేయుచునుండుదు. నిందుల దుష్టజనుల పక్షపాతవచనంబులుడుగు నంతకును వాయంబున గొంతిని పాండవులను దదీయ భృత్యామాత్య వర్గంబుతో వారణావతంబునకుం బుత్తము మనకురాజ్యంబు సుప్రతిష్ఠితంబైన మఱివారలిందుకువత్తురు... భవదనుజ్ఞాగౌరవంబున గాంగేయాదుల

దీనికి నొడంబడుదురు. వారుకారవులకెల్ల సముఁడైయుండియు నావారల. యెట్లనిన నశ్వత్థామ నాకిష్టుండగుటంజేసి పుత్త్రస్నేహంబున ద్రోణుండునన్ను విడువడు. భారద్వాజుని భాగినేయునిం బాయ నేరమిం జేసి కృపాచార్యుండును నాయొద్దనయుండు. మఱిభీష్ముండు మధ్యస్థుండగుట బాండవులంబరిగ్రహింపడు విదురుండు పాండవ పక్షపాతి యయ్యును నొక్కరుండు నాకహితంబు సేయనోపండు గావున నిక్కార్యంబున దోషంబులేదు ఏనిద్రకరణంబయిన నాహృదయ శల్యంబు నుద్ధరింపుమని ధృతరాష్ట్రునెట్టకేనియు నొడంబఱిచి

## భీమసేన ధర్మరాజుల సంవాదము.

ఆరణ్య 1-282—286. శరీరికి మరణంబు నియతంబు. మరణంబునకు ముందర వైరంబు దీర్పని వానిజన్మంబు నిరర్థకంబు. సకలరాజ సమక్షంబునం బరులచేతప న్నుమునపడిన పరిభవంబునకుం బ్రతీకారంబు సేయునంతకు రేయునుంబగలును నాహృదయంబు దపించుచుండు. నాకంటె నర్జున నకుల సహదేవులుం గుంతీదేవియు సంతప్తులగుచున్నవారు (కారుణ్యము దాల్చియునికి) బ్రాహ్మణ ధర్మంబుగాని క్షత్రియ ధర్మంబుగాదు. మనుప్రణీతంబులైన రాజధర్మంబులు నీవెఱుంగని యవిలేవు. శత్రుసంహారంబు సేయనినాడత్యంత హానియగు. నట్లుంగాక వనమునందు పండ్రెండు సంవత్సరము లుండనేర్చితి మేనియు నొరులెఱుంగకుండ నజ్ఞాతచర్యయందొక్క దివసమైననుండనేర మెట్లనిన నాబాలవృద్ధ ప్రసిద్ధుండవై పార్థివసూర్యుండవైన నిన్నును సింహసదృశులైన నీతమ్ములను నెఱుంగని వారులేరు మనగూఢభావంబు మేరువునిగూఢభావంబునుంబోలె నఘటమానంబిట్లైని యివ్వన వాసక్లేశంబెన్నడును మనకు బాయనేరదు మనమిప్పుడివ్వనమున బదుమూడు మాసంబులుసలిపితిమి సంవత్సర ప్రతినిధిగా మాసంబులు సేసికొనుట యెందునుం గలయదియ దీనధర్మ విరోధంబులేదు. విజయారంభంబున కిదియవసరంబు."

## క్షమ.

దీనినిగూర్చి ద్రౌపది ధర్మరాజున కిట్లువన్యసించుచున్నది. ఆరణ్య 1 - 217 "క్షమయును తేజంబును నయ్యయికాలంబుల బ్రయోగింపనేరని రాజునకుం బ్రజానురాగ ప్రతాపంబులు లేవను నీయర్థంబితిహాసంబున వినంబడు. క్షమాతేజంబులలోన నెయ్యది విశేషంబుదానిన నిర్ణయించి చెప్పుమని బలీంద్రుడు తొల్లి తనపితామహుండయిన ప్రహ్లాదునడిగిన నాతండు బలీంద్రున కిట్లనియె.

ఆ॥ వె॥ క్షమయదాల్చియుండ జనదెల్లప్రొద్దుతే । జంబుతాల్చియుండజనదుపతికి
సంతతక్షముండు సంతతతేజుండు నగుట దోషమందు రనఘమతులు.

ఎట్లనిన నిత్యక్షమాన్వితుండయిన వానికి భృత్యులు వెఱవక యవమానంబు సేయుదు రర్థంబులందశక్తులయినవారలు ధనంబులపహరించి దర్పంబునఁ జూపుదురు మఱినిత్యతేజోధనుండయినవాఁడతికోపరతిం బెంపున సర్వజన సంతాపంబుసేయుచు గృహాగతంబైన సర్పంబునుంబోలె నెప్పుడును నుద్వేగకరుండగుం గావున గాలోచితంబులుగా క్షమాతేజంబు లవలంబింపవలయు యథాకాలకల్పిత క్షమాతేజుండైన వానికి నుభయలోక సిద్ధియగు.''
(మా॥ కావ్యమునందు బలరాముడుని క్లైయుపన్యసించెను)

ఇకధర్మోపదేశశాఖం గూర్చిపరిశంసింతము.

## గృహస్థధర్మములు.

ఆరణ్యా 1-31

“నిద్రియార్తునకు శయనంబును భీతున కభయంబును దృషితునకు జలంబును బుభుక్షితునకు నన్నంబును శ్రాంతునకు నాసనంబును నిచ్చుటసనాతనంబైనయుత్తమగృహస్థధర్మంబు తృణభూమ్యుదకప్రియవచనాదరదానంబెల్లవారికిని శ్రమంబయాత్మార్థంబుగా నన్నపాకంబును నసాక్షికభోజనంబును వృథాపశుఘాతంబును బాపహేతువు లగ్నిహోత్రంబులన నడ్వాహంబులు నతిథిబాంధవ విద్వజ్జన గురుమిత్రభామినీ నివహంబులఁ బూజితంబులై యొగ్గుసేయును గావున గృహస్థుండు సర్వ సంతర్పకుండు గావలయుం గావున ప్రతిదినంబును బక్షిశునక శ్వాపదార్థంబు సాయంప్రాతలయందు వైశ్వదేవంబుసేసి యమృతాశియు విఘసాశియు గావలయు యజ్ఞశేషంబమృతంబు శాబరగు నతిథిభుక్తశేషంబు విఘసంబువాఁడు సత్ప్రవృత్తి వర్తిల్లువాఁడుత్తమగృహస్థుండనివ ధర్మరాజునకు శౌనకుండిట్లనియె.''

మానవకోటియొక్క క్షేమలాభముల నిమిత్తము మహాత్ములిట్టి ధర్మముల విశేషముగా నుపదేశించినట్లు భారతమున పెక్కుసందర్భములయందు గానవచ్చుచున్నది. చూడుము, ఆరణ్య 1-33. అను.3—219. మొదలగునవి, ఇట్లు పాత్రిభాషితశాఖకుంజేరిన వచన రచనల పరిశంస ముగించి, యాత్రిశాఖకుం జేరిన రచనల చూతము.

# యాత్రావివరణములు.

పాపపరిహారము నిమిత్తమును, పుణ్యసంపాదనము నిమిత్తమును లోకజ్ఞానము విస్తరింపఁ జేసికొనునిమిత్తమును సమర్థులగు వారెల్లరు తమశక్తికొలఁది దేశసంచారము చేసి తాముకనులార చూచిన విశేషములను, తమకు తెలియ వచ్చిన విశేషములను గ్రంథస్థము గావించిసమకాలికులకుభావిజనంబులకునువిజ్ఞానాభివృద్ధిగావించివందనీయులగుచుందురు. ప్రాచీనకాలములనుండియుదేశసంచారమువిద్యాభివృద్ధికిముఖ్యాంగమనియెంచఁబడుచున్నది. భారతము నందుయాత్రావివరణ విశేషములనేక చోట్లగలవు. మచ్చునకొకటి రెండు వ్రాసెదను.

## అర్జునుని తీర్థయాత్ర

ఆది. 8. 124 127 136 187. 138. 139—140. etc

"...అర్జునుండగ్రజానుజ్ఞాని గురుజనానుమతుండై యఖిలవేద వేదాంగ పారగులైన బ్రాహ్మణులు ననేక శాస్త్రవిదులై వివిధకథాకథన దక్షులయినపౌరాణికులుమొదలగు తనసహాయులుగా నరిగి సకలతీర్థసేవసేయుచు.........

గంగాస్నానంబు సేసితత్తీరంబున హోమంబు సేయుచు వాసవసుతుండు మహీసురవర సహితుండయి కొన్నిదివసంబులు వసియించి......(అటనుండి హిమవత్పర్వతపార్శ్వంబునకు జనియగస్త్యవటమును, భృగుతుంగమును జూచుచు హిరణ్యబిందు తీర్థంబున కేగి) యందును గోదాన భూదాన హిరణ్య దానంబులాదిగా పెక్కు దానంబులుసేసి యజ్ఞార్థంబుగా భూసురోత్తములకు గోసహస్రంబులిచ్చి, ప్రాగ్దేశంబున కరిగి నైమిశారణ్యంబునందు జగన్నాథు నారాయణు నారాధించి యుత్పలినియు గౌశికియునందయు నపరనందయు గయయు గంగయు గంగాసాగర సంగమంబును జూచుచు (వేలావనరమ్యములగు వేలావనములను, పవన విచల ద్వీచీలాలితసముద్ర విద్రుమ మాలాపులిన స్థలములను మసలుచు) కళింగ విషయంబు సొచ్చునంత నొడ్డబ్రాహ్మణులు కళింగ ద్వారంబున క్రమ్మరి యుత్తరదేశంబులకరిగిన నందుగతి వియ్య బ్రాహ్మణ సహాయుండయి పార్థుండరిగి పూర్వసముద్ర తీరంబున పురుషోత్తమ దేవుని సమస్కరించి మహేంద్ర పర్వతంబు సూచుచు

సీ॥ దక్షిణగంగనా దగ్గిరయునొప్పిన గోదావరియు జగదాదియైన
భీమేశ్వరంబును బెడగగుచున్న శ్రీపర్వతంబును జూచియుర్వి లోన
ననఘమై శిష్టాగ్రహారభూయిష్ఠమై ధరణీసురోత్తమాధ్వరవిధాన
పుణ్యసమృద్ధమై పొలుచు వేగిదేశవిభవంబు జూచుచువిభుడు

దక్షిణాంబురాశి తీరమునకరిగి దురితహారి ... గోదావరీ మహాసముద్ర సంగమంబున భూసురేశ్వరుల కభిమతార్థదానంబు చేసి కృతార్థుడగుచు సదుపాడగుమాసంబున మణిపూరపురంబునకుజని......................................"

ఇందుగమనింప వలసిన విశేషమొక్కటి గలదు. సంస్కృత మహాభారతమందువర్ణింపబడిన యర్జునుని తీర్థయాత్రా వివరములలో వేగిదేశ ప్రశంసలేదు. కాని నన్నయ, నన్నపార్యుడు, కళింగద్వారమును, మహేంద్రగిరిని, దక్షిణగంగయగు గోదావరిని చేర్కొని, గాఢ దేశాభిమాన చోదితుడై స్వవిషయమగు వేగిదేశ విభవమును సగర్వముగ వర్ణించికొని యున్నాడు. "అనఘమై, శిష్టాగ్రహారభూయిష్ఠమై, ధరణీసురోత్తమాధ్వర విధాన పుణ్యసమృద్ధమై, వేగిదేశ విభవము పొలుచుచుండె" నట. పామరజనులకే స్వగ్రామమువలనను స్వవిషయమునందును నత్యంతమగు నభిమానముండు నప్పుడు వివేక్యుత్తముడగు నన్నపార్యకవిచంద్రునికి, రాజనరేంద్రచంద్ర పరిపాలితమై పవిత్రతరమైన స్వదేశమునందింతటి యభిమానముండుట యాశ్చర్యకరమగునా? యాత్ర విషయంగూర్చిన వచనరచనలు భీమార్జున నకుల సహదేవులు గావించిన దిగ్విజయ విషయవర్ణమునందును, వనవాసగనులైన పాండవులాడిన తీర్థ వివరణమునందును కావచ్చుచోట్ల గాననగుచున్నవి.

## ప్రకృతిశాస్త్రవిషయమైన వచనరచనలు.

ప్రకృతిశాస్త్రాంశముల బోధించు వచనరచనలు నన్నపార్యుడు రచించిన భారతమునందక్కడక్కడ గానవచ్చుచున్నవి. చూడుము.

---

1 సప్తవిధకవులలో 'వివేకి' యను కవిలక్షణమిట్లు చెప్పబడినది.

క॥ శ్రుతశాస్త్రాలంకార ప్రతిభుడు శబ్దాది దోషములు గుణఘటనా
చతురుడు వివేకి నాజను నతడు మహాకవికృతంబులందు జరింపన్.

కావ్యాలంకారచూడామణి ౩ - ౮౮.

అర్ణ్య 1 - 39. ఈలోకమున సమస్తప్రాణుల జీవవ్యాపార నిర్వహణమునకు ముఖ్యముగా గావలసియున్నశక్తి సామర్ధ్యములు సూర్య తేజమువలన ప్రభవించుచున్నవను గొప్ప ప్రకృతిశాస్త్ర విషయము (that sunlight is the source of all energy in this world) ఈ క్రింద వివరింపబడినది:—

“కమలబాంధవుం డుత్తరాయణ గతుండై యుర్వీరసంబు పరిగ్రహించి దక్షిణాయన గతిం బర్జన్య భూతుండై యోషధులంబడసి రాత్రులందు జంద్రకిరణామృతంబు సంజేసి వానిం దత్తుల్యంబుగా వర్ధించి యన్నంబు పుట్టించి ప్రజా ప్రాణధారణంబు సేయుటం జేసి యన్నం బాదిత్యమయంబు యెరిగి.........

మరియు వృక్షాది జీవుల పరిణామ క్రమమును, ఉత్పత్తి క్రమమును, (Evolution of organic life, and principle of fertilization etc) నీక్రింది రచనయందు సంగ్రహముగా సూచింప బడినవి:

ఆది. 3-19.

మఱియు గర్భయోనియందు ఋతుపుష్పరస సంయుక్తంబగుచు శుక్లంబుగా దృప్తచేతం బ్రేరితంబయి కలసిన నందు బంచతన్మాత్రలు పొడవయి క్రమంబున నవయవంబు లేర్పడి బ్రజీవులై యుద్భవిల్లి శ్రోత్రంబుల శబ్దంబును నేత్రంబుల రూపంబును ఘ్రాణంబున గంధంబును, జిహ్వను రసంబును త్వక్కున స్పర్శంబును, మనంబున సర్వంబును నెఱుంగుచు..............

మరియు తలిదండ్రుల దేహమునో పరిస్థితులు శిశుదేహమునో పరిస్థితుల నెటు శ్రేర్పరింప జేయగలుగునో (Influence of parental environment on the body and mind of the child) యనువిషయ మీక్రింది రచనల వలన స్పష్ట మగుచున్నది.

ఆది 235— 254.

ధవళేక్షణయగు నంబిక సుతజన్మంబు కాంక్షించి విమలశయన తలమున నుండ వ్యాసుడ వచ్చినాడయి యేతెంచె, అతితపస్వి కపిల గడ్డంబును, కపిలజడలును, కపిలకన్నులును గలిగియున్నవాడునైన గ్రక్కున నాచిత్రయుమున నామెకన్నులు తెరువక మొగిచి యుండెను). కృష్ణద్వైపాయనుండును కానికింబుత్రి దానంబు సేసియా

యంబికి యందు బలపరాక్రమ వంతుండయిన కొడుకుపుట్టు వాడు మాతృదోషంబున నంధుండగుననిన విని విషణ్ణచిత్తయై సత్యవతి వెండియుం గృష్ణ ద్వైపాయనుం బ్రార్థించి యింక నంబాలిక యందొక్క కొడుకుం బడయుమని నియోగించిన నెప్పటియట్ల యమ్మునివరుండు నంబాలిక కడకుం జనిన నదియుం దన వేషంబునకు వెఱచి వెల్లనైయున్న నక్కోమలికి పుత్రదానంబు సేసి యీ యంబాలిక యందు మహాబలపరాక్రమ గుణవంతుండు వంశకరుడునగు పుత్రుండు పుట్టు వాడును మాతృదోషంబున పాండుదేహుండగునని చెప్పి యరిగె"

## వర్ణనలు

ప్రకృతి శాస్త్ర విషయములం గూర్చిన రచనల ప్రశంస చాలించి మనమిక వర్ణనాత్మకములైన వచన రచనలం గూర్చి ప్రసంగింప వలసియున్నది. ఇంత వరకును మనము పరిశీలించిన కథా వివరణాదులైన శాఖలకుం జేరిన వచన రచనలకును, ఈ వర్ణనాత్మకవచనములకును రచనయందొక గొప్ప భేదము గాన్పించుచున్నది. అందు వాక్యములు కడు కురుచలు; అర్థ సౌలభ్యము ప్రశంసనీయము. ఇందు గలవాక్యములు దీర్ఘములు సాధారణముగా నన్వయకాఠిన్యము గలిగి, దీర్ఘక్లిష్టసమాసభూయిష్ఠములైయుండును. పొంగి పొరలివచ్చు కవిభావముల నిట్టి రచనల చేతనే వ్యక్తము చేయుట సమంజసమని కవిమతమగుట చేతనో, లేక యిట్టి రచనలచే నిండియుండు సంస్కృతకావ్య పఠన ప్రాబల్యము చేతనో, లేక యిట్లు వీనిని రచింపని పక్షమున వర్ణితాంశమునకును విద్వత్కోటిలో తనకావ్యమునకును తనకును తగు గౌరవము లభింపదని నన్నయార్యుడు తలచియుండుట చేతనో, మరియే హేతువు చేతనో గాని వర్ణనాత్మకములైన రచనలనన్నిటి నిట్టి దీర్ఘ సమాసభూయిష్ఠములుగానే చేసియున్నాడు. మరియు శబ్దాలంకార ప్రయోగము గూడ విశేషముగా వీనియందే చూపట్టుచున్నది. మనోహరములైన సంభాషణ రంగముల యందును, స్వచ్ఛమై మధురజలపూరితమై శీఘ్రముగా బారుచుబోవు ప్రవాహము వలెనలరు కథా వివరణ రచనలయందును గూడ వర్ణనీయాంశమేదైన తటస్థమగుచో నానావిధ శబ్దాలంకార భూషితమైన దీర్ఘసమాసమొకటి యచ్చట ప్రత్యక్షమగు చుండును. చూడుము.

సభా 1-182 జరాసంధుడు: "మరియు నాకాలించిన మధుపర్కంబు ప్రతిగ్రహింపనొల్లమి నెట్టిదయేమి? మీరలు వేషధా కావలయు మీ వేషంబున బ్రాహ్మణ

త్వంబును, మహాసత్త్వదీర్ఘ బాహుప్రముఖోత్తమలక్షణంబుల క్షత్త్రియత్వంబును ప్రకాశించు.

ఆది 2 - 16 పాలసముద్రమునుండి యుద్భవించిన వానిం బేర్కొనుచు. "మణియు నమృతంబును, జ్యేష్ఠయు, చంద్రుండును, శ్రీయు, నుచ్చైశ్శ్రవంబును గౌస్తుభంబును నాదిగా ననేకంబు లుద్భవిల్లిన నందు త్రిభువన వంద్యయయిన శ్రీదేవియు, నిజప్రభాపటల పర్యస్త ప్రభాకరగభస్తి విస్తరంబైన కౌస్తుభంబును నారాయణువక్షస్థలంబున విలసిల్లె.

ఆది 4 - 142 మరియుఁ గోమలి కులగోత్రనామంబులడుగక దానియిష్టంబున నబ్బ్రమని కొడుకుం బంచి ప్రతీపుండు తపోవనంబు నకుం జనియె. నటశంతనుండు రాజ్యంబు సేయుచు నొక్కనాడు మహాధనుర్ధరుండై మృగయా వినోదంబులఁ దగిలి యొక్కరుండును వనమ్ములో గ్రుమరువాఁ డనిలలోలకల్లోలమాలాస్ఫాలన సముచ్ఛలజ్జలకణాసారశిశిర శీకరంబగుచున్న గంగాపులినతలంబున.

ఇందు మొదటి దానిలో జరాసంధుడు సంభాషించుచునే, కృష్ణామలబాహువుల వలె దీర్ఘమైన సమాసమును కూర్చినాడు. రెండవ దానిలో పాలసంద్రమున నుద్భవించిన వస్తుజాలముం బేర్కొనుచు, గుండె తల్లడిల్లు మొదవించు సమాసముతో కౌస్తుభమును వర్ణించినాడు. మూడవ దానిలో కథావివరణ సందర్భమున ప్రసంగవశమున పేర్కొనవలసిన గంగా పులినతలము ఎలెనే సమాసమును వివిధశబ్దాలంకారభూయిష్ఠమును దీర్ఘమునై యున్నది. కేవలము వర్ణనమే వ్యాపారముగా గలరచనలలో యథోచితశబ్దార్థాలంకార భూషితములైన పెక్కు సమాసములుండును.

అట్లని విశేష దీర్ఘ సమాసబాధితములుగాక వర్ణనాలాఘవముం జేరదగిన రచనలు కేవలము లేకపోలేదు. కొన్ని సందర్భములందు కవి వర్ణింపబడు విషయములోని విశిష్టాంగములను మాత్రము పేర్కొని తృప్తిబొందియుండును. చూడుము సభా పర్వములో నిబ్రహ్మ సభవర్ణనము. 1 - 80.

"అందనేకవిధజీవరాసుల సృజియించుచు తపస్స్వలతపఃఫలంబులు విధించుచు విశ్వకర్తలైన మన్వత్రి మరీచి, భృగు భరద్వాజ దక్ష వసిష్ఠ వాలఖిల్య పులస్త్య పులహక్ర

తు కశ్యపగౌతమాంగిరః ప్రచేతసులును, చంద్రాదిత్య గ్రహనక్షత్ర గణంబులు దేవగణంబులు వసు రుద్ర సిద్ధ సాధ్యులును......ఋగ్యజుస్సామాథర్వణ వేదవేదాంగంబులును పురాణేతిహాసంబులును బహుప్రకార భావలును సమస్తవిద్యలును మూర్తిమంతంబులైకొలువ సరస్వతీ సమేతుండయి పరమానందంబునం బరమేష్ఠి పద్మాసనంబునసుండు.'' ఇట్టి రచనలించుమించుగా పత్రికల పేటికలని మనము ముందుదాహరించిన శాఖకు చేరినవేయగును గాని యీవివిధాంగములను పేర్కొను సందర్భమున వాని గుణవిశేషములం గూర్చిచెప్పు సులభ సమాసములందందు గలవు. చూడుము పైయుదాహరణమునందే

1. విశ్వకర్తలైన మన్వత్రిభృగు

2. క్షణ లవ త్రుటి కాష్ఠా ముహూర్తాహోరాత్ర పక్షమాస ఋతు సంవత్సరయుగాత్మకంబైనకాలచక్రంబు.

ఈవిషయములతో నీభూమిక నుండి విరమించి, వర్ణనాత్మక రచనల వర్గీకరణ విధానము పరిశీలింప నరుగుదము.


అలంకార శాస్త్ర ప్రకారము భవ్యప్రబంధముల యందష్టాదశవర్ణనలుండవలయునని విధింపబడినది. చూడుము. కావ్యాలంకార చూడామణి 3 - 90, 91:-


గీ॥ ఆస్తికవిశ్రుతమైన కావ్యత్రయంబు
గద్యపద్య విమిశ్రసంపాద్య మందు
నగర ముఖ్యాష్టదశ వర్ణనములచేత
బరగు నదియును భవ్యప్రబంధమనగ,

అష్టాదశవర్ణనలేవనగా.

మ॥ పుర వారాశి మహీధరర్తు శశభృత్పూషోద యోద్యానపు
ష్కరకేళీ మధుపానమోహన వియోగక్షేమయానస్వయం।
వరపుత్రోత్సవ మంత్ర దూత్యరణదోర్వైక్రాంతి సంకీర్తనా।
కరమష్టాదశవర్ణనాన్వితము తత్కావ్యంబు భవంబిలన్ ,

నన్నయభట్టారకుని భారతమునందీ వర్ణనలన్నియు గానవచ్చుచున్నవి గాని యివియేగాక మరి కొన్ని ముఖ్యాంశములుగూడమిగుల ప్రశంసనీయముగ వర్ణింపబడి యున్నవి కావున మనము నన్నపార్యుని వర్ణనరచనల మరియొక విధమైనవర్గీకరణము చేయవలసిన యవసరము కలుగుచున్నది.


వర్ణనలు.
భౌతికములు.
(Natural and artificial beauties).
నరనారీజనముయొక్కయు,
వస్తువులయొక్కయు,
రూపగుణాదులవర్ణనలు,
Description of men & women and their things. Appearence forms qualities etc.
జీవవ్యాపారముల వర్ణనలు,
సమరము - వేట.
విహారము - మంత్రము.
మొదలగునవి.
Functions.
మనోవిషయ వర్ణనలు,
రసములు, మనోవికారములు,
మనస్పర్శములు, అనుభవముల
లోనగునవి
Emotions Feelings
Experiences.


ప్రకృతిజన్యములు,
పర్వతములు
సముద్రము.
మొదలగునవి.
మధ్యమములు
ఋష్యాశ్రమములు,
మొదలయినవి.
ప్రయత్నకృతములు,
నగరములు,
రంగములు,
వేదికలు,
మొదలయినవి.
ప్రకృతిచర్యలు,
ఖగోళవిషయములు,
చంద్రోదయము,
సూర్యోదయము,
ఋతువర్ణనములు,
మొదలగునవి.

రమణీయములైన ప్రకృతి సౌందర్య విశేషములలో మనము మొదట పర్వత వర్ణమునుగూర్చి ప్రశంసింతము.

ఆరణ్య. 3 - 77. "ఇట్లు భగీరథుండు గంగావతరణంబునందు కృతనిశ్చయుండై యరిగి బహువిధాకారధాతు మంతంబులైన యున్నతశృంగంబులను, జలభరవినమ్ర ప్రబల బలాహక వ్యూహ సంఛాదితశ్యామాయమానంబులైన తుహినస్థలంబులను, సిద్ధవిద్యాధర గంధర్వ గీర్వాణ మిథున సంసేవ్యమానంబులైన నానారత్న కందరంబులను, శుకపిక పారావత షట్పదాంగనాగణ శతపత్రాది ద్విజవ్యూహ శబ్దాయమానంబులైన తరువనరేఖలను, సింహ శరభ శార్దూల శుండాలగోలాంగూల కోలాహలాన్వితంబులైన గుహాగహ్వరంబులనుం జేరి కనుంగొనుచు భయానకంబైన హిమవత్పర్వతంబున." ఇందు మొదటి పంక్తి యుపక్రమణీయము. తరువాత హిమవత్పర్వతంబునకుంగల వివిధాంగములగు శృంగములు, తుహినస్థలములు, నానారత్న కందరములు తరువనరేఖలు గుహాగహ్వరములును పేర్కొనబడినవి. ఇందుప్రతియంగమునకును గలగుణ విశేషములు దానిననుసరించి వ్రాయబడిన దీర్ఘసమాసమునందు వర్ణింపబడినవి. ఇందలి సమాసము లన్నియు తులదూచినట్లు సమానరూప పరిమాణములుగలిగి పెక్కుశబ్దాలంకారములచే భూషింపబడియున్నవి.

మరియు ఆరణ్య 3-311-313. గంధమాదనమును, అందుగల సరస్సును, కదళీషండమును వర్ణింపబడిన విధము.

అక్కమలంబు దెచ్చినగాడ్పున కభిముఖుండై గాడ్పువట్టి గంధమాదనంబున వివిధరత్న బంధుర కందర కదళీ షండదర్శనంబులను, మందారమందిర సుగంధి గంధవహస్పర్శనంబులను, నళికులకోకిలాలాప శ్రవణంబులను సర్వర్తుకుసుమసురుచిర గంధాఘ్రాణంబులను నతిమధుర ఫలాస్వాదనంబులను బద్ధప్రమోద హృదయుండగుచు...... త్వరితగతిం జనిచని పవనవశ తరుచలిత తలీరుహ పనస తమాల తాలహింతాల విశాల కదళీ దళ వీజ్యమాన శీతలజలపరిపూర్ణంబైన యొక్క సరోవరంబుగని...."

జలాశయములందెల్ల మహోదధి మహనీయగాంభీర్య నిధి. దానివర్ణనము నన్నపార్యుడాది పర్వమున ద్వితీయాశ్వాసమునం దిరువదియేడవ రచనయందు రమ్యశ్లేషాలంకార భూషితంజేసి గావించి యున్నాడు

"కద్రువయు వినతయు వినోదార్థంబు విహరించువారు కరిమకరకరాఘాత జాతవాతోద్ధూత తుంగతరంగాగ్రసముచ్చలజ్జల కణాసార ఋచ్చటాచ్ఛాదిత గగనతలంబైనదాని, ఉద్యాన వనంబునుంబోలె బహువిద్రుమలతాలంకృతంబైనదాని, నాటకవరి యోగంబునుంబోలె ఘనరసప్రవర్తి రోభి తరంగరమ్యంబైనదాని శివునిభంగిన బోలెను హిమకరభరితంబైనదాని... గాంచిరి." (ఇందు నన్నయ బాణకవి రచనల ననుకరించి నాడు). మరియు

పలువిధంబుల వ్యక్తమగు మహనీయ ప్రకృతిశోభను నేత్రపర్వముగ తిలకించుచు తన్నిర్మాతయగు సర్వేశ్వరుని నిరంతరము ధ్యానించి తపము సేయు మహాఋషుల యాశ్రమములందు, వర్ణనాలని గన్న శ్రమాదులైన మనుష్యయత్నములు కొన్నియున్నను సహజ ప్రకృతి మహాత్మ్యమే విశేషముగా గన్పట్టుచుండును. ప్రకృతి మనుష్య సమ్మేళనమున ప్రసన్న సోపానములన దగు నిట్టి పుణ్యప్రదేశములను సందర్శించుటకై మనము దుష్యంతునితో గూడ కణ్వాశ్రమమునకు బోవుదము. ఆది. -22

## కణ్వాశ్రమము.

(ఆజ్యహవిర్ధూమసౌరభ ధూమలతాతతులం బెసగిన క్రముకలకొమ్మల మీదన పేతిల తాంతములైనను బాయని మధుపప్రకరంబుల) హృదయసుఖావహంబగుచున్న యవ్వనంబులో నరిగి యనవరతపద క్రమ మహాద్విజ పఠ్యమాన వేదధ్వనులను నవిచ్ఛిన్నాహూయమానాగ్ని హోత్రస్వాహాశబ్దంబులను ననేకముని గణప్రణీత వచనవిషయవిభాగవినిర్ణయ న్యాయ నిపుణవిద్వత్సంభాషణ ఘోషంబులను, ప్రతిపక్షదుర్విభేద ప్రమాణవిచార్యమాణపదార్థ మీమాంసక గోష్ఠీవివాద నాదంబులనుం జేసి క్రమాయుచు యజ్ఞప్రయోగప్రవీణులైన యాజ్ఞికులకును, నధికతపోనిరతులయిన మహాతపోధనులకును, నివాసంబైన పుణ్యానదీతీరంబున దగ్ధయురమ్యంబయి గంగాతీరంబున నరనారాయణ స్థానంబునుంబోలె జగత్పావనంబగుచున్న కణ్వమహాముని యాశ్రమ

ఇట్టి వర్ణితాంశమున గానవగు వివిధవస్తుతతిని తద్గుణవిశేషముల వివరించి బహువిధ శబ్దాలంకార భూషితములైన సమాసములతో నిర్వచించుటయే వర్ణనలయందు నన్నయభట్టారకు డవలంబించిన పద్ధతియని యిందువలన తెల్లమగుచున్నది.

ఇంతవరకు మానవ ప్రయత్న ప్రమేయము లేకయే స్వయంసృష్టిలోను ద్భవిం

చినమహాపర్వతములు సముద్రము మొదలగువాని వర్ణనలను, మనుష్యప్రకృతి సమ్మేళనముచే నేర్పడిన బుష్యాశ్రమముల వర్ణనలను చూచితిమి. కేవలమనుష్యప్రయత్న కల్పితములయిన నగరములు మొదలగు వానివర్ణనల నొకకొన్నింటి చూడవలసి యున్నది.

## వారణావతపురవర్ణనము.

ఆది—6-132. “అనిపంచిన వారును వారణావతంబు ననవరత సురభికుసుమ ఫలభారనమ్ర క్రముకశాఖావిశాల తరువనరేఖాలంకృతంబనియును, వనజలకేళీకందుక మృగయాది వివిధవిహార హారిప్రదేశాభిశోభితంబనియును, నవసుధాధవళిత సౌధ సుధాకర నికరప్రభా పటలప్రధ్వంసితాసిత పక్షదోషంబనియును, నిరస్తదోషానుషంగ మంగళమహారత్న రాజివిరాజిత విపులవిపణి వీథీవిహసితాలకా విలాసంబనియును, మనోరమానేక సుఖానుభోగ భాగిమహాభాగజన సమృద్ధంబనియును, బహ్వ్యనదీప్రవాహాభిశోభితంబనియును......” ఇందలి సమాసముల తులారచనము శబ్దాలంకార విశేషములను గమనింపవలయును. వేరొకసందర్భమున నుదహరింపబడిన రాజనరేంద్రుని సభావర్ణనమును,(ఆది1-8) కుమారాస్త్ర విద్యాసందర్శన రంగము (ఆది 7—281)ను మొదలగువర్ణనలన్నియు నిట్టిమనుష్య ప్రయత్ననిర్మిత రంగవర్ణనములే యైయున్నవి.

## మరియు రాజసూయ యజ్ఞశాల చూతము.

సభా 1—273

మఱియు నపరిమితంబులయి పరార్థ్యరత్న రజితసువర్ణ పరిపూర్ణంబులయి మహామేరుశైలంబు సన్నిహితంబైనట్లు యక్షేశ్వరునక్షయనిధులు ప్రత్యక్షంబులైనయట్లు భాండాగారంబులు సమృద్ధంబులైనయవి ఘృతలవణతైల తండుల ధాన్యాది సమస్త వస్తువిస్తృతంబయి కోష్ఠాగారంబు సకల సంకల్ప సిద్ధికరంబైన కల్పద్రుమంబున నలంకరించుచున్నయది. వేదంబులన్నియు మూర్తిమంతంబులైన యట్లు మహాయాజ్ఞికులైన మహీసురులు నీయభ్యుదయంబు గోరుచున్నవారు గావున రాజసూయాధ్వరంబెడసేయక చేయుమని”

మనమిక నరనారీ జనముయొక్కయు వారివస్త్ర జాలముయొక్కయు రూపశీలాదులం గూర్చిన వర్ణనల గొన్నింటి వరయుదము.

### వాలఖిల్యులు. ఆది 1—84

అల్పకుశపలాశేధ్మ భారంబులు మోచికొని వడవడ వడంకుచు వచ్చువారినల్పసత్త్వుల నంగుష్ఠ పరిమాణదేహుల ననవరతోపవాస కృశీభూతశరీరుల వాలఖిల్యా మహామునులం జూచి నగిన...

### భరతుడు. ఆది 4—62

శకుంతలకు భరతుండుదయించి కణ్వాదిక్వర్తిత జాతకర్మాది క్రియాకలాపుండయి పెరుగుచు గరతలాలంకృత చక్రుండును జక్రవర్తి లక్షణలక్షితుండును సింహ సంహననుండును దీర్ఘ బాహుండును ననంత జవసత్త్వ సంపన్నుడునునై పెరుగుచు.

### శకుంతల ఆది 4—46.

అమ్మాలినీ పులినతీరంబున శకుంతరక్షితయై యున్నకూతు నత్యంత కాంతిమతి నవనీతలంబున కవతరించిన తరుణశశిరేఖయుం బోనిదాని నెత్తికొనివచ్చి శకుంత రక్షితయగుటం జేసి శకుంతల యనునామంబిడి కరంబుగారవంబునం బెంచితిమి.

### కచుడు. ఆది 3—109.

అనిన నమ్మునికుమారుని సుకుమారత్వంబును వినయ ప్రియవచనమృదుత్వంబును, ననవరత నియమవ్రత ప్రకాశిత ప్రశాంతత్వంబునుం జూచి శుక్రుండతిస్నేహంబున.

### మాద్గల్యుడు. ఆది 7—255

"తొల్లినాళాయనియైన యింద్రసేన యనంబరగిన పరమపతివ్రత మాద్గల్యుండను మహామునికి భార్యయయి కర్మవశంబున నమ్మునింగుష్ఠవ్యాధి బాధితత్వ గక్షీభూతశరీరు, వయోవృద్ధువలీపలితధరు దుర్గంధవదను, దుఃఖజీవునతికోపను విశీర్ణమాణనఖత్వచుం......

### అగ్నిదేవుడు కృష్ణార్జునుల కిచ్చినవస్తువులు ఆది 8—254

"(గాండీవమను చాపరత్నమును) మఱియు బ్రతి పక్షసంక్షయ కరంబులగునయక్షయ్య శరధులను, శిఖాయుధ భరితంబై సింహ లాంగూల లాంఛితగోలాంగూ

లశ్వరాజ మానంబై మహాంబుధర ధ్వానబంధురంబై మనోవేగసిత వాహవాహ్యమానం బై యొప్పుచున్నది వ్యరథంబు నగ్జుమనకిచ్చి, సహస్రకర సహస్రద్యుతిసహమహా పటల భాసురంబగుచు దేవదైత్య దానవయక్ష రాక్షస పిశాచోరగ ప్రమథనంబయి వెలుంగుచు న్న సుదర్శనంబను చక్రంబును కౌమోదకియను గదయును నారాయణున కిచ్చె.’;

ఇత్యాది వర్ణనలయందు నరనారీజనులసాంగో పాంగవర్ణనల కుపక్రమింపకయేము ఖ్యాంశప్రశంస చేత నేవ్యక్తిత్వమును స్ఫుటీకరింపజేయుచు నన్నయమనకు పూజ్యుడగుచు న్నాడు.

## జీవ వ్యాపారములు.

మహాభారత కావ్యమునందు క్షత్రియ వీరులుప్రధాన పాత్రములగుటచేత నిందు వర్ణింపబడిన జీవవ్యాపారములు విశేషముగా క్షత్రియ కులధర్మములైనవేట, మంత్రము, యుద్ధము మొదలగు వానికిసంబంధించినవై యుండును. ఈరచనలయందు పూర్వోదాహృతములైన పురవారాశి మహీధరాదులవర్ణనల యందున్న దీర్ఘకఠినసమాసములంతగా గానరావు. గానియలదునిట్లే యిందును శబ్దాలంకారములు బహుళము గానేగలవు.

## దుష్యంతుని వేట, ఆది 4, 10, 12. 14

“అమ్మహీపతి యొక్కనాడు మృగయావినోదార్థియయి యాదిత్యహంగ లకం టెవడిగల వాహంబులు పూనిన రథంబెక్కి యాజానేయ తురంగారూఢులైన యా శ్వికులు పరివేష్టించిరాగ ననంతకుంతశక్తి చాపకృపాణ పాణులైన వీరభట సహస్రంబు లతోజని వనంబులోని మృగంబులం జుట్టుముట్టి ...(సరభ ద్విపరిపు వరాహశార్దూల మదద్విరదాదిప్రకర భయంకర వనమధ్యమున) నృపతి పెక్కు మృగంబుల నెగిచి చం పెడు వేడుకనతిదూరంబున కరిగిన నాతని రథవేగంబునను గమింప నోపక యధికక్షుత్ పిపాసాపరవశులై పదాతులయ్యాయి ప్రదేశంబుల విశ్రమించి రంతదుష్యంతుడు కతి

చియామాత్య పరిజనపురోహిత సహితుండై కొండొకనేలయరిగి ముందటనొక్క పుణ్యనదీతీరంబున వివిధసురభి కుసుమఫల భారవినమ్రతరులతా గుల్మపరిశోభితంబయినయొక్కవనంబుగని.”

## రాజసూయార్థమైన మన్త్రాలోచన సభా 1—98, 129, 131

“అనినవారల వచనంబుల కనుగుణంబుగా ననుజానుమతుండయి ధర్మరాజు రాజసూయంబు సేయసమకట్టి దీని నిర్విఘ్నంబున నిర్వహించుటకనాది నిధనుండాది పురుషుండు పురుషోత్తముండు పుండరీకాక్షుండు నజుండయ్యును జగద్ధితంబుగా మర్త్యంబున జనియించిన యమ్మహాత్ముండు వాసుదేవుండ యోపుంగాని యన్యులకశక్యంబని యప్పుడయాప్తచరులంబిలువంబంచి (కృష్ణుండేవరబని చిన) వయ్యుధిష్ఠిరు సందేశంబున దాశార్హుండును దద్దర్శనోత్సుకుండయి ద్వారవతిగదలి యతిత్వరితగతింజని నిరంతరప్రయాణంబుల నింద్రప్రస్థపురంబునకు వచ్చె......తదనంతరంబ ధర్మతనయుండు (తన పితృ[illegible]ంబునంజేసి రాజసూయ క్రతుప్రారంభమున నుండుట కృష్ణునకెరిగించి యాతనిని యోగ మభిలషించుట నెరింగింపకృష్ణుండును రాజోత్తమా నీతమ్ముల బలసంపదచేత నీవు మహాయాగము ను నీవచేదగియున్నావు) తొల్లిజమదగ్ని సుతుండయిన రామునిచేత ధాత్రి యపగత క్షత్రంబయిన నంతనుండి యైలవంశంబును నిక్ష్వాకువంశంబును దక్కదక్కిన క్షత్రియవంశంబులెల్ల కృత్రిమంబులు గానివిమలమకటార్షంబులుగా వీరెండువంశంబుల వలననే కోత్తరశత వంశంబులయ్యె. మరియ యాతి భోజవంశంబుల వలనంజతుర్దశ వంశంబులయ్యె నిట్టిసకలక్షత్రియుల జయించిజరాసంధుడున్నవాడువాని సామర్థ్యంబు జెప్ప నశక్యంబు...రాజసూయార్థంబుగా పరాక్రమంబున జరాసంధ వధియించి నిఖిలక్షత్రియ నిగ్రహమోక్షణంబు సేయునంతకంటె మిక్కిలి యశోధర్మంబు లొండెవ్వి...కావున మేము మువ్వురము క్రమంబునం బరాక్రమించి యాజరాసంధుడాపి నదీప్రవాహంబులు వృక్షోన్మూలనంబు సేయునట్లు క్రమంబునవాని నిర్మూలింతుము. అద్దురాత్ముండు భూతంబుల యందంత రాత్మంబోలె దనయంతరంబెరుగక యేకాంతశీలుండై సుఖంబనుభవించుటంజేసి వానియంతకంబున కరుగుట యశ్రమంబు.”

## సమరము.

### భీమజరాసంధుల మల్లయుద్ధము. సభా 1—106, 210

“ఇట్లు కార్తిక మాసంబున బ్రథమదివసంబున దొడంగి భీమజరాసంధులు వెడ యుండక యొండొరులం బట్టియుం గిట్టియుం. నడచియుం బొడిచియు, డాచియుం దోచియు మహాయుద్ధంబు సేయుచుం ద్రయోదశినాఁడిద్దఱుంగిట్టి మల్లయుద్ధకౌశలం బేర్పడఁ బెనంగునెడ జతుర్దశినాఁటి రాత్రియందు జరాసంధునతి శ్రాంతభావంబు పలక్షించి అధోక్షజుండు (వసుప) ననిలతనయుండ నిలఁదేవుందలంచితత్ప్రసాదంబున నధికసత్త్వసమేతుండై (మరునాడు) జరాసంధుంబట్టుకొని సంధిసంధుల యెమ్ములు విరిచివధియించి వానివధియించుట జగద్విదితంబుగా తదీయగృహద్వారతోరణ సమీపంబునందతని కళేబరంబు వైచిననది సర్వజన భయంకరంబయియుండె.”

ఈయుద్ధవర్ణనమునందు నన్నపార్యుడు రెండుమూడు అనుప్రాసములతో తృప్తిపొంది యూరకున్నాడు. గాని యాతని యానంతరము వాచనసోమసాధులైన కొందరుకవులు యుద్ధములు వర్ణించు పట్టునతరిమి తరిమియను ప్రాసములను యమకములను వ్రాయుచు వచ్చినయంశమాయా సందర్భములయందు చర్చింతము. అట్టికవీశ్వరుల చేతులలో మిగులపెంపొంది నానాముఖముల వ్యాపించిన వర్ణనవిశేషములయొక్క బీజములన్నియు నన్నపార్యుని కృతులందు గలవనిసోదాహరణముగ నిరూపించుటయే యిచ్చటమా యాశయము.

మనవర్ణీకరణము ప్రకారమిక వర్ణనలలో మనోవిషయముంగూర్చి తెలిపెడు వర్ణనలగూర్చిమన మిపుడు చర్చింపవలసి యున్నది. వీనిప్రశంస యంతయు ముందొకప్రకరణమున నన్నపార్యుని భావరసపోషణ క్రమము చర్చించుపట్టున గావలసియుండును గావునప్రస్తుతమున నదినిలిపియుంచి, సంకీర్ణను రచనశాఖంగూర్చి ప్రసంగింపబోవుదము.

## సంకీర్ణరచనలు.

కథాసందర్భమును బట్టి పైనుదహరింపబడినవి వివిధశాఖలకు జేర్పదగిన వచనరచనా

ఆరెండుగాని అందుకెక్కుడు సంఖ్యగలవిగాని వివిధ ప్రకారములచేతచేరి మిశ్రితరచన లయి సంకీర్ణములనదగు వచనరచన లగునని చెప్పనొప్పును. నన్నయ రచనలందిట్టి మిశ్రితశీలముగల రచనలే విశేషముగా గలవని వక్కాణింప వలసియున్నది.

ఊర్వశి—అర్జునుడు— ఆరణ్య. 1—358.

అంతఁబూర్వాస్తమయ సమయంబున నిందుడుదయించి సాంద్రచంద్రికాపిలాసంబున దిగ్వనితల నలంకరించుచుండ నిలింపపతి పంపుసొంపార నూర్వశియర్జున సంగమకాంక్షంజేసి చంద్రికాధవళదుకూలంబు గట్టిమృగమదకర్పూర కుంకుమోన్మిశ్రిత సుగంధంబలది వివిధసురభి కుసుమవిసరంబులు ముడిచిమణిమయ భూషణాలంకృతయైనిలిచి డపడపిన క్రొమ్మెరుంగు దీగయుంబోలె మణిమయమంజీర ఝుళంఝుళ నినాదంబును గంకణ ఝణఝణత్కారంబును గటకలాప కింకిణీ క్రేంకారంబును మదనాజ్ఞావాద్య ఘోషంబునుంబోలె మ్రోయుచుండ మందగమనంబున పురందరనందను మందిరంబున కరుగుదెంచిన నప్పురుష సత్తముండుభయభక్తి సంభ్రమంబులతో బత్యుత్థానంబును బొం డప్రణామంబును జేసికరకమలంబులు మొగిచియిట్లనియె.

ఈరచన మిశ్రితశీలముగలది. చంద్రోదయ వర్ణనముతో నారంభించి, యూర్వశికి యర్జునునందుగల సంగముకాంక్షను సూచించుచు, విభ్రమశృంగారార్ధ మామె ధరించిన యుడుపులను, అలదినసుగంధమును ముడిచిన కుసుమములను, దాల్చినసొమ్ములలోనుగాగల యలంకారమును వర్ణించి తుదకొక్కయు పమానముతో సౌందర్యవర్ణనముగించి యామెనడచునప్పుడు మంజీరకంకణాదుల ఘట్టనచేజనించిన శబ్దజాలము నుయథోచితశబ్దజాలముచే పేర్కొని యామెయర్జునుజేర నరుదెంచిన గమనవిధానము సమతను మందగమునసే వర్ణించియవ్వలి కథాభాగమును గూర్చిచెప్పచున్నాడు. ఇందు గలశబ్దాను ప్రాసముల సహజగతులు మెచ్చదగియున్నవి. మందగమనంబున పురందర నందను మందిరంబున కరుదెంచి, యనుకూర్పునందు ఊర్వశిమందగమనము ప్రతిఫలించి ప్రతిధ్వనించుచున్నది. ఝుళంఝుళ నినాదములు ఝణఝణత్కారంబలు క్రేంకారములును మిశ్రితములై యూర్వశి కరచరణంబుల దాల్చిన యాభరణ ఘట్టనల మనచెవులలో వేయుచున్నవి. మరియునిందు ఉగ్వశికామోత్కంఠతయు నర్జునునిపరకాంతా

వేశ్యాత్మఖలోయము నెంత శ్లాఘ్యముగా[1] వర్ణింపబడినది? మనుష్యుని నరకకూపమునం బడ ద్రోయునది స్త్రీయే యనుట కిది చక్కని యుదాహరణము.

## సుదేవుడు దమయంతి నెఱుంగుట.

అంత సుదేవుండను బ్రాహ్మణుండు చేదిపతి యైన సుబాహుపురంబున కుంజని పుణ్యాహంబు సేయింపం బోవు బ్రాహ్మణులతో రాజగృహంబు సొచ్చి యంతఃపురంబున సునందా సహిత యై యున్న దాని ధూమజాలాబద్ధం బైన యగ్నిప్రభయునుంబోలె నీలాభ్రసంవృతం బైన చంద్రరేఖయుంబోలె బహుపంకనిమగ్నం బైన మృణాళియుంబోలె నేర్పడకున్న దానిం దమయంతీభూషణాగమ్యగతం బైన సూక్ష్మ లక్షణంబు లమ్మిగా పరీక్షించి యాదమయంతిగా నెఱింగి యాత్మగతంబున నిది పతివియుక్తయై యున్న భ్రష్టయైన చంద్రరేఖయుంబోలె శూన్యకమల యైన నళినియుంబోలె నేత్రమాత్రం బైన వనంబుంబోలె నున్నదియు పతివ్రతా గుణంబున నొప్పుచున్నయది"

ఇది సందర్భోచితవర్ణనతో గూడిన కథా వివరణ శీలమైన రచన. చంపూ బద్ధము గా నున్నను. పద్యరూపము దాల్పక యున్నను, ఈ రచన పద్యరచనలను మించి కవిత్వసౌరభోపేతమై చదువరుల కనిర్వచనీయమై యనుభవైకవేద్యమై యుల్లాసమును గల్పించుచున్నది. భర్తృవియోగమహాదుఃఖపీడితయై దమయంతి యొప్పకుండియు సహజ పాతివ్రత్య ప్రభావముచే నొప్పుచుండు విధమును రిపుబ్బిప మత్రయు విభావితములను మాలోనను గచనల మూలమునకు విబహుశ్లాఘ్యముగ వర్ణించియున్నాడు. ఇందలి యుపమానమాలికల యౌచిత్యము మిగుల ప్రశంసింప దగియున్నది. వర్ణనీయాంశమును గూర్చి కవిభావములు పాఠకులకు స్ఫుటముగ నవగాహన మగుటకు సాధారణముగా నిట్టి యుపమానమాలికలు నన్నయనుండి నాతనితర్వాతి కవులును వాడుచుండుట గలదు. అందరిలో కవిబ్రహ్మయని పూజింపబడు తిక్కనసార్వభౌముడు సాధారణముగా మూడుపమానముల కెక్కువ దాకత్పొప్తికొందు వాడుకాటసి యాతని రచనల గూర్చి చర్చించునపుడు చూడగలము.

ఎఱిగిన విమర్శకులకు నన్నపార్యుని సైతం రచనయందుండు శబ్దాలంకార విశేషము గమనింపవలసియున్నది. దమయంతి యొక్క యాపిష ఖయుపస బాహ్యాలంకార విరహితయైనట్టి రచనయు శబ్దాలంకార విరహితమై, ఆ... ...వ

1. It is woman that seduces all man kind.

లనే విబుధ గమ్యములైన యర్థాలంకారములచే నెంతయు నొప్పుచున్నవి. సర్వజనాహ్లాద కారణములై రమణీయార్థ ప్రతిపాదకము లైన యిట్టి సుప్రసిద్ధ వచనరచనలను తన కృతులందు పెక్కుచోట్లగావించి వాగనుశాసనుండు వచనరచనాకుతూహలులైన పిమ్మటి యాంధ్రకవులకు మార్గదర్శకుడై మన కనుదిన సంస్మరణీయుడగు చున్నాడు.

## వాక్యరచనాక్రమము.

మనమింత వరకు నన్నయభట్టారకు డేయే విధములగు వచనరచనల గావించియున్నాడో, ఏయే సందర్భములయందెట్టి వచనములరచించి యున్నాడో సంగ్రహముగా ప్రశంసించితిమి. ఇపుడతని వాక్యరచన క్రమమును గూర్చి యించుక ప్రశంసింపవలసి యున్నది. మానవ స్వభావానుగుణ్యముగ పాత్రభాషితవర్ణనములకు చేరదగు వచన రచనలలో సంపూర్ణములైన పెక్కు కురుచ వాక్యము లుండునని యీవరకు కొన్ని యుదాహరణముల వలన తెలిసికొంటిమి. పాత్రభాషితములు కాని రచనల యందు, అసమాపక భూతక్రియలతో గూడిన యసంపూర్ణ వాక్యముల నేకములు జేరియు, నొక్క సంపూర్ణ వాక్యమైన నేర్పడకయే యారచన ముగించి వైచి తరువాత పద్యమును కూర్పనుపక్రమించుచుండుటను పెక్కుతావుల జూడనగుచున్నది. మందపాలోపాఖ్యానమున గల యీక్రింది వచనమును పరీక్షింతము: (ఆది - 8 - 310)

కావున నీవు మెచ్చిన చోటికి బోవ నోపకుము మావలని మోహంబు విడిచి యరుగుము ఏము దహనక్లేశంబు నంబొంది యను నీవు జీవించి పుత్రులంబడయ నోపుదువు నీ పుణ్యాతిశయంబున మాకునగ్నిభయంబు దొలంగెనేని నీవమా యొద్దకు వచ్చి యెప్పటియట్ల రక్షింతు." ఈవాక్యములు మందపాలుని భార్యయగు లపితతో ఖాండవ దహన సమయమున దాని పిల్లలనిన మాటలు. సంధులు విడదీసినచో నిందు సంపూర్ణ వాక్యములు నాల్గుగలవు. ఇవిచాలకురుచలు. ఇంతవరకును పాత్రభాషిత భాగము. తరువాత చూడుము.

రక్షింతు అని కొడుకు లెల్ల మెఁకొనం జూచి జరితయు బాష్ప పూరితనయనయై యాసన్న తర దహన మహోత్సాహుండై వచ్చు హవ్యవాహనుంజూచి

ప్రాణభయంబున గగనంబున కెగసి చనెనంత యిదికథా వివరణ వర్ణనమునకుం జేరదగిన రచన. ఇందు చూచి, అయి, చూచి, ఎగసి, అను సమాపక భూతక్రియలతో గూడిన యసంపూర్ణవాక్యములు నాలుగైదు గలవు. చనెనను క్రియతో ముగించి యుండినచో నీరచనార్థము సంపూర్ణమై యుండెడిది. గాని తరువాత నంత, యను పదముతుదనుండుట చేత రచనసంపూర్ణార్థము గలది గాలేదు.

మరి యొక విశేషము గూడ గలదు. మనస్సునందలి యాందోళనమును, స్వల్ప కాలమునందు మనుష్యుల మనశ్శరీరముల యందు బొడసూపెడు వికారపరంపరను సూచించుటకు గూడ నిట్టిరచనలు మిక్కిలి యుపయోగకరముగా నుండును. ఉదాహరణార్థము ఈ జనసభలో దుష్యంతునిచే నిరాకరింపబడిన శకుంతల హృదయాందోళన మెట్లువర్ణింపబడినదో చూతము. ఆది-4-77.

అనినవిని। వెలవెల్లనై। వెచ్చనూర్చి। నిశ్చేష్టితయై। కెందమ్మిరే కులవలనం దొరంగు జలకణంబుల పోలికనారుణితనయనంబుల బాష్పకణంబులు దొరగందల వాంచి యారాజుం గటాక్షించుచు। హృదయసంతాపంబు తనకు దానయుపశమించు కొని। పెద్దయుం బ్రొద్దు చింతించి। శకుంతల యారాజున కిట్లనియె"

ఇట్టి యసమాపక క్రియాపూరితమైన మహావాక్యములు రచించుచుండుట వలన స్పష్టముగా నొక్క సదుపాయమున్నది. కావ్యపఠనము త్వరగా, సంగ్రహముగా సాగిపోవుచు, వినుటకు నదిలేక కడుమనోజ్ఞముగా నుండును. అట్లుగాక వాక్యము లెక్కడికక్కడ త్రెంచివైచి "శకుంతల వినెను. ఆమె వెలవెల్లనయ్యెను. ఆమె వెచ్చనూర్చెను. ఆమె నిశ్చేష్టితయయ్యెను." అని యీప్రకారముగా పెక్కు సంపూర్ణక్రియా వాక్యములతో శ్వాసకాసాది రోగపీడితులు చదువుకొనుటకు సదుపాయముగా నుండునట్లు కావ్యము రచించినచో కర్తలను, కర్తృవ్యాంశములను పలుమరు పేర్కొనుచు, పోవంబోవ గ్రంథమనవసరము గాదీర్ఘమయి విసువు గల్గించును. సంస్కృత మూలమునందనేకవిధముల విసుగు పుట్టించెడు వర్ణనలను, రచనలను చక్కని యుపాయములచే మిక్కిలి సంగ్రహపరచి యాంధ్ర భారతమును మనోజ్ఞతరముగ గావించిన కవిత్రయ కవిసింహుల కాంధ్రపాఠకు లెల్లరు మిగుల కృతజ్ఞులై యుండవలయును.

ఏ రచనమున నైన వాక్యమును, వాక్యమునకు కర్త క్రియలును ముఖ్యములు. ఇయ్యవి వాక్యమున ప్రత్యక్షముగా నుండవచ్చును. లేనిచో కొన్ని సందర్భములయందు కర్తగాని, క్రియగాని యధ్యాహారముగా నుండవచ్చును. క్రియ సకర్మకమైనచో వాక్యమునందు కర్మగూడ నుండవలయును. సకర్మక క్రియలున్న వాక్యములందు ముందు కర్తను, తరువాత కర్మను తుదను క్రియను, చెప్పుట ఆంధ్రమునందు వచన వాక్యముల రచించు పద్ధతియై యున్నది. కర్తృ కర్మలను తత్తద్గుణ విశేషాదుల నిర్వచించుటచే పెక్కు విధముల విస్తరింప జేయ వచ్చును. క్రియలను, కాలస్థలరీతి కారణాదుల తెలియజేయు నవ్యయ క్రియా విశేషణ పదజాలము వలన విస్తరింపదగును. నన్నయభట్టారకుని వాక్యరచనా పద్ధతి బాగుగా పరిశీలించుటకును ఆతని రచన చమత్కృతుల యందలి గుణ విశేషముల బాగుగా గ్రహింప గలుగుటకును ఈ క్రింద వ్రాసిన వచనము మిగుల ననుకూలముగా నుండును. ఈ వచనము కిమ్మీరుడను రాక్షసుడు పాండవుల కెదురగుటను గూర్చి వ్రాయబడినది. నన్నయ రచనకు ప్రక్కనే యుటేపల నోరుగురు లింగశాస్త్రి గారను వారు రచించిన. ఇతిహాసమంజరి యను మహాభారత వచనము నుండి యా కిమ్మీరుని కథనే యెత్తి వ్రాసితిని. వాక్యరచనా పద్ధతి యందును వాక్యములనిడివి యందును, కర్తృకర్మల గుణవిశేష వివరణమునందును, క్రియార్థ విస్తరణము నందును, అలంకారాదుల యౌచిత్యమునందును ఈ యుభయ రచనముల భేదమును జాగ్రతగా పరిశీలింప వలయును.

ఆంధ్రమహాభారతము.

నన్నయరచన. ఆరణ్య 1-107.

ఇందుండి చని పాండవులు మూడహోరాత్రంబులు నిరంతర ప్రయాణంబు సేసి కామ్యకవనంబు సొచ్చు వారొక్క నాటి యర్ధ రాత్రంబున రాక్షస సంచారవేళ యందు పరిభ్రమించుచు రాక్షసమాయగా విహరించుచున్న వాని నతి నిశితదంష్ట్రాకరాళ వదన గహ్వరంబు దెరచి గ్రద్ధఁ మెర బభ్రు కేశంబులు బాలబాలార్క రశ్మియు తంబైన

ఇతిహాసమంజరి (మహాభారత వచనము)

(104 పుట)

పాండవులు... కామ్యకవనంబునకు నరుగు నప్పుడొక్క నాటి యర్ధరాత్రంబు నరాక్షస సంచారవేళ యందు తిరుగుచు రాక్షసమాయం గానించుచున్న యొక్క రాక్షసుని గని

గర్జిల్లు చున్న వాని నిజపాదస్పృష్ట తమహీతల ప్రచలనవేగ వేల్లిత వల్లీపల్లవ బాహు పరిరంభణ సుఖంబు పాదపంబుల కాపాదించుచున్న వాని, నెఱర నొక్కొక్క నుంగని రంత వాడును బ్రాహ్మణ సంఘంబు ముందట కృష్ణాజినావృతులై వచ్చు పాండవుల దవ్వులంగని మార్గని రోధియై మహాపర్వతంబు నంబోలెనున్న, నదృష్టపూర్వ ప్రమాణంబైన వానిదేహంబు జూచి। నిమీలితనయనయయి దుశ్శాసనకరా కృష్టవేణీ భరంబువెను వెంట నొలయంబాంచాలి పంచ పర్వతంబుల నడుమ నది యుంబోలె బతుల నడుమ భయవ్యాకులిత చిత్తయైన నింద్రియంబులు విషయరతింబరిగ్రహించినట్లు లయ్యేవురున కొంగలిం బట్టుకొని భయపడకుమని యాశ్వాసించుచున్నంత...,,

ఇందు ఒక్క నాటి యర్ధరాత్రంబున నొకరక్కసుంగని రక్షవరకు గలరచనము రక్కసునికి గల గుణముల జూపికొనను విస్తరింపజేయుచున్నది. ఆ రక్కసుని రూపానువర్తించు సమాసములొక్కయచ్చున తీసినట్లు తులందూచినట్లు రచింపబడినవి. మరియు, రచనమున కారంభమందునన్వయకాఠిన్యం... బు భ పదము లున్నవి. గాని బోధంబోవ

ఆరాక్షసుని తీక్ష్ణంబులగు కోరల చేత భయంకరంబగు వదనగహ్వరంబును దెరచి గ్రుడ్లు మెరవ భూప్రదేశంబులు దూలి బాలార్కరశ్మియుతంబగు మేఘంబువలె ప్రకాశించుచు సకల ప్రాణులకు భయంబు గలుగు నట్లుల గర్జిల్లుచుండె। అల్లు గర్జిల్లుచు బ్రాహ్మణ సంఘంబులతో గూడ వచ్చుచున్న పాండవులకు మార్గ నిరోధంబును జేసి ట్టి వానిని జూచి ద్రౌపది మిగుల భయంబును బొంది పతుల మధ్యంబున గడగడ వణకుచుండె అట్లు భయంబును బొందుచున్న ద్రౌపదిని పాండవులేవురును కరంబులచే స్పృశించుచు భయంబును దీర్చిరి.

ఇది సామాన్య సంసారుల తడన్నత ప్రపం భోజనము వలె నున్నది. అర్థ సౌలభ్యము నాశించి వాక్యము లొక్కొక్కడ త్రుంపబడినవి. అందుచే గీతలుంచిన భాగములు మరల మరల చెప్పవలసి వచ్చినది. ఒక్క చోట తప్ప సర్వనామములులలగుచు ప్రయోగము లిందగు పడదు రసోత్పాదకము లైన వర్ణనలు. అలంకారములు లేవు కవిత్వ సౌరభమిందు మందునకైన గాన రాకున్నది.

సమాసముల నిడివియు వానియన్వయ మునంతు కాఠిన్యమును క్రమముగా హెచ్చించు మధ్యమ బోవు సరికి కఠిన తమాన్వయముగల దీర్ఘతమ సమాసము వేయబడినది. ఆవల సమాసముల నిడివియు నన్వయ కాఠిన్యమును తగ్గిసులభమైన రచన క్రిందకు దిగుచుండును. నాచన సోముడు శ్రీనాథుడు, బమ్మెరపోతరాజును తమ కావ్యములయందు పెక్కు తావుల నిట్టి రచనల జేసి యున్నారు. సంగీత విద్య యందు ప్రదర్శితమగు నారోహణా వరోహణా విధానము మహాకవుల యిట్టి రచనలయందును ప్రకాశిత మగుచున్నది.

మరియు నీరచన యందు సందర్భోచిత వర్ణనలు గలకథా వివరణమున్నది. శబ్దాలంకారములు గలవు. ఇందలి యుపమాలంకారముల యందు కవి చూపిన కళాకౌశలము ప్రశంసనీయము. మహాపర్వతము వలె మార్గ నిరోధియైన కిమ్మీరునింజూచి ద్రౌపది పంచ పర్వతముల నడుమ నది వలెనున్న దనుటవలన పాండవుల ధైర్యస్థైర్యములును, భార్యయై యేవుర సంపర్కము గల ద్రౌపదిభీరుత్వ చాంచల్యములును సమంజసముగ సూచింపబడినవి. విశేషించి పంచ పాండవులామెను బట్టుకొని యాశ్వాసించిన విధమెంత చమత్కారముగా వర్ణింపబడినది? ఇంద్రియాము (లైదును) విషయరతిం బరిగ్రహించి నట్లామెను పంచ పాండవులు పరిగ్రహించిరట. ఈభావములు నన్నయ స్వబుద్ధికి దోచినవి గాక సంస్కృత మూలమునందు గలవు. అయినను మూలమందలి భావసారస్యమును లెస్సగ గ్రహించి, రమణీయతరముగ నన్యభాషలోనికి వానింబరివర్తనము సేయజాలిన కళాకుశలుం డగుటచే నన్నపార్యుని ప్రకృతి సౌందర్య గ్రహణ దక్షత్వమును, తద్వర్ణనా సామర్థ్యమును, ఆధ్యాత్మిక విద్యాపరిజ్ఞానంబును, సందర్భోచితాలంకార రచనా నైపుణ్యమును, నిందు వ్యక్తమగుచున్నవి. దీని ప్రక్కనే వ్రాయబడిన రచన యందిట్టి చమత్కారములు లేవు. అత్తరు తీసినగులాబివలెను, పిండిపైచిన తేనె పట్టువలెను నిది సౌరభహీనమై రసహీనమైయొప్పుచున్నది. ఇట్లు వ్రాయుటలో నా ముఖ్యాశయము నన్నపార్యుని రచన రచనలందు చూపట్టెడి ప్రాశస్త్యము విదితము గావించుటగాని బ్రహ్మశ్రీ వారు గురులింగ శాస్త్రిగారి రచనలను న్యూనపరచుట కాదని విన్నవించుచున్నాను. శాస్త్రులవారు భారతకథా శ్రవణాసక్తులైన సామాన్య జనుల కొరకు 'తదన్నత్ద్రస' పద్ధతిని భారత కథను

అతి సులభముగను, సంగ్రహముగను రచించిరి. నన్నపార్యుడన్నటో "సారమతింగవీంద్రులు ప్రసన్నకథాకలితార్థ యుక్తిలో నారసి మేలనునట్లు" భారతమునాంధ్రీకరించియున్నారు. ఇరువురును కృతకృత్యులయిరి. పరిపోల్చి చూచినగాని, యీరచనలయందు గల తారతమ్య భేదముల గ్రహించుట సులభము గాదు గావున నీవిమర్శనము నుగూర్చి యెవ్వరు నన్యథాభావింప కుందురని ప్రార్థించెదను.

## గుణములు రీతులు.

ఇంత వరకును నన్నపార్యుని వాక్యరచనా క్రమమునుగూర్చి కొంత ప్రసంగించితిమి. ఇకనాతని కావ్యగుణములను గూర్చియు రీతులను గూర్చియు నించుక ప్రస్తావింప వలసియున్నది. కావ్యమునకు రీతులాత్మయనియు గుణములు ప్రాణములనియు నాలంకారికులు చెప్పుదురు. ఆచార్యదండి ప్రముఖులగు సంస్కృతాలంకారికులు కావ్యగుణములు పదియని చెప్పిరి. "శ్లేషః ప్రసాదః సమతా మాధుర్యం సుకుమారతా అర్థవ్యక్తిరుదారత్వమోజః కాంతి సమాధయః" (దండికావ్యాదర్శము-2-42) కావ్యప్రకాశకారుడైన మమ్మటుడీనిర్వచనము ఖండించి, పదిగుణములు లేవనియు, ఓజస్సు మాధుర్యము, ప్రసాదము ననుగుణములు మూడే కావ్య గుణములనియు విశదము చేసెను. (మాధుర్యౌజః ప్రసాదాఖ్యాస్త్రయస్తేన పునర్దశ). నన్నపార్యుని రచనలందు విశేషముగా బొడకట్టుచు భారత కావ్యమును శోభాయమానముగా వించుచు ప్రాచీనాలంకారికులచే నిర్వచింపబడిన గుణములను, మరికొన్ని ముఖ్య గుణములను సంగ్రహముగా ప్రశంసింపయత్నించెదను.

ఆచార్య దండికృతమైన కావ్యాదర్శము నందును, దానిననుసరించియే యాంధ్రమున రచింపబడిన కావ్యాలంకార చూడామణి యందును, నన్నెచోడుని కుమార సంభవము నందును, ప్రతాపరుద్రీయము ననుసరించి మూర్తికవిచే రచింపబడిన కావ్యాలంకార సంగ్రహము (నరసభూపాలీయము) నందును, కావ్య గుణములు పదియు చెప్పబడినవి. అందు, శ్లేష, సుకుమారత, సమత, ఓజస్సు అను నాలుగు గుణములు శబ్ద సంబంధమగు గుణములు. అర్థవ్యక్తి ఔదార్యము కాంతి సమాధులనునవి అర్థ గుణములు. మాధుర్య ప్రసాదములు ఉభయములు.

ఇందుముందు శబ్దగుణములనుగూర్చి చర్చింతము.

## ఓజస్సు.

ఓజోగుణమనగా విభ్రాజితమగు పటుసమాసబాహుళ్యము (కా॥ చూ॥ 4 - 8). ఇదియే గద్యకావ్యమునకు జీవనమని దండి విధించియున్నాడు (ఓజః సమాసభూయస్త్వ మేతద్గద్యస్య జీవితమ్. కావ్యాదర్శము 1 - 80).

సంస్కృత శబ్దస్వభావమును బట్టియు ఆభాషాతత్త్వమును బట్టియు నాభాషలో సమాసబాహుళ్యమైన రచనలు శ్రావ్యములై సంగ్రహశీలములై యొప్పుచు సమాసవిహీనములగు నితరభాషలందు కూర్పులవలెనే మనోజ్ఞ గమన యుక్తములగు చున్నవి. సంస్కృత భాషామాతకు ముద్దుపెద్దకూతురగు నాంధ్రమునందును, దండినిర్వచనము ననుసరించియే యనేక కవులు గద్యరచనలలో బహుళసమాస రచనాపరాయణులైరి. బోద కాలువలె మిగుల పెరిగి దిగదీసెడి యీమహాదీర్ఘ సమాస భారమున కోర్వక మనోజ్ఞాంధ్రవాణి నీరసించి శోషించినది. నన్నపార్యుని గద్యరచనయందు నీయోజోగుణము ప్రాయికముగా గాన్పించినను, మృదువై సంగ్రహశీలమై గంభీరమై యొప్పారుచున్నది. గాని వెగటుగదోపదు.

1. అవిరళగళిత నయనోదక బిందుసందోహపరిపీడ్యమాన పీన స్తనపరిధానాంతరంబు.

సభా 2 - 212.

---

In a sense this artifice of crowding words in huge compounds minimises the etymological difficulties of a syntactical language like Sanskrit and the ideas flow with all the ease that characterises an analytical language. To a foreigner and beginner the form is repulsive indeed; but after some practice it will be found that Sanskrit prose is not as difficult a reading...........It has a charm and verve of its own....... Mr. G. Kasturi Ranga Aiyangar M.A, of Mysore in his English Introduction to Subhandu's Vasavadatta. Page 5.

౩ స్వస్వామియుక్త క్రియారంభ సంభ్రమవర భ్రమద్బ్రాహ్మణనివహంబు. (ఆది 2-203)

౩ నిజపాద ఘట్టిత మహీతల ప్రచలిత వేగ వేల్లితవల్లీ పల్లవ శాఖా పరిరంభణ సుఖంబు. (అరణ్య-1-107)

## శ్లేష.

శ్లేషయను ఒకటి కావ్యగుణము కేవలశబ్దగుణము. దండ్యాద్యుక్తమయిన బంధు భాణుడు రామరాజభూషణుడు మొదలగు కవుల చేతులలో మిగుల పెంపుగనిన శ్లేషాలంకారము కాదు. శబ్దగుణలక్షణము

కం,, అశిథిల పదబంధంబై విశదాల్ప ప్రాణవర్ణ విస్పష్టంబైకు కలగిన యొప్పు శ్లేషము విశేషకావ్యాదుల కెల్ల విభవ ప్రదమై. (కా,,చూ-4-81).

అనగా నిష్ఠురాక్షరములు లేక, కూర్పు శిథిలముగాక, ఉచ్చారణకు ప్రతికూలములగు విసర్గ ద్విత్వాదుల బాధలేక యుండు రచన. అదే మూర్తికవి “అలసంధి గూడి పదములు నెలకొని యొకపదము రీతి నిలిచిన శ్లేషము (కా॥ సం॥ 4-57). అని నిర్వచించి యున్నారు. శ్లేషగుణములేని యొక రచన పరిశీలించి, యావల శ్లేషగల దానిని చూతము.

శంభుదాసుడు రచించిన భారత భాగము. (అరణ్య. 4-207) లో క్షత్రియ ప్రభావమును గూర్చి యిట్లు చెప్పుచున్నాడు.

“క్షత్రియ ప్రభావం బేమన వచ్చు విరాట్సమాద్య భూతి స్వర్ణే త్రపయా తద్భ్ర భు సత్యా యోని పురావిత్సత్త్వప్రవర్తకుండు”— ఇందు ఉచ్చారణ సౌలభ్యము లేదు. నిష్ఠురాక్షర బహుళము. సంధిక్లిష్టము. బంధము శిథిలమైనది. శ్లేషగుణము లేదు. ఇట్టి ప్రాతికూల్యము లేని రచనలందు శ్లేషగలదు.

ఆది. 7-3-

ద్రుపదుండు దన కూతు నగ్నికుండ సముద్భవన యోని జనగణ్య పుణ్యలావణ్యగుణసమన్విత నభిమతుం డైన......

అరణ్య 2 75.

కాపురనిది మదధీన జీవిత యగుచు నను ప్రవాసియని రోసి, ననుకంప సేయుచు నిచ్చు నన్న విమవక నా యును గమనంబు వదు నను మతుండవు కన్న.

సామాన్యముగా నన్నయార్యుని కృతులందు శ్లేషగుణము విశేషముగా నగుపడుచున్నది.

## సుకుమారత

శ్రుతి సుఖకర వర్ణంబులనతి కోమలమైన రచన సుకుమారత యన బరగుచున్నది. ఇదియు నన్నయార్యుని కావ్యము నందు ముఖ్యగుణమే.

1ఆది-3-153...... కన్యకలుం దానును బుష్పాపచయంబు చేయుచు విమల నిర్ఝరవిల సితంబైన యొక్క సెలయేటి కెలన నవవికచ కుసుమ మంజరీ మాకందకర్ణికార కరవీర సహకార కురవక వకుళాశోక తమాలసాల చ్ఛాయా శీతల సికతాతలంబున.

2. చందనలతా భవన చంద్రకాంత వేదికయందు మంద శీతల సురభి మారుతంబుల. (ఆది 8-233)

3. నానావిధ రత్నంబు లుపలంబులుగా మహానాగ మణిజాల మకరంద పాన మత్త మధుకరగాన మనోహర స్థలంబులును హేమగిరి శిఖరంబులను మందపవనంబులు గల నందనాది వనంబుల యందును నితాంత కాంత శిశిర కనకారవింద రజోగంధ శోభ సంవాసిత మహానంద కందంబులైన మందాకినీ తీరంబుల యందు మరియు ననేక సుందరంబులైన సికతాతలంబులను ననవరతసురతకేళీ సౌఖ్యాంబుధి నోలలార్చుచునిన. (ఆరణ్య 1-383.)

## 4 సమత

రచనయందు వాక్యములన్నియు నొక్క రూపము దాల్చి యుండుట సమత యనంబడు.

### జరాసంధు సామర్థ్యము. సభా 1.157.

ఇక్కుమారుండు కుమారు నంతియ శక్తిసంపన్నుండై త్రిపురాంతకు నంత కహారుంబర మేశ్వరుం దనకు సహితుం జేసి కొను నెంత బలవంతులయ్యును వైరి వీరులు వీనిం దాకి యగ్ని దాకిన శలభంబులు వోలె నడంగుదురు. గిరుడుని గని సర్పసహంగమంబులను గమింపనోపని యట్లు మానవులు వీనిం బ్రతిఘటించి నను గమింపనోపరు.

శైలజన్మ్యంలోన సాహిత్యుండు వెలుంగునట్లు వీడు మూర్ధాభిషిక్తులలో మిగిలి వెలుంగు నదీరయంబులు మహాపర్వతంబుల భేదింపనోపని యట్లు దివ్యాస్త్రంబులు వీనిదేహం భేదింపనోపవు. సముద్రంబు మహానదులం గొను నట్లు వీడు పరమహీపతుల సంప దలు గైకొను.

## 5 ప్రసాదము.

"అతి ప్రసిద్ధ పదంబుల నలఘూక్తి ప్రసాదమగున్"

మాధుర్యాది పదముల చేర్చి కూర్చక భాషలో సుప్రసిద్ధ పదములను క్లిష్టార్థముగా కాకుండ స్పష్టముగ రచించుట ప్రసాద గుణము.

"పాండురాజు తన పత్నులెత్తి వంశమువం గుంతి వలన బురుష త్రయము సమానంబు లగు పుత్రత్రయంబు బడసి భువనత్రయ రాజ్యంబు వడసినంతియ సుఖంబున సంతోషిల్లి కుమారులతోడి వినోదంబు లందవిలి యున్నంత—(ఆది-5-148).

పురుషత్రయము మనగా బ్రహ్మ విష్ణు మహేశ్వరులని ప్రసిద్ధి. మరియు మూడులో కముల రాజ్యాధిపత్యము బడయుటచే గల్గు సంతోషము వేరొకటి యుండదు. పాండురాజు, బ్రహ్మ విష్ణు మహేశ్వరులతో సమానులనదగు ధర్మజ భీమార్జును లంజూచి పొందిన యాత్యంత సంతోషము ప్రసిద్ధ పదములతో వర్ణింపబడినది గావున ప్రసాదము.

## 6 మాధుర్యము.

సంస్కృత భాషాలంకారికుల మతము చేత మాధుర్యము ద్వివిధము.

1 శబ్దాశ్రయము. అర్థాశ్రయము కావ్యము రసానుగుణమగుటకు నీ రెండును ముఖ్యములే. ఒకమారు వినబడినశబ్దమే మరల నింపుగ వినబడుటచేత శ్రోతలను నన్యులు కాని క సంతోషమును పొందుట యనుభవ వేద్యము. ఆశబ్దమే యొకపరి వినబడకున్నను, ఏకస్థాన జనితమైన మరియొక శబ్దము వినబడినను అట్టి సంతోషము కలుగ వచ్చును. అనగా నొక దంత్యము పైనొక దంత్యము నకారముగా, సాదంత్యమే గాని లేదా మరియొక దంత్యము గాని వచ్చుటచే శ్రుతిమాధుర్యము గలుగును. ఇష్టిత తాలవ్య, ఓష్ఠ్య మూర్ధన్యా దులగు నిర్చి యెరుగునది. అవ్యవధానముగా నదే వర్ణముగాని,

2. కణ్వాశ్రమము. (ఆది 4-21)...... పుణ్యాన దీతీరంబున తద్దయు రమ్యంబై న నరనారాయణ స్థానంబు నుంబోలె జగత్పావనంబగు చున్న కణ్వమహా ముని యాశ్రమము.,, జగద్వంద్యులగు కృష్ణార్జునులు పూర్వ మెంకప్పుడో నే కాయత పర్షములు తపస్సుచేసి పావనముగావించిన తపోవనము వలెనే కణ్వాశ్రమము రమ్యము పావనము ననుట చేకౌదార్యము.

3 ఆది . 6-227. వేదవ్యాసుండు కోడలి (కుంతి) నూరార్చి నీకోడండ్రకులం కర్మ నిత్యులు. ఈయుధిష్ఠిరుండు నారాయణ భుజంబులంబోని తిననలంవురు దమ్ముల బలంబున సర్వ పార్థివుల శాసించి సార్వ భౌముండై రాజసూయాశ్వమే ధాద్రిక్రతువులుచేసి.........

భీమార్జుననకుల సహదేవులు, నారాయణ భుజంబు లంబోని వారని వర్ణించుట యౌదార్యము. నారాయణుడు జగత్ప్రభువు చతుర్బాహుడు. కౌమోదకి యనుగదను, శార్ఙ్గమనువింటిని, నందకమను ఖడ్గమును ధరించినవాడు. గదాపాణియగు భీముడు, గాండీవ ధరుడగు నర్జునుడు కృపాణపాణులగు కవలును, సాభిప్రాయముగ వర్ణింపబడిరి.

## 8 కాంతి.

"విమల విచిత్రాయతవర్ణా వృత్తులు గలయతిమృదు బంధంబు కాంతి" అని నరసభూపాలీ యమునందు చెప్పబడినది. (4-66). "నెలవంక" "వనయమ్మ" కడలేక, కపురాల, అను శబ్దములు క్రమముగా నొక్కొక్క పాదమున మారేసి మారులు వచ్చునట్లుగా రచింప బడిన సీస పద్యము దాహరణము గానియ్య బడినది ఇట్లు కాంతి గుణము మూర్తి కవిచేకేపల శబ్ద గుణముగా గ్రహింప బడినట్లు గన్పట్టు చున్నది. కాని దండి కృతమైన గావ్యా దర్శమనందు "కాన్తిం సర్వజగత్కాన్తం లౌకికారానతి క్రమాత్। తచ్చవాక్యాభి ధానేషు వర్ణ నాస్వపిదృశ్యతే", అసగా లోకాన్ని మనస తిక్రమింపక, వర్ణనల యందును. కుశల ప్రశ్నాదుల యందును రమణీయముగ రచింపబడిన కావ్యము కాన్తి గుణయుక్తము. అత్యుక్తి మొదలగు దోషములను పరిహరించి, స్వభావోక్తులచే లలితముగ రచింపబడిన కావ్యము కాంతి గుణయుక్తము దీని నింగ్లీషులో elegance అందురు నన్నయ కావ్యము నందు కాంతి గుణము నా

ధారణముగా నగుపడు చున్నది   ఒక్క రచనమును బరిశీలించి యానందింతము.

ఆది 4-25-27

ఆదియును ననంత వితాసంబున జయంతుండు పోలెనున్న యతని దుష్యం తుంగా నెరింగి యతి సంభ్రమంబున నాసనార్ఘ్య పాద్యాది విధులం బూజించి కుశలం బడిగిన వకన్యకం జూచి దుష్యంతుండు( నేను కేటకువచ్చియుండుట కణ్వమహాముని దర్శనము చేసి పోవలెనని వచ్చితిని. వారెందరిగి రనిన పండ్లు తెచ్చుటకు వారు వనమున కరిగిరి) వారు వచ్చునంతకు నొక్కముహూర్త మాత్రంబుండు మనియనిన విని యకొక్కమాట వినవలయుననును మృదుమధుర వచనంబులకు సంతసిల్లి దానింగన్యకగా నెరింగి మనోజరాజ్య లక్ష్మియుంబోలె సర్వ లక్షణ లక్షితంబులైన దాని సర్వావయంబులం జూచి సంచలిత హృదయుండై నీవెవ్వరి కూతుర విట్టి రూపలావణ్య విలాస విభ్రమ గుణ సుందరి విందుల కేల వచ్చితని యడిగిన నది యిట్లనును.

## సమాధి.

శ్లో॥ అన్య ధర్మస్తతో న్యత్రలోక సీమాను రోధినా।
సమ్యగాధీయతే యత్ర సమాధిః స్మృతో యథా॥

దండి, కావ్యాదర్శము. 1. 93.

సరి యన్య గుణంబులు మతి వేరొక్కటి పైనలరింప సమాధి యగు ర్యా.
నరస భూపాలీయము. 4-69

నిర్జీవగుణ వస్తువులకు సజీవ వస్తువుల గుణము నారోపించుచు మనోజ్ఞముగా రచింపబడిన కూర్పు సమాధి గుణభూషితము

1. అరణ్య. 2-31. నష్టలజ్జా వృత్తులయిన వారిను పశ్చిమసంధ్యను లక్ష్మియును విడుచు.

వరించుట త్యజించుట మొదలగు కార్యములు మానవ ధర్మములు. ఉపశ్చిమసంధ్య నొక స్త్రీగా సూచించు చునది కొందరు మనజుల విడుచునని, మనుష్య ధర్మమారోపించి రచించుటచే సమాధి.

2. ఇట్టే, చంద్రుడు దిగ్వనితల నలంకరించెన, నిపరించిన రచన (ఆ [illegible] 1-339) యు, వారణాసి పురము విలాస విశేషములనలవొప్పరిసినటులు [illegible] [illegible] నమును, [illegible] సమాధి గుణములు. ఇది ఇంగ్లీషులో Personification.

అను నలంకారమును బోలి, కొన్ని చోట్ల Transferred Epithet లక్షణములు కలిగి యుండును.

## అర్థవ్యక్తి. (clearness)

స్ఫురణకు దూరమైన అధ్యాహారములు అప్రతీతమైన యర్థములు లేక స్పష్టమైన యర్థముతో నింపుగా రచించుట యర్థవ్యక్తి. మరియు నేసందర్భమున నే పదము ప్రయోగించిన యెడల గ్రంథకారుని మనోభిప్రాయము విస్పష్టముగ చక్కగ చదువరులకు స్ఫురించునో ఆపదము నే ఆసందర్భమున ప్రయోగించుటయు నర్థవ్యక్తి కెంతయు ముఖ్యము. ఈకావ్యగుణమును గూర్చి మొల్లతాను రచించిన రామాయణమునందీ విధమున వర్ణించినది

గీ,, తేనె సోక నోరుతియ్యన యగురీతి। తోడ నర్థమెల్ల దోపకున్న గూఢ శబ్ద వితతి కొట్లాటపనియెల్ల। మూగ చెవిటివారి ముచ్చట రయ్యె కవిభావము పాఠకుల కక్రమముగ నింపుగ గోచరించునట్లు రచించుటయే యర్థవ్యక్తి. అస్పష్టార్థకము లైన రచనలంబడుట తెన్నుదోపని యాటవిక యానము వంటిది. అనవి సాలోచనములు కన్నులకు తగిలించుకొని చూచువారలకు దృష్టిచెడి చీకిరి బాకిరి గానుండుట వలన చీకాకు పుట్టినట్లు గుప్తభావములు, క్లిష్టాన్వయములుగల రచనలు చదువరులకు గొప్ప యి ప్పింభజాలక చీదర రొత్తించును. ఇట్టి యర్థమేమో యని తడుముకొన వలసిన యవస్థ నన్నపార్యుని భారత పాఠకుల కెంతమాత్రము లేదు. ఆతనికృతులందు ప్రతిపాదితార్థము బహు స్పష్టముగ నక్రమముగ దోచుచునే యుండును. ఓజోగుణ ప్రధానములైన వర్ణనాదుల యందుపటుసమాసఘటితసాగినను అర్థవ్యక్తి గుణమాత్రము వీడుట లేదు.

ఇట్లు ప్రాచీనాలంకారికులమతము చేత కావ్యజీవమున కాధారములైన దశ గుణములంగూర్చియు, నన్నయ విరచిత భారతము నందు వానివ్యాప్తిని గూర్చియు సంగ్రహముగా ప్రసంగించితిమి. కవిభావము పాఠకులకు సువ్యక్త మగుటకును భాషలో కావ్యమమృత సిద్ధి వడయుటకును, ముఖ్యములైనమరికొన్ని ముఖ్యాంశములు గలవు. అవికొంత వరకు పైదశగుణములలో సూచింపబడి యుండ వచ్చును. అయినను వానికిగల ప్రత్యేక వ్యక్తిత్వమునకు భంగము రాకుండ భావగ్రహణ కార్యవ

నకు మిగుల సహకారులగు గుణరాజములు గావున వానిగూర్చి యిచట జర్చించుట యావశ్యకము.

## 1. స ర ళ త. (Simplicity).

పరుష స్వర పరుషపద భూయిష్ఠ మైన శైలి భావగ్రహణమున కెంతయు ప్రతికూలము. కఠిన శిలాకంటకమయ ప్రదేశయానము వలె మిగుల పీడాకరము. వానిచేరి దిసిపార వైచినచో గమనము సుకరమైనట్లు వనాయాస సరళ రచనల చేభావగ్రహణ మశ్రమము నానంద దాయకము నగును. ఈసరళగుణము పూర్వోక్తమై ననుకుమార మాత్రమే కాదు. శ్రవణానంద దాయకములగు కోమల వర్ణములనూ క్రమము గలది నుకుమారత. అదిశబ్దముతో సంబంధముకలిని శబ్ద గుణము. సరళత యర్థ సంబంధముగల పాకు మార్యము. అర్థ పాకుమార్యమును శబ్ద పాకుమార్యము ను మేళగించి, తేనెలూరుకు మృదు మధుర పదముల చేర్చి కూర్చుటలో నన్నయ యాంధ్ర కవులలో ప్రథముడు నద్వితీయుడ వై యున్నాడు.

## 2. ధారణానుకూలత (Impressiveness)

కవి భావములు బాగుగ గ్రహింపబడిన వనుటకు ముఖ్య నిదర్శన మాభావములు పాఠకుల మనస్సుల నంటి దృఢముగా నాటుకొని మరుపునకు రాకయుండుట కొన్ని చక్కని కూర్పులలోని భావములుముద్రవేసినట్లు చక్కగాపాఠకులమనస్సులందు నాటుకొని మరుపునకురావు. మరల మరల చదువకయే యాభావములు చదువరుల మనస్సులకు బాగుగా పట్టి విస్మృతము గాకుండ చేయగల రచనా చమత్కారము ఉత్కృష్టకవుల లక్షణము. నన్నపార్యుని కూర్పు లందీ సామర్థ్యము విశేషముగా ప్రసరితము.

## 3. చిత్రకళాకుశలత్వము (Picturesqueness.)

వర్ణనీయార్థము జీవకళలతో చదువరుల యెట్టయెదుట పోచునట్లున్నూ, మనోనేత్రము నెదుట మెరుపు మెరసి నట్లు ప్రత్యక్షముగ గోచరించునట్లును [illegible]

[illegible]

ఈక్రింది రచనమున సరళత ధారణానుకూలత, చిత్రకళా కుశలత్వము మ చక్కగా జూపట్టు చున్నవి.

శకుంతల వృత్తాంతము. ఆది 4-5, 46

గీ॥ చెలగి లేవ నేడ్చు చిఱుతుక దానిఁ క్రవ్యాద ఘోరమృగముల కనబడ్డి। బ ట్టికుంచి చెట్టు పలగప్పి రక్షించు। కొని శకుంత తతులు గూడియుండె.

అంత నేను శిష్యగణంబుల దోడ సమిత్కుసుమ ఫలాహరణార్థం బొక్కెడ కుజనియున్నా ర్లిలోఁ బులిన తలంబున శకుంతరక్షితుగా యున్న దాని, నత్యంత కాంతి మతి, నవనీ తలంబున కవతరించిన తరుణ శశిరేఖ యుంబోని దాని నెత్తుకొనివచ్చి శకుంతరక్షిత యగుటంజేసి శకుంతల యనునామంబిడి.''

ఇందు సరళతయు, ధారణానుకూలతయు ప్రత్యక్షములు. మరియు టెన్నిసన్ (Tennyfon) అను నాంగ్లేయ మహాకవి చెప్పినట్లు''

An infant crying in the night,
An infant crying for the light,
And with no lauguage but a cry''

యేడ్పుతప్ప మరియొక మాటయైన నెరుగక కరచరణాదుల విదల్చి గడిచ్చి ఛాచి లేవ యత్నించియు లేవ జాలక యేడ్చుచున్న చిన్నశిశు రూపమొకటి, బయుస్కోపు యంత్ర సాహాయ్యముచేత నోయన్నట్లు మనమనో నేత్రములయెదుట సాక్షాత్కరించు చున్నది. ఆశిశువు క్రూర వన్య మృగములచే బాధింపబడకుండ చెట్టుపల గప్పి దానిరక్షించుకొను శకుంతతతులు మనమనో వీధిందోచు రెండవ ప్రదర్శనము. అవనితలంబున కవతరించిన తరుణ శశిరేఖ యుంబోని కాంతిమతి నక్కున జేర్చి కొని కణ్వ మహాముని పెంచుకొనుట మనకు ముఖ్యముగ గన్పట్టు మూడవ ప్రదర్శనము. ఇట్టి చమత్కార రచనలనెడి దివ్యయంత్ర సాధనముచేత భారత పాత్రములన్నియు చిరజీవులై నిజరూప చేష్టాదులు జీవకళలతో మన యెదుట నిత్యము నృత్యము చేయుచునే యున్నవి గీతలు గీచి రంగులు పూచి చిత్రకారుడు పటముల రచించు చున్నాడు. పదములను మాత్రము కూర్చి కావ్యకారుడు వ్యక్తపరచు చున్నాడు

జీవకళలతో కూడిన రచనల రచించుటే యిరువురకు సహజము. అందును నన్నపార్యుడు సాంగోపాంగ వర్ణనలకు ప్రక్రమింపక యే, ముఖ్యాంశములను మాత్రము సంగ్రహముగ వచించి వ్యక్తిత్వ భంగదోష మేమియు లేక పాత్రములను, వస్తువులను, సునాయాసముగ నెదుట గోచింప జేయుటయందు గడు ప్రవీణుడు.

## అలంకారములు

నన్నపార్యుని రచనలలో నలంకారములను గూర్చి సందర్భవశమున నచ్చటచ్చట నొకింత ప్రసంగించి యుంటిమి. ఇప్పు డావిషయమును గూర్చి వివరముగా మరికొంత చర్చింతము.

✓ “అలంకారములు భాషకు నగలవంటివి. నగలు శరీర శోభ నెట్లు హెచ్చించునో యలంకారములు కావ్యశోభ నట్లు హెచ్చించును.

అలంకారములు భాషలో గూడ పుట్టిన వచ్చును వినువారికి రమ్యముగ నుండు నిమిత్తమును చక్కగ బోధయగుని మిత్తమును అలంకారయుక్తమైన భాష నాడుట మానవ స్వభావము. నిండు వెన్నెల కాయుచున్నదని చెప్పుటకు పాఱుగ పిండి యారబోసి నట్లు వెన్నెల కాయుచున్నదనియు, “ఆమె మిక్కిలి చక్కని దనుటకు “ఆమె రంభయనియు, వాడు శూరుడనుటకు వాడు సింహపు బిల్లయనియు, కార్యము సకాలము నందు జేయక ప్రయోజనము పోయిన తరువాత జేసె ననుటకు “దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగినవు” అనియు నీవిధము గనిత్య వ్యవహారము నందు చెప్పెదము. మనములోని భావ మత్యధిక మైనప్పుడు అలంకారిక భాష వెలువడును. ఇందుకు మన భాషలోని కొన్ని పట్లు నిదర్శనములు. నీకడుపు కాల, నీగుండె తెగ ఇత్యాదులు వక్తయొక్క కోపోద్రేకమును చూపును కావ్యవ్యాకరణ శాస్త్రము పుట్టుకు పూర్వమే భాషా ప్రపంచ మెట్లు స్పష్టి చెందెనో, అట్లే అలంకార శాస్త్రము పుట్టుటకు పూర్వమే. — [illegible] పూర్వమే [illegible] జనవ్యవహారము లందున్న అలంకారము

ఇక సంస్కృత వాఙ్మయము జూచిన ఋగ్వేదమునందు పెక్కలంకార ములు గలవర్ణనలు గలవు. మహాభారత రామాయణములు కావ్యములే గనుక వాని యందు బెక్కలంకారములు గలవని వేరుగా చెప్పనక్కర లేదు. 1. సంస్కృత వాఙ్మయము వృద్ధి నొందిన కొలది యందలి యలంకారముల సంఖ్య హెచ్చుచు వచ్చెను. ఆంధ్ర వాఙ్మయము సంస్కృత వాఙ్మయ ప్రాబల్యపరి పూరితము. సంస్కృతము ననున్న యలంకారము లన్నియు నింకను మించుగా నాంధ్రమున గలవు. ఈ యలంకారములు శబ్దాలంకారములు నర్థాలంకారములని రెండు విధములు. అర్థచమత్కారము లేని కేవల శబ్దచమత్కారములను కూర్చి పండితరాయలను జగన్నాథ పండితుడు రసగంగాధరమున నిట్లు వ్రాసియున్నాడు (2) "ఎందు సామాన్యముగా నర్థచమత్కారము శూన్యమై కేవలము శబ్దచమత్కృతి యుండునో దానిని అధమాధమకావ్య మనిచెప్పుట యుచితము. ఏకాక్షరపద్యములు అర్థావృత్తి యమకములు పద్మబంధాదికము లిట్టివి. కాని ప్రాచీన పరంపరనను సరించి కొందరు మహాకవులు వీనిని సమకావ్యములలో నచ్చటచ్చట ప్రయోగించినను, కావ్యలక్షణమైన రమణీయార్థ ప్రతి పాదకత్వము వీనియందు లేనందున వీనిని మేముకావ్యముగ నెంచ నేలేదు."

కావున శబ్దార్థాలంకారములలో అర్థాలంకారము శ్రేష్ఠములు. అర్థచమత్కారము లేని కేవల శబ్దాలంకారములు కావ్యమన్న పేరునకు గూడ తగవని యీ యలంకార సాంప్రదాయము వారిమతము. ఇది సరియైన యభిప్రాయము కాదని యెవరు చెప్పగలరు

"సారమతింగ వీంద్రులు ప్రసన్న కథా కవితార్థయుక్తిలో।

నారసి మేలునా నితరు లక్షర రమ్యత నాదరింప "నానారుచిరార్థ సూక్తినిధి నన్నయ భట్టు మహాభారత సంహితా రచన బంధురు డయ్యెగావున నా కావ్యమునందు అర్థాలంకారములు, శబ్దాలంకారములు బహు విశేషముగా కలవు. గాని యర్థమును శో

---

1. ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము. మ,, కొం,, నెం,, లక్ష్మణరావు గారు. సం.3. పుట౧౫౫౮

2. ,, ,, ,, ,, ,, ,, ,,౧౫౬౭.

షింపకేని కావ్యమును నీరసము పొలుడేసెడి యక్షర రమ్యతో యనగా నప్రశస్తమైన శబ్దాలంకార రచన లాతని కవనమున లేవు. కొన్ని శబ్దాలంకారముల పరిశీలింతము.

## ఛేకానుప్రాసము.

ఛేకులనగా విదగ్ధులు. నేర్పరులు. వారికిష్టమైనది గావున దీనికీ పేరు వచ్చెనట. ఎడతెగక రెండు రెండక్షరంబు లేనయేని యమకంబు ఛేక మానెల్లనన్న (నరసభూపాలీయము 4-74)

1. దమయంతి యంతికము. (ఆరణ్య 2-16).
2. అప్పటులంబట్టికొని సమకట్టి కట్టిన పుట్టంబు. (ఆరణ్య 2-66).
3 అభినవ యౌవన వన చరీవనచర పరివృతుడు. (ఆరణ్య 1-307).
4 మధ్యందిన దినకర మూర్తి. (విరా 7-107).
5 అవమానజనిత కోప ఘూర్ణమాన మానసుండు. (ఆది. 5-205).
6 విలసిల్లె నంతి వంతయు వినిభీముండు. (ఆరణ్య 2-220)
7. వియోగానలంబునం గంది గంధ మూలఫలంబు. (ఆరణ్య 2-120).
8. చతుర్వర్గ వర్గాను బంధ బంధుర కథేతి హాసంబు. (ఆది. 1-30).

## వృత్త్యనుప్రాసము.

ఒక హల్లుగాని పెక్కు హల్లులుగాని రెండు సారులు కంటె నెక్కుడు పర్యాయము లుచ్చరింపబడెనేని వృత్త్యనుప్రాసము.

ఆరణ్య 1.286. స్నేహాలాల సవిలోలాపాంగవి లోకనంబులు.

ఆది. 4-142 . అనిలాలోల కల్లోల మాలాస్ఫాలన...

సభా 1-194. సటాసముత్పాటనకు పితమంజరి వైరియుంబోలెగడు [illegible] పి

టుకుటిల భ్రుకుటిత నిటలుండగుచు.

ఇంగ్లీషు భాషలో 'alliteration' అనబడువృత్త్యనుప్రాసభేదము నందు పదాది వర్ణము పునరావృత్తి యగుచుండినట్లే శ్రుతిసామ్య మనుబడు వృత్త్యనుప్రాసమునందును పదాది వర్ణము మరల మరల వచ్చునట్లు రచించుట యందు నన్నయకు ప్రీతి యత్యధికము. ఆశ్రుతి సామ్యమునందును.పదము లెరవు తెచ్చి కూర్చినట్లుండవు. రచనా గమనికతో సహజముగా పొందు పొసగి, మనోజ్ఞము లైయుండును.

1 మారుత మార్గంబున నురవి గోచరంబుగాని గహనంబు. ఆది 6- 70.

2 రణ సన్నద్ధుండై గవితనయుండు రంగ మధ్యంబున కరుదెంచి.

3 సమర సన్నద్ధుండై సాల్వుండు సను దెంచి ఆది 4-87.

4. కుమార కుమారుండు క్రీడార్థంబు వచ్చి ప్రమ్మరచుండ ఆది 1-83.

5 వసువులు వశిష్ఠముని వరు శాపంబున వసుమతింబుట్టి వచ్చుచు.ఆది 4-152.

6 విరహతాప విభూషణశ్రీ విశేష విలేపనంబులు విస్తరిల్లుటవిని. ఆరణ్య 2.220

7. పల్లాశ పర్ణపుటికలంబుట్టికొనిపక్షికిఁపాలికిఁజనియుండని పంచిన. ఆ-3.194

8 సర్వసత్ర పదవంబునకుంజను దెంచి స్వదేహకాంతి సభాంతరంబెల్ల నెలుంగస్వస్తివచన పూర్వకంబుగానిట్లని స్తుతించె. ఆది 3-237,

9. అఖిల జలధి వేలావలయవలయితవసుమతీవనితావిభూషణంబైనవేంగీ దేశము.

ఆది. 1-8.

10. పరాక్రమ పరాఙ్ముఖు లైన పాండవులు నాపరిభవంబు నెట్లు దలిగెదరని బాష్ప ధారాస్నపిత పయోధరయయి పాణిపల్లవంబుల నయన సమ్మార్జనం సేయుచున్న పాంచాలింజూచి పద్మనాభుండిట్లను. ఆరణ్య 1 140.

11. శిబిర సన్నివేశంబుసేపి నిత్యంబు మపద్రవంబు సేయుచున్న సహింపక సమర సంరంభబున సర్వాయుధ సన్నిద్ధులయి ఆరణ్య 1.153.

కొన్ని రచనలలో రెండు, మూడు హల్లుల శ్రుతి సామ్యమును గలదు.

1. ఆరణ్య 3.207: విజనంబైనవిపినంబు నందు నలసి నిద్రవోయెడి దాని నబల నతి సాధ్వినను వ్రత నగ్ని సన్నిధి పాణిగ్రహణవిధి లబ్ధయైన దానింబాసినలు నట్లోరుడు నిర్దయు లైయరిగిన వారు లేదు. ఇందు, వకార, నకార శ్రుతిసామ్య గలదు.

2. ఆరణ్య 1 363.

మందారమంజరీమంజుల మకరంద పానమత్త మధుకర గాన మనోహర స్థలంబులను, మేరుశైలకందరంబులను, మంద పవనంబులుంగల నందనాది వనంబులను.. సమధిక సౌరభ సంవాసిత మహానంద కందంబులైన మందాకినీతరంగిణీయమయ వేదికలం. ఇందుమ, న్ద, స, శ్రుతిసామ్యము గమనీయము.

3. ఆది. 5 139. ఇట్లు సర్వభూత సమ్మోహనంబయిన వసంత సమయంబున పాండురాజు మదన సమ్మోహన మార్గణ విదళిత మందీకృతమానసుండై మద్రరాజపుత్రిదయిన మనోహరాకృతియందు మనంబు నిలిపి యున్నంత కుంతి... మాద్రరక్షణము నందే మరియున్న యవసరంబున.

కొన్ని రచనలలో శ్రుతిసామ్యము నందు, మరలమరల వచ్చుపల్లు, ఏనుక ఏక స్థానజనితములైన హల్లులును గనపడుచున్నవి

ఆది 8.28. అస్త్రవు ప్రహారణ ప్రవీణతకు పరమ హర్షపాలపరాజయోత్పాదిత వశాక్రమంబునకు దనవల నిభక్తి స్నేహంబులకు మెచ్చి భరద్వాజుండు బ్రహ్మశిరంబను దివ్య బాణంబు సప్రయోగని వర్తనంబుగా నిచ్చె.

ఇందు పవర్ణమేడు సారులగు పడినది. ఆవెనుకనే సజాతీయములగు, భ, బ, వ, అను వర్ణములగు పడుచున్నవి.

ఆరణ్య. 1.33. దుర్యోధనాదులు దుస్సహతాపంబు బొందు దనదుఃఖితుండైన ధృతరాష్ట్రుండు.

## యమకము

సర్వవ్యంజనసమ చాయపౌనరుక్త్యము యమకము. ఇందర్థము మూడక్షరములైన నుండవలెను. అచ్చులను హల్లులను కూడ నొక తూరివచ్చిన పిమ్మట మరల రావలయును. ఒకే పదము వచ్చిన యెడల భిన్నార్థములలో రావలయును. ఒక పదములోని భాగములై యర్థము లేని యక్షరములైనను యమక మగును

1. వికర్ణ గండ న్యాయ శ్రవణ వికర్ణండయి (సభా. 2.225.

2. బదరీ వనంబున పవనంబు (ఆరణ్య 1.127.

3 ప్రజాక్షయ కారణంబయిన రణంబగు (సభా 1 192.

4 స్వర్గలోకంబు నిరయలోకంబు గానించి (ఆర 2 93.

5 హిడింబిని పవమాన సూనుండవమాన పూర్వకంబుగా (ఆ 6.190.

## మరికొన్ని శబ్దవైచిత్ర్యములు

సజాతీయములు, సాభిప్రాయములు, నతిలలితములు నైనయను ప్రాసరచన యందునన్న పార్యునికి ప్రీతియత్యధికము.

### సజాతీయాను ప్రాసములు.

ఆది. 5 125. కర్ణుండనసమానతేజ సంశోభిత కానీనుండై పుట్టె

ఆర 6 215. చిత్రవధంబుగాచ చిత్రసుతాణ చిత్రులెరి.

ఆది. 8 17. పలికి యంత్రప్రారంభ సమయంబగుటయు యంత్రసంతాపం బేర్పడ కుండ.

ఆర 1 17. ధార్తరాష్ట్రరాష్ట్రము.

ఆరణ్య 1.127. నిఖిలలోక చైత్రుండవను చైత్రకంబులు

ఆ. 4 238 అంగళ పయోధర పయోధారలు.

ఆ 6.300. సురహస్తి హస్తాను కారంబులయిన కన్యాహస్త దక్షుల క్కంబులు

### సాభిప్రాయార్థములగు పదములయను ప్రాసములు.

1. నాకపతి యమ్మహీపతి యకాని యురులజూడ తెల్లనని యుప్పమ సత్ప్రతి బగ పురుష సందర్శనంబు పరిహరించి పతికను కూలంబుగా నేత్రంబులు కట్టికొనె (గాంధారి. ఆది. 5.12).

2 భీముండు వజ్రకాయుండు. వజ్రధరుసైన నోర్వ (6 337

3. అఖిలలోక హితులరు గావున పాండవులు పురోహిత రహితులరై యుండ దగదు (7.78.

4. మానవ పతి మానహీనుండై మహీతలంబున బడి (7.78)

5. అధిక తపశ్శక్తి యుక్తు శక్తి మహామునింగని. (7.111)

6. (పూర్వ జన్మంబున ద్రౌపది) పతిం గోరి పశుపతి నుద్దేశించి యుగ్రతపంబు చేయుచున్న. (7-258

7. అమరపతి పురోగము లైన యమరు లెల్ల నమరాపగా సమీపమున (7.268.

8. అమర కన్యలతి హర్షంబున నమరేంద్రనందను దీవించి చనిరి (8-163.

9. పౌరజను లెల్ల పౌరవకులనందను లైన పాండునందనుల (8-64.

10. బ్రహ్మణ్యుండై బ్రహ్మోత్తరంబుగా బ్రజాపాలనంబు సేసి(ఆరణ్య 2.7.

11. లోక పాలురు భూలోకంబు నగల రాజలోకంబు నవలోకించుచు (2-54.

12. వృద్ధశ్రవుండు వృద్ధ విప్రరూపంబున (3-257.

13. అక్కమలంబు దెచ్చిన గాడ్పున కభిముఖుండై గాడ్పు పట్టి(3-311- ఆది-

14. వాయు నందనుండు వాయువేగంబున నరిగి-(6-170-

## లలిత రచనముగల యనుప్రాసములు.

1. భీష్ముండు తనరథంబు నివర్తింపించి సంవర్త సమయ సమవర్తియుంబోలెన తిరౌద్రాకారుండై (ఆది-4-203

2. పాండవులకెల్ల నపాయంబు సేయు నుపాయంబు (ఆది 5-179.

3. నీయభిప్రాయంబునకు నిరపాయంబైన యుపాయంబు (ఆరణ్య 2-57-

4. అవమాన జనిత కోపఘూర్ణమాన మానసుండు(5-205-

5. చతుశ్శాల విశాలంబుగా.(ఆది.6-138-

6. సమీరణసుతుండు సమీపంబున (6-294-

7. అపకార వ్యతిక్రమంబున నుపక్రమించి (సభా 2 66-

8. విచిత్ర్యుండను వాడ చింత్య విక్రమంబున (ఆరణ్య 1-160-

9. వరుణ రూపంబున నొక్క తరుణితో జూదంబు (ఆది7-270-

10. మాతకుల ప్రసూత. (3-41-

11. చక్రధరుండఖిల రాజచక్రంబు. (సభా 2-64.

12. అంతకు ముందర భీమసేనుండంత కూడుంగుడిచి యనంత బలుండై యంత్య కాలాంత కుండు బోలెమల్లసఱచి (ఆదిరి-292.

13. జగత్త్రయభుజ వీర్య సనాథులైన నాథులు గలిగియు ననాథయుంబోలె పాంచాలరాజ పుత్రి భయార్తయై యార్త జనశరణ్యు జగన్నాథు... (సభ 2-220.

## సంఖ్యాత్మకములు.

ఏదేని సంఖ్యా విశేషనామముల గూర్చి ప్రస్తావించినపుడు తత్సంఖ్యాత్మకము లేయగు మరి కొన్ని విశేష్యముల లెక్కింటి వక్కాణించి రచించుట నన్నపార్యుని పద్ధతియైనట్లు గపడుచున్నది. పాండురాజునకు ధర్మజభీమార్జునులను మువ్వురు కొడుం కులం గలిగిరని వచించినపుడా పుత్రత్రయమును పురుషత్రయముతో బోల్చి, భువనత్రయ రాజ్యలక్ష్మి చేకూరినట్లాతడు సంతసించెనని వర్ణించిన విషయము వేరొకచో ప్రశంసించితిమి ఆట్టివి మరిరెండిటను దాహరింతము.

కుంతి సూర్యునితో నిట్లనుచున్నది (ఆది-5-21:—

అజ్ఞానంబుననిన్నాద్రిలోకైక దీపకు, త్రిపురుషమూర్తి, త్రివేదమయు రావించిన యపరాధంబు సహింపుము..

మరియు నాది 1-30. రచనయందు చతుస్సంఖ్యాబాహుళ్యము గమనింపుము. “ కృష్ణద్వైపాయనుండను బ్రహ్మఋషి తొల్లి వేదంబు లేకీభూతంబులై యేర్పడకున్న ఋగ్యజుస్సామాధర్వణంబులు గావిభాగించి తనశిష్యులైన పైలవైశంపాయన సుమంత జైమినులంబంచి క్రమంబున జతుర్వేద సూత్రంబులు జేయించి వేదవ్యాసుండై...జతుర్వేద వేదాంతాభిప్రాయంబులును, జతుర్వర్గ వర్గానుబంధబంధుర కథేతిహాసంబులును, జతుర్యుగ ప్రసిద్ధమహర్షి రాజర్షి వంశాను చరితంబులును చతుర్వర్ణాశ్రమధర్మ క్రమంబులును, జతుర్ముఖప్రముఖనిఖిలసురమునిపూజితుండైన శ్రీకృష్ణునిమాహాత్మ్యంబును.

రామాయణము సుందర కాండ యందు హనుమంతుడు సీతకు శ్రీ రాముని వర్ణించి చెప్పుచో నిట్టి సంఖ్యాత్మకరచనలు విశేషముగా గలవు.

మరియు ఆది 2-43 గరుడుడు

ఒకనాడు సప్తమారుతజవంబున సప్తాశ్వ మాండలంబు దాక నెగసి

## అర్థాలంకారములు

కవి యొక్క మేధా సంపత్తియు, కళా దక్షత్వమును, కవిత్వ నైపుణి యు నర్థాలంకార రచనలలో విశేషముగ ప్రదర్శింప బడును. కావ్యమునకు శాశ్వత సౌరభమును రసపుష్టియు ప్రసాదించుటకీయలంకారములు ముఖ్య సాధనములు చమత్కారములు మనోహరములు నైన యర్థాలంకారము అనేకములు నన్నయ రచనల లో విశేషముగా గలవు. అందుగొన్నింటిని సందర్భాను సారముగా నీవరకే పేర్కొని ప్రశంసించి యుంటిమి మరి గొన్నింటినీదిగువ వివరించి వానిసొగసును చొక్కును దుచిచూచి రొమ్ముల సిల్లుదము.

### ఉపమాలంకారము

ఉపమాలంకార మర్థాలంకారము లన్నిటిలో ప్రథమగణ్యము. ఈయలంకార లక్షణము పలువురు పలువిధముల చెప్పియున్నారు గానివానియన్నిటిలోముమ్మటుడు చెప్పిన 'సాధర్మ్యము పమాభేదే' అను చిన్నలక్షణమేమి గుల సొంపుగా నున్నది. భేదముగల వానికి సాధర్మ్యము చెప్పుటయే యుపమాలంకారము. దాని ప్రయోజనములు మూడు 1 స్తుతి. 2. నింద.3. తత్త్వబోధ.

నన్నయ యుపమానములు గొన్ని ప్రాచీన పౌరాణికగాథల నుండి గ్రహింప బడినవి. కొన్ని ప్రకృతి చర్యల నుండియు, కొన్ని జీవవ్యాపారములనుండియు గైకొనబడినవి. ప్రాచీనగాథల యుపమానమును వాని పరిచయము లేని వారికి బోధపడవు. అవియర్థవ్యక్తి గుణమునకు సాధారణముగా ప్రతి కూలములయి యుండును. అయినను ఉపమానార్థము నన్నయ ప్రయోగించెడు ప్రాచీనగాథలు సాధా

గణముగా తెలుగు వారి కందరకును తెలిసిన విషయములే యగును. ఇట్టివి రెండు మూడు రచనల బరిశీలింతము. (ఆది 5 74) ద్రోణగురు దక్షిణార్థము ద్రుపదుని బట్ట నరిగిన కురుకుమారులకును పాంచాలురకును జరిగిన యుద్ధమిట్లు వర్ణింప బడినది. “ఇట్లు పాంచాలు బాణవృష్టికి నిలువ నోపక, కురు కుమారులు కుమార శరనిహతను రాంకుమారులుంబోలె వెఱచఱచి పరచిరి”- రుద్రపుత్రుడును, దేవసేనానియునగు షడాననుని విజృంభణమున కోర్వక తారకాసురసైన్యమునగల రాక్షస కుమారులు పరుగులెత్తి పోయినట్లు కౌరవులు ద్రుపదుని పరాక్రమమున కోర్వక పరుగెత్తిరి. సమస్త పురాణ ప్రసిద్ధమును సకలాంధ్ర జనవిదితమునైన కుమారస్వామి చరిత్ర లెస్సగా నెరిగిన నన్నపార్యుడు కుకుమారశబ్దాంతర్గతముగు కుమారశబ్ద సూచనముచే మహాసేనుని పరాక్రమము స్ఫురణకు వచ్చుటంజేసి యీయుపమాన మునిట గూర్చినాడు.

ఇట్లే తనసోదరుల వివాహార్థము కాశీరాజ కుమార్తెలందే నరగిన భీష్మునకును, స్వయంవ రాగ్రమచటికి కేగిన రాజులకును జరిగిన సమర వర్ణన సందర్భమున, (ఆది-4-200) నిట్లు వర్ణింపబడినది.

ఇట్లు నిఖిలక్షత్రియక్ష యార్థంబలిగిన పరశురాముండు నుంబోలెగడు నరిగి పరశురామ శిష్యుండా క్షత్రియ వర్గంబు నెల్ల దన శరదారా పరంబున ముంచి యొడిడి.

భీష్ముడు పరశురాముని శిష్యుడు. పరశురాముడు క్షత్రియుల నెల్లమారి మసగిన విషయము పురాణ ప్రసిద్ధము. తోడిక్షత్రియులతో బోరాడు భీష్ముడు తనగురువువలెనే క్షత్రియ సంత్రాసకుడై యలిగెనని యుపమానము.

మరి యొకటి. లాక్షాగృహదహనానంతరమున వనవాస పరిశ్రాంతు లయిన కుంతికిని పాండవులకును వేదవ్యాసుండు ప్రత్యక్షమై యూరార్చుచు యుధిష్ఠిరుని సోదర చతుష్టయమును నారాయణుని చతుర్భుజములతో బోల్చిన వృత్తాంతము వేరొకచోట చర్చించితిమి.

ఈసందర్భమున నొక్క సంగతి మాత్రము చెప్పవలసి యున్నది. మిల్టను (Milton) మొదలగు నాంగ్లేయకవుల కృతులందు ప్రాయికముగా గాన్పించెడి

ప్రాచీన గాథల సంపర్కము గల యుపమానల కంటె నన్నపార్యుని యీయుపమానములు సందర్భ శుద్ధియందును, అర్థవ్యక్తి యందును చాల మేలయిన వనియిచ్చట గ్రహింపవలయును.

ఇక ప్రకృత్యంశముల నుండియు మానవ జీవిత వ్యాపారముల నుండియు గైకొన బడిన యుపమానముల గూర్చి ప్రసంగింప వలయును

1. కుమారాస్త్రవిద్యా సందర్శనకథ (ఆది-6-8) ఇందు ద్రోణాశ్వత్థామలిట్లు వర్ణింప బడిరి.—"అట్టి యవసరంబున నాచార్యుండు శుక్లాంబరాభరణ... శోభితుండు రంగమధ్యంబున నశ్వత్థామసహితుండై విముక్తజలధర వియన్మధ్యంబున నంగారక సహితుండైన యాదిత్యుండు నుంబోలెనున్న

మేఘరహితమైన యాకాశమధ్యమున నంగారకగ్రహయుక్తుడైన సూర్యునట్లు అశ్వత్థామ సహితుడైన ద్రోణుడు రంగ స్థలమున వెలుగు చున్నాడు. ద్రోణుడు సూర్యునితోను, అశ్వత్థామ సూర్యకుటుంబమున చిన్న వాడును తేజోధికుడగు నంగారకునితోను బోల్చబడిరి. శౌర్యఘనులయిన ద్రోణాశ్వత్థాములు తేజోధికులగు సూర్యాంగారక సదృశులనుటచే మనోహరమగు వాక్యార్థోపమ.

2. నలచరిత్ర. ఆది. 2-114-116. ఇట్లు దుఃఖించుచు దమయంతి... చేదిపురంబు సొచ్చి జన సంకులంబైన రాజమార్గంబు దరియ వచ్చుచున్నదాని, దినకర ప్రభాపటల ధూసరిత ప్రభాత చంద్రరేఖ యుంబోలె దీప్తివిహీనయైనదన్నియు రమ్యాకృతియైనదాని ప్రాసాద తలగతయైన రాజ మాత దవ్వులంగని తన దాదికి చూపి అకోలాహలయందు నాకతి స్నేహంబ యినది దానింకొని డ్రొకొని రమ్మనెను.

ఇందు గమనింప వలసిన విశేషములు రెండు గలవు. కాలవైపరీత్యము చేత ప్రభదరిగి దన్నియు రమ్యాకృతి యైన దనుయంతిని ప్రభాత సమయ చంద్రరేఖతో బోల్చుట యొకటి. ఇది బహు మనోజ్ఞమైన యుపమానము. రెండవది కన్నరిగింప కున్నను కడు పెరిగించునను లోకోక్తి ప్రకారము ప్రాసాద తలగత యైన రాజమాత యామార్గమున బోవుచున్న వనిత తనయొక్క కూతురగు దమయంతి యని

యెరుగ కున్నను ఆమె యుండపార నిర్వ్యాజకరుణ వహించి తనయొద్దకు బిలి పించుకొనుట.

ఈరెండు పమానములలో మొదటి దానియందు సంస్కృతమూల మున నశ్వత్థా మను చంద్రునితోను, అశ్వత్థామ యంగారకుని తోను బోల్పబడిరి. నన్నపా ర్యుడా యుపమానమును మార్చి ద్రోణుని సూర్యునితో బోల్చెను. ప్రతాపఘ నుడగు నస్త్రగురుని శీతాంశుడగు చంద్రునితో బోల్చుట కంటె చండ కరుడగు సూర్యునితో బోల్చుట మిగుల సమంజసము. మరియు రెండవ యుపమానము సం స్కృత మూలమున లేనేలేదు. మూలముననున్న వానికి వన్నె దెచ్చి రమ్యతర ముగా జేసియు, మూలమున లేని మనోజ్ఞసాదృశ్యములను క్రొత్తగ జేర్చి కావ్య ప్రాశస్త్యము మిగులన తిశయింప జేసియు, ఆంధ్ర మహాభారత గ్రంధ రత్నము ర చించిన నన్నపార్యుడు కేవల భానిస భాషాంతరపరివర్తకుడు కాడనియు, సంస్కృత భారతంబను మేలిమి బంగరు గైకొని దాని నాంధ్ర భారతమను దివ్య స్వర్ణ కమలము రచించిన నపార కళాకుశలు డగు కవి సింహుడనియు నిరూపింప దగి యున్నది

3. " అంబు దాగ మనమ పేక్షించు చాతక మునట్లు మన మందగమస్యనా గమనం బు బ్రతీక్షించు చున్నాము. (అరణ్య 2-289) దివ్యాస్త్రలాభము కొఱకర్జునుండు దేవలోకమున కంగి చాలకాలము వఱకు రాకపోగా ధర్మరాజు చెప్పిన వచనము. వానకోయిలమే ఘోదయము నిమిత్త మాతురముతో నెదురుచూచు చుండుట సుప్రసిద్ధ విషయము. ప్రకృతిలో వస్తువుల యన్యోన్య సంబంధము సూ చించు చున్నది.

4. నల దమయంతుల పునస్స మాగము. (ఆది. -2-220).

ఇట్లు సంగతు లైన యయ్యిరువురకు విరహావరి తాపంబు తోడ శరీర మ లినత్వంబు వాసె పరస్పరానురాగంబు తోడనవిభూషణశ్రీవిశేషంబులు విలసిల్లెనంత నంతయు వినిభీముండు జాతసస్యయైన వసుధతోయ సంప్రాప్తి నాప్యాయిత యై నట్లు జ్ఞాతచర్యుండైనబతింబడసి పరమ సంతుష్ట హృదయుడై చంద్రుతోగూడిన రో హిణి యుంబోలె బతింగూడి యొప్పుచున్నదమయంతింజూచి సంత సిల్లి తన పురంబు నందుష్ట శోభనంబులు సేయించె......

5. తృష్ణ- (అరణ్యా 1-26), మఱియు దృష్ణాతురుండర్థలోభంబున గోటరస్థంబైన యనలంబునంజేసి దగ్ధంబగు వృక్షంబు నుంబోలె వినాశంబు పొందు నర్థాసక్తుండైన వాడు శుభంబులు వడయ నోపండు మృత్యువు వలనం బ్రాణులకు భయంబు గల యట్లర్థ వంతులకు రాజ చోర స్వజన జలానంబుల వలన భయంబు నిరంతరంబు.

6. అర్జునుడు కిరాత వేషధారి యగు నీశ్వరునితో ద్వంద్వ యుద్ధము చేయుచు( అరణ్యా 1-313) . "నాయేసినయు పారదుర్వార నారాచంబుల వివేకి యందు ప్రయుక్తంబులయిన సుభాషితంబులుంబోలె లేవిని యును నిష్ఫలంబులగు చున్న యవి" అనుకొనెను.

7. ధృతరాష్ట్రుని విడిచి పాండవుల యొద్ద కరిగిన విదురుడు చెప్పినది. అరణ్యా 1 58-60.

ఏనుభయ పక్షంబుల వారికి లోకంబునకు లగ్గగ హితంబయిన తెరంగు సెప్పినవది సర్వజన రుచికరంబైన యాహారంబు రోగాతురున కరుచికరంబైనట్లు యతనికి యరుచికరంబయ్యె దానంజేసి ధృతరాష్ట్రుడు నన్నొల్లక యోగ్గులు పలికి బొమ్మనిన వచ్చితి. రూపలావణ్యవతియై వృద్ధ శ్రోత్రియుని చేతంబరిణీతయైన తరుణి యుంబోలె రాజ్యలక్ష్మి యద్దురాత్ము నందు విరక్తియకాని ప్రీతి బుట్టింపదు-

రోగాతురున కన్న మరుచి. అన్న ద్వేషము కీడునూచించు. విదురుని ధర్మోపదేశము కుటిలుడగు ధృతరాష్ట్రుని కరుచి యయ్యెను. తదుపదేశ విద్వేషము కౌరవ వినాశ హేతువయ్యెను. మరియు వృద్ధుడును స్థిరబుద్ధి లేని మందమతియునైన ధృతరాష్ట్రుని యందు రాజ్యలక్ష్మికి విరక్తి కలిగెను. ఎట్లు? వృద్ధశ్రోత్రియునిచే పరిణీతయైన తరుణి విరక్తి యట్లే. వృద్ధస్యతరుణి విషమ్. అని చెప్పుదురు. అందులో వృద్ధుడైన శ్రోత్రియుడగుటచే మరియు విష మించినది. బుద్ధి మాంద్య జనితోన్మాదుల్ గదా శ్రోత్రియుల్ అల్లసాని పెద్దనామాత్యుని వచనము.

ఇవ్విధమున సాంఘికాది జీవ విషయముల నుండి సముచితోపమానము లనేకములు సంగ్రహించి రాజలక్ష్మికి కౌరవుల యందు గల విరక్తి భావమును కవి చక్కగా విశదము చేసి యున్నాడు. రాజకార్య ధురంధరుడగు విదురుడీ యర్థము నారంభము నందే మరియొక విధమున సూచించెను.

8 సభ 2-105- జూదంబున నెగ్గు పుట్టు దీనవర్యాడు ఫలంబు వేణుఫలంబు నుం బోలె సహమూల వినాశంబునకు నిమిత్తంబగు శ్లో॥ అలీవళీకర్కట వేణురంభా వినాశకాలే ఫలము ద్భవంతి॥ అను న్యాయము దాహరింపబడినది

కొన్ని సందర్భముల యందొక్క యుపమానముతో తృప్తిచెందక యుపమానత్రయమును గూర్చుట దమయంతి వర్ణన సందర్భమున చూచియున్నాము. ఇంకను గొన్నింటిని జూతము.

అగస్త్యచరిత్రము— (అరణ్య 2-326.

అయ్యగస్త్యుండు తనతపశ్శక్తిం జేసి పుత్రకాముండైన విదర్భరాజునకు కూతుం బుట్టించిన నది లోపాముద్రయను నామంబుతో 1. జలంబులందు నలిని యుంబోలె (2) వినీతునందు లక్ష్మియుం బోలె (3) నద్యుక్తునందు విద్యయుం బోలె పెరిగి యౌవనంబు దాల్చి రూపవతియై ,,

క్రమముగా వృద్ధి వికాసములు గాంచు విషయము బోధింప మూడుపమానముల పేర్కొని లోపాముద్ర కన్యాదినదిన ప్రవర్ధమానమగుటను వర్ణించి యున్నాడు ప్రతిపాదితాంశమునకు మూడుపమానముల పేర్కొనుటలో తిక్కన సోమయాజి నన్నపార్యుని విశేషముగా ననుకరించుచుండును.

మరియు వర్ణన సందర్భమున ప్రతిపాదిత విషయమునకు సంబంధించెడి వివిధాంశములను నిర్వచించుటకు వేర్వేరుపమానముల కూర్చుచు వర్ణన మంతయు నట్టి యుపమాన పరంపరచేతనే సాగించి ముగించుట జరాసంధ సామర్థ్య వర్ణనా సందర్భమున చూచి యుంటిమి (సభా 1-157.

## రూపకాలంకారము.

ఉపమేయము నుకప్పి పుచ్చక దాని యందు పమానము నారోపించుట రూపకాలంకారము.

1. చంద్రుండుదయించి సాంద్ర చంద్రికావిలాసంబున దిగ్వనితల నలంకరించుచుండ— (అరణ్య 1-559) స్త్రీలతో పోల్పదగిన దిక్కులను స్త్రీలనుటచేత రూపకము.

2. నీయుపేక్షా నిర్ఘాతంబు కౌరవ వరిత్ర యంబునకు గారణంబు. (అరణ్య 1-388). ఈరెండును నిరవయవ రూపకములు.

3. అంతనతిప్రౌఢి తుండైన యక్కర్ణుం జూచి భ్రాతృ పద్మవన మధ్యంబున నుండి దుర్యోధన మదాంధ గంధ సింధురంబు వెలువడి వచ్చి— (ఆది. 6-56). ఇది సావయవ రూపకము పరస్పరాపేక్షము లయిన రూపకములు రెండిందు గలవు. దుర్యోధనుని భ్రాతృసమూహము పద్మ వనమని చెప్పిన దొకటి. ఆవన మధ్యము నుండి దుర్యోధనుడను మదాంధ గంధసింధురము వెలువడుట రెండవ రూపకము. ఈరూపకము మూలమున లేదు.

4. అమ్మహాత్ములు జననీ సహితము గలక్కయింట బ్రదికిరి. నీయందాపు రోచన కృతంబయిన దుర్యశఃపంకంబు పాండవానుగ్రహజలంబులంజేసి కడిగికొనుము. (ఆది 8-49) విదురుడు ధృతరాష్ట్రునికి చేసిన హితోపదేశము. లాక్షాగృహదహన మహాపాప కృత్యమునకు ధృతరాష్ట్రుడు తోడ్పడి దుర్యశము పాలయ్యెను. ఆదుర్యశము పంకముగా నిరూపింప బడినది. పంక సంపర్కము జలముతోగాని బాసిపోదు. దుర్యశము పంకమనుటచే దానిని వదుల్చుకొనుటకు సాధనమైన పాండవానుగ్రహము జలములని వలసి వచ్చినది. గనుక నిది పరంపరిత రూపకము.

5. నిజతపోదహన దగ్ధ సమస్తపాపేంధనుండగు కృష్ణద్వైపాయనుండు. ఆది 4-236.

ఉపమారూపకాలంకారముల చర్చ ముగింపక పూర్వము వీని సంబంధముగల మరియొక యలంకారమును గూర్చి యించుక ప్రస్తావింపవలసి యున్నది. ఉపమానముల యవయవములు విస్తరించుచు, సాధర్మ్యమును పోషించుచు, బుద్ధిశాలుర సూక్ష్మ దృష్టికి మాత్రము స్ఫురించు విశేషాంశములకు రూపవేషాదుల నొ

సంగి, స్థూలదృష్టికి గోచరించు నట్టుచేసి యాయంశము లెల్లర మనంబులను
గాఢముగా నాటుకొను నట్లింపుగా రచింప వచ్చును. ఇట్టి వానిని నింగ్లీషులో
(Allegory) 1 ఆలిగరీలని యెదరు. వానింబోలిన వచన రచనల నన్నయవిరచిత
ముల రెండు మూడుజాతము.

### 1. జరత్కారుని చరిత్రము ఆది 2-137.

జరత్కారుండు (బ్రహ్మచర్య పరిపాలకుడై ఘోరవ్రతములు గలుగు
నొకడు దారపరిగ్రహంబు సేయ నొల్లక సంసారపు వర్ధన భీతిన పారవ్యా మోహపాశ
బంధముక్తుడై) తపస్స్వాధ్యాయ బ్రహ్మచర్యంబు లంజేసి ఋషులాశ్రమంబుల
నీగుచు బరిభ్రమించు వాడు విసంబులోన నొక్క పల్వలంబుగని యందు మూషక
విలానంబయి యొక్క మూలంబ తక్కియున్న వీరణస్తంబంబు నవలంబించి తలక్రిం
దై యాది త్యకిరణంబు లాహారంబుగా వ్రేలుచున్న ఋషులంగాందరంజూచి డాయం
బోయి (జరత్కారుండు, "మునులారా! ఇది యేమితపమని? యడుగ నామునులు

---

When a comparison is protracted and sustained through numerous details, it is named Allegory. The advantages of this form of communication are

(1). There is the indirectness of the communication. The instruction does not lie on the surface; the story works by way of suggestiveness.

(2). The concrete and objective turn of the narrative makes it much more impressive. Abstract doctrines are set forth under concrete forms that are easily grasped.

(3). By means of the protracted narrative, scope is afforded for an independent human interest............Thus allegory is the extreme devolpment of the Similie in its contrast with the typical metaphor. (Bain's Rhetoric Pages 176 to 182.

ను, అనఘా! ఇది యేమితపము? మేమును పమదుష్కృతులము. మాకాధారము లేదు. సంతానచ్ఛేదము చేత నధోలోకములకు బోవనిట్లు తల్క్రిందుగా వ్రేలుచున్నాము. మందభాగ్యుల మయిన మావంశంబున జరత్కారుండను పాపకర్ముండు పుట్టి దార పరిగ్రహంబు సేయను సంతానంబు వడయను నొల్లకున్న వాడే మాతని పితృపితామహులము. మాపట్టినయవురు గంట వేళ్లెల్లంగాలుండు మూషకవ్యాజంబున దరతరంబ కొరికిన నొక్క వేరతక్కి యున్నయది. యదియును జరత్కారుండనపత్యుండై నందెగు నేమధఃపతితులమగుదుము. ఆతండపత్యంబు వడసెనేని యూర్ధ్వగతుల మగుదుము.

గీ॥ నీవు మాచుట్టమవపోవె నెమ్మితోడ
వనహితుండవై మాపల్కులాదరించి
తాజరత్కారుగని చెప్పవయ్యవాని
నెరుగుదేని మాపడియెడునీయవస్థ॥

వివాహ విధియు దారపరిగ్రహమును సంతాన ప్రాప్తి యనునవి స్వకుటుంబ స్వసంఘముల కత్యవసరము. ప్రత్యక్ష గోచరమైన పితృపితామహుల దురవస్థకుఘోర వ్రతని యమశీలుడగు జరత్కార బ్రహ్మచారిసహితము అతికారుణ్యా చిత్తుండై యపత్యార్థంబు వివాహంబు గావలయునని నిశ్చయించెను. జరత్కారుంబోలు కఠోర బ్రహ్మ చారులకు గృహస్థాశ్రమస్వీకరణా వశ్యకత దృఢముగ బోధించి వివాహోన్ముఖులగా వించుటకీ మనోజ్ఞ రచన పరమ ప్రయోజనకారి.

## 2. యవక్రీతుడు. అరణ్యా 3.253, 257, 259.

భరద్వాజసుతుండు యవక్రీతుండు చదువక యె తపోబలంబున నఖిల వేదశాస్త్రాగమంబులు వడయుదునని ... యుగ్రతపంబు సేయుచున్న దాని సహింప నోపక యింద్రుండు వానియొద్దకు వచ్చి వాని తలంపెరింగి గురుముఖమున బడయక దుష్కరతపమున బడయ సెంచట విద్యోపార్జనంబునకు పాయంబుగాద నివారించి వాసవుండెరిగిన నుడుగక యవక్రీతుండెప్పటి యట్లతపంబు జేయుచున్న తదీయతపస్తప్తమానసుండై వృద్ధబ్రాహ్మణుండు వృద్ధవిప్రరూపంబు ధరియించి, యక్ష్ముండై శోషించిన శరీరంబు తోడ సికతాముష్టి పరంపర నపారగంభీర గంగా

ప్రవాహంబునందు సేతు బంధంబు చేయుచున్న నవ్విప్రుం జూచి యవక్రీతుం డిట్లనియె.

క|| శతవర్ష వృద్ధుడవు. నీవతి కృశుడ వశక్యమైన యర్థమునందా తతశక్తి జేసికడు దుర్మతివై తింకెన్నడిది సమాప్తింబొందున్. అనిన యింద్రుండు వానిం జూచి యేను నీయట్ల యఘటమానంబైన యర్థంబునందు యత్నంబు జేసెదన ని నిజ రూపంబు జూపి యిట్లు నిరర్థక ప్రయాసంబేల చేసెదు డుగుమనె.

(3). ఉదంకుండు నాగలోకంబున కరిగి చూచినది (ఆది 1-108)

సితాసిత తంతు సతాన పటంబునను వయించుచున్న వారినిద్దఱ స్త్రీలను ద్వాదశార చక్రంబులంబరి వర్తింపించుచున్న వారి నార్వురగు మూర్ఘలను మహాతేజస్వి నొక్క దివ్య పురుషు నింగని...........

ఇది కాలచక్రము, అగ్నియును (ఆది 1-119).

## ఉత్ప్రేక్ష

స్వతస్సిద్ధమైయుండు గుణాదులకు హేత్వంతరముచే విశేషతాత్పర్య కల్పన చేయుట యుత్ప్రేక్ష.

1. శంతనుండొక్క నాడు మృగయావ్యాజంబున గంగ సమీపంబునం జనువాడు దన్నుంబాసి తనుత్వంబు గాల్చి నట్లు కడు నల్ప ప్రవాహయైన గంగం జూచి-ఆది 4-83.

గంగ శంతనుని భార్య అతనివలన నెనమండ్రుకుమారులంగని యేడ్వుర నీటబారవైచెను. ఎనిమిదవ వానిని గూడ బారవైచునే మోయని శంకించి శంతనుడు వలదని వారింప గంగ శంతనుని విడిచి పోయెను. తరువాత బహుకాలమున కొకనాడు మృగయాసక్తుండై యతడు గంగం జేర బోవ, నానది యపుడు కడు నల్ప ప్రవాహయై పారుచుండెను. ఈయల్ప ప్రవాహమునకు కవి విశేష తాత్పర్యము గల్పించుచున్నాడు. భర్తృపరోక్షమున తద్విరహముచే భార్య కృశీభూత యగుటన్నది సర్గికమేగదా. శంతను పరోక్షమే గంగ తనుత్వంబు దాల్చుటకు అనగా సన్నగిలి యుండుట

టగు హేతువని నూహించుటనే విశేష తాత్పర్యము. వర్షా హేత్వభావము. గ్రీష్మతాపము మొగులగు నానిచేగాక, గంగ కృశీభూత శరీరయగుట భర్తృ విరహ ఫలితమనుట చే ఫలోత్ప్రేక్ష.

2\. తపతి సంవరణోపాఖ్యానము నందలి యీ క్రింది యుత్ప్రేక్ష మాలిక

సంవరణుండు తపతిం జూచి                                                   ఆది 7-74.

ఇట్లు లతాంగియు నెఱుఁగ సురేంద్ర కన్యకలు నిట్టి రూపవిలాస సంపదన్ ఇవి లితఁగైకొంచుచు మదనకరగ్రాశ మార్గణలక్ష్మీభూత చేత నుగ్గొండయు, తదీయగుణపాశ బద్ధుండును బోలె కదల నేరక, తన్ను తెలియమానసుండు నుంబోలె దన్నెరుఁగక తద్రూపామృత పానంబున ననిమిషత్వంబు వడసిన తన నయనంబులు దానియందు నిలిపి సంవరణుండుకన్య కిట్లనియె

ఇందు ప్రకృతాంశము సంవరణుండు తపతింజూచి మోహించి, కదల నేరక, రెప్ప వేయక దాని నేచూచుచుండుట ఇట్లుండుటకు హేతువులుకాని హేతువులను నిర్వచించు చున్నవి కదల కుండుటకు తపతిగుణమయపాశబద్ధతయు, తన్నెరుంగకుండుట కాతని హృదయము నాతని విడిచి తపతియందు ప్రవేశించుటయు హేతువులట. మరియు నాతడు రెప్ప వేయకుండుటకు అనగాన నిమిషుడగుట యనునది యామె రూపామృత పానమునకు ఫలితమట. ఈయుత్ప్రేక్షమాలిక సాధనముగా తపతియందు సంవరణునికిగల నిశ్చల ప్రేమావేశము రమణీయముగా వర్ణింప బడినది.

## పరికరము.

ప్రకృతార్థమునకు విశేష తాత్పర్యమును గలిగించు సాభిప్రాయములైన విశేషణము లుండుచో పరికరమను నలంకారము.

1\. తొల్లి జగంబులు త్పాదించిన యాదిమబ్రహ్మకుంగల సామర్థ్యంబుగల వేద వ్యాసుండిక్కురు వంశంబు ప్రతి ష్ఠాపించుట యెల్ల వారికి నభిమతంబు. (ఆది.4.237) జగత్కర్తయైన బ్రహ్మదేవుని యంతటి సామర్థ్యము గలవేదవ్యాసుడు తలంచినచో నంబికాంబాలికలకు బుత్రోత్పత్తియయి కురువంశ ప్రతి ష్ఠాపనయగుట సులభమని విశేషాభిప్రాయము.

2 పుత్ర సంతానలబ్ధికై కడుపు గ్రుద్దుకొనిన గాంధారికి గర్భపాతంబయిన ఘనమేధ వ్యాసుండు గాంధారింబదరితో వేదంబుల విభాగించిన మహానుభావుండు వ్యాసుండా పిశితకోటి శతఖండంబులుగా విభాగించె. ఆది 5.191.

3. సౌగంధిక హరణార్థపరగెడు భీముని మారుతి (అరణ్య 2-311) అతిక్రమములంబు దెచ్చిన గాడ్పున కభిముఖుండై గాడ్పుపట్టె.

4. ఆసందర్భమునే యక్ష రాక్షసుల వనేచరుల నుక్కడంచిన భీమునితో యక్షరాక్షసు లిట్లనుచున్నారు. అయ్యా నీవు ధర్మజానుజుండవు గావున నీవుసన్మార్గ పథంబు దప్పంజనదు. అరణ్య-3-283 మా ధర్మ్యగణ విచారణము నందు స్వాభిప్రాయాను ప్రాసముల నిపేర్కొనబడిన యుదాహరణము లందీ యలంకార సూచనము గలదు.

## శృంఖలాలంకారములు.

పంక్తి రూపము చేత నిబద్ధములయిన యర్థములలో పూర్వపూర్వములకు నుత్తరోత్తరములతోను లేక నుత్తరోత్తరములకు పూర్వపూర్వములతో నలంకరించి చెప్పుట శృంఖలయగును.

1. అరణ్య 1-24 స్నేహంబున రాగంబును, రాగంబునం గామంబును, గామంబునం గ్రోధంబునుం గ్రోధంబున ద్రుష్టియు పుట్టును.

2. అరణ్య 2-312. అధర్మవర్తుల యందు దర్పంబు పుట్టు దర్పంబు వలన మానంబు పుట్టు మానంబు వలన క్రోధంబు పుట్టు క్రోధంబు వలనం జనిన లజ్జయు స్వాత్త్వంబు నుండదు. నష్టలజ్జా వృత్తులయిన వారి నుపశమంబును లక్ష్మియు విడుచు.

3. అరణ్య.3-347. శుభాచారులగు బ్రాహ్మణుల యాచారంబున ధర్మంబుపుట్టు ధర్మంబు వలన వేదప్రతిష్ఠయగు వేదంబులచే [illegible] ప్రవర్తిల్లు [illegible] వలన దేవతలు తృప్తులగుదురు.

## క్రమాలంకారము.

క్రమ సంఖ్యగల వానిని వరుసగా క్రమ సంఖ్యగలవానితో నన్వయించునట్లు వర్ణించినచో యథాసంఖ్యము లేక క్రమాలంకారము.

1. కీర్తియును నకీర్తియు స్వర్గ నరక నిమిత్తంబులు. ఆది 8-33.

2. తపస్స్వాధ్యాయోపేక్షల వలన నశ్వమేధ భ్రూణహత్యల ఫలంబగు ఆది-8-122

## తుల్యయోగిత.

ప్రకృతములకు మాత్రముగాని, అప్రకృతములకు మాత్రముగాని గుణక్రియాది రూపమైన యేకధర్మాన్వయము తుల్యయోగిత. సంజయుడు ధృతరాష్ట్రునితో నిట్లనుచున్నాడు. ఆరణ్య I-388. అర్జును దివ్య శరసంఘాతంబును, భీమసేను గదాఘాతంబును, నీయుపేక్షానిర్ఘాతంబును గౌరవ పరిక్షయంబునకు గారణభూతంబులు.

## విషమాలంకారము.

అననురూపమైన సంసర్గము విషమము.

1. సకల క్ష్మారక్షకుండైన పరీక్షితునకుం బరీక్షింపక శాపం బిచ్చి చెట్ట చేసితివి.

2. మేమేవురము భూలోకంబునకు వచ్చి యొక్క వనంబునందు నుగ్రతపంబు సేయుచున్న వాని నత్యంతశాంతు నేకాంతచారి నగ్నికల్పు నొక బ్రాహ్మణుం గని వాని తపంబునకు విఘ్నంబు సేయ సమకట్టి యేము రాగ కారణంబు లయిన వికారంబులు గావించిన నవి తనకుం గోపకారణంబు లయిన నతికుపితుండై బ్రాహ్మణుండు మమ్మేవురము నుగ్ర గ్రాహంబులుగా శపియించె.

(3) ఇట్లు ద్రుపదుండు ద్రోణుచేత విముక్తుండయ్యు గోపపాశబద్ధుండయి.

ద్రోణశిష్యుడగు నరునిచేత బంధితుడై ద్రోణవిముక్తుడయ్యు ద్రుపదుడు స్వీయకోపపాశ బద్ధుడగుట విషమము.

## శ్లేష.

ఒక్కమాటచేతనే కార్థంబులు ప్రతిపాదించుట శ్లేష. రమణీయ శ్లేషాలంకార భూషితమైన యీ క్రింది సముద్ర వర్ణనమును జూడుము. (ఆది_2-27)- తుంగ తరంగాగ్రసముచ్ఛలజ్జకణా సాంద్రచ్ఛటా చ్ఛాదితగగన తలంబైనదాని,

సుద్యానవనంబు నుంబోలె బహువిద్రుమలతాలంకృతంబైన దాని, నాటక ప్రయోగంబు నుంబోలె ఘనరస పాత్ర శోభితరంగరమ్యంబైన దాని, దివంబు నుంబోలె సహిమకరభరితంబైనదాని.

ఇట్టి రమ్యోపమానయుక్తములగు శ్లేషలు సుబంధు కవి బాణాదులు సంస్కృతమున విశేషముగ రచించియున్నారు. నన్నయ విరచితమైన యీ శ్లేషలంబోలు వానిని పెక్కింటిని తరువాత కవులు విశేషముగా రచించిరి. తిక్కన సోమయాజి విరాట పర్వమున కీచకుని మరణ రంగమైన నర్తనశాలను, బమ్మెర పోతరాజు భాగవతమున నైమిశారణ్యాదులను, రామరాజభూషణుడు వసుచరిత్రయందు సరోవర వర్ణనాదులను ఇట్టి శ్లేషోపమలను రచించి వర్ణించిరి.

ఈ యలంకార భాగమునుండి విరమింపక పూర్వమే మనము మరికొన్ని చమత్కార రచనలను గూర్చియించుక ప్రస్తావించ వలసి యున్నది. కొన్ని యుదాహరణము లిచ్చి వానిస్వభావమును గమనింతము.

1 అనిలాలోల కల్లోల మాలాస్ఫాలన. ఆది 4 141. ఇందు వాయువ్యాపారముచే గంగానది యందు బుట్టి చలించుచు పెరిగి విరిగి రూపు తరంగ జాలము వర్ణింపబడినది. నదీ సరళజలములు తరంగ రూపము దాల్చి కదలుచు పెరుగుచు ముందునకు బోవుచున్నట్లే కూర్పు నందును సరళ లకార వర్ణము దీర్ఘమగుచు హ్రస్వమగుచు నున్నతమగుచు పెక్కు విధముల చలించుచు బోవుచున్నది. తీరసమీపమున తరంగములు విరిగి కూలునట్లే రచనాంతమున స్ఫాయను నిష్ఠురాక్షరోచ్చారణావసరమున బంధమును విరుగుచున్నది. ఇందర్థానుగుణమైన శబ్ద సంఘటన గలదు. ఇంగ్లీషులో దీనిని Sound echoing sense అనగా శబ్ద మర్థమునకు ప్రతిధ్వనిం

పజేయుట యనెదరు. సంస్కృతాంధ్రములందు నిట్టి చమత్కారముగల కూర్పులను ప్రత్యేకముగా పేరున్నట్లు తెలియరాకున్నది. దీనిని ప్రతిధ్వని తాత్పర్య బంధమని గాని శబ్దార్థసామ్యమని గాని చెప్పుట యుక్తమని తోచెడిని. ఈక్రిందియుదాహరణము లందు నీచమత్కారము దృశ్యము.

2. అంత సభాశాలయందు ప్రబల జలధర ధ్వాన గంభీర భేరీధ్వనిచే నర్జును పరాక్రమంబెరింగించె (ఆది.8-203)

3. ఇట్లు నిఖిల క్షత్రియత్రాస జనకంబుగా నలిగి దంత సందష్ట దారుణముఖుండయి శిశుపాల నిర్మూలనా భీల సంరంభంబున నున్న భీమసేను—(సభా2-52)

4. జరాసంధుండు సటాసముత్పాటనకు పితకుంజరవైరియుంబోలె గడునలిగి ప కుటిల భ్రుకటి ఘటితనిటలుండగుచు. (సభా).

5. నిలుకడ వడసినక్రొమ్మెఱుంగు దీగయుంబోలె మణిమయమంజీరఝుళంఝుళని నాదంబును గంకణఝణఝణత్కారంబును గటకలాపకింకిణీ క్రేంకారంబులును మదనాజ్ఞా వాద్య ఘోషంబు నుంబోలె మ్రోయుచుండ మందగమనంబున బురందరనందను మందిరంబున కరుగుదెంచిన నప్పురుషసత్తముండు భయభక్తి సంభ్రమంబులతో ప్రత్యుత్థానంబు ...సేసె... ఆరణ్య 1-359,



## రసములు

కవి సృష్టియందు ప్రతి గ్రంథార్థము రచనా విధానముచే మనోగోచరమగు చుండును. రచనా సామర్థ్యముచేత పాఠకుల మనోనేత్రముల యెదుట సందర్భోచితముగ సజీవములైన స్వరూపము లనేకములు ప్రత్యక్షమగుట హేతువుగా వానిందిలకించు పాఠకుల మనములత్యంత ప్రమోదము నొందుచుండును. ఇట్టి స్వరూపముల నేగాక వానింబరివేష్టించియున్నవి విధరంగములను ఆపరిసరమున గలనానావిధభౌతిక వస్తుచయమును గూడ వర్ణించుచు కవియాభౌతిక వస్తు ప్రాబల్యము చేతను పరిస్థితుల చేతను వివిధ పాత్రల యొక్క జ్ఞానేంద్రియములును, తద్వారా వారల మనస్సులును చలించుచు పొందెడి వివిధ వికారములను చక్కగ విదితము చేయుచుండును. పరిసరపరిస్థితుల చేత పలు విధముల స్పృశింపబడి పెక్కులగు ననుభవముల పాలయిన పాత్రల మనస్సులు యదార్థముగ స్వచ్ఛముగ సొగసుగ కవులచే చిత్రింపబడుచుండును. కవికూర్చెడు పదజాలముచే సూచితములగు భావానుభవాదిమనోవికారములను గూర్చియిపుడు మనము చర్చింపవలసి యున్నది.

ఈభావములు 1 స్థాయిభావములు 2 విభావములు 3 అనుభావములు 4 సాత్త్వికభావములు 5 సంచారిభావములు అని అయిదు విధములు. విభావములు కారణములుగా ననుభావ రూపమున ప్రకాశితమైన స్థాయిభావముల వలన నవరసములుత్పత్తి యగుచుండును. పరుల సుఖదుఃఖములను విచారింపగా సత్త్వ గుణముచేత గలిగెడు మనోభావములు సాత్త్వికభావములు. స్థాయిభావములకనలు ప్రక్కల ననుసంచరించి వానిని వృద్ధి పొందించుచు రసోత్పత్తికి సహాయకారులైనవి సంచారి భావములు వీనికి వ్యభిచార భావములని గూడ పేరు గలదు. (కావ్యా .చూ 1-47)
“ స్థాయిభావంబులందు నిత్యత్వముడిగి వ్యభిచరించుచు నభిముఖాంగ రీతి [illegible] వోలి బొడముచు నడగుచునుంట జేసి యొసగు సంచారి భావంబులు— మరియు [illegible]గిరివనదు లెన్ని గలసిన గప్పుకొనుచు జలధిగను పట్టుకేతి సంచారిభావసంచయము లెన్ని గలిపిన మించనీక తానకను పట్టు స్థాయిభావంబుదలప,” (నరసభూపాలీయము 3-5). ఈభావముల వలన రసోత్పత్తియగు టెట్లనగా:-

గీ॥ స్థాయిభావంబులకు ననుసారులైన।
తద్విభావాదులను రసత్వంబు గలుగు।
పరగ వెన్నకు పాకసంప్రాప్తి జేసి।
తగు ఘృతత్వంబు గలుగు చందమున నెపుడు॥ (కా॥ చూ,, 2-5)

కం॥ పులకండంబులు గలిపిన నలువగు సలిలము రసాయనంబగు పగిదిన్ ।
లలిత విభావాదుల చేన లఘుతర స్థాయిభావ మమరుగ్ రసమై.
(నరసభూపాలీయము- 3-5)

రసములు శృంగారము, అద్భుతము, శాంతము, హాస్యము, భయానకము, కరుణము, వీరము, బీభత్సము, రౌద్రము అనితొమ్మిది. ఇందు శృంగారరసమును గూర్చి ముచ్చటింతము. మానవ సంఘజీవనమున ప్రేమ, అనురాగము, వాత్సల్యము, దయ, జాలి, సౌహార్ద్రము మొదలగు ననుబంధములు దుఃఖనివారణమునకు, సౌఖ్య ప్రదానమునకు ముఖ్యసాధనములు. బహుకారణముల చేత క్రూరమై, కష్టతరమై, భయావహమై తోచు జీవిత సమర రంగమునందు ప్రపంచము వాసయోగ్యముగను, జీవనము ధారణయోగ్యముగను తోచునట్లు చేసి ప్రాణులకు విరామము నొసంగి సౌఖ్యోల్లాసముల గల్పించుట కీయనుబంధములు ప్రబలసాధనములు.

స్త్రీపురుషులన్యోన్యానురక్తులయి వివాహబంధబంధితులగుట ప్రకృతి ధర్మము. సర్వసాధారణముగా సురూపమే స్త్రీపురుషులనాకర్షణ పాత్రములుగా వించును. ఆన్యోన్యసురూపాకర్షణము చిత్తాకర్షణమునకు సాధన భూతము. ఉత్తమశీలము, మేధాసంపత్తి, బాహుబలము, అసాధారణ ప్రజ్ఞలోనగు వివిధ గుణ విశేషములు స్త్రీపురుషులపరస్పరానురక్తిని వృద్ధిచేసి యన్యోన్య ప్రేమను గాఢతరము గావించును. నిశ్చల ప్రేమ పాశబద్ధులయిన దంపతుల దాంపత్యము నకంటె పవిత్రమైనది వేరొకటి విశ్వమున లేదు. సమస్త సాంఘిక సౌఖ్య సంపదలకును మూలబీజమీ దాంపత్య గత్యత్నమైన ప్రేమ యేకదా? తలిదండ్రులకు తమ సంతానము నందు గలయనుబంధమును, పుత్రపుత్రికా సంతానమునకు జననీ జనుల యందుండెడునను బంధమును సోదర సోదరీ జనులయన్యోన్యాపేక్షలును దాంపత్యవృక్షఫలములు. వివిధకుటుంబముల సంతానము లక్షా వారిలో వారికుండునను బంధము స్నేహము.

స్వకుటుంబమునకు జేరకున్నను స్నేహితులును పరిచితులునుగాకున్నను విపద్దశ యందుండు నెవ్వరి యందైనను దయించు నుత్తమాను బంధము కరుణ, దయ, జాలి, సౌహార్దము, సహానుభవము ననిపలు తెరంగుల వ్యవహరింపబడు చున్నవి. కుటుంబముల నేకములు చేరుట చేత సంఘము, జాతి, ఏక దేశీయత మొదలగునవి యేర్పడు చున్నవి. స్వసంఘము నందు, స్వజాతి యందు, స్వదేశము నందు గల యనుబంధము దేశాభిమానమగు చున్నది. ఇట్లు పవిత్రమైన సంఘ జీవనమున కంతకును మూలబీజమై యొప్పు దాంపత్యాను బంధమునకు హేతు భూతమైన ప్రేమ తత్త్వము పేంధాభేద్యము. మహామహిమాన్వితమై జీవితౌన్నత్య హేతువై పవిత్రాతి పవిత్రమైన ప్రేమ సమస్యను రమణీయముగ చిత్రించి సాధించెడి కవికవి. అట్టి యుత్తమ సామర్థ్యముగలకవి చంద్రుపీలోకమున నెందర వతరించి యుందురు,

యథార్థ ప్రేమము, సౌహార్దము, విజ్ఞానము.క్షమ-లోనగు నుత్తమగుణవిరాజితులైన పురుషావతంసులు జ్ఞాన హీనములైన చతుష్పాద జంతుకోటి కంటె నొక్కవేల సోపానములు పైనుండి దైవ గుణసంపన్నులని కీర్తింపబడు చున్నారు. అట్టి వివియు తెక క్రూర్యా యత్త చిత్తులై హింసాపరాయణులై స్వార్థ పరులై జీవించు మనుష్య రూపధారులు మృగముల కంటె నధములుగా పరిగణింప బడు చున్నారు కామాంధములైన మిధునము లీజంతు వర్గ పతితములు. అట్టి ద్విపాద పశువులపై ధనకృత్యమను లజ్జతో విడిచి వర్ణింపబూను కవినామధారుడా జంతువుల కంటెను నధఃపతితుడని నిస్సంశయముగా వక్కాణింప దగి యున్నది. ఆట్టి సంపర్కమున కవినామధారులు కొందరే కాంతమున భిలషించు దంపతులపైన క్రమముగా కండెత్తి, వారికయిన గృహముల ముట్టడించి లోనదూరబడి, రెప్పవేయక రేయి ల్లాదంపతులతో గూడుచుండి వారిదాంపత్య మర్మములను, వారిసంభోగక్రీడలను సాంగోపాంగముగ వర్ణించుట జూడ మిగులన సహ్యమగును. ఇట్టి దంపతుల విషయమున పాశ్చాత్య ప్రాచీన మధ్యకవులు కూడ కొందర పరాధములుగా వించిరి. మహాకవికాళి దాసుగూడ నీవిషయమున నింద్యుడే యగు చున్నాడు. కాని నన్నయభట్టారకుడు మాత్రము తన రచనలలో హేయమై గౌరవ హీనమైన తుచ్ఛ సంభోగవర్ణనలు చేయలేదని చెప్పుటకు మిగులసంతోష మగు చున్నది. ప్రాచీన గాధలననుస

రించి స్త్రీపురుష చిత్తములయందు రాగోత్పత్తి కలిగించుటయే వ్యాపారముగాగల మన్మ థుని, వానిచెఱకు వింటిని, కుసుమ బాణములను పేర్కొని వర్ణనలు గావించినవా గు కూర్పులతో పరస్పర మోహమును సూచించి వివాహ ప్రత్యోదయాదుల ప్రశంసించు నేగాని దంపతుల శయన గృహముల బ్రవేశింపడు. విశాలమున భిలక్షం చు దంపతుల నన్నేపడచి వారిని గౌరవించి తన్ను గౌరవింపుకొని మన కీర్తిమంతమున కాళిదాసాది మహాకవుల కంటెను నన్నయ పూజ్యుడై యున్నాడు.

నన్నయ పార్యుడు రచించిన భారతము నందు పెక్కువిధములుగా బహు రసము ముగ చిత్రింపబడినవి. ఆదంపతుల శృంగార భావముల సూచించు సారస్య మిగుల సంగ్రహములు, మృదులములు, రమ్యములు మరియు ప్రేమ భావములు గాఢ ది బహువిధాకారము లందు కడుమనోజ్ఞముగ వర్ణింప బడినవి. గ్రంథవిస్తరభీతిచే వానినిట ప్రత్యేకముగ వ్రాయజాలమికి చింతించెదము. వాని స్వభావ విశేషముల ను మాత్రము సంగ్రహముగ చేర్కొనెదము. ఇందలి యీ లేఖములను (references.) గైకొని యీరచనలను భారతమున విపులముగ పఠింప చదువరుల ప్రార్థించెదము.

ప్రమద్వర. ఆది 1-145. సర్పదష్టయైన ప్రమద్వరను, దేవదూతయుపదేశ ప్రకారము దాని భర్తయగు రురుడు తన యాయువ్వము నందర్ధంబామెకిచ్చి బ్రతి కించుకొని ప్రేమ యొక్క యమూల్యతయు నగాధ శీలమును నిరూపించి యున్నాడు.

2. బహు సౌందర్యవతులగు యువతీ మణులందరిల కించి పురుషులు తొలు త వారలం బ్రేమించి తమ మోహాంకురము నాతరుణుల హృదయముల నాటి పెంపొందిం చి వారల చేతం గామితులై వివాహితులై సుఖింతురు. తపతిసంవరణోపాఖ్యానము, దుష్యంత చరిత్రయు పఠింపుడు.

3. పురుషునింజూచి వనిత తనంత తావలచి వచ్చిన విషయము హిడింబి భీమ సేనుల వృత్తాంతము నందు వర్ణింపబడినది భ్రాతృనియోగముచే పాండవులంజంప వచ్చిన హిడింబి, భీముంగాంచి, తనసోదరుంజంపిన భీముని వరించి పతిన్నొహా

మేకామినులకు బలవత్తరమనియు పెంనెయ్యములు చేయుచున్న దృశ్యములుగా కని యు సంస్థాపించినది.

4 కొందరు సుందరులు లోకపురుషుని వలచి తమభావముల నెరింగించినను ఆ పురుషుని చిత్తవృత్తి తమకు వ్యతిరేకమై మరల్పరాక యుండెనేని యాస్త్రీల ప్రేమ భావము బలవద్విరోధముగా పరిణమించి పురుషునకు బాధగావించు. ఊర్వశి శృంగార చేష్టలకు చలింపక నిర్వికార ధైర్యధుర్యుడైన యర్జునుడు షండత్వము బడసెను. దేవయానిచే గామితుడై నిరాకరించిన కచునికి మృతసంజీవని పనిచేయకుండ శాపము నిచ్చెను.

5. స్త్రీపురుషుల కన్యోన్యానురాగము గల చోట వారి సమాగమునకు పూర్వ స్త్రీప్రస్తాపితములైన కొన్ని నియమముల ప్రకారము నడచుకొనుటకు పురుషుడంగీ కరింప వలయును. గంగాశంతనుల సమాగమిట్టిది. ఇట్టి దాంపత్యములలో పురుషుని కధిక ప్రేమయు స్త్రీకల్ప ప్రేమయు నున్నట్లు గ్రహింపదగి యుండును.

స్త్రీపక్షమున నామెబంధువులను నియమ ప్రస్తావన చేయుటయు గలదు. సత్యవతీ శంతనుల వివాహ మిట్టిది.

6. స్త్రీపురుషుల కన్యోన్యానురాగము గల చోట నా దాంపత్యమా స్త్రీ సౌఖ్యమునకు ప్రతికూలమేమోయని యామె జననీ జనకులకు సందేహము గలిగిన పుడా సందేహము స్త్రీయే తన ప్రసంగముల చేత నివృత్తిచేసి తన ప్రియునికే తన్నిచ్చునట్లు చేసికొనిన స్త్రీరత్నములుగలరు. ఆ వాంఛ ప్రచరిత్రయిట్టిది కానియిదియసాధారణ చరిత్ర.

7. గృహస్థాశ్రమపరాఙ్ముఖులైన వైవాహిక జీవనమనిన రోతపడెడు బ్రహ్మచారులు పితరులకు గతులు గల్పింప పుత్రార్థులై వివాహ మయ్యెదరు. జరత్కారుని యట్టిక ఘోర బ్రహ్మచారులకు భార్యయనునది పుత్రోత్పత్తి కగత్యమైన స్త్రీ కూడ యంత్రసాధన మాత్రమే గాని వారికి భార్యయైహికాముష్మిక

శాఖోపశాఖోపన్యాసతులకు ముఖ్యమైన యర్ధాంగ లక్ష్మియను సత్యము విదితము గాలేదు.

మరియు కొన్ని సందర్భములందు స్త్రీకి మోహావేశుడై తనసాంగత్యము నభిలషించు పురుషుని యందు తనకు యదార్థమైన ప్రేమ లేకున్నను ఎను రాడిన నేమి యుపద్రవము సంభవించునో యను భీతిచే స్త్రీకూటమి కంగీకరించుట యుగలదు. పరాశరులచే యోజన గంధి యైన మత్స్యగంధి యిట్టిదే.

ఈసమాగములు ప్రేమచోదితములా?

8. పురుషుని కన్ని యనుబంధముల కంటె సౌందర్యవతియైన స్త్రీయందుగల యను బంధము బలవత్తమము. అభేద్యమైన భ్రాతృ స్నేహ పాశ బద్ధులయిన సుందోపసుందులు తిలోత్తమయను నొక స్త్రీ వినిహితకాములై యామె మాయలోబడి స్నేహము చెడి యన్యోన్యాభిహతుల నిరువురును మడిసిరి కామాంధత్వము మనుష్యుని చేత నేమిచేయింపదు?

9. రాగరసము దాల్చెడి యాకృతులలో గొన్ని వివరింప బడినవి. ఇకనుత్తమోత్తమ మైన యదార్థ ప్రేమను గూర్చి ప్రసంగింప వలసి యున్నది. (The course of true love did never run smooth) అని యాంగ్ల కవి సత్తము డొకడు చెప్పి యున్నాడు. అనగా యదార్థ ప్రేమవాహిని యెన్నడును సరళ గతింజన లేదని తాత్పర్యము. దానికన్నియు విఘ్నములే. విఘాతములే. అంతరాయములే. నలోపాఖ్యాన మీవిషయమును బాగుగబోధించుచున్నది. పవిత్రతమైన దాంపత్య ప్రేమ స్వభావ నిరూపణమున కెందరో మహాకవులీ పుణ్యచరిత్రమును గూర్చి బహు కావ్యములను రచించి యున్నారు. నన్నపార్యుడీ ప్రేమాంశముల వర్ణించిన క్రమము గమనింప దగియున్నది. సతీమణియగు దమయంతి చరిత్రమత్యద్భుతము. ఆమెహృదయ మామెమనోహరుడగు నలునియందు ప్రేమరసముతో నిండినయపార పారావారము. అతనిసేవించుభాగ్యము నెదుట నామెకు త్రిలోకాధిపత్యము తృణతుల్యము. అతని వియోగమామెకు రౌరవాది నరకముల కంటెను కష్టతరము. సురూపసుశీల సుకృత సౌభాగ్య సంపత్స

వృద్ధియందు సురకాంతలు నామెకు సాటిరారు. పవిత్రమైన దాంపత్య జీవన మా హెంవర్ణ్య చరిత్ర వలన పవిత్రతరము గావింపబడినది. ఆమె తన పూత చరిత్రచే సంస్థాపించిన మహత్సత్యమే యామె వరుపకోటికి నొసంగిన దివ్య సందేశము.

గీ॥ అఖిల దుఃఖరోగార్తున కౌషధంబు।
సురుచిరంబుగ భార్యయేచూపెరయెందు।
నొనరు భార్యాసమేతుడైయున్న వాని।
కెంతలాపదలయ్యును నెరుకపడవు॥

యదార్థ ప్రేమ యొక్క నిత్య విజయ శీలిత్వమును సంస్థాపించుటకామెవలు పాట్లు పడవలసి వచ్చెను. గాని యగ్ని తప్తమైన హేమము వన్నెకెక్కినట్లు, శిలామథనంబున శ్రీచందన సౌరభము మరియు పరికాశిత మగునట్లు మీటిన కొలది వీణియమధుర తరవిస్వనముల నొసంగునట్లు దనుజంతపడిన విపత్పరంపర వలన యదార్థ ప్రేమయొక్క మహోన్నమహిమము నిరూపితమై గార్హస్త్య జీవమునందలి గౌరవము పెంపు గాంచినది.

మరియు తన సమాజ పరిశీలనా బుద్ధికి శిక్షగా వ్యధచ్ఛవము నిభర్తగా బడిసియు సంతసించి తన పాతివ్రిత్యమహిమచే నాతనినవయౌవనవంతునిగా జేసికొనగల్గిన సుకన్య యొక్క పూజ్య చరిత్రము నిట్టిదే.

అనుకూల దాంపత్యమునకు పుత్ర పుత్రికా సంతాన లాభము దివ్యఫలము. ఈగర్భవాసప్రపంట యందు దలిదండ్రులకు గలయును బంధము వాత్సల్యము. బిడ్డల నొకప్పుడు చిటుక్కున చీమకుట్టినను తలిదండ్రులు వాత్సల్యాధిక్యముచే సహింపక వేదనంబొరయుదురు. సోమకుడను రాజునకేక పుత్రుడగు బాలకు కురుపు చీమకుట్టిన నంతఃపురస్త్రీలెల్ల యేడ్చిరట!

(ఆరణ్య 3-208) తలిదండ్రులే గాక తపెతరులును అసహాయులైన కసికందుల నిట్టివాత్సల్యముతో పోషించి పెంచుకొనుట శకుంతల చరిత్రయందు చూచియున్నాము. కణ్వమహా ఋషి (ఆది-4-46, 48) యిట్లను చున్నాడు." మేము

గనికి భయుత్రాతలనుగుటం జేసి గురులను మాదేశ మభివర్ధిత యుగుటం జేసి మాకు నినిహృద యానందిని యైనకూతురు."

కరుణరసము.

క॥ శోకము విభావములనుభావాకలనము నేర్పడగ బుట్టు రసమయ్యెన్
చేకూరిన యతులిత విపదాకులితాలంబభావమునగా బరగున్

తే॥ అనిశకృత భిక్షాపర్యటనాదికములు వరుసనుద్దీపన విభావపరికరములు
రూషపరిదేవన శ్వాస రోదనములు నగు ననుభావములుగాగ గణనమునకు-

గీ॥ స్తంభవైస్వర్య్యభాష్పముల్ సాత్త్వికములు।
మరణసంభ్రమ నిర్వేదసాద్యదములును।
జాడ్యచింతాదులును నపస్మారగతియు
బటువిషాదంబుసంచారిభావదశలు.

(కావ్యాలంకార చూడామణి-2-96, 98, 99)

అసహాయ శిశువిషయమేగాక, జాలి గొలిపియు, దుఃఖము కలిగించియు చదువరులకు కరుణ గల్గించెడిరంగములనేకములు భారతమున గలవు. లాక్షాగృహదహనా వంతరమున పథపరిశ్రాంతులై యరణ్యమున నిద్రించు పాండవుల దుస్థితి చూడుము. ఆది 6-176-178

1 భీమసేనుండును దద్వటవృక్షంబు క్రిందనధిక పథిశ్రాంతులయి పయిపుట్టంబులు పఱచుకొని తమబాహుదండంబులు దలగడలుగా నిద్రితులయియున్న సహోదరులందఱిని జూచి పరమ దుఃఖితుండైన

2 మరియొకచోటి చూతము- ఏకచక్రపురంబున కుంతియు పాండవులును న్యెవ్వెరుంగ కుండ నుండుచో నొక్కనాడు బకాసురునికి బలిగొనిపోవనింటి వరుసవచ్చిన బ్రాహ్మణుని దురవస్థమిగులజాలిగొలుపు చుండును. అందును అవివాహితయైనయాతని కూతురు వచించిన ముద్దుపలుకులు మరియు జాలి గొల్పుచున్నవి. ఆది-6-256-258.

" ఒలసి యెంతకాలముండిన నేను మీ దానగాను యొరుల దాననన్నెన్నడైన

నొరులకిచ్చువో నన్నుఁగను భోజనముగనిచ్చి పుచ్చెదపుడ,, మీకునాయఁదయ్యెడుఁ పౌత్రలాభంబున కంటె మీరిద్దరు జీవించిన ననేక పుత్రపౌత్రలాభంబగు దానం జేసిను ఱుంబునిలుచుం గావున నన్ను పుంపినిన నకూ... ఁగౌగలించుకొని యిద్దరు నేడ్చుచున్న వారిం జూచి కన్నీళ్లు దుడుచుచు ... ఇట్లు కుంతియును పాండవులు విడిసిన విప్రునింట నొ కర్రపెట్టు యార్తధ్వనివిని....

ఏకచక్రపురవాసుల గ్రామాభిమానమెంత గాఢమైనది? గ్రామస్థునొకని నిలువరుసను బకాసురన కిచ్చుకొని యైన యాగ్రామమును నందే గాపురముండ నిశ్చయించుకొనిరి. కొడుకు కూతురు, తల్లియు దండ్రియు నలువురు మాత్రము గలకుటుంబము వాకిలువరుస వచ్చినప్పుడీగోల జనించి యున్నది. ఈయార్తధ్వనివిని కుంతదేవియెంతయు సంతాపించి తనకృతజ్ఞతయు ధర్మబుద్ధియు దేటపడనిట్లనియె. పరమోపకారియైన యీబ్రాహ్మణునకు నేమి ప్రియము సేయుదమకూయనో యని చింతించుచుండుదు నిట్టిచో నిప్పుడిద్దియే నొకండు స్థిరంబైన దుఃఖంబీ గృహస్థున కయ్యెంగావలయు. నా మానంబు మల మల మంగెడు- గావున ఁనిందలంగించి వీరికి మనఃప్రియంబు సేయు వలయు ''

ఇట్టిసుగుణ శీలములు గలవారు కేవలదైవాంశ సంభూతులని చెప్పవలసి యుండును ఈసుశీలాదుల ప్రాకట్యమునకు డెచ్చుటకు మనుజులకు కష్టము లత్యవసరములు. కావున పరనేశ్వరుడు పరులింపించుచు తాము సుఖపడ జూ[illegible] స్వభావ[illegible] గలవారి వెన్క [illegible] సన్మ్రేయస్సహానము లేక పరులకు [illegible] దుర్గుణముల [illegible] నల్గిరి [illegible] పరీక్షకు నర్గించు [illegible] కర్త భాగము మాత్రమిక్కి ప్రా[illegible]:- భా 2-68- 2 146, "స్మర[illegible] జనకంబు తనక సూయా జనకంబగుటను, సకల జనవయ నోత్సవంబయిన త [illegible]భాలక్ష్మి తన మనోనయనంబులకగ్నిజ్వాలయయి మహా దాహంబు సేయుటయు [illegible] తృప్యాదయుండై నిదాఘు దాహంబున నింకిపోవు నల్పజలాశయంబు నుంబోలె [illegible] హృదయాపానమానసుండయి తద్దయుం దుగి......చిన్నిసంబున నయిన పాండవలక్ష్మి నుపహరింప వలయు నట్లుగాని నాడు నాహృదయ రోగంబునకు పశమనంబు లేదనిన,,...

అనసూయా పరులగు నిట్టి దుర్మార్గుల స్వార్థపరత కారణముగా వారలచే పెక్కిడుమలంగుడుచు చుండియును కుపితులుగాక పరమక్షమాలంకృత హృదయులగా తరస, మెంతయు వర్ణనీయము గదా?

కం॥ శాంతము సర్వోత్తరరుచి మంతంబట్లగుటవైర మైత్రులు లే వీ
చింతన మెఱుగని కవి కవిగంతవ్యంబగునె రసవికాస ప్రతిభల్,,

(కావ్యాలంకారచూడామణి. 2-138.)

మరియు, అరణ్య 1-224:-

క్షమగల వానికి బృథ్వీసమునకు నిత్యంబు విజయ సంసిద్ధియగున్. “శౌచంబును సత్యంబును విద్యయు ధర్మము సచరాచరంబైన జగంబంతయు క్షమ యందనిలిచినవి... ఎల్లరు శాయుపశ మనంబకీర్తింతురు. ఉపశమహీనుండైన దుర్యోధను కారణంబునధార్తరాష్ట్రులకెల్లం బ్రళయంబగు. విధాతృనియోగంబునందే సి బుణ్యాపాపఫలంబు సంప్రాప్తంబగు” ననిసదాతలంచుచు, యుధిష్ఠిరుండు తాను ప్రమాదవశమునవైన కోపించిచూచినచో నెవ్వరికేమి కీడు మూడునోయని ముఖమువ వస్త్రము కప్పుకొని యెవ్వరింజూడకయే, దర్యోధాతానంతర మరణ్య మార్గమును ట యరిగెను, ఇంత శాంతాత్ముడు గావుననే యుధిష్ఠిరుండ జాత శత్రుండయ్యె.

శాంతాద్భుతరసములును, హాస్యము బెడిసి కొట్టిన వత్తాంతము నీక్రింది రచనము వలన తేటపడు చున్నవి:- ఆది 1-150-158 “రురుండును ప్రమద్వర వివాహంబడిబ యిష్టోపభోగంబులనను భవించుచుండి, (తన సతి కపకారముగా వించిన సర్పజాతిపై కోపించి వెదకి వెదకి పాముల చంపువాడొక నాడుడుండు భంబను నురగంబుంజూచి) యలిగి కృతాంత కరదండంబునుంబోని తనదండంబు నెత్తికొనుడుండుత్తణంబ డుండు భంబు మునియై యెదుర నిలిచినంజూచి రురుండిట్లనియె॥ ఉరగ మవయి యుండిన నీవిట్లద్భుతముగ మునీశ్వర వేషము దాల్చుటాశ్చర్యమిది యెట్లయ్యెనని యుడుగ మునివరుండిట్లనియె ,, ఏను సహస్రపాదుండను మునిముఖ్యుండ నాసహాధ్యాయుండు ఖగము ఖగమను మునిముఖ్యుండగ్ని హోత్రగృహంబున నున్ననేన పహాసా

ర్థంబుతృణమయ సర్పంబమ్మని పైవైచిన నతండు లికపడి నాకలిగి, నీవు నిర్వీర్యంబ యున యురగంబవగుమని శాపంబిచ్చిన నేనును మేలంబు సేసిన -పయి నింత యలుగ నేల క్షమియింపుమనిన ప్రసన్నుడై ఖగముఖుండు నావచనంబమోఘంబు గావున నొ క్కొక కాలంబుడుండు భంబవై యుండి భార్గవకుల వర్ధనుండైన రురుంగనిన యప్పుడు శాపవిముక్తుండ వగుదు వనెనని చెప్పి మరియునిట్లనియె ‘‘ఆయ్యా నీవు బ్రాహ్మణుం డవు. భృగువంశ సముత్పన్నుండవు. సంపన్నుండ విదియేమి దొడంగితివి దారుణ క్రియారంభంబు క్షత్రియులకుంగాక బ్రాహ్మణులకుంజనునె బ్రాహ్మణుల హింసాపరు లు. ఉత్తమజ్ఞానమును, సర్వభూత సంహిత బుద్ధియు చిత్తశాంతియు, మానమద ప్రహాణమును, సమత్వ సత్యవాక్యకరణా పరత్వంబులును, బ్రాహ్మణునితో బుట్టును. వారలొారులు సేయు హింసలు వారించు పరమ కారుణ్య పుణ్యమూర్తులు,, అని చెప్పి సహస్రపాదుండు రురునకు సర్ప ఘాతంబు నందు పశమ బుద్ధి బుట్టించె-’’

## రౌద్రము.

‘‘క్రోధము రౌద్రర సంబగు (కా,,చూ-2 100)

నన్నపార్యుడు భారతము నందు భీముని రెుదుట నశాక్యమేదయిన జరుగు సందర్భము నందీరసము విశేషముగ వర్ణించి యున్నాడు. చూడుము సభా 2-50: 52, రాజసూయ యాగమగు చున్నప్పుడు, శ్రీకృష్ణుని కర్ఘ్యమిచ్చుటను గూర్చి రూక్షాక్షర వచసంబుల నా క్షేపించుచున్న శిశుపాలుంజూచి సహింపనోపక భీమసేనుం డతి రౌద్రాకారంబున నలిగిన.

చ॥ వరికపత కోపవేగమున బద్మదళాయతనేత్ర
ముల్ భయానక తరలీల వాల్పెనరుణద్యుతి... ప్రభంజ
నప్రియతనూజున కంతక మూర్తి కచ్చటన్-

ఇట్లు నిశిర క్షత్రియ సంత్రాసజన కంబుగా నలిగి దంత సందష్ట దారుణముఖుండై శిశుపాల నిర్మూలనాభీల సంరంభంబున నున్న భీమసేను వారించి.........

2. మరియు దుశ్శాసనుండు ద్రౌపది కచ్చిన పట్టి యీడ్చుచు సందర్భమున (సభా 2-232...) "అట్టి యవసరంబున భీమసేనుండు ద్రుపద రాజనందనకు దుశ్శాసనుండు సేసిన యవమానంబు సూచి కోపాక్రాంత నయనుండగుచు నంత కాకారంబున దంత సంఘట్ట దారుణ ముఖుండయి యెల్ల వారును విన నిట్లనియె:-

"కురువృద్ధుల్ గురువృద్ధ బాంధవులనేకుల్ సూచుచుండంగ మదోద్ధురుడై ద్రౌపదినిట్లు చేసిన ఖలున్ దుశ్శాసనున్ లోకభీకరలీలన్ వధియించి తద్విపుల వక్షశ్శైలరక్తౌఘనిర్ఝరము ద్రావి సూచుచుండ వని నాస్వాదింతునుగ్రాకృతిన్ ఇట్లు సేయనైనేని పితృపితామహుల గతికిందప్పిన వాడనగుదునని యతని యతి మానుషంబయిన మహోగ్రవ్యవసాయంబున కద్భుతంబందిరి. ఇందు వీరరసమును గలదు.

వీరరసము

కం॥ విహితవిభావాదులచే బ్రహితోత్సాహంబు వీరరసము

కాచూ- 2-107-

సభా 1-125, 129, 131, 1-131

గీ॥ అనఘుడేము మువ్వురము మూడగ్నులట్లు, నీమహాయజ్ఞ కార్యంబు నిర్వహింతు। మా జరాసంధ పశువును నఖిల క్షాత్ర వాహుతుల జేసి తృప్తులమగుచు బలిమి.

వ॥ మరియు రాజసూయార్థంబు పరాక్రమంబున జరా సంధు వధియించి నిఖిల క్షత్రియ మోక్షణంబు సేయునంత కంటె మిక్కిలి యశోధర్మంబులొండెయ్యవి? కావున మేము మువ్వురము క్రమంబునం బరాక్రమించి యాజరాసంధు డాసినదీ ప్రవాహంబులు వృక్షోన్మూలనంబు సేయునట్లు వాని నిర్మూలంబు సేసెదము.

బీభత్సము.

కం॥ పలలాస్థి శోణితాదుల బలుమారును జూడనరుచి భావములో నందభు
కొత్తుని బర్హణ మది తల పోయ జుగుప్స బీభత్సము.

వగసభూపాలీయము. 3-19.

1. తొల్లి నాలాయని యైన యింద్రసేన యనంబరగిన పరమ ప్రతి ప్రత మౌద్గల్యుండను మునికి భార్యయై యున్న గర్మ వశంబున నమ్ముని కుష్ఠవ్యాధిబాధితుండై గస్థీభూత శరీరు వయోవృద్ధు వలీపలి తతను దుర్గంధ వదను నతి దుఃఖ జీవునతి కోపను విశీర్ణ మాణనఖత్వచుంబరము భక్తి నారాధించి తదుచ్ఛిష్టంబ కుడుచుచున్న నొక్కనాడు కుడుచు నెడ వాని పెను వ్రేలు కూటిలోన దునిసి పడిన వ్రేలు పుచ్చియేవగింపక యుచ్ఛిష్ట మిష్టలీలదగిలికుడుచుచున్న).ఆది-7-256-257.

3. భీమసేనుండు...బకాసురుండున్నచోటికిం జని, యార్ద్రశుష్క కళేబరమాంస దుర్గంధ నిందితంబైన బకస్థానంబు.

(ఆది-6-288)

## భయానకము.

ఉక్త విభావాదుల వ్యక్తంబగు భయము భయానకము.

కా॥చూ॥ 2-117.

1. కిమ్మీరుంజూచిన ద్రౌపది- ఆరణ్య 1-107.

2. ఇట్లు వ్యభివించి దశసహస్రయోజనా యామంబులైన బాహుదండంబులును [illegible] తాయామంబులైన చతుర్దంష్ట్రంబులును దశయోజనాయామంబులైన [illegible] బులును [illegible] శిర విమండల సదృశంబులైన నయనంబులును దీర్ఘాన భోభాగ [illegible] రంబైన శరీరంబు నుంగలిగి భూమి యందొక్క హనువును దివంబున నొక్క హనువుగా వివృతంబైన [illegible] ద్వారంబు దెఱచి జగజ్జన సంత్రాసన వ్యగ్రసంచలనంబైన దీర్ఘ జిహ్వాన [illegible] త్ప్రకటంబునాకుచు నత్యుగ్రనాదంబున దిక్కులు ప్రతిధ్వనుల్పుచు వచ్చు మహా రాక్షసుం జూచి సురేంద్రుండు వెఱచి-ఆరణ్య 3-195.

## హాస్యరసము.

దృష్ట విభావాదులచే బుష్టంబగు హాసమందఘుగ హాస్యమగు.

చేకొని యతి వికృతములగు నాకారాలాప చేష్టితాదులు } కా॥సూ. 2 ౫౧.
మాడన్ గైకొను మనో వికారస్వీకారము హాస్యము }

నరర భూపాలీ యము. 3_11.

సభా 2-86. అట దుర్యోధనుండు దత్సభావిభవంబు సూచువేడ్కనయ్యాయి ప్రదేశంబు లంగ్రుమ్మరు వాడు వివృతంబగుున ద్వార ప్రదేశంబు సంవృత ద్వారంబుగావగచి చొర నొల్లక, సంవృత ద్వారంబు వివృతంబని చొరంబోయిత త్కవాటస్ఫటిక శిలాఘటిత లలాటుండయి సమ ప్రదేశంబున్నతంబుగా వగచి యొక్కసమకట్టె నీలా శ్మస్థగితంబైన విమల మణీ స్థలంబు జలాశయంబుగావగచి పరిధానంబెగ ద్రోచి కొని, స్ఫటిక దీప్తి జాలపరివృతంబయిన జలాశయంబు స్థలంబుగావగచి కట్టిన పుట్టంబు దడియంజొచ్చి క్రమ్మఱిన వానింజూచి పాంచాలియు భీమ పాండవేయులును గింకరులును నగిరంత.

హాస్యర సోత్పత్తికి దంభపరుల గర్వ భంగమొక హేతువు.

1. ఆది.2-105. గరుడుని హైవాసవుండు వజ్రమెత్తి వైచిన నదియును సంబరంబున నగ్ని కణంబులు చెదరంబర తెంచి పక్షిరాజు పక్షంబులు దాక వచ్చినం జూచి గరుడుండునగి నీచేయు వేద నస్ప్రందాకనోపదు. నీవు మహామునిసంభవంబవగుటను దేవేంద్రుని నాయుధంబు వగుటను నిన్నవమానింప రాదు. గావున మదీయైకపర్ణశకల చ్ఛేదంబు సేయుము. నాయందు నీశక్తి యింతియయనిన.

2. భీమ గర్వ భంగము అరణ్య-(3-3151-330)

## వృత్తులు.

1. కైశికి 2 ఆరభటి 3 .భారతి 4 సాత్త్వతి. అని వృత్తులునాలుగు. సకల సుకుమార మధురార్థ సరళ రచిత కైశికీ వృత్తి శృంగార కరుణ రసములు సుకుమారములు గాన్నన వానినీ వృత్తిచే రచింతురు. ఆరభాభ్యుద్ధ తార్థ మారభటి. రౌద్రబీభత్సము లిందు రచింతురు. భారతీవృత్తికైన కల్పనము నందు నర్థమింపక సుకుమారము. అల్ప మృదువులు హాస్యశాంతాద్భుతములు భారతీ వృత్తి చే వై

ప్పబడును. ఈషత్ప్రగల్భ సార్ధరూపిణి సాత్త్వతి గావున వీరభయానకములందు రచింతురు. పూర్వోదాహృతము లైన రసవిషయక రచనలచే నీవృత్తులు నిరూపితములు. (కా॥చూ॥)

## మరికొన్ని రచనావిశేషములు

1. సజాతీయపద రచన. ఏకశబ్ద జనితములు, సజాతీయములు నైన పదములతోనే వాక్యములు కూర్చుట యందు నన్నపార్యునికి ప్రీతి యధికము.

ఆది. 4. 22. కణ్వాశ్రమమున, యజ్ఞప్రయోగనిపుణులైన యాయాజ్ఞికులు విహితానుష్ఠానాసక్తులయిన యనుష్ఠాతలు, అధికతపోనిరతులయిన మహాతపోధనులు, నివసింతురు. ఆది 1-8. రాజరాజు సభలో శబ్దశాస్త్రపారగులైన వైయాకరణులు, భారతరామాయణాద్యనేకపురాణప్రవీణులైన పౌరాణికులు, ... వివిధ తర్కవిగాహిత ... తార్కికులు నాదిగాగలుగు విద్వజ్జనంబులు గలరు.

సభా 1-253. శాస్త్రవిహిత దండంబు దండింపఁబోయిన

ఆది 2-108 వజ్రంబు పక్షిరాజు పక్షంబులందాక వచ్చె.

అరణ్య 2-534. పోష్యజనపోషణంబున కగువ్యయంబు,

అరణ్య 3-311. కరతలప్రహారంబుల ప్రహరించుచు.

శబ్దాలంకారాదుల వివరించునప్పు డిట్టివి మరికొన్ని యుదాహరణము లియ్యఁబడినవి. ఇట్టి రచనలు నన్నెచోడుని కుమారసంభవమున విశేషముగా గలవు.

## 2. సంస్కృతాంధ్ర వాక్య సమ్మేళనము.

సందర్భమును, ఔచిత్యమును గమనించి, వేదాది సంస్కృత వాఙ్మయముల ప్రసిద్ధములయిన సంస్కృత వచనములను, తనకూర్పులందు నన్నయ నేర్పుగా పొందుపఱచుచుండును. స్వర్ణభూషణముల గూర్చిన జాతిరత్నములవలె మిగుల ప్రకాశించు నిట్టి సంస్కృత రచనల గొన్నింటి చూతము.

1. శ్యేనాఃకపోతాన్ ఖాదయంతి. (ఆది3 231. కపోతార్థియైన శ్యేనము తన వాదము సమర్థించుకొనుటకు శిబిచక్రవర్తితో నన్నది).

2. అఙ్గాదఙ్గాత్సంభవసి: పున్నామ్నోనరకాత్త్రాయత ఇతిపుత్ర. (ఆది4–84,87. శకుంతలదుష్యంతునితో వచించినవి.

3. అపుత్రస్య గతిర్నాస్తి. (పాండురాజు సంతాపము. ఆది5–70.)

## సంస్కృతాంధ్రపదసమ్మేళనము.

దీనింగూర్చి శ్రీమాన్ తంజనగరము తేవప్పెరుమాళ్లయ్యగారు ఆంధ్ర సాహిత్య పరిషత్తు వారి మహాసభలో నిట్లు ప్రసంగించిరి. "నన్నయకవిత్వమున మూడింట రెండుపాలు తెలుగు పదములుండును గదా? అతనిపదగుంభనమునందు మిక్కిలి ముఖ్యమై మనస్సున కమృతరసాయనము వలెనుండు వస్నెయత్యంత మృదుత్వము. ఆమృదుత్వమును చప్పిడిగాక యప్పుడు చిలికి యెత్తిన నవనీతము వలె హృద్యమై మిక్కిలి యాస్వాద్యమై ముద్దులొలుకు చుండును. అతడు సంస్కృత పదపటలముతో రెండొక యచ్చతెలుగు లేనియు ముచ్చటగా గ్రుచ్చగా నవి యాతత్సమములు జిగిబిగియు, బటిమయు బిటారమును గలిగియె అప్రమిటాతించుచుండును ... కేవల వీరభయానక రసములందును పటుపదార్భటితో దీర్ఘసమాసఘాటి సాగించినను ఆఘాటి యందును మెత్తదనంపు నీటుదీటు కొని యుండును. పదముల మార్దవంపు సొంపు సొంపున నర్థసంపత్తి వీడుటలేదు గాని యొకానొకచో మృదుత్వమందలి పక్షపాతమున నో మృదుగుంభనముచే బైపయి విజృంభించురసము వలనపారవశ్యమున నో యనవసరమైన యొకానొక పదమును కూర్చుకొని యైనను, అతి దీర్ఘమగు సమాసమున గూర్చి యైనను గూర్పును నతిమృదువుగాను నిద్దముగాను దీర్పుట యందే కవికిమిక్కిలి యాఱగ మ్ము.... నన్నయమృదువులగు వానినేయేరి కడుముద్దుగానే కూర్చి పదలాలిత్యసౌష్ఠవమును నర్థపుష్టితో దులదూగు నట్లుచేయును ... నన్నయ యరస సహాకారమగు శబ్దలాలిత్యముచే చమత్కారుడన్నంజాలును....ఆయావాక్యముల నిలుపులను గొలత పెట్టి సంతన కట్టియొక టొకటిపొంకముగా జతకూర్చి తీర్చినట్లుగాన వచ్చుచున్నది. అందు

ష్ఫుటత్వముతో గూఢార్థమహిమయు మాధుర్య సంపదయు గూడియే యుండును. పద్యావయవముల సంతతయు నత్యంత మగు బిగియు గంభీర మగు నడయును నీటుగస్ఫుల్లుచున్నవి.

ఈరచనావిశేషములన్నియు నించుమించుగా నీతనివచనరచనయందును గానవచ్చుచున్నవి. ఉదాహరణార్థము అరణ్య 3 311 పరిశీలింతము. ఇందచ్చతెనుగుపదములు ప్రత్యయములు వలయముల మధ్య చూపబడినవి.

(ఆ) సౌగంధికకమలం(బు జూచి దాని)యపూర్వరమణీయత్వ (బునకు)నవి స్మితకుసుమసాధారణం(బయిన) సౌరభ్యం(బునకు)(నోటువడి)ద్రుపదరాజపుత్త్రి ముదితచిత్త(యై యొకటి యిది యొక్క పువ్వయయ్యె)నపూర్వం(బై)మనోనయనానందకరం(బైనదియిట్టి) కుసుమం(బులు కడుం బెక్కులు గావలదె యవి పెరగటంగల చోని తెచ్చి(నాకు) వనక్రీడయం(బు జేయుమని యప్పుడ యప్పువ్వు) ధర్మరాజు (కడకుం గొని పోయెనిట్లు) భీము(ండు దాని) యభిమతం(బు సేయంగడంగి) రుక్మపృష్ఠం(బైన) ధనుః శ్రేష్ఠ(ంబును)నాశీవిషోపమానమ్ము(లైన)బాణం(బులు)ధరి(యించియు)కరమల(ంబు చెచ్చిన గాడ్పున) కభిముఖుం(డై గాడ్పు పట్టె) గంధమాదన వివిధ రత్నబంధుర కందరగహ్వర (ంబులను)నళికుల కోకిలాలాపశ్రవణ(ంబులను)సర్వర్తుకుసుమరుచిరగంధాఘ్రాణం(బులను)నతిమధురఫలాస్వాదన(ంబులను)బద్ధప్రమోదహృదయు(ండగుచు దనకెదిరివచ్చు) మృగ(ంబులందాకి)గజ(ంబునెత్తి; గజ(ంబు పైవైచుచు) సింహ(ంబునెత్తి సింహ(ంబు పైవైచుచు)నల్పమృగ(ంబుల)గరతలప్రహార(ంబుల ప్రహ(రించుచు... వరుగువాడు)నిజసింహనాద శ్రవణపరిత్రస్తం(బులైయెగసి పఱచు) పక్షు(ల) యుగ్రపక్ష(ంబుల జూచి మూందట) నాసన్న(ంబునంగొలను కలదని) నిశ్చ(యించి) యుత్కోరిత గతి(నగి) పవనవేగ సంచలితతట మహావనతమాలతాల హింతాల విశాలకదళీదళవీజ్యమాన శీతలజల పరిపూర్ణ(ంబయిన యొక్క) సరోవర(ంబుగని యందు) కృతావగాహు(ండై)నవవసిన దళమృణాళవలయాలంకృతు(ండగుచు దాని వెలువడి) యనేక యోజన విస్తారాయామరణీయం(బైన) కదళీ షండం(బు జొచ్చియందు) శంఖ ధ్మాన (ంబు జేసిన)

## Direct and Indirect Speech.

### 4. ప్రత్యక్షభాషణము. పరోక్షభాషణము.

సంభాషణ రంగములు రచించు నవసరమున నన్నయ యేపాత్ర యేమేమి వచించునదియు నుత్తమ పురుషలో కూర్చును గావున నాయంశముల గూర్చి వచన నాటకములు వ్రాయగడగు వారలు నన్నయ విరచిత పాత్రభాషణములును మార్పుచేయక యేయెత్తి వ్రాయ వచ్చును. ఇట్టి రచన లించుమించుగా ప్రతిపుటయందును నన్నయరచిత భారతమున గలవు. ఇది ప్రత్యక్ష భాషణా విధానము రచించు పద్ధతి (Direct Speech) సంభాషణాంశముల సారము ప్రథమ పురుషలో రచించుట పరోక్షభాషణ రచన (Indirect Speech) ఇట్టి రచనలు నన్నయ బహుస్వల్పముగ జేసెను. ఈరెండు విధానములు నీక్రింది వచనమున జూడనగును. అరణ్య 2-234.

అగస్త్యుడు స్వభార్యతో నిట్లనుచున్నాడు.

"నాకు తపో ధనంబకాని యొండు ధనంబు లేదు నీకోరిన విధంబెట్లు నీయ నేర్తు దపంబున చేసి సర్వంబునుం బడయనగు నం జేని నెట్లు తపో వ్యయంబు నేయూదువని యగస్త్యుండు వను భిక్షార్థినై శ్రుతర్వుండను రాజుపాలికిం బోయి యేమర్థార్థినై వచ్చితి నీవో వ్యజన పోషణంబునకు విఘాతంబుగా కుండ మిగిలిన ధనంబు గల దేని నాకిమ్మని యడిగిన." ఇంత వరకు ప్రత్యక్షభాషణములు.

"అతండా యవ్వ్యయంబులు సమంబులగుటం జేసి మిక్కిలి లేమి యెరింగించిన వాడును దానును బ్రధ్నశ్వుండను రాజు పాలికిం బోయిన నతండును నయ్యాత పురంబరమభక్తిం బూజించి తదాగమన ప్రయోజనంబడిగిన ధనమువచ్చిన కార్యంబెఱింగించి యందుల నాయవ్యయంబులు సమంబులగుట యెఱిగి." ఇది పరోక్షభాషణము. ఇందు తదాగమనప్రయోజనంబడిగి యనుదానికి బదులుగా "మీరేల వచ్చితిరి" అనియు తమ వచ్చిన కార్యంబెరింగించి అను దానికి బదులుగా "మేము ధనార్థులమై వచ్చితి" మనియు రచించిన పక్షమున ప్రత్యక్ష భాషణమై యుండును. ఈసంభాషణ సారము ప్రథమపురుషలో రచించుట వలననిది పరోక్ష భాషణమైనది.

# సంకీర్ణ విషయములు.

ఇట్లు మృదుతరమై పదమైత్రి తగలిగి నొడువుపలుకులలో బొదలు రమణీయార్థ మదలించి కరయించు కూర్పులతో నన్నయ భారతము రచించెను. అతడు వాక్యములలో ముఖ్యాంశము వాక్యాంతము వరకు గుప్తముగా నుంచి ముందేమి వచ్చునో యను నాతురభావము పాఠకుల మనములనుత్పత్తి చేయుచున్నెంచడు. సంభాషణ రచనలలో గాక శేషించిన యాతని రచనలన్నియు దీర్ఘ వాక్యములలో కూర్పబడినవే యయినను, ఆవాక్యము లేవి, అండలి యంతర్భాగము లేమి యన్వయ కాఠిన్యము లేక క్లిష్టములుగాక సులభ గ్రాహ్యములై యుండును. రచింప వలసిన విషయములవగా చదువరుల కెరిగింప వలసినయంశము లేమి యోయుందాతడు లెస్సగ గ్రహించి, తన మనస్సున ముందనుభవించి చూపల పాఠకులకు సుబోధకములగు నట్లును, వారల మనస్సుల బట్టి మఱుపునకు రాకుండు నట్లును తేనె లొలుకు పలుకులతో రచించుట యాతని పద్ధతిగనుక వాక్యములు దీర్ఘములైనను స్వకీయభావములను కేల సొగసుగ నుపన్యసించుటయందతడు కడుకుశలుడు. వాక్యమునకును వాక్యమునకును, పద్యమునకును వచనమునకును సంబంధమెడ తెగక యుండునట్లు సముచ్చయ వ్యాకరణమునతడు కడు వెలుపుగ నిర్వహించును. మరియు ముఖ్యకథతో సంబంధమంతగా లేనియితిహాసముల నేకములు సందర్భశుద్ధి చెడకుండ నడుమ నడుమ నేర్పుతో నిముడ్చుట యందాతడు కడుచతురుడు. ప్రకృత్యాది సౌందర్య గ్రహణ వివరణములందాతనికి ప్రీతి యత్యంతము. నన్నయ యలంకార ప్రియుడేగాని యాతని యలంకారము లర్థ వైశద్యాదులయిన యుత్తమ ప్రయోజనముల నిమిత్తము సందర్భశుద్ధితో పొందు పరుపబడిన జాతి రత్నములుగాని, యౌచిత్యము వీడి శుద్ధ వాగాడంబరము కొఱకు తెచ్చిపెట్టుకొనెడి మెరుగు రాళ్లుగావు. ఉపమానోత్ప్రేక్షాది యుత్తమార్థాలంకారములు మూలమున లేనివనేకము లాంధ్ర భారతమున గలవు. ఆయ్యావిన్నపాపార్యుని యుత్కృష్టకవిత్వ మహిమను, మనోజ్ఞ కల్పనాచాతురిని పలువిధముల బ్రదర్శించియున్నవై యుండును. వర్ణనల యందు గొన్నిచోట్లతప్ప మొత్తము మీద నీతని శైలి సర్వత్ర మిగుల సులభమును మాధుర్య పూరితమునై యున్నది. ఇట్టి బహిరంతస్స్ఫురితార్థోపహిత రసప్రసరమగుచు, సుఖసంగ్రహాపదంకమును క్తిన, మధురార్థ శ్రీకమునైయెసగు, ద్రాక్షాపాకమున

నాంధ్రభారతమును నన్నయ రచించెను. తరచి చూచిన కొలది రసోత్కర్షముచే మధురతరమై యొప్పునాదివ్య కావ్యము ద్రాక్షాపాకమున బడిన దనుట కంటె యిక్షుపాకమున బడిన దనుట సమంజసము. శ్రవణానందకరమైన మధురగీతమును మరలమరల విననపేక్షించినట్లు స్వాద్యమై హృద్యమైన భారతమును వైరస్యమెరుగక మరల మరల చదువగోరుచున్నాము. పదిశతాబ్దముల నుండి యాంధ్ర మహాజనులు దీని రసమును జుఱ్ఱ జుఱ్ఱగ గ్రోలుచున్నను దీనిరస మతిశయించుచునే యున్నది.

నన్నయ విరచితాంధ్రభారతము సంస్కృత భారతమునకు బానిస భాషాంతరీకరణముగాదు. పురాణ కథల యందలి సూచనల నాధారముగాజేసికొని రాజారవివర్మ ప్రముఖ కళావిదులు నేత్రపర్వముగ చిత్రపటముల రచించి స్వకీయ మగు దివ్యప్రతిభ లోకమునకు బ్రదర్శించి యెల్లరవిస్మయానంద మగ్నులంజేయ గల్గినట్లుసంస్కృత భారతము నందలి కథాసూచనలను గైకొని, ఔచిత్యమును, కళాసందర్భములను బట్టి స్వకల్పనలను విశేషముగాజేర్చి, విసువుబుట్టించెడి యనవసరకథాజాలమున్విడిచి,మూలముకంటె నన్ని విధముల చేతను మధుర తరముగను మనోహర తరముగనుండునట్లు నన్నయ యాంధ్ర భారతమును రచించి స్వకీయ ప్రతిభను ప్రదర్శించి మనకు పూజ్యుడగుచున్నాడు.

## ఉపసంహారము

ఆంధ్రభాషాయోషకు శ్వాసన కల్పుండగు నన్నపార్యమహామహుండు రమణీయార్థ ప్రతిపాదకములైగంభీర మృదుమధుర విమల ఘనశైలీ విరాజమానములై పెంపు సొంపారు మనోజ్ఞ వచన రచనల బెక్కింటి జేసి యున్నాడు. అందలిగుణ విశేషముల నామతి కిందగిలిన వానింగ్రహించి నా నేర్చుకొలది యీచిన్న విమర్శనమున గ్రంథస్థము గావించి నాడను. నన్న పార్యునికి సమకాలికులై గొందరును, అతనికి పూర్వము గొందరును మృదు మధురరస భావ భాసురసవార్థ వచన రచనా విశారదుల యిన యాంధ్ర మహాకవులుండి యుందురు. వారిని గూర్చిగాని వారి వచన రచనల గూర్చిగాని మన కింత వరకేమియు తెలియరాలేదు. అట్టి మృదు మధుర రసభావ భాసుర సవార్థ వచన రచనా విశారదులయిన యాంధ్ర మహాకవులలో నన్నపార్యుడే మనకు తెలిసి నంత వరకు ప్రథము డు నగ్రగణ్యుడుగా గాన్పించు చున్నా

ను. మరియు నగబాలు వచనముగా గల చంపూకావ్యముగా భారతము రచించి యుద్భాసకవితకు పద్య గద్య రచనా భేదము పాటింప నవసరముండదని యీకవి సిద్ధాంతము సుస్థాపించియున్నాడు. మరియు నీటీవల నాంగ్ల ప్రముఖ పాశ్చాత్య వాఙ్మయములలో గద్యరచన యెన్ని విధముల పెంపొందెనో, ఇంచు మించుగ నన్ని విధములను నన్నపార్యుని కవనమున నాంధ్ర వచ రచన పొడసూపెనని నిస్సందేహముగా చెప్పగలను. నన్నయ కృతమైన భారతము వైవస్వతుని నాక చందమున భావి కావ్యసృష్టికి యోగ్యమైన సమస్త బీజములచే పరిపూరితము. నన్నయకు బిదప నాయా మహాకవులెందరో నియొకానొక విషయమున నతని కంటె నింత యంత యతిశయించిన వారుగా వచ్చును గాని యంత మాత్రమున నతని వన్నెకు గొఱంత కల్గదు. ఏలయన బిమ్మట వారందరును నాతనిచేత తెన్నగా తీర్ణమగు మార్గమున సుఖముగ నడచి యాతడు సంతరించిన విజ్ఞానములను సులభముగా జేకొని మరి మరి వన్నె గూర్పగలిగి యతని కన్న నొకానొకచోట మిన్నలైరే గాని మరేమి కాదు. అతడాంధ్ర భాషను మరింత యుపాసించి మృదు మధుర కవితా భూషితంగా వించి తక్కిన మహాకవుల కెల్ల గూటస్థుండై యాంధ్రలోకంబున కేగాక యఖిల భాషా మనీషి సమూహమునకు నలంకార భూతుడయ్యెం గావున మన యందరి నిరంతర స్తోత్రమునకు నత్యంత పాత్రుడని చెప్పదగి యున్నాడు. కావున

శ్లో॥ వాచామాంధ్రమయీనాంయః
ప్రవక్తా ప్రథమో భవత్.
ఆచార్యంతం కవీంద్రాణాం
వందే వాగను శాసనమ్

అని పండిత వర్యులచే నాతనింగూర్చి చేయబడిన స్తోత్ర శ్లోకముతో నాతని కావ్య విమర్శనము నుండి విరమింతము.

సంపూర్ణము.

శ్రీ పార్వతీశ్వర ముద్రాక్షరశాల, యలమంచిలి

# అనుబంధము 1.

## ఏకువాడల పాలెపు శాసనము మూలము

౧ స్వస్తిస(కా) లబుధ(జ) నసంస్తూయమానసూర్య్యవంశోద్భా
౨ (వ) రామభట్టారకావరప్రసాదలబ్ధరాజా (ధిషే) కాసంపతి (శా) జిధ్వ
౩ జపీతాంబర పతిగరు (డ) వధ్యనధ్వజమా (దు) పురపరమేశ్వ
౪ ర (గవే) ంగీపుర బ్రహ్మ (ఘో)షణాశ్రయా శ్రీమాత్మాళాయాధిపతి
౫ యాయ్నవటూ(కా)మారాజు శ్రీమ్మతెలమారాజు శ్రీమ
౬ న్ యిన్మడి బెడంగ్గరాజు శ్రీమ్మత్ (శో) [illegible]వరాజు శ్రీ
౭ మాత్కాలిదయుంగ కణ్నార(జూ) శ్రీమ్మత్ మావ్వాలగారుడ
౮ ణ్డస్వస్తిసకాబ్దంబుల్ద్లోంభనూటాన ల్వాదియగుశేక్తి (జే) వమా

### రెండవరేకు మొదటి ప్రక్క.

౯ సమ్మ్రాన కృష్ణపక్షంనవమి ఆదిత్యవారంస్వస్తి శ్రీమ
౧౦ తుమళాయాధిపతియయ్నబో [illegible]రాజులు పడవాలు
౧౧ [illegible] (నకు) అగ్రహారంబుల(తో)డిపాడి యిచ్చి
౧౨ అగ్రహా (రం) బకానుగకి చెఱువులు దయచేసియి
౧౩ చ్చినసాస (స) నముపూర్వ్వాతఃపోంగాట్టావిసీమ
౧౪ మసీమంనైరత్యతఃక (వు) లూటిసీమమసీమం
౧౫ దక్షిణతఃగత్రివిడి సీమమసీమంఆ (జ) యుతః
౧౬ రేంగుల చెఱువు సీమమసీమంపశ్చిమతః పోతిపూర్ణ్ణి

### రెండవరేకు రెండుప్రక్క

౧౭ సీమమసీమంయిూసాన్యతఃవోంకాలపూర్ణ్ణిసీమమ సీమం
౧౮ పూర్వతఃనిన్తైల పొడత్సని (మ) మసీమందక్షిణతఃపా
౧౯ డవసీమమసీమందీని నెడపక నడపిరేని ఆటూాదివే
౨౦ లేణ్డస్వర్గ్గవాస్మృన నుణ్డంగాస్తుగు దీనినె అపిరేనివేయి
౨౧ సెఱువులు వేయిగా (వి) లలవేయిగుళ్లనుయూ

౨౨ స్త్రీగయానస (క్రన్తి) నటిసినవారు అఱువదివేలేండ్లు
౨౩ నాక యోసిన్నుణ్ణురు ఓనిగా పెదవారు (తా)ంమ్మి
౨౪ రణ్ణవరు.

## మూడవ రేకు మొదటి ప్రక్క.

౨౫ దణ్ణె (గా) కేతన పోతన కన్నమయిస్నల్వారుగవ
౨౬ చెఱువులకు అధిపతులు

## రెండవ అనుబంధము.

క్రీ॥శ॥ ఎనిమిదవ శతాబ్దపు వాడగు సత్యాశ్రయ శ్రీపృథ్వీవల్లభ మహారాజను ... మ చాళుక్యరాజు వ్రాయించిన శాసన మొకటి అనంతపురం జిల్లా కొండు పల్లి గ్రామములోనొక పొలములో దొరకినది. అందులోని తెలుగు వచన భాగము నీక్రింద వ్రాయుచున్నా

"స్వస్తి శ్రీ విజయాదిత్య సత్యాశ్రయ శ్రీ పృథ్వీవల్లభ మహారాజాధిరాజ పరమేశ్వర భటారులు ... రాజ్యంబు ... మూడు ప్రవర్తిల్ల ... నరసింహ బాణాధిరాజ ప్రియసుత ... విక్రమాదిత్య బలి ... బాణరాజులన్ తురమర విషయంబు యేలెవారి......................"

అనంతపురము జిల్లా మడకశిర ... గ్రామ ... పొలములో దొరికిన మరియొక శిలాశాసనము నందలి తెలుగు భాగములను క్రింద వ్రాయుచున్నాను. ఇదియును శ్రీపృథ్వీవల్లభుని శాసనమె

"స్వస్తి శ్రీ విక్రమాదిత్య సత్యాశ్రయ పృథ్వీవల్లభ మహారాజాధిరాజ పరమేశ్వర భటార కుల విజయరాజ్య సంవత్సరంబుల్ ఇరువదియెణ్డగు నేటి... ఇచ్చిరి దీని ఉచ్చు వాణ్డు పాతకు.